శ్రీ పి· రామస్వామి (మహారాజ్‌గంజ్):– అధ్యక్షా, మంత్రిగారు ఈ హౌస్‌లో ఇప్పుడు ఎ ఫారమ్ అడ్మిషన్స్‌లో 26 వేల అప్లికేషన్స్ వచ్చాయి, బి ఫారమ్‌లో 22 వేల అప్లికేషన్స్ వచ్చాయి అంటే ఈ నాలుగు వేలు ఎక్కడకు పోయాయో ఈ నాలుగు వేల స్థితి

గతి ఏమిటో వారి గురించి ఈ ప్రభుత్వం ఏ పాలసీ అడాప్ట్ చేస్తున్నదో చెప్పాలని కోరుతున్నాను. ఈ హౌస్‌లో ముఖ్యమంత్రిగారు 90 రోజులలో రెగ్యులరైజేషన్ గురించి సమాధానం రాకపోతే రెగ్యులరైజ్ అయినట్లుగా భావించుకోవాలని అస్యూరెన్స్ ఇచ్చారు. కాని ఇది ఎక్కడా రికార్డ్‌గా చెప్పలేదు. హౌస్‌లో అస్యూరెన్స్ ఇచ్చారు. ఎవరి దగ్గరకు పోనక్కర్లేదు మీ ప్లాట్లు సక్రమంగా రెగ్యులరైజ్ అయినట్లుగా డాక్యుమెంట్ ఎవిడెన్స్ మీరు పెట్టుకోవచ్చని అస్యూరెన్స్ ఇచ్చారు. అది కూడా సమాధానం రాలేదు. దాదాపు నాలుగు నెలలయింది. రెగ్యులరైజ్ కావాలని అక్కడ కట్టలు కట్టలు ఉన్నాయి. అవి ముట్టుకున్న నాధుడు లేడు. వంద గజాలలోపు ఉన్నవారు పర్మిషన్ తీసుకోవలసిన అవసరం లేదని ముఖ్యమంత్రిగారు ఈ హౌస్‌లో చెప్పారు. తరువాత ఆదరణ కార్యక్రమం ఎల్.బి. స్టేడియంలో జరిగినప్పుడు వంద గజాలలోపు ఉన్న పేదవారు ఇల్లు కట్టుకుంటే పర్మిషన్ తీసుకోవలసిన అవసరం లేదని అక్కడ కూడా చెప్పారు. వంద గజాలుంటే పర్మిషన్ తీసుకోవలసిన అవసరం లేదని హౌస్‌లో చెబుతారు, ఆదరణ కార్యక్రమంలో ఎల్.బి. స్టేడియంలో చెబుతారు. దానిపైన రూల్స్ రెగ్యులేషన్స్ పెట్టి జి.ఓ. ఇస్యూ చేస్తారా? పేదవారి కొరకు ఎన్నో చెబుతారు కాని అమలుచేసే సరికి అవతారం మార్చడం మంచిది కాదు. వంద గజాల లోపు ఉన్న పేదవారు ఇల్లు కట్టుకుంటే వారు పర్మిషన్ తీసుకోవలసిన అవసరం ఉన్నదో, లేదో మంత్రిగారు చెప్పాలి. 22 వేల అప్లికేషన్స్ బి ఫారమ్‌లో వచ్చాయి. మిగతా నాలుగు వేలు ఏవయ్యాయి? దానిని గురించి కూడా సమాధానం చెప్పాలి. 90 రోజుల తరువాత రెగ్యులరైజేషన్ గురించి జవాబు రాకపోతే రెగ్యులరైజ్ అయినట్లుగా భావించుకోవచ్చని ముఖ్యమంత్రిగారు ఇచ్చిన అస్యూరెన్స్‌ను గురించి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్ష, మీ ద్వారా మంత్రిగారిని కోరేది జి.ఆర్.ఎస్. అన్నది 11.5.93న మునిసిపల్ పరిపాలనా శాఖ ఎంఎస్.నెం. 313 జి.ఓ.లో నిర్ణయించిన అపరాధ రుసుము మొత్తంలో ఎక్కువగా ఉందని చెప్పడం జరిగింది. ముఖ్యంగా ఇది 11.9.93 లో మొదలయింది. రెగ్యులరైజేషన్ గురించి ఆ జి.ఓ.ను కోట్ చేయడం జరిగింది. అయితే అప్పటో ఎంత ఎమౌంట్ రెగ్యులరైజేషన్ మీద వచ్చిందో తెలియచేయ లేదు. గతంలో అసెంబ్లీలో అడిగినప్పుడు ఎవరికైతే కలక్టర్‌గారు పట్టాలిచ్చారో వారికి రెగ్యులరైజేషన్ క్రింద డబ్బులు వసూలు చేయమని చెప్పారు. కాని వారిని వేధిస్తున్నారు. మీరు అటువంటి ఇన్‌స్ట్రక్షన్స్ గవర్నమెంట్ తరపున మునిసిపల్ వారికి ఇవ్వడం జరిగిందా, లేదా? బి.ఆర్.ఎస్. పేరుతో రెగ్యులరైజేషన్ క్రింద ఎంత మొత్తం వసూలయింది? హైదరాబాదు, విజయవాడలలో ఎంత వచ్చిందో చెప్పాలి. అదే విధంగా వైశ్రాయ్ హోటల్ ప్రక్కన పది అంతస్తుల బిల్డింగ్ ఉంది. ఇది వక్ఫ్ బోర్డుకు సంబంధించిన ల్యాండ్‌లో మస్జీద్‌కు సంబంధించిన ల్యాండ్‌లో ఈ బిల్డింగ్ కట్టడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:– దట్ ఇస్యూ యూజ్ డిఫరెంట్.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఆ క్వశ్చన్ కూడా పోస్ట్‌పోన్ అయింది సర్. రెండున్నర ఎకరా లలో అక్కడ పది అంతస్తుల భవనం ప్రభాకరరెడ్డి రాజ్యసభ మెంబర్ నియమించడం జరిగింది.

Mr. Speaker:- That issue is different. Why do you deviate from the issue?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అది ఇంపార్టెంట్ సర్. రెగ్యులర్మైజ్ అయిందా, లేదా? దానికి పర్మిషన్ మునిసిపల్ కార్పొరేషన్ ద్వారా ఇచ్చారా, లేదా? ఇది మైనారిటీస్ స్థలం. మస్జీద్‌కు సంబంధించినది.

Mr. Speaker:- In what way that question is concerned here? If the Minister wants he can disclose it even though that is a different question.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇప్పుడైనా సమయం వచ్చింది కాబట్టి అడగనివ్వండి. రెండున్నర ఎకరాలలో 10 అంతస్తుల భవనం వితౌట్ పర్మిషన్ కట్టారు. ముఖ్యమంత్రికి దగ్గరైన రాజ్యసభ్ మెంబర్. దానికి ఏమయినా రెగ్యులర్మైజ్ చేశారా? మునిసిపల్ కార్పొరేషన్ వారు పర్మిషన్ ఇచ్చారా? మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

10.20 ఉ. శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ముత్తా గోపాల కృష్ణగారు కానీ, జువ్వయ్యచౌదరిగారు కానీ, రవీంద్రగారు కానీ, బి.ఆర్.ఎస్; ఎమౌంట్ ఎంత ఏమయినా ప్రభుత్వం వర్య తీసుకుంది అని అడిగారు. మునిసిపాలిటీలు కొన్ని లిమిటేషన్స్ వరకు భర్ను పెట్టుకుని అదనంగా ఎక్కువ డబ్బులు వచ్చినట్లయితే అయా కలెక్టర్స్‌తో చర్చ చేసి రోడ్స్ వెడనింగ్‌కు కానీ, ఫ్లయ్ ఓవర్స్‌కు కానీ, పార్క్స్‌కు కానీ, ప్లే గ్రౌండ్స్‌కు కానీ అలా కొన్ని నియమనిబంధనలు పెట్టి అయా మునిసిపాలిటీలకు, కార్పొరేషన్లకు మెమో నెం. 30551-ఎం/2/98, తేదీ 19.3.99 ద్వారా ఉత్తర్వులు పంపించాము. త్వరలోనే అమలులోకి వస్తుంది. గతంలో బి.ఆర్.ఎస్.ను వయొలేట్ చేసి కట్టారని రవీంద్రగారు చెప్పారు. కొన్ని మునిసిపాలిటీలలో ముందుగానే ఎక్కడెక్కడ అయితే డీవియేట్ అయి బిల్డింగ్స్ కట్టారో ఆ రికార్డ్స్‌ను కూడా తీసుకోమని చెబుతున్నాము. గౌరవ సభ్యులు రామస్వామిగారు మాట్లాడుతూ ఇవాళ రూ. 22 వేలని స్టేట్‌మెంట్‌లో చెప్పారని అన్నారు. రూ. 26 వేలలో రూ. 22 వేలు ఫారం-బి లో ఇచ్చారు మీగతా రూ. 4 వేలు ఏమి చేశారని అడిగారు. ఆ మీగతా రూ. 4 వేలు ఫారం-బిలో రాలేదు కాబట్టి ఇండివిడ్యువల్‌గా వాళ్ళందరికి కూడా నోటీసులు ఇస్తున్నాము. ఇవన్నీ రెగ్యులర్మైజ్ చేస్తూ ఎప్పటిలోగా ఇస్తారని రామస్వామిగారు అడిగారు. స్క్రూటినీ చేస్తున్నాము. ఎట్టి పరిస్థితులలోను జూన్ లోపల వాళ్ళందరిని రెగ్యులర్మైజ్ చేయమని అఫీషియల్‌గా వారికి ఆర్డర్ ఇవ్వడం జరుగుతుందని తెలియచేస్తున్నాను. గౌరవ సభ్యులు జనార్ధన్‌రెడ్డిగారు మాట్లాడుతూ కార్పొరేషన్‌లో ఎంత డబ్బులు వచ్చాయని అడిగారు. హైదరాబాద్ కార్పొరేషన్‌లో మొత్తం ఫారం-ఎ లో రూ. 26,336, ఫారం-బి లో రూ. 22,664 వచ్చాయి. మొత్తం ఫారం-ఎ, బి, కలుపుకుని నెటివరకు హైదరాబాద్ కార్పొరేషన్‌లో 28 కోట్ల 59 లక్షల 90 వేల 440 రూపాయలు బి.ఆర్.ఎస్. ద్వారా వచ్చింది. వంద గజాల లోపల న్యూ ఎఫ్.ఎస్.ఐ. క్వాలిటీ ప్రకారంగా ఇస్తున్నారా అని అడిగారు. న్యూ పాలసీ ఎఫెక్ట్ లోకి

వచ్చింది. వంద గజాలవరకు ఇండివిడ్యువల్‌గా వాళ్ళు సబ్‌కమిటీ చేసుకుని, డిక్లరేషన్ ఇచ్చుకుని వారు పెట్టుకోవచ్చు. అది అమలులోకి వచ్చిందనీ చెప్పి రామస్వామిగారికి తెలియ చేస్తున్నాను.

శ్రీ పి. రామస్వామి:– క్లియరెన్స్ ఎప్పటినుంచి అమలులోకి వచ్చింది?

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:– ఆ రోజునుంచే అమలులోనికి వచ్చింది. ఆ రోజు జి.ఓ. ఇచ్చాము. ఆ జి.ఓ. కాపీ, ఆ బుక్ ఇమీడియట్‌గా రామస్వామిగారికి పంపిస్తాను. జనార్ధన్‌రెడ్డిగారు వెంకాయ్ హోటల్ దగ్గర కట్టడం గురించి అడిగారు. అది ఈ ప్రశ్నకు సంబంధం లేదు కాబట్టి ఇండివిడ్యువల్‌గా వేరే ప్రశ్న వేస్తే సమాధానం చెబుతాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఇది ముఖ్యమైన ఇస్యూ సర్. ఇంతకు క్రితం ఇండివిడ్యువల్‌గా ప్రశ్న వేస్తే మంత్రి పోస్ట్‌పోన్ చేయించుకున్నారు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, మంత్రివర్యులను కోరుతున్నాను. అపోజిషన్ లీడర్ను ఈ ఇస్యూ మీద 304 ఇస్తే దానిని అడ్మిట్ చేసినప్పటికి కూడా మరి మంత్రిగారికి చెబుతున్నాను. 419 జీ.ఓ. 30.7.98 వరకు అవకాశం ఇచ్చిన తరువాత రాయతీ ఇవ్వ లేదనీ అంటున్నారు. రాయతీ ఇచ్చిన జి.ఓ.ను తమ దృష్టికి తెస్తున్నాను. జీ.ఓ.నెం. 7447/96/ఎం.ఎ/17–8–98, ఇది ఎక్కడిది అంటే శ్రీమతి ఆశాదేవి మొహతా అండ్ అదర్స్ కెరాఫ్ రఫీనోస్ అండ్ కంపెనీ, అబ్దుల్‌గండ్ ఏరియాలో వీళ్ళకు మాత్రమే ప్రత్యేకంగా జీ.ఓ. ఇచ్చారు. రోడ్డు వెడనింగ్ విషయంలో ఫారం–ఎ, బి, సబ్మిట్ చేసినారో ఆ 39 మందిని కాదని, శ్రీమతి ఆశాదేవి మెహతా అండ్ అదర్స్‌కు మాత్రమే ఇవ్వడంలో గల ఆంతర్యం ఏమిటి? నేను మొదలు చెప్పిన 313 జీ.ఓ. ప్రకారంగా కోటీశ్వరులకు ఇచ్చారు. 39 మందిలో వీరికి ఒక్కరికి ఇచ్చిన తరువాత ఇంక మిగిలిన 38 మందికి ఎందుకు ఇవ్వ కూడదు? వాళ్ళను ఎందుకు రిజక్ట్ చేసినారు? అందరు ఫ్లోర్ లీడర్స్ ఇచ్చిన 304 ను అడ్మిట్ చేశారు. కానీ సమాధానం రాలేదు. నేను మరల ఒకసారి తమద్వారా కోరేది ఏమీ టంటే ఎలాగు 39 మందిలో ఒకరికి ఇచ్చారు కాబట్టి మిగతా 38 మందికి ఇవ్వాలి. ఎందు కంటే ఇంక ఫర్‌దర్‌గా ఎవరు సబ్మిట్ చేసేది లేదు కాబట్టి మిగతా 38 మందికి ఇస్తే మన కార్పొరేషన్‌కు నష్టం లేదు. లాభమే వుంటుంది. వాళ్ళకు డబ్బు ఇచ్చే అవసరమే లేదు. అడ్జస్ట్‌మెంట్ చేసుకోమని తమద్వారా కోరుతున్నాను, కన్సిడర్ చేయండి.

(జి.ఓ. కాపీని గౌ॥ సభాపతికి సమర్పించారు)

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి:– అధ్యక్షా, ఎయిర్‌పోర్టు అథారిటీస్ అన్నక్ట్ చేసినప్పటికే అనధికృతంగా ఎత్తుగా వెంటిక్ సిటీని నిర్మించారు దినూసం ల్యాండ్ అయ్యేటప్పుడు చాలా ప్రమాదంగా వుంటుందని వారు చెప్పినా పర్మిషన్ లేకుంచానే గవర్నమెంట్ దానిని కట్టడం జరిగింది. ఒక ప్రెస్ మీట్‌లో ముఖ్యమంత్రిగారిని అడుగుతే సింగపూర్‌లో వున్నాయి.

ఇంకా ఇతర దేశాలలో వున్నాయని ఆయన ఉదాహరణలు చెప్పడం జరిగింది. అది వాస్తవమా, కాదా అనేది మంత్రిగారు చెప్పాలి. పర్మిషన్ లేకుండా హైటెక్ సిటీ కట్టడం జరిగింది. అమీర్‌పేటలో కానీ, కోఠీ సెంటర్‌లో కానీ, రూ. 2 లక్షలు పెనాల్టీ కట్టిన బిల్డర్ దానిని ఇప్పుడు రూ. 60 లక్షలు, లేదా రూ. 70 లక్షలకు అమ్ముకోగలుగుతున్నారు. అదే మారుమూల వున్న చిన్న పరిశ్రమలకు సంబంధించి అదే పెనాల్టీ విధిస్తే వాళ్లు ఏ విధంగా ఈ పరిశ్రమలను నడుపుకోగలరు? ఏదయినా పరిశ్రమలకు అపార్టుమెంట్స్‌తో సమానంగా పెనాల్టీని తగ్గించడానికి ప్రభుత్వం ఏమయినా యోచన చేస్తుందా? అదే విధంగా అధికారులు బి.ఆర్.ఎస్. స్కీము పేరుతో పూర్తిగా పీడిస్తున్నారు. ఈ స్కీము పేరుతో కోట్లాది రూపాయల మేరకు అవినీతి జరుగుతున్నది. దీని మీద ప్రభుత్వం ఏమయినా విచారణ చేస్తుందా? దానికి ఉదాహరణలు ఎన్నో వున్నాయి. వాటన్నిటిని ఇక్కడ చెప్పడం లేదు. కర్నూల్ నగరంలో వేధింపులు ఎక్కువగా వున్నాయి. పర్మిషన్‌లు వున్నా కూడా గృహస్థులను వేధించి డబ్బులు వసూలు చేయడంతో గృహస్థులు అక్కడ వుండలేని పరిస్థితి వస్తున్నది. అదే విధంగా గతంలో అక్రమంగా వేళ్లే పర్మిషన్స్ ఇచ్చి ఈ రోజు మరల పెనాల్టీ రూపంలో వాళ్లదగ్గర నుంచి వసూలు చేయడం ఏమిటి? పేద వాళ్లు, మధ్య తరగతి వాళ్లు నష్టపోతున్నారు. దీనిమీద ప్రభుత్వం చర్య తీసుకుంటుందా?

శ్రీ డి. నాగేందర్:– అధ్యక్షా, జి.ఓ.ఎం.ఎస్.నెం. 313 క్రింద రెగ్యులరైజేషన్ మీద ఇండివిడ్యువల్ అపార్టుమెంట్స్‌కు ఇవ్వడం జరిగింది. దారిద్ర్య రేఖకు దిగువన వున్న వారికి ఏవన్నా సపరేట్ రూల్స్ ఫ్రేమ్ చేశారా? ఎందుకు ప్రత్యేకంగా చెబుతున్నానంటే ఉదాహరణకు ఎన్.టి.ఆర్. ట్రస్ట్ పేరిట రోడ్ నెం. 1, బంజారాహిల్స్‌లో ఎలాంటి పర్మిషన్ లేకుండా కన్‌స్ట్రక్షన్ చేశారు. అలాంటి వాటికి పర్మిషన్స్ ఇవ్వకుండా చిన్న కన్‌స్ట్రక్షన్స్‌కు అవకాశం ఇస్తారా? ఇదే హౌస్‌లో గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక సందర్భంలో చెప్పడం జరిగింది. చిన్న వాళ్లు మునిసిపల్ కార్పొరేషన్ మట్టూ తిరగాలంటే ఇబ్బందులు కలుగుతున్నాయి; కాబట్టి ఆర్కిటెక్చర్‌కు మేము పర్మిషన్ ఇస్తున్నాము. 200 గజాలలోపల వున్న వాళ్లకు సెల్ఫ్ సర్టిఫికేట్ అవే వారు పర్మిషన్ తీసుకోవచ్చని చెప్పడం జరిగింది అన్నారు. ఇల్లీగల్‌గా కట్టిన బిల్డింగ్స్ రెగ్యులరైజ్ చేసుకోడానికి, స్లమ్ ఏరియాస్‌లో, మరియు వీకర్ సెక్షన్స్ కాలనీలలో వంద గజాల లోపల వున్న వారికి పర్మిషన్స్ ఇవ్వడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? వంద గజాలకు కానీ, రెండు వందల గజాలకు కానీ ఆర్కిటెక్చర్‌కు పర్మిషన్ ఇచ్చారా? ఇవ్వకపోతే ఎంత త్వరగా ఇస్తారు? ఎందుకంటే సామాన్య మానవుడికి కార్పొరేషన్ మట్టూ తిరగాలంటే ఇబ్బందులు కలుగుతున్నాయి. ఆర్కిటెక్చర్‌కు పర్మిషన్ ఇచ్చామని అంటున్నారు కాబట్టి ఎంతమందికి ఇచ్చారు?

10.30 ఉ శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):– స్పీకర్ సర్, ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్స్ రెగ్యులరైజ్ చేయడం గురించి ట్రిమ్ ఎక్స్‌టెండ్ చేస్తున్నారా? గవర్నమెంట్ పాలసీ ఏమిటో చెప్పండి? వక్ఫ్ ప్రాపర్టీ మీద ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్స్ వెలిశాయి. అలాగే వెంకాయ్ హోటల్ కూడా వక్ఫ్ ప్రాపర్టీ మీద వున్నది. అది డిమాలిష్

చేయుటకు ఆర్డర్ ఇస్తారా, లేదా? వక్ఫ్ ప్రాపర్టీ కనీసం కాపాడతారా, లేదా? వక్ఫ్ ప్రాపర్టీ అంటే అది ఏమయినా ఇండివిడ్యువలా?

మిస్టర్ స్పీకర్:– వక్ఫ్ ప్రాపర్టీస్‌కు సంబంధించి హౌస్ కమిటీ వున్నది· అది చూసుకుంటుంది·

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– హౌస్ కమిటీ రికమండేషన్స్ ఇంప్లిమెంట్ కావడం లేదు·

Mr. Speaker:- Then, shall I scrap the House Committee? I will ask the House Committee to enquire into it.

శ్రీ ఆర్· గాంధీ (వేపంజరి):– అధ్యక్షా, చాలావరకు రాష్ట్రంలోని మునిసిపాలిటీలలో ఎస్·సి·, ఎస్·టి·, బి·సి· మరియు మైనారిటీ కూలాలకు చెందిన వాళ్ళు అనేక సంవత్సరాలుగా ఇళ్ళు కట్టుకున్నారు కానీ ఇంతవరకు వాళ్ళకు పట్టాలు ఇవ్వలేదు· వాటిని రెగ్యులరైజ్ చేసుకోవాలంటే మార్కెట్ వ్యాల్యూ కట్టడానికి వాళ్ళకు ఆర్థిక స్థోమత లేకుండా చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు· అందుచేత వాళ్ళు మార్కెట్ వ్యాల్యూ కట్టకుండా పట్టాలు ఇచ్చే దానికి ప్రభుత్వం ఏమయినా చర్య తీసుకుంటుందా? మునిసిపాలిటీలలో టౌన్ ప్లానింగ్ అప్రూవల్ లేకుండా ఇళ్ళు కట్టుకున్నందున వీధులు లేకుండా ఇబ్బంది పడుతున్నారు కాబట్టి అలాంటి వాటిని సర్వే చేసి టౌన్ ప్లానింగ్ అప్రూవల్ చేయించి పట్టాలు ఇచ్చే దానికి ప్రభుత్వం ఏమయినా చర్య తీసుకుంటుందా?

శ్రీ బి· సత్యనారాయణమూర్తి:– అధ్యక్షా, బాల్‌రెడ్డిగారు మాట్లాడుతూ బి·ఆర్·ఎస్ వచ్చిన తరువాత జి·ఓ· ఇచ్చారు అన్నారు· అది వాస్తవం కాదు· 30·6·98 న ఎఫ్·ఎస్·ఐ· కమిటీ జరిగింది· ఆ పాలసీకి ముందు 27 కేసులు వస్తే 15 కేసులు రిజక్ట్ చేసి మిగతా 12 కేసులు క్లియర్ చేశాము·

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– వక్ఫ్ ప్రాపర్టీ కాపాడేబాధ్యత ప్రభుత్వానికి లేదా?

Mr. Speaker:- I will look into the matter. Please resume your seat. If the House Committee had submitted any recommendation, I will look into the matter.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– డిమాలిష్ చేస్తామని ప్రభుత్వాన్ని చెప్పమనండి·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, మేము అడిగిన దానికి జవాబు రాలేదు·

మిస్టర్ స్పీకర్:– జనార్ధన్‌రెడ్డిగారు కూర్చోండి· ప్రతి రోజు ఇలా అయితే ఎలాగ? దయచేసి కూర్చోండి· మీరు అడ్డంగా నిలబడడంలో మీనింగ్ లేదు· You are a Floor

Leader. Somebody has put the question. You came late. Now you claim something. Don't obstruct the proceedings.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– ఒక్కసారి మైక్ ఇవ్వండి సర్. మిన్న సబ్‌మిషన్ సర్.

Mr. Speaker:– I will look into the matter. If the House Committee had submitted any recommendation, I will look into it. This is my job.

శ్రీ జి. సత్యనారాయణమూర్తి:– అధ్యక్షా, 313 జీ.ఓ. ప్రకారంగా రోడ్డు వైడనింగ్ కేసులో ఎఫెక్ట్ అయిన వాళ్లు ఎవరయితే ప్రభుత్వం దగ్గరకు వచ్చారో వారికి కాస్ట్ ఆఫ్ వ్యాల్యూనుబట్టి కొంత ఎమౌంట్ డిడక్ట్ చేశాము. బద్దం బాల్‌రెడ్డిగారు చెప్పిన కేసు 313 జీ.ఓ. ప్రకారంగా రాలేదని వారు అడగడం జరిగింది. 313 జీ.ఓ. ప్రకారంగా వారికి ఆ రకమైన ఎగ్జంప్షన్ ఇచ్చాము. బిఫోర్ ఎఫ్.ఎస్.ఐ. పాలసీ 1.8.98కు ముందే ఇవ్వకూడదని చెప్పారు. ఎగ్జంప్షన్ ఇచ్చిన ఆయనకు బి.ఆర్.ఎస్.లోకి రావడం జరిగిందని అందుచేత బాల్‌రెడ్డిగారు చెప్పిన 39 కేసులు రోడ్డు వైడనింగ్‌లో పోయిన వాళ్లకు కూడా బి.ఆర్.ఎస్.లో ఎమౌంట్ తగ్గింది. 313 జీ.ఓ. ప్రకారంగా పెరిగింది. 419 జీ.ఓ. ప్రకారంగా తక్కువ వున్నది. ఈ 39 కేసులు కూడా బి.ఆర్.ఎస్. పాలసీ ప్రకారంగా రెగ్యులర్మైజ్ చేస్తామని తమద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. నాగేందర్‌గారు మాట్లాడుతూ వంద గజాల వాళ్లకు పర్మిషన్ ఇచ్చేది ఎఫెక్ట్‌లో లేదని అన్నారు. వారందరికి పుస్తకాలు జీ.ఓ. కాపీలు ఇస్తాను. ఎఫ్.ఎస్.ఐ. పాలసీ వచ్చిన తరువాత వంద గజాలు వున్న వారికి ఎంతమందికి పర్మిషన్ ఇచ్చింది, 300 గజాలు వున్న వారికి ఎంతమందికి పర్మిషన్ ఇచ్చింది బ్రేకప్ పంపిస్తాను. జనార్ధన్‌రెడ్డిగారు మాట్లాడుతూ వక్ఫ్ ప్రాపర్టీ గురించి అడిగారు. వక్ఫ్ ప్రాపర్టీకి సంబంధించి హౌస్ కమిటీ వున్నది. హౌస్ కమిటీతో కనుక్కుంటామని తమద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. బి.ఆర్.ఎస్. స్కీము రాకముందు స్లమ్ ఏరియాలలో 200 స్క్వేర్ యార్డ్స్ లోపుగా జీ.ఓ. వున్నది. బి.ఆర్.ఎస్.లో రూ. 15 లు తగ్గించాలని వచ్చిన తరువాత ఆ జీ.ఓ. కంటే ఇది తక్కువగా వున్నది. ఈ జీ.ఓ.లు వస్తే కాని, పాత జీ.ఓ.లు 313 కానీ, అంతకుముందు వున్నది 483 కానీ ఇవన్నీ స్టాప్ష్ అవుతాయి. క్రొత్త బి.ఆర్.ఎస్. ప్రకారంగా 200 స్క్వేర్ యార్డ్స్ కన్నా తక్కువ వున్న స్లమ్ ఏరియాలో అందరు కూడా ఈ బి.ఆర్.ఎస్. పాలసీ బాగుందని చెప్పడం జరిగింది. ఆ ప్రకారంగా వారిని కూడా ఈ బి.ఆర్.ఎస్. పాలసీలో రమ్మని గౌరవ సభ్యులు జనార్ధన్‌రెడ్డిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, స్లమ్ ఏరియాలో 60 గజాలకు, 80 గజాలకు ఇలా కలెక్టర్‌గారు పట్టాలు ఇచ్చినందువలన అక్కడ పేదవారు ఇళ్లు కట్టుకోవడం జరిగింది. వాళ్లు పేదవాళ్లు, దళితులు, ఆర్థికంగా వెనుకబడని వాళ్లని పట్టాలు ఇచ్చారు. ఇందిరా నగర్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, లక్ష్మీనరసింహానగర్, రహమత్‌నగర్ ఇలాంటి మురికి

వాడలలో పట్టాలు ఇచ్చిన తరువాత ఇళ్లు కట్టుకోవడం జరిగింది. గవర్నమెంట్ స్థలాలు ఉచితంగా ఇచ్చిన తరువాత వాళ్లు ఇళ్లు నిర్మించుకున్న తరువాత మరల ఈ స్కీము క్రింద డబ్బులు వసూలు చేయడం ఏమిటి? ఈ ప్రభుత్వంలో వున్న వారికి కావలసిన వాళ్లకు సహాయపడుతున్నది. వారికి కావలసిన వాళ్లకు అన్ని రిలాగేషన్స్ వున్నాయి. పేదవాళ్లు ఇళ్లు మాత్రము బుల్డోజర్స్ పెట్టి కూలగొట్టడం జరుగుతున్నది. గతంలో కూడా దీని మీద ప్రశ్న వేయడం జరిగింది. వెస్టాయ్ హోటల్ దగ్గర రాజ్యసభ మెంబర్ ప్రభాకర రెడ్డిగారు 10 అంతస్థుల బిల్డింగ్ ముస్లిం గ్రేవ్‌యార్డ్‌లో కట్టారు. సెక్రటేరియట్ దగ్గర అన్‌ఆథరైజ్డ్‌గా బిల్డింగ్ కట్టారు. ఇలాంటి బిల్డింగ్స్ అన్నిటికి పర్మిషన్స్ ఇచ్చారు. అధికారంలో వున్న పార్టీకి కావలసిన వాటి విషయంలో ఏమీ మాట్లాడడం లేదు. అలాంటి వారి మీద ఎందుకు చర్య తీసుకోవడం లేదు? 10 అంతస్థులకు ఏ విధంగా పర్మిషన్ ఇచ్చారు? ఈ ప్రభుత్వం మెజారిటీస్‌ను సపోర్టు చేస్తే ప్రభుత్వం గదా, మరి ముస్లిం గ్రేవ్ యార్డ్‌లో ఎలా కట్టనిచ్చారు? యు.ఎల్.సి. ల్యాండ్‌లో కానీ, వక్ఫ్ బోర్డు ప్రాపర్టీలో కానీ మేము ఎవ్వరికి పర్మిషన్ ఇవ్వలేదు. పర్మిషన్ ఇచ్చే ముందు అవన్నీ క్లియర్‌గా చూసుకుని ఈ రోజు ఇవ్వడం జరిగింది.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– వక్ఫ్ బోర్డు ప్రాపర్టీస్ విషయం చెప్పమనండి.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:– వక్ఫ్ ప్రాపర్టీస్ విషయానికి సంబంధించి హౌస్ కమిటీ వున్నది. అది చూస్తుంది. ఎఫ్.ఎస్.ఐ. పాలసీ రాకముందు గవర్నమెంట్‌కు ఆ పవర్స్ వుండేవి. కాంగ్రెస్ ప్రభుత్వం కానీ, తెలుగుదేశం ప్రభుత్వం కానీ ఆరోజు అధికారాలు వుండబట్టి అదనపు ఎఫ్.ఎస్.ఐ. ఇచ్చారు. ఈ పాలసీ వచ్చిన తరువాత మేము ఏ ఒక్కరికి ఒక ఎఫ్.ఎస్.ఐ. కూడా అదనంగా ఇవ్వలేదని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. రామస్వామి:– అధ్యక్షా,....

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– స్పీకర్ సర్....

మిస్టర్ స్పీకర్:– ఆల్‌రెడీ ఒక గంట అయిపోయింది.

శ్రీ పి. రామస్వామి:– చాలా ముఖ్యమైన ఇస్యూ సర్.

మిస్టర్ స్పీకర్:– రామస్వామిగారు దయచేసి కూర్చోండి.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– ఎక్స్‌టెన్షన్ ఇస్తారా, లేదా చెప్పమనండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– స్లమ్ ఏరియాస్‌లో వున్న వాళ్ల విషయంలో ఎక్స్‌టెన్షన్ ఇస్తారా, లేదా?

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- ఎక్స్‌టెన్షన్ ఇచ్చే ప్రసక్తి లేదు.

10.40 ఉ. శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- సార్, నేను అడిగిన దానికి సమాధానం రాలేదు.

Mr. Speaker:- What is this? Otherwise, I will say that all the questions are deemed to have been answered. ఒక్క క్వశ్చన్‌కే గంట టైమ్ తీసుకొంటే ఎట్లా?

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- నాకు సమాధానం రాలేదు....

Mr. Speaker:- You cannot expect reply for everything.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- కోట్ల రూపాయలు దండుకోంటున్నారు....

Mr. Speaker:- If this is the situation, I have to say that all the questions are deemed to have been answered.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- నేను ప్రొటెస్ట్ చేస్తాను సార్....

Mr. Speaker:- Yes, what is your protest?

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- రాష్ట్రంలో రెండు లక్షల చిన్న పరిశ్రమలు దీనివల్ల నష్టపోతున్నాయి. బి.ఆర్.ఎస్. క్రింద బిల్డర్స్ అందరికీ పెనాల్టీ విధించడం జరుగుతున్నది. పర్మిషన్ వచ్చిన తరువాత కూడా అధికారులు వెళ్ళి ఎక్కువ వసూలు చేస్తున్నారు. అటువంటి అధికారులపైన యాక్షన్ తీసుకొంటారా అంటే దానికి సమాధానం రాలేదు. విపరీతంగా కోట్ల రూపాయలు దండుకొంటున్నారు. ఈ బి.ఆర్.ఎస్.క్రింద ప్రభుత్వమే దీనిని ప్రోత్సహిస్తున్న దేమో అనే అనుమానం కూడా వస్తున్నది. దాని మీద సర్కెనటువంటి స్పందన లేదు. ఈ బి.ఆర్.ఎస్. హైదరాబాద్‌లో కానివ్వండి, వివిధ, మునిసిపాలిటీలలో, కానివ్వండి జరుగు తున్న దారుణాలు భయంకరంగా వున్నాయి. వారి దగ్గర బి.ఆర్.ఎస్. బుక్స్ ఉన్నప్పటికే అధికారులు వెళ్ళి లక్షలాది రూపాయలను వసూలు చేస్తున్నారు. దీనిమీద ఎంక్వయిరీ కమిటీ వేయాలని నేను ప్రభుత్వాన్ని అడిగాను. దానికి సమాధానం రాలేదు.

Mr. Speaker:- It is not for an enquiry.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అధికారులు చేస్తున్న అవినీతి కార్యక్రమాల మీద ఎంక్వయిరీ కమిటీ వేస్తారా లేదా చెప్పమనండి.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా. ఇంతకుముందే లక్ష్మీపార్వతిగారికి చెప్పాను.... ఎక్కడ డీవియేషన్ ఉన్నా....

Mr. Speaker:- You please say whether you are for enquiry or not.

Sri B. Satyanarayana Murthy:- If there is any specific case I will take action అని చెప్పాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- నేను ప్రొటెస్ట్ చేస్తున్నాను.

Mr. Speaker:- What is your protest? You should keep in mind the importance of the time.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- వీన్న పరిశ్రమలకు అన్యాయం జరుగుతున్నది. రెండు లక్షల పరిశ్రమలకు.....

Mr. Speaker:- O.K. yhou protest. Whatever you want....

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- సార్, నేను అడిగిన ప్రశ్నకు సరైన సమాధానం రాలేదు. జరుగుతున్న అవకతవకల మీద ఎంక్వయిరీ జరిపించడానికి ప్రభుత్వం ముందకు రావడంలేదు. అదే విధంగా వైశ్రాయ్ హోటల్ దగ్గర వక్ఫ్ బోర్డు ఆస్థులను ఆక్రమిస్తూ ఎం.పి. అయిన ప్రభాకరరెడ్డికి పర్మిషన్ ఇచ్చిన మాట వాస్తవం. దానిమీద విచారణ జరిపేందుకు కూడ ప్రభుత్వం ముందుకు రావడంలేదు. అటువంటి అవినీతి పనులను ప్రభుత్వమే చేయిస్తూ రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతున్నది. వీటి అన్నింటికి నిరసనగా నేను వాకట్ చేస్తున్నాను.

(శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి సభ నుండి వాకౌట్ చేశారు)

బియ్యం మిల్లులకు పారిశ్రామిక విద్యుత్ కనెక్షన్లు

273—

*9038-(ఎక్స్)– సర్వశ్రీ డి.కె. భరతసింహారెడ్డి, పి. పురుషోత్తమరావు (సిరిపూర్), ఎం.ఎ.గఫూర్, వై. కిష్టారెడ్డి (కల్యకుర్తి), బద్దం బాల్‌రెడ్డి, కె. ప్రకాష్ రెడ్డి (అలంపూర్), ఎ.జె.వి.బి. మహేశ్వర రావు (అల్లవరం), కె. సుబ్బరాజు (విజయవాడ-పడమర):- ఇంధన శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలలో బియ్యం మిల్లులకు ఎన్ని పారిశ్రామిక విద్యుత్ కనెక్షన్లు ఇచ్చారు;

(ఆ) పారిశ్రామిక ప్రయోజనార్థం వినియోగమవుతున్న విద్యుచ్ఛక్తి పరిమాణమెంత?

ఇంధనశాఖ మంత్రి (శ్రీ కె. రామచంద్రారాజు):- (అ) రంగారెడ్డి, హైదరాబాదు జిల్లాలలోనే రైసు మిల్లులకు 201 పారిశ్రామిక విద్యుత్ కనెక్షన్లను ఇవ్వడమయింది.

(ఆ) పారిశ్రామిక వినియోగం కోసం నెలకు విద్యుత్ సగటు వినియోగం ప్రతి మిల్లుకు 7320 కె.డబ్ల్యూ.హెచ్.

శ్రీ డి.కె. భరతసింహారెడ్డి:– నేను అడిగిన క్వశ్చన్ ఒక్కటి, ఇక్కడ అచ్చు అయిన క్వశ్చన్ ఒకటి. రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో రైస్ మిల్లర్స్ చేస్తున్న అరాచకాల గురించి అడిగితే, క్వశ్చన్ మొత్తం తారుమారు చేశారు. నేను అడిగిన క్వశ్చన్‌కు, ఇక్కడ అచ్చు అయిన దానికి అసలు పొంతనే లేదు. రైస్ మిల్లర్స్ వారియొక్క కరెంట్ కండిషన్ అధారంగా లెవీ కదుతున్నారా లేదా అని అడిగాను. ఎందుకంటే సోఫ్ట్ క్రషింగ్ యూనిట్స్ తదితర యూనిట్ల నుండి మనం సీనరేజ్ తదితర లెవీలు వాళ్లయొక్క కరెంట్ కంజంప్షన్ అధారంగా వసూలు చేస్తుంటాం. లెవీ వసూళ్ల విషయంలో ఈ రైస్ మిల్స్‌కు ప్రత్యేకంగా ఏదైన ఎంగ్మంప్షన్ ఉందా? అసలు ఈ క్వశ్చన్‌కు అన్సర్ చెప్పవలసింది సివిల్ సప్లయిస్ మినిస్టర్‌గారు. కాని ఎలక్ట్రిసిటీ మినిస్టర్‌తో చెప్పించారు. రైస్ మిల్లర్స్ నుండి కరెక్ట్‌గా లెవీ వసూలు చేసినట్లయితే ఈ రోజు కిలో 18 రూ.లకు అమ్ముతున్న బియ్యాన్ని 14 రూ.లకే అమ్ముడానికి వీలుంటుంది.

మిస్టర్ స్పీకర్:– మీరు మూడు డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించిన క్వశ్చన్స్ ఒకటేసారి చేశారు. We have divided that into three parts. One part has come now and for the remaining parts, you please till July, 1999.

శ్రీ కె. రామచంద్రరాజు:– నేను క్వశ్చన్ ప్రకారమే సమాధానం చెప్పాను. అయితే గౌరవ సభ్యులు వేర్వేరు డిపార్ట్‌మెంట్లకు సంబంధించిన క్వశ్చన్ వేశారు. రైస్ మిల్లులకు కరెంట్ కనెక్షన్ ఇచ్చే విషయం చెప్పాను.....

శ్రీ డి.కె. భరతసింహారెడ్డి:– కరెంట్ కనెక్షన్స్ విషయమ్మె నాకు ఏమీ అభ్యంతరం లేదు. కాని రైస్ మిల్లర్స్ చేస్తున్న అరాచకాల గురించే అడిగాను.

Mr. Speaker:– That is a different question.

Question No. 274 (8582) is postponed at the request of the Member. Question No.8695, Minister for Municipal Administration.

పై ఓవర్‌పై వ్యయం

275——

*8695– సర్వశ్రీ ఎం. కోదండరెడ్డి, పి. జనార్ధన్‌రెడ్డి, డి. నాగేందర్, కె.ఆర్. సురేష్‌రెడ్డి (బాలకొండ):– పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాద్ వంటి పెద్ద నగరాలలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలెవ్వి;

(ఆ) హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణాలలో నిర్మాణంలో వున్న ఫ్లై ఓవర్లపై చేస్తున్న వ్యయమెంత;

(ఇ) అందులో రాష్ట్ర, కేంద్రప్రభుత్వాల దామాషా వాటా ఎంత?

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:– (అ) విపరీతమైన రద్దీని నియంత్రించడానికిగాను ప్రభుత్వం రింగురోడ్డును, బైపాస్ రోడ్లను, ఫ్లై ఓవర్లను నిర్మించడం, బోకు మార్కెట్లను తరలించడం, రోడ్లను వెడల్పు చేయడం వంటి మొదలైన అనేక చర్యలను తీసుకున్నది.

(ఆ) విజయవాడ, విశాఖపట్నంలలో ఫ్లై ఓవర్లు ఏవీ నిర్మాణంలో లేవు. హైదరాబాదులో మెగాసిటీ ప్రాజెక్టుల క్రింద రూ.81.60 కోట్ల అంచనా వ్యవయానికి గాను రూ.31.60 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది.

(ఇ) మెగాసిటీ ప్రాజెక్టు క్రింద ఫ్లై ఓవర్లకు అయ్యే వ్యయాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సమానంగా భరిస్తాయి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– అధ్యక్షా, అయిదారు ప్రశ్నలున్నాయి. వాటన్నింటికి జవాబు చెప్పాలి. ఎందుకంటే సెంట్రల్, స్టేట్ గవర్నమెంట్లకు సంబంధించిన ప్రాజెక్టు ఇది. ఒకటి, ఈ ఫ్లై ఓవర్ నిర్మాణాలు చేయడానికి ఏదైన సంస్థలతో సర్వే చేయించారా? రెండవది, ఆ సర్వే రిపోర్టును, నాకు తెలిసినంతవరకు ఒక సర్వేనేమో కాకతీయ యూనివర్సిటీ స్టూడెంట్స్‌తో చేశారు, మరొకటి హైదరాబాద్ పోలీసు సంస్థతో ఉన్న ట్రాఫిక్ విభాగం చేసింది. ఈ రెండూ కాకుండా అదనంగా ఇంకే సంస్థతో అయినా సర్వే చేయించారా? చేయించినట్లయితే, ఆ సర్వే రిపోర్టును సభ ముందు పెడతారా? మూడవది, చార్మినార్ చౌరస్తా వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణానికి ఏమైన ప్రపోజల్ ఉందా? నాలుగవది, ట్రాఫిక్‌ను కంట్రోలు చేయడానికి ఇదివరకు ఎల్.ఆర్.టి. సిస్టంను కేంద్రప్రభుత్వం అమోదించింది. ఆ ప్రాజెక్టును ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? దాని గురించి సర్వే సంపూర్ణంగా జరిగిందా? అయిదవది, రోడ్ వెడనింగ్ విషయంలో స్పెసిఫిక్‌గా ఒక ప్రశ్నను మీద్వారా అడుగుతున్నాను. రోడ్ వెడనింగ్ విషయంలో నేను ప్రభుత్వానికి బాగా సహకరించాను. చార్మినార్ చౌరస్తా నుండి ఇందిరాపార్కువరకు పోయే రోడ్డులో జవహర్ నగర్‌దగ్గర లేబర్ కాలనీ ఉంది. అక్కడ రోడ్ వెడనింగ్ చేయడానికి నాలుగైదు సమావేశాలు జరిపి, కమీషనర్ ఆఫ్ మున్సిపల్ కార్పొరేషన్‌తో అనేక ఒప్పందాలు చేసుకున్నాం. నష్టపరిహారం ఇస్తామన్నారు. అది ఇంతవరకు చెల్లించలేదు. అదే విధంగా అల్టర్‌నేటివ్

ల్యాండ్స్ ఇస్తామన్నారు. వ్రాతపూర్వకంగా మాకు, కమీషనర్‌కు మధ్య ఒప్పందం కుదిరింది. ఆ ఒప్పందాలేవి ఇంతవరకు అమలుజరపలేదు. ఇప్పటికీ వారిని సతాయిస్తున్నారు. వెంటనే నష్టపరిహారం చెల్లించాలి. నేను అడిగిన వీటన్నింటికి జవాబు చెప్పవలసిందిగా గౌ. మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:– అధ్యక్షా, 'హార్బన్' సంస్థతో సర్వే చేయించాం. చార్మినార్ చౌరస్తా దగ్గర ఫ్లై ఓవర్ నిర్మాణ ప్రతిపాదన ఉందా అని గౌ. సభ్యులడిగారు. వాస్తవానికి ముందు అనుకున్న ప్రకారంగా ఫ్లై ఓవర్స్‌ను ఏయిర్‌పోర్ట్ నయాపూల్, సి.టి.ఓ., హరిహర కళాభవన్, తార్నాక, మసాబ్‌ట్యాంక్, బషీర్‌బాగ్, తెలుగుతల్లి విగ్రహంవద్ద, నారాయణగూడ, సంజీవయ్యపార్కు, అమీర్‌పేట, పంజాగుట్ట, విశ్వేశరయ్య కూడలి, మోజాంజాహి మార్కెట్, చాదర్‌ఘాట్, నల్లొండ క్రాస్ రోడ్స్ వద్ద కట్టాలను కొన్నాం. అదే విధంగా ఎల్.ఆర్.టి. గురించి సభ్యులడిగారు. ఫ్లై ఓవర్స్, ఎల్.ఆర్.టి. రెండూ నిర్మించినట్లయితే కోఆర్డినేషన్ కష్టం అని, కొన్నిచోట్ల ఫ్లై ఓవర్ నిర్మాణాలను నిలుపుదల చేశాం. ఎల్.ఆర్.టి.ని ముందుగా మోజాంజాహి మార్కెట్ నుండి దిల్‌సుక్ నగర్‌వరకు నిర్మించాలనుకొన్నారు. అది ఆర్.అండ్ బి. డిపార్టుమెంట్ వాళ్లు ఐ. అండ్ ఎల్. సంస్థతో సర్వే చేయించడానికి ఒప్పందం కుదుర్చుకున్నారు వారి దగ్గర నుండి రాగానే ప్రభుత్వపరంగా సమగ్రంగా చర్చ జరుగుతుందని తెలియ చేసుకొంటున్నాను.

10.50 ఉ. రోడ్డు వెడెనింగుకి నష్టపరిహారంగా ఎం.సి.హెచ్. గత సంవత్సరంలో రూ.10 కోట్ల 50 లక్షలు యివ్వడం జరిగింది అధ్యక్షా.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– అధ్యక్షా, నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను మేము పూర్తిగా సహకరించాము. కాని దానికి భిన్నంగా నష్టపరిహారం జపహరునగరులో యివ్వలేదు. ఆల్టర్నేట్ ల్యాండు కూడా యివ్వలేదు. వారు కార్మికులు, పేదవారు. కమీషనరు, రెసిడెంట్సు మధ్య ఒప్పందం జరిగింది. జరిగి 3 సంవత్సరాలయింది. మరి అక్కడ హౌరాస్‌మెంట్ చేస్తున్నారు.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:– అధ్యక్షా అది వాస్తవం. పేమెంటు జరగాల్సి ఉంది. త్వరలోనే ఎం.సి.హెచ్. అంగీకరించిన విధంగా పేమెంటు చేస్తాము.

వ్యవసాయ మార్కెట్ కమిటీల పనితీరులో మార్పులు

276-

*9007– శ్రీ ఎన్. ప్రసన్న కుమార్‌రెడ్డి (కొవ్వూరు), శ్రీమతి వై. సీతాదేవి (ముదినేపల్లి), సర్వశ్రీ ఎస్. అంజనేయులు (ఎల్లారెడ్డి), శేతంశెట్టి వెంకటేశ్వరరావు (ఎల్లవరం), చిక్కాల రామచంద్రరావు (తాళ్లరేవు), ఎ.వి. సూర్యనారాయణరాజు (రాజోల్), జి.వి. శ్రీనాథరెడ్డి (వీలేరు), జి. విజయరామారావు (గజ్వేల్), ఆర్. వందే శేఖర్‌రెడ్డి:– మార్కెట్ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) స్వేచ్ఛాయుతమైన, న్యాయబద్ధమైన వాణిజ్య కార్యకలాపాలు సాగేటట్లు చూచుటకు, రైతులకు గిట్టుబాటు ధరలు లభించేటట్లుగా మార్గమేర్పరిచేందుకుగాను వ్యవసాయ మార్కెట్ కమిటీలలో ప్రభుత్వం మార్పులను ప్రవేశ పెట్టనున్న విషయం వాస్తవమేనా;

(ఆ) దేశం మొత్తం మీద సరుకుల ధరలను సూచించేందుకు కంప్యూటర్ స్క్రీనింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేయడం, శీతల గిడ్డంగిని నెలకొల్పడం ఆ మార్పులలో చేరివున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, అది ప్రస్తుతం ఏ దశలో నున్నది;

(ఈ) వివరాలను సభా సమక్షంలో వుంచగలరా?

మార్కెటింగ్ శాఖమంత్రి (శ్రీ వై. ఎల్లారెడ్డి):– (అ) అవునండీ.

(ఆ) అవునండీ.

(ఇ) 87 వ్యవసాయ మార్కెటు సంఘాలను కంప్యూటరీకరించే పనిని ఇంతవరకు చేపట్టడమయింది. నిర్వహణలో ఉన్న అన్ని వ్యవసాయ మార్కెటు సంఘాలనుండి ప్రతిరోజూ ధరలను సేకరించడం జరుగుతున్నది. రైతుల ప్రయోజనంకోసం, నిర్వహణలోఉన్న అన్ని మార్కెటు సంఘాలకు ఈ సమాచారాన్ని అందజేయడానికి వర్యలు తీసుకోవడం జరుగుతున్నది. గుంటూరులోను, హైదరాబాదులో గడ్డి అన్నారం వద్ద కోల్డ్‌స్టోరేజ్ ప్లాంటులను ఏర్పాటు చేయడమయింది. వరంగల్లు వద్ద 2 ప్లాంటులు నిర్మాణంలో ఉన్నాయి. 11 వ్యవసాయ మార్కెటు సంఘాలవద్ద కోల్డ్ స్టోరేజ్‌ప్లాంటులను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు అందాయి.

(ఈ) ఈ కంప్యూటరైజేషన్ కార్యక్రమాన్ని వర్తింపచేసే వ్యవసాయ మార్కెటు సంఘాలు, కోల్డ్‌స్టోరేజ్ యూనిట్లను ఏర్పాటుచేసే సంఘాల జాబితాను సభాసమక్షంలో ఉంచడమయింది. (అనుబంధము–1)

అనుబంధము – 1

1వ దశ :

1వ దశ క్రింద కంప్యూటరైజ్డ్ చేసిన వ్యవసాయ మార్కెటు సంఘాలు క్రింది విధంగా ఉన్నాయి:–

1.	వ్యవసాయ మార్కెటు సంఘం	గుంటూరు
2.	వ్యవసాయ మార్కెటు సంఘం	వరంగల్లు
3.	వ్యవసాయ మార్కెటు సంఘం	హైదరాబాదు

4.	వ్యవసాయ మార్కెటు సంఘం	ఆదోని
5.	వ్యవసాయ మార్కెటు సంఘం	నిజామాబాదు

2వ దశ :

2వ దశ క్రింద కంప్యూటరైజ్డ్ చేసిన వ్యవసాయ మార్కెటు సంఘాలు క్రింది విధంగా ఉన్నాయి:–

1.	వ్యవసాయ మార్కెటు సంఘం	ఆదిలాబాదు
2.	వ్యవసాయ మార్కెటు సంఘం	భైంసా
3.	వ్యవసాయ మార్కెటు సంఘం	కరీంనగర్
4.	వ్యవసాయ మార్కెటు సంఘం	సూర్యాపేట
5.	వ్యవసాయ మార్కెటు సంఘం	మహబూబ్‌నగర్
6.	వ్యవసాయ మార్కెటు సంఘం	కర్నూలు
7.	వ్యవసాయ మార్కెటు సంఘం	ఖమ్మం
8.	వ్యవసాయ మార్కెటు సంఘం	దుగ్గిరాల
9.	వ్యవసాయ మార్కెటు సంఘం	మిర్యాలగూడ
10.	వ్యవసాయ మార్కెటు సంఘం	కేసముద్రం
11.	వ్యవసాయ మార్కెటు సంఘం	హైదరాబాదు (గడ్డి అన్నారం)
12.	వ్యవసాయ మార్కెటు సంఘం	హైదరాబాదు (మహబూబ్ మాన్షన్)

3వ దశ:

3వ దశ క్రింద కంప్యూటరైజ్డ్ చేసిన వ్యవసాయ మార్కెటు సంఘాలు క్రింది విధంగా ఉన్నాయి:–

1.	భువనగిరి	11.	జనగాం
2.	శ్రీరామన్నపేట	12.	సుల్తానాబాదు
3.	బోయిన్‌పల్లి	13.	హిందూపురం
4.	ఎమ్మిగనూరు	14.	కదిరి
5.	కడప	15.	ధర్మవరం
6.	జమ్మికుంట	16.	రాజమండ్రి
7.	జగిత్యాల	17.	పర్చూరు
8.	పెద్దపల్లి	18.	విజయవాడ
9.	నంద్యాల	19.	మచిలీపట్నం
10.	అనంతపురం	20.	నల్గొండ

21. పాలకొల్లు
22. కామారెడ్డి
23. అముదాలవలస
24. వీర్ఘారు
25. విజయనగరం
26. పాకాల
27. నక్కోకల్లు
28. టి.పి. గూడెం
29. జగ్గయ్యపేట
30. కొత్తపేట
31. బాన్స్‌వాడ
32. శ్రీకాకుళం
33. నందిగామ
34. అద్దంకి
35. నర్సీపట్నం
36. దేవరకొండ
37. పనపర్తి
38. నూజీవీడు
39. అంబాజీపేట
40. బోధన్
41. అనకాపల్లి
42. హొన్నుడుటారు
43. తిరుమలగిరి
44. చెనాలి
45. నెల్లూరు
46. బోధ్
47. తుని
48. షాద్‌నగర్
49. జె.ఆర్.గూడెం
50. ఏలూరు
51. మార్కాపురం
52. ఒంగోలు
53. మద్దూరు
54. బాదేపల్లి
55. ఉట్నూరు
56. మంచిర్యాల
57. పేర్యాల
58. సీడ్‌పేట
59. గుంటూరు
60. పలాస
61. భీమునిపట్నం
62. కాండూరు
63. మహబూబాబాదు
64. గంగాధర
65. మెట్‌పల్లి
66. కోరుట్ల
67. ఎల్లందు
68. సిర్పూర్
69. వీడ్నం
70. నర్సంపేట

సంక్షిప్తి

1వ దశ	5
2వ దశ	12
3వ దశ	70
మొత్తం:	87

ఇప్పటికే నిర్మాణం చేసిన కోల్డ్ స్టోరేజీ స్టాంటర్లు:–

1. గుంటూరు
2. గడ్డి అన్నారం (పండ్ల మార్కెట్)

పనులు కొనసాగుతున్న కోల్డ్ స్టోరేజి ప్లాంట్లు:–

1. వరంగల్లు – 2, 1. సికింద్రాబాద్, 2. పాయివేటు

ప్రతిపాదించిన కోల్డ్ స్టోరేజి ప్లాంట్లు:–

1.	ఒంగోలు	2
2.	విశాఖపట్నం	1
3.	తాడేపల్లిగూడెం	1
4.	బాపట్ల	1
5.	వీలుకలూరిపేట	1
6.	సిద్దిపేట	1
7.	ఎస్. బి. నగర్	1
8.	పుంగనూరు	1
9.	హిందూపురం	1
10.	విజయవాడ	1
	మొత్తం :	11

శ్రీ ఎన్. ఆంజనేయులు:– అధ్యక్షా, రాష్ట్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీలను కంప్యూటరైజు చేశాక రైతులకు చాలా లాభాలు తీసుకువచ్చినందుకు ధన్యవాదాలు. ఈ వ్యవసాయ మార్కెట్ కమిటీలలో సెస్సును ఉన్న కమీషను ఏజెంట్ను లక్షలాది రూపాయలు రైతులకు చెల్లించవలసినవి చెల్లించకుండా పారిపోతున్నారు. నిజామాబాదు జిల్లాలో ఈ విధంగా చాలా అవకతవకలు జరుగుతున్నాయి. రైతులను యిటువంటి మోసాలనుంచి రక్షించడానికి, ప్రత్యేకమైన చర్యలు తీసుకుని రైతులకు చెల్లింపులు జరిగేలా ఏ విధమైన చర్యలు తీసుకుంటారు?

శ్రీ వై. ఎల్లారెడ్డి :– అధ్యక్షా, నిజామాబాదు జిల్లాలో కొన్ని సంఘటనలు జరిగిన మాట వాస్తవం. ఇప్పుడు ఖచ్చితంగా రోజూ పేమెంటు యివ్వడం జరుగుతోంది. ఇకముందు యిటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నాము.

మార్కేరులో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల

277—

*8947– సర్వశ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ), సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల), పి. నాగేశ్వరరావు, డి. చినమల్లయ్య (ఇందుర్తి), జి. మల్లేష్ (అసిఫాబాద్), కె. సుబ్బరాజు, కె. రామకృష్ణ (అనంతపూర్), వి. అబ్బయ్య (ఎల్లందు), జి.ఎం.ఎన్.వి. ప్రసాద్ (తాడికొండ), సీహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్), వి. నారాయణ రావు (మన్‌గోడ్), ఎం. ఆంజనేయులు, జి. యాదగిరి రెడ్డి (రామన్నపేట):– వ్యవసాయ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఇ) పశ్చిమ గోదావరి జిల్లా, మార్టేరులో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను స్థాపించే ప్రతిపాదన ఏదైనా వున్నదా?

(ఈ) ఆ విషయమై పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఎం.పీ.లు, ఎం.ఎల్.ఏ.లు అందరూ ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించిన విషయం వాస్తవమేనా;

(ఇ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలేమిటి?

వ్యవసాయ శాఖమంత్రి (శ్రీ కె. విద్యాధరరావు):– (ఆ) అవునండీ. పశ్చిమ గోదావరి జిల్లాలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను నెలకొల్పే ప్రతిపాదన ఉంది. అది పరిశీలనలో ఉంది.

(ఆ), (ఇ) లేదండీ. అయితే, ప్రతిపాదించిన కళాశాలను కొవ్వూరు లేదా మార్టేరులలో నెలకొల్పే నిమిత్తం పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన ఇద్దరు ఎం.ఎల్.ఏలు ప్రభుత్వానికి వేరువేరుగా విజ్ఞాపనలు చేశారు.

శ్రీ వంకా సత్యనారాయణ:– అధ్యక్షా, క్వొశ్చన్ అవర్ చాలా లేటయింది. ముఖ్యమంత్రిగారు. ఆయన ఒకటి మరిచిపోయారు. ముఖ్యమంత్రిగారు గతంలో తాడేపల్లిగూడెంలో రైతు సదస్సులో పాల్గొన్నప్పుడు 50 వేల పట్టాలు యిందు చెప్పారు, మార్టేరులో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీ పెట్టే స్థితిలోను ఉంటామని అన్నారు. 3 ఇండి ఎప్పుడైతే, ఎం.పీ.లు మెజారిటీ యిస్తే పరిశీలిస్తామని అన్నారు. మొన్నటిలోపల సరిశీలనలో ఉంటున్నారు. మరి 3 ఏళ్ళు గడిచాయి. అప్పటినుండి ఆలోచన చేస్తున్నారా? ఇప్పటికైనా మార్టేరులో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీ పెట్టడానికి నిర్ణయం తీసుకుంటారా? నిర్ణయంతీసుకోకపోతే ఎప్పుడు తీసుకుంటారు? మీరు కోరుకోవడమేనా ముఖ్యంగా ఏమిటి?

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, వంకా సత్యనారాయణగారు చెప్పినట్లు బాత్ బ్రహ్మాండంగా (రవీంద్రభారతి సాంస్కృతిక కార్యక్రమాలలో) వారసత్వపుట్టుకను ఎంబర్‌టెయిన్ చేశారు. 'ఈటీవీ'లో మాకాము. లేదు ఎదిగితే కాదంటారా? ముఖ్యమంత్రిగారు మీ మీద యిచ్చిన మాట వాస్తవం. మార్టేరులో స్థాపించడంకొరకు నిర్ణయం ప్రభుత్వం తీసుకుంది. ఫైనాన్షియల్ కనసెస్ట్రయింట్సువల్ల కొంత జాప్యమవుతున ఉరిగింది. మార్టేరులో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల పెట్టడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

PAY REVISION COMMISSION REPORT

278-

*8865-(A)-Q.- Sarvasri M.A. Gafoor, N. Narsimha Reddy (Nalgonda), D. Rajagopal (Atchanta), Paturu Ramaiah, Jakka Venkaiah (Allur), N. Raghava Reddy, S. Venkataveeraiah (Paliar), N. Ramamohana Rao (Mangalagiri), Smt. P. Bharathi (Sathennapalli), Sarvasri K. Ramulu (Ibrahimpatnam), Kunja Boji (Bhadrachalam), K. Venkatanarasaiah (Madhir), T. Chenchaiah (Santanutalapadu), Ch. Raji Reddy (Jangama) and J. Ranga Reddy (Miryalaguda):- Will the Minister for Finance be pleased to state:

(a) the terms and conditions of the Pay Revision Commission appointed by the State Government for State Government Employees;

(b) whether the Commission has submitted its report and if not, whether immediate instructions will be given to submit the report; and

(c) when the report is likely to be accepted and implemented?

Minister for Finance (Sri P. Ashok Gajapathi Raju):- (a) Copy of terms of reference of the Pay Revision Commission is placed on the Table of the House. (Annexure-7).

(b) No, Sir.

(c) The report of the Pay Revision Commissioner will be examined and a decision will be taken on the recommendations of the Pay Revision Commissioner soon after it is received.

ANNEXURE

GOVERNMENT OF ANDHRA PRADESH

ABSTRACT

Public Services - Terms of reference of P.R.C. - Orders Issued.

GENERAL ADMINISTRATION (SPL.A) DEPARTMENT

G.O.Ms.No. 565. Dated 25.12.1997.

The last pay revision of Government employees was effected in June, 1992. However, in the wake of recommendations of the Fifth Central Pay Commission and decisions taken theron by the Government of India towards implementing the recommendations, various service Associations in the State represented that another Pay Revision Commission for the State Government employees also be constituted.

2. In pursuance of the Agreement and Memoranda of understanding entered into with the representatives of the Joint Action Committe of Employees, Teachers and Workers, Andhra Pradesh, the Telangana Non-Gazetted Officers Union and the A.P. Secretariat Employees Coordination Committee on 4.12.97. Government have decided to appoint a Pay Revision Commission.

3. The terms of reference of the Commission shall be as follows:

(1) To evolve the principles which should govern the structure of emoluments and those conditions of service of various categories of employees of the State Gvoernment, Local Bodies and Aided Institutions, Non-Teaching Staff of Universities including ANGRAU, JNTU, REC, Warangal, Work-charged employees and fulltime contingent employees, which have a financial bearings, taking into account the total packet of benefits available to them and suggest changes therein which may be desirable and feasible;

The Commission shall, however, not deal with the teaching staff in Government Colleges and Government Aided Private Colleges drawing U.G.C./AICTE and ICAR Scales.

(2) To examine as to what extent the existing D.A. should be merged in pay and to evolve a new set of pay scales mering D.A. therein and to suggest the mode of fixation of pay in the Revised Pay Scales.

(3) To study the Automatic Advancement Scheme as modified from time to time keeping in view the anomalies that have arised during the implementation of the said scheme should continue in its present form and to make its recommendations in this regard.

(4) To examine the need for the various Special Pays, Compensatory and other Allowances and other perquisites in cash or kind now allowed, including scheme of sanction of Advance Increments for acquiring/possessing higher qualifications, which special reference to the circumstances and conditions governing their continuance or otherwise and if continuance is recommended what modifications, if any, deemed desirable with regard to their rates, terms and other conditions, which should govern them in future.

(5) To examine, with a view to having proper pension structure for pensioners, the existing pension structure including death-cum-retirement benefits and make recommendations relating thereto which may be desirable and feasible.

(6) To give its recommendations on any other matter referred to it by the State Government during the tenure of its office.

4. In formulating its recommendations, the Commission shall take into account (a) the fiscal situation of the Government; (b) the proportion of revenue spent on salary and establishment costs; (c) the need for significantly enhancing the allocations for development expenditure, particularly poverty alleviation.

5. The Pay Revision Commission may lay down its own procedure for receiving representations, examining witnesses and calling for information. The Departments of Secretariat and Heads of Departments shall furnish all necessary information as and when required by the Pay Revision Commission and extend such co-operation and assistance as may be required by him.

6. The pay Revision Commission will ordinarily function from Hyderbad, but may tour within or outside the State, if necessary.

7. The Pay Revision Commission will submit its recommendations to the Government within a period of one year from the date of assumption of charge.

8. The orders appointing the Pay Revision Commissioner will be issued separately.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

K. MADHAVA RAO,
Chief Secretary to Government.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- అధ్యక్ష్, ఇది లక్షలాదిమంది ప్రభుత్వోద్యోగులకు సంబంధించింది. కేంద్రంలో 5వ వేతన సంఘం సిఫారసులు అమలు చేయడం జరిగింది. సెంట్రల్

గవర్నమెంటు వారు కొంత బెనిఫిట్ తీసుకున్నారు. మరి మన రాష్ట్రంలో 1997 లో యాడిషన్ ఇరిగితే అప్పుడు కమీషను వేశారు. సంవత్సరం అయింది. పేరమ్స్ అండ్ కండిషన్స్‌లో "సంవత్సరంలోగా ఇవ్వమని ఉంది. మరి సంవత్సరం దాటింది. సంవత్సరం అయిపోయేక కూడా ఎక్స్‌టెండ్ చేశారా? చేస్తే ఎప్పటి వరకూ ఎక్స్‌టెండ్ చేశారు? వారు ఇచ్చినప్పుడు ఇది చెప్పలేదు. మరి ఇంటీరిం రిలీఫ్ ఇచ్చారు. మరి టైము ఎక్స్‌టెండ్ చేశారు. శాసనసభ ఎన్నికలు రాబోతున్నాయి. సెప్టెంబరు వరకూ ఎక్స్‌టెండ్ చేస్తే, ఎలక్షన్ నోటిఫికేషన్ వస్తే, కొత్త గవర్నమెంటు కొంత టైము మళ్ళీ తీసుకుంటారు. ఇవి డిలే చేసే టాక్టిక్స్. మరి ఎవరిక్కావాలి ఈ ఫిస్కల్ డెఫిసిట్ దాటి వేయాలనే ఉద్దేశ్యం ఉందా? ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. లక్షలాది మందికి కరువు భత్యం అవసరం. మరి జూన్‌లోగా పే కమీషన్ రిపోర్టు యివ్వాలని ఆదేశిస్తారా? జూన్‌నుంచి అమలుచేస్తారా? లక్షలాది మంది ఎదురుచూస్తున్నారు. ఈ విషయంలో మీ చిత్తశుద్ధి బయటపడుతుంది. దయచేసి స్పీడప్ చేయండి. జూన్ నుంచి అమలుచేస్తామని చెప్పండి.

Sri P. Ashok Gajapathi Raju:- This Pay Revision Commission is looking not only into the revision of pay of the employees but also the pensioners. Its term is extended upto September, 1999 and we hope that they would submit their report by that time. I don't think that there will not be any delay. It is not our intention to mistreat the Government Employees. The Welfare of the Employees is uppermost in our mind.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- అధ్యక్షా, మేము అడిగింది, బి ప్రశ్న చూడండి, సంఘం తన నివేదికను సమర్పించిందా, లేనట్లయితే ఆ నివేదికను సమర్పించేందుకు తక్షణ ఆదేశాలు జారీచేస్తారా? దయచేసి ఎక్స్‌ప్లెయిట్ చేయమనండి. లేకపోతే సెకండ్ ఇంటీరిమ్ రిలీఫ్ ఇవ్వమనండి.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, it is a tedious job. Sir, last time, when the State Government has appointed the Pay Revision Commission, without the pensioners, they took 18 months. Now they are included. Justice has to be done to them also.

రాజంపేటలో ఊట కాలువల పునరుద్ధరణ

280-

*9038-(ఎ)- సర్వశ్రీ సి. బ్రహ్మాయ్య (రాజంపేట), వి. చెన్నయ్య (కోడూరు), బి.సి. గోవిందప్ప (కల్యాణదుర్గ):- చిన్నతరహా సాగునీటి శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాజంపేట తాలూకాలోని నాలుగు మండలాలలో గల నీటి తీరువా సంఘాల అధ్యక్షులు, రైతులు, ఊట కాలువల పునరుద్ధరణకు సంబంధించిన ప్రతిపాదనలను జిల్లా కలెక్టరు ద్వారా పంపిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఈ దిశలో వాటిని పునరుద్ధరించుటకై ప్రభుత్వం ఏదైనా చర్యలను తీసుకుంటున్నదా;

(ఇ) అయినచో, వాటిని ఎప్పటిలోగా పూర్తిచేస్తారు?

చిన్ననీటిపారుదల శాఖమంత్రి (శ్రీ వి. వీరారెడ్డి):– (అ) అవునండీ.

(ఆ) అవునండీ, ప్రతిపాదనలు పరిశీలనలో వున్నాయి.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ పి. బ్రహ్మయ్య:– ఆంధ్రా రాష్ట్రంలో సహజంగా వచ్చే భూగర్భ జలాలు కొన్ని చోట్ల ముఖ్యంగా కడప జిల్లాలోని కరువు ప్రాంతంలో ముఖ్యంగా 4 తాలూకాలలో పూర్వం శ్రీ కృష్ణ దేవరాయుల కాలంలో తవ్వించిన ఈ ఊటచెరువులు సుమారు 6 మండలాలలో 45 ఫంక్షన్ చేస్తున్నాయి. 1997–98 వరదలలో చెయ్యేరు సమీపంలో గండ్లు పడి మరమ్మతులకు నోచుకోక ఇబ్బంది కలుగుతున్నది. ఆ ప్రాంత ప్రజలు జిల్లా కలక్టరుగారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వీటిని పునరుద్ధరించి రైతులను ఆదుకోవాలని గౌరవ మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను.

ప్రకటన

నక్షత్రపు గుర్తుగల మరియు నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు (అజెండాలో చేర్చబడనవి) సమాధానములు సభాసమక్షంలో ఉంచుట గురించి

Mr. Speaker:- I am to announce to the House that as per the Proviso to Rule 41 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly answers to 100 Starred and 10 Unstarred Questions not included in the Agenda till 31st March are placed on the Table of the House. They shall part form of the Proceedings*. I am also to announce to the House that such of the admitted S.N.Qs. which have not been taken up for answering will be treated as ordinary starred questions. The concerned Ministers will be requested to send replies to the concerned Members will be requested to send

*Printed as Volume-V, Book No. 4-A.

replies to the concerned Members under Rules 74 and 304 which were admitted and sent to them earlier and not included in the Agenda. Copy of the replies should be forwarded to the Assembly Secretariat.

సభా కార్యక్రమము

శ్రీ సిహెచ్· రాజేశ్వరరావు:– అధ్యక్ష్యా, బి·ఎ·సి·తో కూడా రెండు మూడు పర్యాయాలు ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ డెవ్ల్మ్ రీకోస్ యాక్ట్‌కు 1994 లో సవరణ తెచ్చారు, దానిని ఎక్స్‌టెండ్ చేయాలని కోరితే ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు· అది ఈరోజు బీఏసిలో లేదు·

మిస్టర్ స్పీకర్:– రేపు జాబితాలో రావచ్చు·

శ్రీ సిహెచ్· రాజేశ్వరరావు:– గవర్నమెంట్‌ను కోరితే ఆర్డినెన్స్ తేవచ్చు· 1994లో ల్యాప్స్ అయినందున ఆ పీరియడ్‌ను దృష్టిలో పెట్టుకొని 10 సంవత్సరాలకు ఎక్స్‌టెండ్ చేస్తే బాగుంటుంది· ఆర్డినెన్స్ తేవడానికి ప్రభుత్వం ఆమోదించకపోతే చిరకాల తపుడు· రాష్ట్ర రైతాంగం ఆత్మహత్యలు చేసుకొంటున్న తరుణంలో అగ్రికల్చర్ డెవ్ల్మ్ రీకోస్ యాక్ట్‌ను 10 సంవత్సరాలు ఎక్స్‌టెండ్ చేస్తూ ఆర్డినెన్స్ తేవాలని కోరుతున్నాను·

Sri P. Ashok Gajapathi Raju:– We are at it. We will definitely bring it to the notice of the concerned Minister.

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– తమరు ఒకసారి రూలింగ్ ఇచ్చారు· 1989 పబ్లిక్ సర్వీస్ కమీషన్ రిపోర్టు సభముందు 11 సంవత్సరాల తరువాత పెడితే ప్రయోజనం లేదని రాజ్యాంగానికి విరుద్ధంగా ఈ విధంగా చేస్తే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:– చ్చింతే పెట్టాలి· Otherwise, there will not be any use.

Sri P. Ashok Gajapathi Raju:– Yes, Sir.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– ఒక సబ్మిషన్ పరం· దీంతో అవగాహన పర్చుకొనివారికి వారంరోజులలో సమాధానం రావాలని ఉంది· నాకు ఇప్పటివరకు ఒక్కటి కూడా రాలేదు· తమరు రూలింగ్ ఇవ్వండి ఒక్క రిప్లయి కూడా రాలేదు సార్·

శ్రీ పి· జనార్దన్‌రెడ్డి:– నేను ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాను సార్· 16-3-99న జరిగిన సెమినార్‌లో ముఖ్యమంత్రి అక్కడి వారిని తప్పుదోవ పట్టించారు· సభను ఇక్కడ తప్పుదోవ పట్టించారు· ముఖ్యమంత్రి ఈ విధంగా ఆవాస్తవాలు మాట్లాడితే ఎట్లా సార్· ఇది ప్రివిలేజ్ కమిటీకి రిఫర్ చేయండి సార్·

Mr. Speaker:– I have received your Privilege Motion. It is under examination. Let me examine it. Amanullah Khan garu.

who is the Minister concerned? You tell me. I will call the Minister to my Chamber. Let me know the issue. I will verify and see that reply is sent to you. You will get the answers. I am getting answers from the Ministers. I will send them to you.

సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. Eleventh Annual Report of A.P. Technology Services Ltd. for 1996-97

"A copy of the Eleventh Annual Report of A.P. Technology Services Limited for the year 1996-97 as required under Section 619-A(3B) of the Companies Act, 1956."

2. 26th Annual Report of the A.P. State Police Housing Corporation Ltd., for 1996-97

"A copy of the 26th Annual Report of the A.P. State Police Housing Corporation Limited for the year 1996-97 together with the comments of the Comptroller & Auditor General of India in compliance with Section 619-A(3) of the Companies Act, 1956."

3. Report and Memorandum of Andhra Pradesh Public Service Commission for 1987-88 and 1988-89:

"A copy in each of the Report and Memorandum of Andhra Pradesh Service Commission for the years 1987-88 and 1988-89 as required under Clause (2) of Article 323 of the Constitution of India.

4. A.P. Electricity Reform Act, 1998:

"A copy in each of the following Notifications with which certain Rules have been made as required under Section 55(3) of A.P. Electricity Reform Act, 1998."

Sl.No.	G.O.Ms.No. & Date
1.	G.O.Ms.No. 9, Energy (Power-III), dt. 29.1.1999.
2.	G.O.Ms.No. 10, Energy (Power-III), dt. 29.1.1999.
3.	G.O.Ms.No. 51, Energy (Power-III), dt. 4.3.1999.
4.	G.O.Ms.No. 52, Energy (Power-III), dt. 4.3.1999.

హైదరాబాదు మహానగరపాలక సంస్థల (సవరణ) బిల్లుపై సెలక్ట్ కమిటీ నివేదిక సమర్పణ

Sri B. Satyanarayana Murthy:- Sir, I beg to present the Report of the Select Committee on the Hyderabad Municipal Corporatins (Amendment) Bill, 1996."

Mr. Speaker:- Report presented.

11.10 ప.

ప్రభుత్వ బిల్లులు

(1) 1999, ఆంధ్రప్రదేశ్ మనీ వ్యాపారుల బిల్లు

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Money Lenders Bill, 1999."

Mr. Speaker:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Money Lenders Bill, 1999."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(2) 1999, ఆంధ్రప్రదేశ్ పాన్‌కు వ్యాపారుల బిల్లు

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to move:

"That leave granted to introduce the Andhra Pradesh Pawn Brokers Bill, 1999."

Mr. Speaker:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Pawn Brokers Bill, 1999."

(Pause)

The motino was adopted and the Bill was introduced.

(3) 1999, ఆంధ్రప్రదేశ్ వేతనాలు, ఫింఛను చెల్లింపు, అనర్హతల తొలగింపు (సవరణ) బిల్లు

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 1999."

Mr. Speaker:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 1999."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 1999 be taken into consideration."

Mr. Speaker:- Motion moved.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, this is a simple Bill extending medical facilities to our former Legislators. Everybody wanted it.

Mr. Speaker:- It has been agreed in the B.A.C. meeting and the Amenities Committee.

(Interruptions)

Sri P. Ashok Gajapathi Raju:- If any one proposed to give amendment I will withdraw the Bill.

11-10 ఉ- Sri Puvvada Nageswara Rao:- What is this, Sir? కన్సిడరేషన్‌కు పెట్టిన తరువాత For the last two years. బిల్ పాస్ చేసుకోవడం కోసమే ఉంది- అధ్యక్షా, బి-ఎ-పి-లో మాట్లాడాము- ఎమినిటీస్ కమిటీ యునానిమస్‌గా 2 సంవత్సరాలనుండి చెప్పిన తరువాత ఎక్స్-లెజిస్లేటర్స్‌కు సంబంధించిన మెడికల్ ఫెసిలిటీస్ గురించి బిల్ మూవ్ చేశారు- శాసనసభ వివరి రోజున చేసినదానికి మేము ధన్యవాదాలు తెలియ చేస్తున్నాము- దీనికోసము అన్ని పార్టీలవారం అడుగుతున్నాము- వారు మొదటినుంచి కన్ సిస్టెంట్‌గా వున్నారు- అశోక్ గజపతిరాజుగారు తప్ప మేము అందరమూ ఎక్స్-లెజిస్లేటర్స్‌కు బిఫ్ ఫెసిలిటీ కావాలని రికమండ్ చేసాము- It was recommended previously. It was recommended again and again. నేను దీనికి అమెండ్‌మెంట్ మూవ్ చేయాలని కోరుతున్నాను- మీద్వారా ప్రభుత్వాన్ని మరొకసారి ఆలోచించమని కోరుతున్నాను- మేము తెలుపు- పోతిన వెళ్ళగారు ట్రావెల్ చేయడానికి ఇబ్బంది పడి, రూ- ౧౦౦-౦౦ లేక స్పెషల్ పెర్మిటీగారివి ఛార్జ్ కట్టాలని చెప్పారు- అదేవిధంగా నామాల పెద్దన్నగారి గురించి,

ఉప్పల మధుసూదన్‌గారి గురించి కూడా చెప్పాము· ఇదేదో కావాలని ఫెసిలిటీ గురించి అడిగేది కాదు· చాలామంది కార్లలో వెళ్లేవారు కార్లలో వెళుతున్నారు· ఎ·పీ·ఎస్·ఆర్·టీ·సి·కు 18,000 ఫ్లీట్ వుంది· మొత్తం 1,000 మంది లేరు· సరదాగా శ్రీకాకుళం నుంచి హైదరాబాదుకు నడ్డి విరగ్గొట్టుకుని ఎవరూ ట్రావెల్ చెయ్యరు· ఎక్కడైనా అవసరం వస్తే, ఎమర్జన్సీవస్తే A facility should be created. అన్నీ పార్టీల వారమూ అడిగాము· దయచేసి కన్‌సిడర్ చేయమని అడుగుతున్నాను· అమెండ్‌మెంట్ ఆ మేరకు మూవ్ చేస్తాము· అమెండ్‌మెంట్ కోసం మిమ్మల్ని పర్మిషన్ అడుగుతున్నాము·

Sri P. Ashok Gajapathi Raju:- If you want to make it controversial you go ahead. It still becomes controversial.

శ్రీ ఎం· కోదండరెడ్డి:- సర్, మేము మాజీ శాసనసభ్యులకు బస్సు సౌకర్యం గురించి, వైద్య సౌకర్యం గురించి, పెన్షన్ గురించి, ఢిల్లీలో గెస్ట్‌హౌజ్‌లో వసతి సౌకర్యం గురించి అడిగాము· ఇది న్యాయమైన కోరిక· అన్ని రాష్ట్రాలలోనూ అధ్యయనం చేసిన తరువాత ఈ రాష్ట్రంలోనే చాలా తక్కువ సౌకర్యాలు వున్నాయి· ప్రధానంగా బస్సు సౌకర్యం, ఢిల్లీ గెస్ట్‌హౌజ్‌లో వసతి సౌకర్యం గురించి అడిగాము· మీరు వైద్య సౌకర్యం గురించి ఈ రోజు చట్టం చేస్తున్నారు, చాలా సంతోషం· దానిని వెల్‌కం చేస్తున్నాము· అదే విధంగా ఢిల్లీలో గెస్ట్ హౌజ్ సౌకర్యం, బస్సు సౌకర్యం ఇస్తే బాగుంటుందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను· ఇతర రాష్ట్రాలలో అధికమైన వసతులను ఇస్తున్నారు· అందు వల్ల ఫైనాన్స్ మినిస్టర్‌గారిని పట్టుదలకు పోకుండా అంగీకరించవలసిందిగా కోరుతున్నాను·

Sri P. Ashok Gajapathi Raju:- Here I want to make one thing very clear. They are accusing one individual. I am the only person.

Mr. Speaker:- They have not accused anybody.

Sri P. Ashok Gajapathi Raju:- This is total breach. It was agreed to give medical facility to former legislator. That's all.

Mr. Speaker:- We will pass it.

Mr. Speaker:- The question is:

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 1999 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

NEW CLAUSE 2

Sri Puvvada Nageswara Rao:- Sir, I beg to move:

"That in sub-section (1) of Section 11 after (1-B) add the following:

'(C) Every former Member of Legislative Assembly and Legislative Council and his or her spouse shall, subject to such rules as may be made by the State Government in this behalf, be entitled to travel either singly or together with any other person in any stage carriage vehicles operated by the Andhra Pradesh State Road Transport Corporation on any route."

Mr. Speaker:- Amendment moved. The question is:

"That in sub-section (1) of Section 11 after (1-B) add the following:

"(B) Every former Member of Legislative Assembly and Legislative Council and his or her spouse shall, subject to such rules as may be made by the State Government in his behalf, be entitled to travel either singly or together with any other person in any stage carriage vehicles operated by the Andhra Pradesh State Road Transport Corporation on any route."

(Pause)

The motion was negatived, amendment was lost.

CLAUSE 2

Sri Puvvada Nageswara Rao:- Sir, I beg to move:

"That the existing Clause 2 to be renumbered as Clause 3."

Mr. Speaker:- Amendment moved. The question is:

"That the existing Clause 2 to be renumbered as Clause 3."

(Pause)

The motion was negatived and the amendment was lost.

Mr. Speaker:- The question is:

"That clause 2 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2 was added to the Bill.

CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

Mr. Speaker:- The question is:

"That Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualications (Amendment) Bill, 1999 be passed."

Mr. Speaker:- Motion moved. The question is:

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 1999 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

Sri P. Ashok Gajapathi Raju:- It is painful.

Sri Puvvada Nageswara Rao:- What is painful?

Sri P. Ashok Gajapathi Raju:- Breach of trust is painful. Your breach of trust.

(4) 1999, ఆంధ్రప్రదేశ్ ద్రవ్యవినియోగ బిల్లు (ఎల్·ఎ· బిల్లు 11/1999)

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation Bill, 1999."

Mr. Speaker:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation Bill, 1999."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation Bill, 1999 be taken into consideration."

Mr. Speaker:- Motion moved.

(5) 1999, ఆంధ్రప్రదేశ్ ద్రవ్యవినియోగ (నెం· 2) బిల్లు (ఎల్·ఎ· బిల్లు 12/1999) ఆమోదించబడినది

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1999."

Mr. Speaker:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1999."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1999 be taken into consideration."

Mr. Speaker:- Motion moved.

Sri Ch. Rajeswara Rao:- Sir, point of order.

Mr. Speaker:- What is your point of order?

ద్రవ్యవినియోగ (నెం. 2) బిల్లు (ఎల్-ఎ. బిల్లు 12/1999). ఆమోదించబడినది.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:– అధ్యక్ష్, అప్రాప్రియేట్ బిల్ 25 వేల కోట్ల రూపాయలకు సంబంధించింది తీసుకొంటున్నాము. సప్లిమెంటరీ అప్రాప్రియేషన్ కూడా 7 వేల కోట్ల రూపాయలకు సంబంధించింది ప్రభుత్వం పెట్టడమన్నది ఫైనాన్షియల్ డిసిప్లిన్ ప్రకారంగా మనం గత సంవత్సరపు బడ్జెట్‌లో ఎంతైతే ఆమోదించామో దానికి ఏ మాత్రం మించి పోకుండా ప్రభుత్వం వ్యవహారం చేయాలి. ఎక్కడైనా, ఏదైనా కనీటిన్‌డన్సీ పరిస్థితులు వస్తే తప్ప కొన్ని వేల కోట్ల రూపాయలు శాసనసభ అనుమతి లేకుండా ప్రభుత్వం ఖర్చు చేసి మళ్లీ ఇప్పుడు వచ్చి సప్లిమెంటరీ బిల్లు పెట్టడం అన్నది సబబుగా లేదు.

మిస్టర్ స్పీకర్:– అది అయిపోయింది. Yesterday supplementary grants were over. Now Appropriation Bill.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:– అప్రాప్రియేట్ గురించి చెపుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– మీకు డిస్కషన్‌లో మాట్లాడడానికి అవకాశం వచ్చినప్పుడు చెప్పండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– అధ్యక్ష్, మీరు స్పీకర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టి నాలుగున్నర సంవత్సరాలయ్యింది. మీరు అధ్యక్ష్, స్థానములో ఉండి అందరు ప్రభుత్వాలకు మాట్లాడడానికి అవకాశాలు ఇచ్చారు. మా బాధలను మీ బాధలుగా ఫీల్ చేసుకొన్నారు. ప్రభుత్వ 1997-98 వ సంవత్సరానికి సంబంధించిన ఎ.సి.డి.పి. ఫండ్స్ 25 లక్షల రూపాయలను మాకు ఇస్తామని చెప్పి ఈ సభలో ప్రామిస్ చేసింది. మా సూచనలను పరిరక్షిస్తామని చెప్పారు. They have gone on record. Chair has promised.....

Mr. Speaker:- Yes, I will talk to the Government. I will keepup my promise and I will talk to the Government.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్ష్, ఎ.సి.డి.పి. ఫండ్స్ 25 లక్షల రూపాయలు ఇస్తామని అన్నారు. శ్రీశైలం పవర్ ప్రాజక్టు రిపోర్ట్ హౌజ్‌లో పెడతామని అన్నారు. కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్‌కి సంబంధించిన రిపోర్ట్ పెడతామని అన్నారు.

Mr. Speaker:- O.K., those reports will be sent. If any assurance is given to place any report, I will ask the Minister concerned to send the report to the Members. I will direct the Minister to send the report to the Member, directly and copy of it should be sent to our office.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– నర్సరావుపేట కాలేజీ గురించి, ఆ ప్రిన్సిపాల్ తదితరుల పేర్లు సభలో పెడతామని వాయ్యర్ ఎడ్యుకేషన్ శాఖమంత్రిగారు చెప్పారు. ఇంతవరకు పెట్టి లేదు.

Mr. Speaker:- Minister for Higher Education, you promised to place certain information on the Table of the House. You sent it to the member concerned.

Others Ministers also should send the information to the Members concerned.

Upto 6.00 p.m. I will takeup debate on Appropriation Bill, reply at 6.00 p.m. and after that some clarifications. At 8.00 p.m. I will adjourn the House.

*Sri Gade Venkat Reddy:- Sir, as per the Constitution, every State Government has to take the approval of the State Assembly to draw the amounts from the Consolidated Fund of the State Government. This is the Constitutional provision. ఈనాడు ఈ కాన్‌స్టిట్యుషన్ ప్రొవిజన్ ప్రకారంగా 19 వేల 865 కోట్ల 18 లక్షల 86 వేల రూపాయల బిల్లు పాస్ చేయాలని అప్రాప్రియేషన్ బిల్లు పెట్టారు· కానీ ఈ అప్రాప్రియేషన్ బిల్లు యొక్క లక్ష్యం ప్రధానంగా రాష్ట్రంలో ఏ విధమైన పరిపాలన జరగాలి, ఏ విధమైన అభివృద్ధి కార్యక్రమాలు జరగాలి, ఏ విధమైన సంక్షేమ కార్యక్రమాలు జరగాలి, వీటికి కావాల్సిన డబ్బు, దస్కం అంతా మన అసెంబ్లీ ఓటు చెయడమన్నది సర్వసాధారణమైన విషయం· ఈనాడు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య, లంచగొండితనం, అక్రమ సంపాదన, ఎక్స్‌ప్లాయిటేషన్, దోపిడీలు, దొంగతనాలు, గూండాయిజం, హత్యలు, మానభంగాలు, నల్లధనం సమాజంలోని రుగ్మతలని మనవిచేస్తున్నాను·

(అంతరాయం)

వినండి· వినండి· సమాజంలో జరుగుతున్న ఈ కార్యక్రమాలపట్ల ప్రభుత్వం ఏ విధంగా స్పందించింది· ఏ విధంగా కార్యక్రమాలు చేపట్టిందో ఆలోచించాల్సిన అవసరం ఉంది· 1994లో జరిగిన ఎన్నికల్లో శ్రీ ఎన్·టీ· రామారావుగారి నాయకత్వం క్రింద రాష్ట్రములో ఉన్న ప్రజానీకమంతా 258 సీట్లు (ఉభయ కమ్యూనిస్టు పార్టీలతో కలిపి) బ్రహ్మాండముగా గెలిపించారు· అనాడు శ్రీ ఎన్·టీ· రామారావుగారు ఎన్నో వాగ్దానాలు చేశారు· రెండు రూపాయలకు కిలో బియ్యం పథకమన్నారు, 50 రూపాయలకే కరెంటు రైతులకిస్తామన్నారు, ప్రజలపై పన్నుల భారం మోపమన్నారు· మద్యనిషేధం చేస్తామని చెప్పారు· కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నవారు ఆర్థిక నిపుణులు కారనీ, ఆర్థిక విధానాన్ని తప్పు పట్టారు· ఇవన్నీ ఎలక్షన్ మేనిఫెస్టోలో చెప్పడం జరిగింది· ఎన్·టీ· రామారావుగారి

*An asterick mark before the name indicates confirmation of speech by the Hon'ble Member.

మంత్రివర్గంలో ఈనాటి ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు ఆర్థిక, రెవిన్యూ శాఖల మంత్రిగా ఉన్నారు. డిసెంబరు 12వ తేదీ 1994న తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేయబడింది. గవర్నర్‌గారు తొలి సమావేశములో చేసిన ప్రసంగ పాఠాన్ని గుర్తు చేస్తాను. 1995 జనవరిలో గవర్నర్ చేసిన ప్రసంగంలోని కొన్ని విషయాలు చెపుతాను. వేదంపై అదనపు భారం మోపమని గవర్నర్ ప్రసంగంలో చెప్పారు. దేశంలో అమలౌతున్న ఆర్థిక సంస్కరణలు లోపభూయిష్టంగా ఉన్నాయని తెలుగుదేశం ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఏ సంస్కరణల్నైతే కేంద్రప్రభుత్వం అనుసరించిందో ఆ సంస్కరణలు విఫలమయ్యాయని ఆ సంస్కరణలన్నీ లోపభూష్టమని చెప్పడం జరిగింది. తగు సంస్కరణల ద్వారా అసంఘటిత కార్మికులను, రైతులను, గ్రామీణ నిరుపేదలను ఆదుకొంటామని తెలుగుదేశం ప్రభుత్వం వాగ్దానాలు చేసింది. 'కల్లు'ని కూడా నిషేధిస్తామని చెప్పి ఎందుకో వెనుకకుపోయింది. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం 'ఆకర్షణ పథకం' కాదని ప్రభుత్వ విశ్వాసమని గవర్నర్ ప్రసంగంలో చెప్పడం జరిగింది. 180 కోట్ల రూపాయలు సర్‌ఛార్జ్, 25 శాతం సేల్స్ ట్యాక్స్ సర్‌ఛార్జ్‌ం విధించారు.

(అంతరాయం)

Mr. Speaker:- Keep silence. I want to inform the House that there is a working Lunch. Press is also requested to participate.

11.30 శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు):- 1995 మార్చి 21వ తేదీన చంద్రబాబు
ఉ. నాయుడుగారు చేసిన బడ్జెటు ప్రసంగంలోని రెండు చూడు వాక్యాలు తమకు వదివి వినిపిస్తాను. "మానవీయతతో కూడిన ఆర్థిక సంస్కరణలకు అది ప్రాధాన్యత. నాకు యిందులోమరీ సంతోషం కలిగించే విధానం ఏమిటంటే, ఈ విధానంలోని సిద్ధాంతాలు రాజకీయ పరిధులుగా అది ప్రతిధ్వనించడం. ఆకలితో అలమటించే బడుగు జీవులకు కావలసింది ఏమిటి? పెరుగుతున్న విదేశీ మారక నిలువలుకాదు. తరుగుతున్న ఆర్థిక కోటా కాదు. అవేవీ వారికి అవసరం లేదు. వారికి తెలిసిన భాష ఒక్కటే, కాలే కడుపుకు పట్టెడు తిండి, కట్టుకోవడానికి మూరెడు బట్ట, తలదాచుకోవడానికి యింత నీడ. కనీసమైన మానవ అవసరములను తీర్చడమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం. మా ప్రథమ లక్ష్యం. ఇదే మా అకుంఠిత దీక్ష అనే మాటలు వారు చెప్పారు. ఈ విధానంలో కిలో రెండు రూపాయల బియ్యం పథకం గూర్చి మాట్లాడారని తమకు మనవి చేస్తున్నాను. అలాగే బడ్జెటు ప్రసంగంలో ప్యారా 22 లో మరొక మాటను తమకు చదివి వినిపిస్తాను. ఇంతకు ముందు సూచించినట్లుగా పన్నుల వసూళ్ల విషయంలో, ప్రభుత్వ రాబడికి ప్రధానమైనవి పన్నుల వసూళ్లనని, ఈ సంవత్సరం సవరించిన అంచనాల ప్రకారం 2,800 కోట్ల రూపాయలు, వచ్చే ఏడాది 3,000 కోట్ల రూపాయలు పెరగడానికి అవకాశం వుందని భావిస్తున్నాము. ఇందులో 25 కోట్ల రూపాయలను అదనపు పన్నుల ద్వారా లభిస్తున్నది. మోటరు వాహనాల పన్నులు పెంచడం ద్వారా 103 కోట్ల రూపాయలు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ద్వారా 83 కోట్ల రూపాయలు వీటన్నిటివల్ల మొత్తం 211 కోట్ల రూపాయలు లభిస్తుందని ఆయన

చెప్పారు. ఆయా శాఖల మంత్రులు బడ్జెట్‌ను సమర్పించారు. ఇదంతా ఎందుకు చెపుతున్నాను అంటే 1995 జనవరిలో 185 కోట్ల రూపాయల సేల్స్‌టాక్స్ పేరుతో వేశారు. మార్చి 31వ తేదీన 213 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేశాను. అయ్యా అది అయిపోయిన తరువాత 1995 ఆగస్టులో 5వ తేదీన ఆర్.టి.సి. చార్జీలు పెంచారు. కరెంటు చార్జీలు పెంచారు. విపరీతమైన పన్నులు వేశారు. ఆనాడు 205 కోట్ల రూపాయల పన్నులు వేశారని తమకు మనవి చేస్తున్నాను. రాజకీయ విషయాలలోకి నేను పోను. 1995లో సెప్టెంబరు 1వ తేదీన మన ఈనాటి ముఖ్యమంత్రిగారు ముఖ్యమంత్రిగా అయ్యారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అలా అయిన తరువాత కూడా ఆయన పన్నులు, సంస్కరణల పేరుతో, ఆర్థిక పరమయిన ఇబ్బందులను తొలగించడం పేరుతో వేసి, ప్రజానీకానికి వారు యిచ్చిన మాటలను నిలబెట్టుకోలేక పోయారు, వారిపై దొంగ దెబ్బతీసి 5 వేల కోట్ల రూపాయల పన్నులు వేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. పేద గొప్ప, వారు, వీరు అన్న విచక్షణ, రైతులు, కార్మికులు అన్న తేడా లేకుండా రాష్ట్ర ప్రజానీకం 7 కోట్ల జనంపై ఏదో ఒక విధమైన పన్నుల రూపంలో ఈ ప్రభుత్వం భారం వేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. దీనిని తమరు గుర్తించాలి. మరో విషయం బడ్జెట్ స్పీచ్‌లో వారు వార్షిక ప్రణాళిక గురించి చెప్పారు. 1995-96లో 45-6 శాతం ఎక్కువ అంటే 3,159 కోట్ల రూపాయల వార్షిక ప్రణాళిక తయారు చేశాము. ఇంత పెరుగుదల అన్నది ఈ రాష్ట్ర చరిత్రలోనే అపూర్వం అన్నారు. ఏ రాష్ట్రంలోనూ ఏ సంవత్సరం కూడా ఇంత శాతం పెరుగుదల లేదు అన్నారు. కె.జి. 2 రూపాయల బియ్యం పథకం, సంపూర్ణ మద్యపాన నిషేధం వంటి అభివృద్ధి కార్యక్రమాల విషయంలో రాజీ పడకూడదన్నదే మా ప్రభుత్వ లక్ష్యం అని వారు చెప్పారు. నేను ఎందుకు చెపుతున్నాను అంటే ఆనాడు వారు రాష్ట్ర ప్రజానీకానికి ఎన్నికల ముందు చెప్పినమాటలివి. అయితే వారు చెప్పిన మాటలను, రోజులు, సంవత్సరాలు గడవక ముందే ఏవిధంగా తిలోదకాలు వదలివేసి, ఈ ప్రజానీకంపై తీవ్రమైన పన్నుల భారం వేశారో తమకు చెప్పక తప్పదు. వారు ముఖ్యమంత్రి అయిన తరువాత అనేక కార్యక్రమాలను ప్రకటించారు. అయితే దురదృష్టం ఏమిటంటే 1996లో మార్చికి ముందే పార్లమెంటు ఎన్నికలు వచ్చాయి. ఆ ఎన్నికలు వచ్చిన తరువాత కూడా, ఎన్నికల ముందు ముఖ్యమంత్రిగారు అన్న మాటలను జ్ఞాపకం చేస్తున్నాను. ఇది టి.డి.పి. ఎన్నికల ప్రణాళిక. సంపూర్ణ మద్యపాన నిషేధం గూర్చి దేశవ్యాప్తంగా కూడా ప్రచారంలో పెడతాము. దేశవ్యాప్తంగా ఈ విషయంలో మన రాష్ట్రం ఆదర్శప్రాయంగా వుండాలి. ఆవిధంగా సంపూర్ణ మద్యపానం నిషేధం గురించి ప్రచారం చేసి దేశావ్యాప్తంగా కూడా ఇదీ అమలు పరచబడేలా ప్రయత్నాలు చేస్తాము అన్నారు. కిలో రెండు రూపాయల బియ్యం విషయంలో కూడా వారు అన్నారు, ఈ పథకం కూడా రాష్ట్ర వ్యాప్తంగా పేదప్రజానీకం కోసం అమలు పరచేలా ప్రచారం చేస్తాము. ఈ విషయాలను వారు గమనించాలని తెలియజేస్తున్నాను. ఎన్నికలలో టి.డి.పి.ని గెలిపించినట్లయితేనే ఈ కిలో రెండు రూపాయల పథకం వస్తుంది, కాంగ్రెసును గెలిపించినట్లయితే కిలో 5 రూపాయలను వారు చేయడం జరగుతుందని 1996 మార్చి ఎన్నికల ముందు వారు మాటలు చెప్పారు. తరువాత ఓటాన్ అక్కౌంటు బడ్జెటు పెట్టారు. ఆ తరువాత అనేక బడ్జెట్‌లు పాస్ చేశారు. అనేక పన్నులు వేశారు. దానిలో

భాగంగానే అనాడు ప్రపంచ బ్యాంకును కూడా వారు ఆహ్వానించారు. ప్రపంచ బ్యాంకు అప్రైజ్ అయి అనాడు ఆర్థిక పరిస్థితి ఈ విధంగా వుంది, దీనిని ఏవిధంగా సక్రమంగా చేయాలి అన్న విషయాలలో కూడా ఆరోజు ప్రపంచ బ్యాంకు రెఫరెన్సు యిచ్చింది. ఇవన్నీ కూడా స్టడీ చేశారు. మన రాష్ట్ర ఆర్థిక విధానం వారు స్టడీ చేసి జనవరి 16, 1996లో ఒక నివేదికను సమర్పించారు. తరువాత నిన్న, మొన్న మనమూ యిక్కడ చర్చలు జరపడం జరిగింది.

ఆ తరువాత ఏవిధంగా కార్యక్రమాలు జరిగాయన్న లోతుకు నేను పోను. ముఖ్యమంత్రిగారి లేఖ, ఒప్పందం, ఏవిధంగా కండిషన్స్ వేశారు? అందరికీ తెలుసు. నేను ఒకటే విషయాన్ని తెలియజేస్తున్నారు. ప్రపంచ దేశాలలో ఏదేశ ఆర్థిక విధానంలోనూ, ఏ ప్రభుత్వ విధానాలలోనూ ప్రపంచ బ్యాంకు టోక్యం ఎవరూ సమర్థించరు, అయినప్పటికీ మన రాష్ట్ర ఆర్థిక విధానంలో ఈ ప్రపంచ బ్యాంకు కల్పించుకుని మన ఆర్థిక విధానం ఏ విధంగా వుండాలి? అందుకు ఏవిధంగా పన్నులు వేయాలి, ఏ విధంగా పన్నులలో సంస్కరణలు చేయాలని మనను డిక్టేట్ చేస్తున్నది. ఇలాంటిది ఇక ఏ యితర రాష్ట్రాల విధానంలోనూ లేదు. దీని ఆధారంగా వాటర్ రీసర్స్ అసోసియేషన్స్ పేరుతో చట్టం పాస్ చేశారు. అలాగే ఎడ్యుకేషన్ కమిటీల ఏర్పాటు చేశారు. దానికి ఒక చట్టం తెచ్చారు. ఎలక్ట్రిసిటీ బోర్డును రిఫార్మ్స్ పేరుతో మార్చి వేశారు. వీటన్నిటి ద్వారా పన్నులు పెంచ బడ్డాయి. టర్నోవర్ టాక్స్ ఏడ్తే వుందో దానిని మనం అబోలిష్ చేయడం జరిగింది. ఇప్పుడు మళ్ళా ప్రపంచ బ్యాంకు వారు చేస్తామని చెప్పారు. ఈ వివరాలన్నిటినీ మనం చర్చించాము. సి.ఎం.గారి లేఖలో యివి వున్నాయి. అప్రైజల్ రిపోర్టులో వుంది. అందువల్ల నా మనవి ఏమంటే వాగ్దానాలను చేసి ఓట్లను సంపాదించి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం తరువాత దానికి భిన్నంగా తమ ఆర్థిక విధానాలను, విధానాలను అనుసరిస్తున్నదని మనవి చేస్తున్నాను. టి.డి.పి. వారు అధికారంలోకి వచ్చిన తరువాత వార్షిక ప్రణాళికల గురించి చాలా పెద్దగా చెప్పారు. మనం ఈ సందర్భంగా ఒకసారి పంచవర్ష ప్రణాళికల గూర్చి గుర్తు చేసుకోవాలి. సెకండ్ ఫైవ్ యియర్ ప్లాన్ పీరియడ్‌లో 18,560 లక్షల రూపాయలను ఖర్చు పెట్టారు. ఇరిగేషన్ విషయంలో 34.7 శాతం, అలాగే ఎనర్జీ విషయంలో 20.42 శాతం ఖర్చు పెట్టడం జరిగింది. అలాగే మూడు, నాలుగు, ఐదవ పంచవర్ష ప్రణాళికలలో ఇరిగేషన్, పవర్ నిమిత్తం ఖర్చు ఎక్కువ యిచ్చి, వాటిని ఇంప్రూవ్ చేయడం జరిగింది. అలాగే నాలుగు, 5వ పంచవర్ష ప్రణాళికలలో మనం లెక్కలు తీసుకుంటే the increased plan expenditure to that of second plan is 86.9%. ప్రభుత్వం వారు కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము, అన్ని 11.40 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామని చెబుతున్నారు. ప్లాన్ డౌటులే, టోటల్ ఉ. ఎక్సపెండిచర్, ఏ సెక్టారులో ఎంత పర్శంటేజీ ఖర్చు పెట్టీనారు లెక్కలు చెబితే మంచిదేనని మనవి చేస్తున్నాను. అందుకని ఒక ప్లాన్‌కి ఒక ప్లాన్‌కి ఎంత పెరుగుతుందో అన్న విషయానికి జ్ఞాపకం చేయడానికి నేను ఫిగర్సు చెబుతున్నాను. Seventh plan expenditure was more than 85% than sixth plan. 6వ ప్రణాళికలో

124.1 గోత్ ఎక్కువ పెరిగింది ఎక్సెపెండివర్ ఎక్కువ అయినది అనేమాట మనవి చేస్తున్నాను. 7వ పంచాశికలో ఎక్సెపెండివర్ గ్యాంటు 85 శాతం రానురాను పంచాశిక వోయే కొద్ది అయ్యేటట్టువంటి ఎక్సెపెండివర్ పర్సంటేజ్ పెరుగుతుంది. ఇరిగేషన్‌కు, పవర్‌కు, సోషల్ సర్వేసెస్‌కు, గ్యామీణాభివృద్ధికి ఎంత ఖర్చు పెట్టినారో ప్రధాన విషయం తమరికి మనవిచేస్తున్నాను. ఇరిగేషన్, పవర్‌మీద రాష్ట్రంలో మొత్తం 41 శాతం ఖర్చు పెట్టుకోవడం జరిగిందని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. మీరు కంప్యారిటివ్ స్టడీ చేసి చెబుతున్నారు, కాబట్టి నేను చెప్పవలసిన బాధ్యత నా మీద వుంది. అందువల్ల కంప్యారిటీవ్ స్టడీ ఒకసారి ఆలోచించుకోవలసిన అవసరం వుందని చెప్పి మనవిచేస్తున్నాను. 1983-84లో ప్లాన్ ఔటులే 773.79 కోట్ల రూపాయలు, ఎక్సెపెండివర్ 769.12 కోట్ల రూపాయలు, 19984-85లో 1021.39 కోట్ల రూపాయలు, రివ్నెజ్డ్ ఎడ్జస్ట్‌మెంటు ప్రకారం ఖర్చు పెట్టింది 921.94 కోట్ల రూపాయలు అని మనవి చేస్తున్నాను. 1985-86లో ప్లాన్ ఔటులే 1000 కోట్ల రూపాయలు, 1986-87లో 1239.78 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. 1987-88లో 1200 కోట్ల రూపాయలు అయితే 1100.56 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు, 1988-89లో 1212.50 కోట్ల రూపాయలు ప్లాన్ ఔటులే అయితే 1344.24 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. 1989-90లో ప్లాన్ ఔటులే 1300 కోట్ల రూపాయలు అయితే 1251 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. 1986, 87, 88, 89లో మీ ప్రభుత్వం అధికారంలో ఉండగా ప్లాన్ ఔటులే ఒకటి చెప్పారు, బడ్జెట్ స్పీచులో ఒకటి చెప్పారు. రివ్నెజ్డ్ ఎస్టిమేట్సులో ఒకటి చెప్పారు, ఖర్చు పెట్టింది తక్కువ అని చెప్పడానికే ఈ ఫిగర్సు చెప్పవలసిన అవసరం వచ్చిందని చెప్పి తమరికి మనవిచేస్తున్నాను. మా ప్రభుత్వం 1990-95లో ఉండగా ఈ విషయంలో మీరు ఒకసారి ఆలోచించవలసిన అవసరం ఉన్నది. 1990-91లో ప్లాన్ ఔటులే 1321 కోట్ల రూపాయలు అయితే ఎక్సెపెండివర్ 1508 కోట్ల రూపాయలు అనే విషయం తమరికి మనవి చేస్తున్నాను. 1991-92లో 1410 కోట్ల రూపాయలు ప్లాన్ ఔటులే అయితే 1674.52 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. 1992-93లో 1670 కోట్ల రూపాయలు ప్లాన్ ఔటులే అయితే 2324.4 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. 1993-94లో 1851 కోట్ల రూపాయలు ప్లాన్ ఔటులే అయితే 2867.46 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. 1994-95లో 2,170 కోట్ల రూపాయలు ప్లాన్ ఔటులే అయితే 2453 కోట్ల 46 లక్ష్మల 75 వేల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. 1995-96లో ఆర్భాటంగా ప్లాన్ ఔటులే 3159 కోట్ల రూపాయలు మాపించారు, బడ్జెట్ లోను 3159 కోట్ల రూపాయలు మాపించారు. రివ్నెజ్డ్ ఎస్టిమేట్సుకు వచ్చే సరికి 2709.78 కోట్ల రూపాయలు ప్లాన్ ఔటులే 650 కోట్ల రూపాయలు తగ్గిపోయింది అని చెప్పి మనవి చేస్తున్నాను. దానికి ఏమి చెబుతున్నారంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వుంది కేంద్ర ప్రభుత్వం ఇస్తామన్న డబ్బు ఇవ్వలేదని చెప్పి ప్రజానీకాన్ని మోసం చేస్తున్నారు. 1996-97లో 2983.77 కోట్ల రూపాయలు దాంట్లో 10వ ఫైనాన్సు కమీషన్ ఇచ్చిన గ్యాంట్సుతో కలుపుకొని ప్రభుత్వం వారు ఖర్చు పెట్టింది 2773.18 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు. 1997-98లో ప్లాన్ ఔటులే 3809 కోట్ల రూపాయలు దానిని

రెడ్యూస్ చేసి 3100 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగిందని మనవి చేస్తున్నాను. 1998-99లో లెక్కలు చెప్పలేదు. ప్లాన్ ఔటులే ఎక్స్‌టర్నల్ ఎయిడ్ 1470.67 కోట్ల రూపాయలతో కలుపుకొని 4,678.95 కోట్ల రూపాయలు చెప్పి మనవి చేస్తున్నాను. 1999-2000 ఇది దాదాపు 5479.5 కోట్ల రూపాయలు ప్లాన్ ఔటులే; అని చెబుతున్నారు. బడ్జెటులో చెప్పేది ఒకటి, ప్లాన్ ఔటులే చెప్పేది ఒకటి, రివైజ్డ్ ఎస్టిమేట్సులో ఒకటి ఉంటుంది. ప్లాన్ ఔటులే పెద్దగా చెబుతారు, ఖర్చు వచ్చేటప్పటికి చాలా తక్కువగా ఖర్చు పెడుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వాయాంలో ఎప్పుడు కూడా ప్లాన్ ఔటులే ప్రకారం ఖర్చు పెట్టలేదని చెప్పి, ఈ ఫిగర్సు చెప్పవలసిన అవసరం వచ్చిందని చెప్పి మనవిచేస్తున్నాను. ఈనాడు ప్లాన్ ఔటులే ఒకసారి చూసుకొందాము. 1999-2000లో వ్యవసాయం గ్రామీణాభివృద్ధికి క్రింద రెండు కలుపుకొని 9.09 శాతం పెట్టారు. 1997-98లో 6.3 శాతం, నీటిపారుదలకు సంబంధించి ఈ సంవత్సరం 23.9 శాతం అన్నారు పోయిన సంవత్సరం 21.67 శాతం అన్నారు. 1998-99లో 21.63 శాతం అన్నారు. ఈ సంవత్సరం మొత్తం ప్లాన్ ఔటులే 5,474 కోట్ల రూపాయలలో 1800 కోట్ల రూపాయాలు ఎక్సెటర్నల్ ఎయిడ్ ఉంది అనే మాట మనవిచేస్తున్నాను. విద్యుచ్ఛక్తి రంగానికి 1998-99లో 21.81 శాతం అయితే ఈ సంవత్సరం ప్లాన్ ఔటులే 17.84 శాతం అని మనవి చేస్తున్నాను. సాంఘిక సేవలకు ఈ సంవత్సరం కొంత పెంచి దానిని 30.20 శాతం చేశారు. రవాణా విషయానికి వచ్చేటప్పటికి 8.6 శాతం చూపించారు. రాష్ట్రానికి ప్రధానమైనటువంటి భూమికలు అయినటువంటి ఇరిగేషన్, పవర్‌కు ఎక్కువ కేటాయింపులు జరగలేదు. ఈ విషయం మొన్న ఇరిగేషన్ డిమాండులో కూడా చెప్పాను. ఫిగర్సు కావాలంటే మళ్ళీ చెబుతాను. 1995-96లో ఇరిగేషన్ క్రింద 1240 కోట్ల రూపాయలలో 700 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. 1996-97లో 810 కోట్ల రూపాయలు అన్నారు, 600 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. 1998-99లో 1800 కోట్ల రూపాయలు అన్నారు, దానికంటే ఖర్చు తక్కువ పెట్టారు. ఏ రాష్ట్రి ప్రభుత్వం ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి రంగాన్ని నెగ్లెట్ చేస్తుందో ఆ రాష్ట్రం అభివృద్ధికాదనే విషయాన్ని మనవి చేస్తున్నాను. అందుకని ఈ తెలుగుదేశం ప్రభుత్వ వాయంలో 1983 నుంచి 1990 వరకు ఒక 20 సంవత్సరాలు వెనుకకు పోయాము. ఇరిగేషన్, పవర్‌కు చాలా తక్కువ కేటాయింపులు జరుగుతున్నాయనే చెప్పకతప్పదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, 73 మిలియని యూనిట్స్ నుంచి ఈ 4 సంవత్సరాలలో 140 మిలియన్ యూనిట్లకు తెచ్చాము. అదే మేము నెగ్లెట్ చేసింది.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, ప్లాన్ ఔటులేకు సంబంధించినంతవరకు ఒక సంవత్సరం కాకపోయిన మరొక సంవత్సరం అయినా సరే ఈ 4 సంవత్సరాలలో మీరు అనుకొన్న ప్లాన్ ఖర్చు పెట్టలేదని అనే విషయం. ఆత్మపరిశోదన చేసుకొంటే, ఈ ప్రభుత్వం ప్రజానీకానికి తెలియచేయవలసిన అవసరం వున్నది. ఈ ప్రభుత్వానికి ఖర్చు పెట్టే శక్తి లేదు, మాటలు చెబుతున్నారు చేతల్లో లేదనే చెప్పడానికి ఇవి అన్నీ చెప్పవలసిన అవసరం

వచ్చిందని తమరికి మనవిచేస్తున్నాను. 19-2-1999 నేషనల్ డెవలప్‌మెంటు కౌన్సిల్ మీటింగ్‌కు ముఖ్యమంత్రిగారు వెళ్ళి వచ్చారు. 10వ ఫైనాన్సు కమీషన్ ఛైర్మన్‌గా శ్రీ కె.సి. పంత్‌గారు వుండి మన రాష్ట్రానికి చాలా గ్రాంట్లు ఇచ్చారు. రెవెన్యూ డిఫిసెటు కవర్ అప్ చేయడానికి ఇచ్చారు. శ్రీ విజయభాస్కరరెడ్డిగారు ప్రభుత్వంలో ఉండగా ప్లానేతరంటో కూడా ఎక్కువగా ఖర్చు పెట్టడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్లు తీసుకొని వచ్చి అనుకొన్న దానికంటే ఎక్కువ ఖర్చు పెట్టడం జరిగిందనే మాట ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. సార్, ఒక విషయం ఇక్కడ మనవి చేయాలి. In order to cover 11.50 up the revenue deficit i.e., Central and States borrowing; not only financial and developmental activities but also covering schemes of long development expenditure will give relief for fiscal disaster. This is the comment made by the Deputy Chairman, Planning Commission who is the previous Chairman of the X Finance Commission. ముఖ్యమంత్రి వీనాలి, వాజ్‌పేయిగారు కూడా ఒక విషయం మాట్లాడారు. The contribution of the States is almost non-existing and the States were increasingly borrowing even to finance the current consumption. This is the comment made by the Prime Minister in the National Development Council. The subsidised service should be reduced if they cannot afford to pay. రాష్ట్ర ప్రభుత్వాలయొక్క ద్రవ్యలోటు విషయం కూడా మనం ఆలోచించుకోవాలి. సుమారు రూ.5969 కోట్లు భారతదేశంలోని రాష్ట్ర ప్రభుత్వాలకు లోటు బడ్జెట్ ఉన్నట్లు మనకు కనపడుతోంది. ఆ లోటు బడ్జెట్ పూడ్చకపోతే దేశ ఆర్థిక విధానం బాగుపడదు. ఈ సందర్భంగా బ్రెజిల్‌కు సంబంధించిన ఒక విషయం ప్రస్తావించవలచాను. బ్రెజిల్‌లో సుమారు 27 స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన రాష్ట్రాలు ఉన్నాయి. మనలాగే కాన్‌ఫెడరేషన్ స్టేట్స్ అవి. అవి ప్రపంచ బ్యాంక్‌నుండి సహాయం పొందాయి. సహాయం పొందిన తరువాత రాష్ట్ర ప్రభుత్వాలన్నీ కేంద్ర ప్రభుత్వం నుండి విపరీతమైన బారోయింగ్స్ చేశాయి. కేంద్రం నుండి తెచ్చిన డబ్బంతా ప్రపంచ బ్యాంక్ నుండి తెచ్చిన అప్పుకు కట్టటానికే సరిపోయింది. రాష్ట్ర ప్రభుత్వాలకు గాని, కేంద్రప్రభుత్వానికిగాని ఆర్థిక నియంత్రణ అనేది ఉండాలి, వేటికి ఖర్చుపెట్టాలి, వేటికి ఖర్చుపెట్టకూడదు అనేది ఉండాలి. పాపులేషన్ కంట్రోల్ స్కీమ్స్ కూడా ఆలోచించి, దానిని కూడా నియంత్రణ చేయవలసిన అవసరం ఉందని నా అభిప్రాయం. ఎలక్షన్స్ వచ్చినప్పుడు ఎన్నో మాటలు చెబుతారు. రకరకాల పార్టీలు రకరకాల మాటలు చెబుతున్నారు. దేశ ఆర్థిక విధానం పరిపుష్టతకు ఖచ్చితంగా నేను చెప్పినవి అవలంభించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. అధ్యక్ష, పబ్లిక్ డెట్ విషయం కూడా మనం ఒక్కసారి ఆలోచించవలసిన అవసరం ఉంది. పబ్లిక్ డెట్ 1990-91లో రూ.6125.33 కోట్లు, 1994-95లో 11670.73 కోట్లు, అది ఈనాడు అనగా 1999-2000 సంవత్సరానికి రూ.25,018.61 కోట్లు. ఏవిధంగా ఈ రాష్ట్రం యొక్క అప్పు పెరిగిందో చెప్పటానికే ఈ విషయాలు నేను

మనవి చేస్తున్నాను. 1994-95లో రూ.11,670.73 కోట్ల నుండి 1999-2000 నాటికి రూ.25,018.61 కోట్లకు అప్పు పెరిగింది, అంటే 72 శాతం పెరుగుదల ఉన్నది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రానికి ఇంత అప్పు పెరిగిందని మనవిచేస్తున్నాను. సెంట్రల్ గవర్నమెంట్‌నుండి తెచ్చిన లోన్స్ విషయం పరిశీలిస్తే 1989-90 నాటికి అవుట్ స్టాండింగ్ ఎమౌంట్ రూ.3774.29 కోట్లుకాగా 1999-2000 నాటికి అది రూ.16,306.45 కోట్లు పెరిగింది. 1994-95లో రూ.8,545 కోట్లు వీరి ప్రభుత్వానికి రాగా ఈ సంవత్సరం రూ.16,500 కోట్లు వచ్చింది. అంటే జంప్ అయినది, హండ్రెడ్ పర్సంట్ కాస్ట్ టు హండ్రెడ్ పర్సంట్ అయినటువంటి విషయం ప్రభుత్వ దృష్టికి తేసుకువస్తున్నాను. దీనికి పర్యవసానంగా 82% of the fresh commercial loan is going toward the debt services itself leaving very little for the fresh investment. This is the outcome of the fresh debt. In regard to the loans from the Government of India, each year we are also receiving low cost debt and acquiring higher cost debt. Consequently, the average debt has gone up from 4.9% in 1982 to 8% in 1986. డెట్ సర్వీసు ఖర్చు రెస్పాన్స్ పెరిగిపోతుందనే విషయం గమనించాలి. అప్పులు ఎవరూ తీసుకురారు, మేము అప్పులు తేసుకువస్తే ఏమవుతుందనేది కాదు ఇక్కడ ఆలోచించాల్సింది. మనం తెచ్చిన అప్పుల మీద సంపత్సరానికి మనం సుమారు రూ.5,370 కోట్లు వెచ్చిస్తున్నాము. అంటే ప్లాన్ ఎమౌంట్‌తో సగం మనం ఇంటరెస్ట్ రూపంలో పే చేస్తున్నామని గమనించాలి. ఈనాడు రూ.5,372 కోట్లలో సుమారు రూ.3,[illegible] కోట్లు ఇంటరెస్ట్‌కే పోతున్నట్లయితే పరిస్థితి వివిధంగా ఉంటే అర్థం చేసుకోవచ్చు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గురించి కూడా గతంలో వర్ణించుకోవటం జరిగింది. వేస్ అండ్ మీన్స్ విషయం ఒక్కసారి అలోచించాలి. ఎన్నిసార్లు వేస్ అండ్ మీన్స్, ఓవర్ డ్రాఫ్ట్ పరిస్థితి వచ్చింది? ఎక్కడికి వెళ్ళిపోయింది. 1991-92, 1992-93, 1993-94లలో ఎన్నిసార్లు ఓవర్ డ్రాఫ్ట్, ఎన్నిసార్లు వేస్ అండ్ మీన్స్ ఉపయోగించుకున్నామో గుర్తుంచుకోండి. ఈ విషయాన్ని కాగ్ రిపోర్ట్‌లో కూడా పేర్కొనటం జరిగింది. ఓవర్ డ్రాఫ్ట్‌ను గాని, వేస్ అండ్ మీన్స్ గాని మీరు తీసుకున్నన్ని సార్లు ఏ ప్రభుత్వం కూడా చరిత్రలో తీసుకోలేదని మనవిచేస్తున్నాను. వందల కోట్ల రూపాయలు అనేకసార్లు ఓవర్ డ్రాఫ్ట్‌ను దూపంతో, వేస్ అండ్ మీన్స్ రూపంలో తీసుకున్నారనే మాట మనవి చేస్తున్నాను. ఇన్ని పన్నులు వేసి, ఇంత భయంకరమైన ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన ఈ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఏ విధంగా మేనేజ్ చేశారో, ఏవిధంగా మేనేజ్ చేస్తున్నారో చూస్తూనే ఉన్నాము. నా ప్రసంగం అయివోయే లోపు అంకెలతో సహా వివరాలు గణాంక ఇవ్వగలనని తెలియజేస్తున్నాను. మన ఆర్థిక పరిస్థితి క్షీణిస్తుందనే విషయం తమకు నేను మనవిచేస్తున్నాను. సెర్వాల్టెన్స్ ఆఫ్ ది గవర్నమెంట్ ఇన్ ఈచ్ సెక్టార్ విషయాన్ని తీసుకుంటే పినాత్ప పథకాలను మన ముఖ్యమంత్రిగారు తేసుకువస్తున్నారు. ఆ పినాత్ప పథకాలను తోటలోకి పోయి మనందరం అలోచించాలి. 'ఆదరణ' కార్యక్రమం తేసుకుంటే దీనిగురించి చాలా గొప్పగా

చెప్పారు· ముఖ్యమంత్రిగారు దేనిమీద స్టేట్‌మెంట్ ఇచ్చారు· 1998–99లో సుమారు 4 లక్షల మంది, 1999–2000 సంవత్సరంలో సుమారు 6 లక్షల మంది, మొత్తం దాదాపు 10 లక్షల మంది అర్బన్ పూర్ ఫ్యామిలీస్‌కు పనిముట్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టామని చెబుతున్నారు· దీని ఫండింగ్ పాట్రన్ అలోవేస్తే పనిముట్లు కొరకు ఇచ్చే రూ·2500లో 10 శాతం బెనిఫిషియర్ భరాయించాలి, 10 శాతం బ్యాంక్ లోన్ ఇస్తుంది, 80 శాతం సబ్సిడి వస్తుంది· కాని ఈనాడు జరుగుతున్నది ఏమంటే బ్యాంకులు ఆ 10 శాతం లోన్ ఎమౌంట్ ఇవ్వటంలేదు· కాబట్టి బ్యాంక్‌వారు ఇవ్వవలసిన 10 శాతం లోన్ మొత్తాన్ని కూడా బెనిఫిషియరీ నుండే కలెక్ట్ చేస్తున్నారు· ఇది నిజం, కావాలంటే మీరు ఎంక్వయిరీ చేసుకోవచ్చు· 10 శాతం బెనిఫిషియరీ భరాయించవలసినది, 10 శాతం బ్యాంక్‌లు ఇవ్వవలసినది మొత్తం కలిపి బెనిఫిషియరి వద్దనే మీరు వసూలు చేస్తున్నారు· ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎవరికైతే పనిముట్లు ఇవ్వాలని ఆలోచించి కొందరిని సెలెక్ట్ చేసిందో వారివద్ద నుండి పది, పది మొత్తం ఇరవై శాతం డబ్బు కడితేనే రూ·2500/– విలువచేసే పనిముట్లు ఇస్తామని చెప్పటం జరుగుతోంది· రూ·150 కోట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఈనాడు ఆ రకంగా డబ్బు వస్తుందని మనవిచేస్తున్నాను· బ్యాంకులు ఈనాడు లోన్స్ ఇచ్చే పొజిషన్‌లో లేవు కాబట్టి వారివద్ద నుండి కాకుండా బెనిఫిషయరీ వద్దనుండే ఆ మొత్తాన్ని కూడా వసూలు చేస్తున్నారని మనవిచేస్తున్నాను·

12·00 మ· అట్లాగే రూ·2500 నుండి రూ·5000 వరకు 10 శాతం బెనిఫిషియర్ షేర్, 20 శాతం లోన్ పోర్షన్, 70 శాతం సబ్సిడీ, 5 వేల నుండి 10 వేల వరకు 15 శాతం బెనిఫిషరీ షేర్, 35 శాతం లోన్ పోర్షన్, 50 శాతం సబ్సిడీ, 10 నుండి 20 వేల వరకు 15 శాతం బెనిఫిషరీ షేర్, 50 శాతం లోన్ పోర్షన్, 35 శాతం సబ్సిడీ ఇస్తారు· 1998–99లో మీరు ఆదరణ పథకానికి రూ·250 కోట్ల ఇచ్చామని చెప్పారు· కాని 31·12·1998 వరకు మీరు బడ్జెట్ ప్రజెంట్ చేసి మీరు నోట్ ఇచ్చినప్పుడు రూ·4·30 కోట్ల మాత్రమే ఖర్చుపెట్టినట్లు తెలుస్తున్నది· 1998–99లో రూ·250 కోట్ల పెట్టి కేవలం రూ·4 కోట్ల 30 లక్షలు మాత్రమే ఖర్చు పెట్టారని తమరి దృష్టికి తేసుకు వస్తున్నాను· దానికి కండిషన్ పెట్టారు· ఏం పెట్టారు? Preference should be given to those who are practising Family Planning, sending their children to the school and actually participating in Clean and Green and other Community Development programmes. అనే మాట చెబుతున్నారు· ఇంకొకమాట ఈ సందర్భంలో మనవి చేయదలచుకున్నాను· మీరు నోడల్ ఆఫీసర్లను పెట్టారు· ఆ నోడల్ ఆఫీసర్లు తమ ఇష్టారాజ్యంగా బెనిఫిషరీస్‌ను సెలెక్ట్ చేస్తున్నారు· అయనకు ఇష్టమయితేనే సెలెక్ట్ అవుతారు· అయనకు ఇష్టం లేకపోతే బెనిఫిషరీస్ సెలెక్ట్‌కారు· ఈ పద్ధతిలో నోడల్ ఆఫీసర్లు బీహేవ్ చేస్తున్నారనే మాట మీ దృష్టికి తీసుకువస్తున్నాను· ఈ సెలెక్షన్ విషయంలో కూడా డబ్బులు తీసుకుని సెలెక్ట్ చేస్తున్నారన్న మాట కూడా వెప్పతప్పదు· సెలెక్షన్ అయిన తరువాత కూడా మళ్లీ డబ్బులు ఇస్తేనే పనిముట్లు వారికి ఇస్తున్నారు· ఈ రకంగా దళారీలనుండి లేకపోతే అధికారుల

ద్రవ్యవినియోగ (నెం. 2) బిల్లు (ఎల్.ఎ. బిల్లు 12/1999). ఆమోదించబడినది.

నుండి అక్రమంగా, అన్యాయంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ మాట నేను చెప్పడం లేదు. పత్రికలు ఘోషిస్తున్నాయి. ఎక్కువగా బ్యాక్‌వర్డ్ డిస్ట్రిక్ట్స్ అయిన కడప, మెదక్, మహబూబ్‌నగర్, నల్గొండ, అదిలాబాదు, అనంతపూర్, కర్నూలు ఈ జిల్లాలలో ఈ ఆదరణ పేరుతో అధికారులు డబ్బు వసూలు చేస్తున్నారు. డబ్బులు శాంక్షన్ చేయిస్తామని దళారీలు రంగప్రవేశం చేసి డబ్బులు తింటున్నారు. దీనిపైన సరియైన ఎంక్వయిరీ చేయించవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను. ఈ ఆదరణ కార్యక్రమం గురించి ఈ సందర్భంగా ఇంకొకమాట చెప్పవలసిన అవసరముంది. నేను సమితి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఈ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫైనాన్స్ కార్పొరేషన్‌ద్వారా మేము కూడా స్కీములు, ఇన్స్ట్రుమెంట్లు, నాయీబ్రాహ్మణులకు కావలసిన మత్తిపనిముట్లు కూడా ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఫండింగ్ ప్యాట్రన్ అంతా ఈ డబ్బును బి.సి. ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి డైవర్ట్ చేసి దీనికి టాగాన్ చేస్తున్నారన్న మాట మనవి చేస్తున్నాను. ఆదరణ కార్యక్రమంలో లోపాలు జరిగాయి. దివాళాకోరు తనంగా దళారీలు తినేస్తున్నారు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, వారి పీరియడ్‌లో వాళ్లు ఎంత ఖర్చుపెట్టారో చెబితే బాగుంటుంది. వెంకటరెడ్డిగారు అనుభవజ్ఞులు. వారి గవర్నమెంటులో ఇదే బి.సి. ఫైనాన్స్ కార్పొరేషన్‌కు సంవత్సరానికి ఎంత బడ్జెట్ ప్రొవిజన్ ఉండేదో అది కూడా చెబితే బాగుంటుంది. ఎంప్లాయర్ ఇయర్‌కు కేవలం రూ. 9 కోట్లు మాత్రమే బడ్జెట్‌కేటాయించే వారు. నేను కూడా కొంత కాలం ఆశాఖామంత్రిగా పనిచేశాను. ఆ 9 కోట్లు కూడా ఇబ్బందిగా లేదు 5 కోట్లు, 4 కోట్లు మాత్రమే ఇచ్చారు. రాష్ట్ర జనాభాలో మనిషికి ఒక రూపాయి చొప్పున వారు అలాట్ చేసేవారు. That was the situation in those days. మేము రూ.250 కోట్లు కేటాయిస్తే దానిని విమర్శిస్తున్నారు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– మీరు చెప్పినదానికి నేను అస్యూర్ చేస్తాను సార్.

(అంతరాయం)

1980–81 ఆ టైంలో ఉండే బడ్జెట్ ఎంత, ప్లాన్ ఔట్‌లే ఎంత, ఎంత డబ్బు ఖర్చు పెట్టేవారు, దానిలో పర్సెంటేజ్ ఎంత ఇవన్నీ మాడాలి కదా. ఖర్చు సెట్టడం కాదు. Have an idea about giving benefits to the BCs. అనేదానికోసం చెబుతున్నాను మేము రూపాయి అని చెప్పి రూపాయిన్నర ఖర్చు పెట్టేవారం. మీరు రూపాయి అని చెప్పి 10 పైసలే ఖర్చుపెడుతున్నారు. అటువంటి అలవాటు మా ప్రభుత్వానికి లేదు. అందుకే ఒక ఎగ్జాంపుల్ చెప్పాను. 1998–99లో రూ.250 కోట్లు మీరు పెట్టి ఖర్చు పెట్టింది 4 కోట్ల 30 లక్షలే. It is a recorded figure upto 31-12-1998. అందువల్ల చెప్పిన మాట నిలబెట్టుకోని ప్రభుత్వం మీది. పైకి వందలు, వేల కోట్లు ఇచ్చామని చెబుతూనే ఉంటారు కాని నిలబెట్టుకునేది లేదని మనవిచేస్తున్నాను. ఈ సందర్భంలో ఇంకొక మాట కూడ చెప్పవలసిన అవసరముంది. ముఖ్యమంత్రిగారు చేసిన వాగ్దానాలు చాలా ఉన్నాయి. ఆయన హెలికాప్టర్ల మీద తిరుగుతుంటారు. సంతోషం. మేము కాదనడంలేదు. వారు హెలికాప్టర్‌లో తిరిగినా, ప్యాసెంజర్ బస్సులోగాని తిరిగినా మే కాదనేవారం కాదు. ఆయన 23 జిల్లాలలో అనేకసార్లు తిరిగారు. ఆయన పార్లమెంటు ఎలక్షన్లప్పుడూ తిరిగారు. కాని

ఆయన ప్రతిజిల్లాకు పోయినప్పుడు కూడా వాగ్దానాలు చేస్తుంటారు· ముఖ్యమంత్రిగారు ఒక్కొక్క కాన్స్టిట్యూయన్సీకి రెండుసార్లు తిరిగారు· రాష్ట్రం మొత్తం వాల కాన్స్టిట్యుయన్సీలు తిరిగారు· I think he is probably touring all the Constituencies in the State. కాని ఎక్కడికి వెళ్లినా ముఖ్యమంత్రిగారికి ఒక అలవాటు ఉంది· ఇక్కడ అసెంబ్లీలో కూడా మాస్తున్నాము· ఆయన గొప్పతనం ఏమిటంటే అసెంబ్లీలో కాని, ఎక్కడ్నైనా సరే ఎవర్నైనా ఒక కాగితం తీసుకువచ్చి అడిగితే 'అయిపోతుంది, పో··· ' అంటారు·

(అంతరాయం)

ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రంలో ఎన్నిసార్లు ఎన్ని జిల్లాలు, ఎన్ని కాన్స్టిట్యుయన్సీలు, ఎన్ని మండలాలు తిరిగారో· Almost all he might have toured all the Districts either in Helicopter or by way of Hi-tech Bus. కాని అయన చేసిన వాగ్దానాలు ఎన్ని అమలు జరిగాయి? ఎన్ని వాగ్దానాలు అమలు పరిచారు? ఈ విషయం మీద ఒక వైట్ పేపర్ ప్రవేశపెట్టవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– వెంకటరెడ్డిగారూ, మీ నియోజకవర్గంలో కూడా మీకంటే ఎక్కువగా తిరిగాను· ఆవిధంగా రాష్ట్రమంతా తిరుగుతున్నాను· తిరగడమే కాదు ఏవైతే చెప్పానో అవి ఇంతవరకు ఇంప్లిమెంట్ అయ్యాయి· ఒకవేళ ఒకటి, రెండు చేయలేకపోతే ఎందుకు చేయలేదో వైట్ పేపర్ ఇస్తాను· స్టేటస్ రిపోర్టులు అన్నీ ఇస్తాను·

(అంతరాయం)

అన్ని స్టేటస్ రిపోర్టులు ప్రజలకు ఇస్తాను·

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా, అయన చేసిన వాగ్దానాలు అమలు జరిగిన దాని గురించి ఒక వైట్ పేపర్ ప్రకటించమనండి· నేను ఒక విన్న ఎగ్జాంపుల్ చెబుతాను· అయన మా జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు ఆరోజు నేను కూడా ఉన్నాను· కర్నూలు పరిషత్తులు పెట్టారు· ఆర్·టి·సి· బస్సులో ఇనాలు వచ్చారు· వారికి మంచి భోజన పాకెట్లు కూడా పెట్టించారు· ముఖ్యమంత్రిగారు మధ్యాన్నం ఒకటిన్నర గంటలకు మా జిల్లాకు వచ్చారు· మేము కూడా స్టేజీమీద ఉన్నాం· ఆరోజు మీరు చెప్పిన మాట ఒకసారి జ్ఞాపకం చేస్తున్నాను· ఎవరో ఒకర్నెతు లేచి అయ్యా, మిర్చి ధర పడిపోయింది, మిర్చి కొనే దిక్కులేదని అడిగారు· మీరేమన్నారో ఒకసారి మీకు జ్ఞాపకం చేస్తున్నాను· మూడు రోజులలోపల అక్కడి మార్కెట్ కమిటీద్వారానే మిర్చిని కొనిపించేలా చర్యలు తీసుకుంటానని

మీరు చెప్పిన మాట ఇప్పటికీ నాకు జ్ఞాపకం ఉంది. కాని జరిగింది ఏమీ లేదు. నేను ఎందుకు చెబుతున్నానంటే కర్నూలు పరిషత్తు పేరు మీద మీరు రాష్ట్రం మొత్తం తిరిగారు. తిరగడం తప్పు అని నేను అనడం లేదు. ముఖ్యమంత్రిగా మీరు చేసిన వాగ్దానాలు నిలబెట్టుకోవాలి. చేసిన వాగ్దానాలను సఫలీకృతం చేయాలనే మాట కోసమే నేను ఇన్ని మాటలు చెప్పవలసివచ్చింది. అందువల్లనే మీరు ఒక వైట్ పేపర్ ప్రకటించమని కోరుతున్నాను.

(అంతరాయం)

సార్, ఈ రాష్ట్రంలో Mis-appropriation of funds and mis-use of funds have become the common order of the day in this Govt. టెక్నికల్ ఎడ్యుకేషన్ మినిస్టర్ గారికి ఒకమాట చెప్పవలసివుంది. మాడర్నైజేషన్ ఆఫ్ ఐ.టి.ఐ. పేరుతో వరల్డ్ బ్యాంకు నుండి తెచ్చిన దాదాపు 11 కోట్ల రూపాయలు మిస్‌యూస్ చేశారనే మాట నేను చెప్పడం లేదు భగవాన్. ఎ.సి.బి. వారు చెప్పారు. 12.10 టెక్నికల్ ఎడ్యుకేషన్ మినిష్టర్‌గార్కి సంబంధించి కూడా కాగ్ రిపోర్టులో ఉంది. మ. Misuse of World Bank funds. ACB recommendations on Modernisation of ICDS World Bank are there on State Employment Training Director. But he is given a very good posting. ఎ.సి.బి. ఎంక్వైరీ ఉన్నప్పటికీ అయనకు మంచి పోస్ట్ ఇచ్చారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. On the aspect of Means and Advances position, in 1997-98 the State Government took recourse to ways and means about road tax more than one time. అందువల్ల ఇ ఫిగర్స్ కూడా క్లియర్‌గా మనవిచేస్తున్నాను. మైనింగ్‌కు సంబంధించినంత వరకు ఎవినేతి కార్యక్రమాలు ఏవిధంగా నడిచాయో ఒకసారి జ్ఞాపకం చేసుకోవలసిన అవసరం ఉంది. గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారికి ఒకారు మంత్రిగా ఉన్నట్టి వంగపల్లిశేఖర్‌గారు సంబంధిత సెక్రెటరీ ఏవిధంగా పవర్‌ను మేనూవర్ చేస్తున్నాడో, ఏ విధంగా అందరొండి కార్యక్రమాలు చేస్తున్నాడో వాటన్నింటిపై లెటర్ వ్రాయడం జరిగిందన్న మాట యిక్కడ మనవి చేస్తున్నాను. ఆ లెటరు వ్రాసిన తర్వాత ఈ శాసనసభలో ముఖ్యమంత్రిగారు లేనపుడు యిక్కడ ఉన్నటువంటి తక్కిన మంత్రులందరూ, మేము లెటర్ వ్రాయలేదని ఖండింపథంగా చెప్పారు. కాని ముఖ్యమంత్రిగారు ఉన్న వాస్తవాలను ఒప్పుకున్నారు, అరోరా లెటరు వ్రాసిన విషయం వాస్తవం అని అయన ఒప్పుకున్నారు. ఏవిధంగా మంత్రులు, ముఖ్యమంత్రి ల మధ్య సమన్వయం లేకుండా పోయిందో, ఏవిధంగా మంత్రులను కించపరిచేవిధంగా ప్రయత్నం చేస్తున్నారో ననే విషయాన్ని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. నిన్న కూడా వరల్డ్‌బ్యాంకు విషయం వచ్చింది. ఆ డాక్యుమెంట్స్‌ను పెట్టమని కోరితే అశోక గజపతిరాజుగారి నుంచి దేవేందర్‌గౌడ్ వరకు, యివి రహస్య డాక్యుమెంట్స్, కేంద్రంతో చేసుకున్న ఒప్పందాలు, అవీ యివీ అని పెట్టడానికి వీలు లేదని మంత్రులందరూ అన్నారు. అయితే ముఖ్యమంత్రిగారు వచ్చిన తర్వాత డాక్యుమెంట్స్‌ను పెట్టడం

జరిగింది. ఇంకా ఒక ముఖ్యమైన డాక్యుమెంట్ పెట్టలేదు, అది వేరే విషయం, ఎందుకు ఈ విధంగా మంత్రులు వివిధ పద్ధతులను అవలంభిస్తున్నారో ఒకసారి మీరు సూపర్‌వైజ్ చేయాలి, కేబినెట్ మీటింగును పెట్టుకొని డిస్‌కస్ చేయండి, మేపాలసీ స్టేట్‌మెంట్సుకు, వాళ్ళ స్టేట్‌మెంట్స్‌కు డిఫరెన్స్ కనబడుతున్నది, యిది రాష్ట్రానికి మంచిది కాదు, కోఆర్డినేషన్, జాయింట్ రెస్పాన్సిబిలిటీ లేదనే మాట మనవి చేస్తున్నాను.

ఈ మైనింగు విషయం అయిన తర్వాత ఉద్యానవన శాఖలో కూడా హెడ్.డి.ఎ.లో అయిల్‌పామ్‌కు సంబంధించి ప్లాంటేషన్ కంపెనీలకు యిచ్చారు, అది కూడా సక్రమంగా ఉపయోగం జరుగలేదు. అందులో అవినీతి జరిగింది, కేంద్ర ప్రభుత్వం యిచ్చిన రూ.11 కోట్లు అవినీతిపాలైంది. సక్రమంగా ఉపయోగించలేదని రిపోర్ట్స్ ఉన్నాయి. దానిమీద ఏ యాక్షన్ తీసుకోలేదనే మాటను యిక్కడ మనవి చేస్తున్నాను. 95-96లో, 97-98లో వరదలకు బడ్జెట్‌లో కేటాయించింది రూ.184 కోట్లు, దానికి 148 కోట్లు ఖర్చు చేసినట్లు యిక్కడ ఉంది, రూ.30 కోట్లు యింకా మిగిలి ఉన్నాయి. హెచ్.డి.ఎ.కు వ్యక్తిగత అకౌంట్స్ ఉన్నాయి, దాన్ని ఎకౌంట్ ఫర్ చేయలేదు, దానికి సంబంధించిన మంత్రి ఎవరో తెలియదు కాని, ఆ విషయాన్ని విచారించి, ముఖ్యమంత్రిగారు కూడా తగిన శ్రద్ధ తీసుకొని దానిపై యాక్షన్ తీసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఇవన్నీ కాగ్ రిపోర్టులో ఉన్న విషయాలే, నేను స్వంతంగా చెప్పడం లేదు, పర్సనల్‌గా అలిగేషన్స్ చేయడంలేదని మనవి చేస్తున్నాను.

అగ్రికల్చర్ మినిష్టర్ వ్యవహారం కూడా కాగ్ రిపోర్టులో ఉంది. ఆయన ఫారెన్ వెళ్ళి వచ్చారట, చీఫ్ సెక్రటరీ అనందరావుగారు 1997 మే నెలలో సింగపూర్ యితర నాలుగు దేశాలకు వెళ్ళారు. 75 Dollars per day. అని ఉన్నది. రూ. 500 లు డ్రా చేశారని కాగ్ రిపోర్టు చెప్పడం జరిగింది. ఎకామొడేషన్ కూడా ఫ్రాకమేషనర్‌గారు అరేంజ్ చేశారు, ఆ డబ్బు కూడా రీఫర్ చేయలేదనే విషయం కాగ్ రిపోర్టులో ఉంది.

Sri P. Ashok Gajapathi Raju:- This is a personal allegation against the Minister for Agriculture. It has comeout of CAG Report. My appeal through you is that he should be given an opportunity as it has been raised in the House. In all fairness he should be given an opportunity because the CAG Report I have presented to the House and it goes to the PAC.

శ్రీ కన్నా లక్ష్మినారాయణ:- ఫైనాన్స్ మినిస్టర్‌గారు బేబుల్ మీద పెట్టిన రిపోర్టు యిది, ఈ కాగ్ రిపోర్టులోని అంశాలనే మేము చెబుతున్నాం.

Sri P. Ashok Gajapathi Raju:- Since you have brought it up, the Minister should be able to make his explanation, otherwise the things will go wrong.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- ఆర్థిక శాఖామాత్యులుగారే ఈ కాగ్ రిపోర్టును హౌస్‌లో పెట్టారు. నేమ్ రిపోర్ట్‌నే మేము చదువుతున్నాం, రిపోర్టులోని విషయాలనే చెబుతున్నాంగాని అలిగేషన్స్ చేయడం లేదు.

(Mr. Deputy Speaker in the Chair)

Sri Gade Venkat Reddy:- It is a fact that it is already reported by the Audit. We are not making any allegation against the Minister in this regard. What he says is, probably this may be a mistake. Probably he might have drawn more amount than the required, but the point is that the amount more than required he had drawn. It should be remitted to the Government. That is the point I would like to make.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, CAG Report comes to the House. As a Finance Minister I have presented it. Again it goes to the Public Accounts Committee of which their (Congress) Member is the Chairman. Then that report comes back to the House. There is a procedure. He is going on the presumption that he is alone 100 per cent correct. Minister has nothing to say. That's why I have brought it to your notice.

Sri Gade Venkat Reddy:- Sir, when the Report was placed on the Table of the House, my opinion probably might be the opinion of Sri Ashok Gajapathi Raju is that it is the House property. It is everybody's property. It is the Pulic property. Anybody can raise on this issue and talk about this. That is my opinion. I may differ with you and you may differ with me. That is a different matter. But this situation which I would like to explain. That is the reason why I am bringing to the notice of the Hon'ble Speaker.

Another point for consideration is that the Inspector General of Registration has gone to some foreign country. The Audit has pointedout that Rs. 47,000/- has been over drawn. Only after the Audit pointedout Mr. J. Satyanarayana who is the Inspector General returned the amount to the Government. That is the point for consideration.

The third aspect is that Sri Vidyadhara Rao need not say anything. I only said about CAG Report. I am not personally alleging against him.

శ్రీ కె. విద్యాధరరావు:– వెంకటరెడ్డిగారూ మీరు ఎడ్వకేట్,. కాగ్ రిపోర్ట్ భాషను అవగాహన చేసుకోగల వ్యక్తి. కాగ్ రిపోర్ట్‌లో క్లియరుగా ఏమని ఉందంటే Government of India has given clearance for Minister's tour. 75 Dollars as D.A. and misc expenses - total transport and others will be met by the Indian High Commission. Since Accounts have not been submitted, it is presumed that the Indian High Commission has spent the amount on the Minister's tour. I have given immediately clear-cut clarification in the Press saying that no High Commission paid a pie for my trip. It is all paidout of 500 Dollars for which Minister is eligible to draw. This can be enquired by Sri Gade Venkat Reddy. ఒక్క రూపాయి కాని, ఒక్క పెన్నీగాని నా ట్రిప్ మీద ఖర్చు చేయలేదు. దేనికైతే నేను ఎలిజిబిలిటీగా ఉన్నానో. గవర్నమెంట్ ఒక కే.ఏ. కూడా రిలీజ్ చేయడం జరిగింది. ఆ అమౌంట్‌తో వెళ్ళినవున్నాను. నేను మిస్‌యూజ్ చేశానని చెప్పారు. కాగ్ రిపోర్ట్‌లో అబ్జక్షన్ పేరాలను పట్టుకుని ఏ వ్యక్తి ఎటువంటి వాడో తెలుసుకోకుండా అయన ఈ నిరధారంగా ఆరోపణలు చేయటం దురదృష్టకరమని ఈ హౌస్‌కు క్లారిఫై చేస్తున్నాను.

Sri Gade Venkat Reddy:- I have submitted very clearly that this is a report appeared in the CAG Report. It is a fact. If anything is there you can explain. We have no objetion for it. We have never alleged that you have mis-appropriated this amount. That is whatthe CAG said. I have repeated it. I have not made any allegations against the concerned Minister. Whereas the Inspector General of Registration returned the amount when it was pointedout by the CAG. That is the pointh I am pointingout. See the reason that you did not return amount. It is pointedout by the Audit Department. That is a fact from CAG Report. If you have got any explanation, the Public Accounts Committee is there. You can send your explanation. సి.ఎం. టూర్‌కు సంబంధించి కూడా కాగ్ రిపోర్ట్‌లో ఉంది. ఎ.పి.ఐ.సి.సి.

12.20 మ.

నుంచి రూ. 30 లక్షలు ఎడ్వాన్స్ డ్రాచేసి తీసుకోమని చెప్పారు. దానిలో పది మంది మెంబర్స్ సింగపూర్, మలేషియాకు డెలిగేషన్‌గా పోయినారు. పోయి

వచ్చిన దానికి రూ. 10.67 లక్షలు భర్తయింది. That amount was not returned to the Government. This is how the Government is doing. అడ్మినిస్ట్రేషన్‌లో వున్న డిఫెక్ట్ చెబుతూ వుంటే, మాట్లాడకూడదంటే, చెప్పగలిగింది ఏమీ లేదు. I have only expressed my opinion. I have never said that this amount is misused. Why do you bother about that. I have never attributed motives to you. You must understand as to what I am speaking. I am only bringing to the notice of the Government as to how it is functioning on the financial aspect, the attitude of the Government and the attitude of the Officers in the Government on this aspect. ఇంకొకటికూడా మనవిచేస్తున్నాను సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కంక్లూడ్ చేయండి.

శ్రీ గాది వెంకటరెడ్డి:– స్పీకర్‌గారు గంటన్నర టైమ్ అని చెప్పారు, అంతకంటే ఎక్కువ టైము తీసుకోను. Then, cases of misappropriation at the end of March, 1998 and about which final acion is pending. Number of cases pending 604 worth about Rs. 820.03 crores. What the Government has done about that? Leave about the CAG Report. This is another thing which I would like to put before the House for consideration. You have to think about that.

ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి 1994–95 లో జరిగిన వెదురు బంబుకొంది విషయం తమరు వినాలి. టన్నుకు వెయ్యి రూపాయల రేటు వుండేది. తరువాత మూడు సంవత్సరాలకు యట్ ది రేట్ ఆఫ్ 11 పర్సెంట్ ఇట్ యూజ్ గోయింగ్ ఆన్. 1997 లో అయివోయిన దానికి సంబంధించి నేను మనవిచేస్తున్నాను. రూ. 1100 టన్నుకు ఫిక్స్ చేశారు. నేను జీవోలను గురించి చెబుతున్నాను. 1997 లో ముఖ్యమంత్రి అనుమతితో ఇచ్చిన జీవో యిది. రూ. 1100 వెదురుకు సెట్రిక్‌టన్‌కు ఫిక్స్ చేశారని చెబుతున్నాను. ప్రభుత్వం ఏమీ చెబుతోంది? సుంతిగారు, రామకృష్ణారావుగారు అనాడు రూ. 1390.33 రేట్ ఫిక్స్ చేస్తూ జీవో ఇచ్చారు. కానీ ఆ జీవో అమలుపరచలేదు. ఆ జీవోను అమలుచేయకుండా అడవిలో వున్న వెదురును కొట్టివేయడం జరిగింది. ఏ పేపర్ మిల్స్ వారయితే లక్ష మెట్రిక్ టన్స్ కొంటున్నారో, వారు కొనము అన్నారు. అర్థమేమో, దురదృష్టమో గాని, సంవత్సరానికి వచ్చిన నష్టాన్ని లెక్కవేస్తే, రూ. 15 కోట్లనుండి రూ. 16 కోట్లు కూడా ఈ ప్రభుత్వానికి నష్టం వచ్చిందనేది. రాష్ట్ర ఖజానాకు గుడిసుడిందనేది నిర్వివాదాంశం అని మీకు మనవిచేస్తున్నాను. అటువంటి ఆఫీసర్స్‌ను ముఖ్యమంత్రి షీల్డ్ చేస్తున్నారని ఎ.సి.బి. రిపోర్టు ఉంది. అన్ని ప్రతిపక్షాలకు చెందిన వారము ఎ.సి.బి. రిపోర్టు మీ టేబుల్ మీద పెట్టమని, యాక్షన్ తీసుకోమని అన్నాము. ప్రభుత్వం ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదనేది చర్చించవలసిన అవసరం, ప్రశ్నించవలసిన అవసరం ఉంది. రామకృష్ణారావుగారిని తొలగించారనే మాట, ఫ్యాక్ట్ను మనవిచేస్తున్నాను. ఎప్పుడు ఏ జీవో యిస్యూ

చేసింది టీవోలన్నీ తెప్పించారు· తమ దృష్టికి కొన్ని విషయాలు తీసుకువస్తున్నాను· 1994-95 లో ఇన్ను రేటు ఎంత? 1997 లో రేటు ఎంత? ముఖ్యమంత్రిగారి అనుమతితో ఎంత రేటు ఫిక్స్ చేశారు? తరువాత రామకృష్ణారావుగారు ఫైల్‌ను కాల్‌ఫర్ చేసి న్యాయ మెంది కాదని రూ· 1130 ఫిక్స్ చేసిన విషయం వాస్తవమా, కాదా? ఇవన్నీ చూస్తే ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ఎంత అవినీతిమయం అయిందనేది తెలుస్తుందని మనవిచేస్తున్నాను· వారిపై చర్య తీసుకోవలసిందిగా ఎ·సి·బి· రిపోర్టు వుంటే, ప్రతిపక్షాలు మూకుమ్మడిగా చెబుతూ వుంటే రెండు, మూడు సంవత్సరాలుగా ఎందుకు యాక్షన్ తీసుకోలేదని అడుగుతున్నాను· ఏలేరు స్కాం విషయం ఈ సందర్భంగా తమకు జ్ఞాపకం చేయవలసిన అవసరం ఉంది· ఏలేరు స్కాంకు సంబంధించి జ్యుడిషియల్ ఎంక్వయిరీ వున్నది· మేము అనాడు పట్టుబడితే సిబ్బింగ్ ఫ్రాకోర్టు ఇడ్డిని వేశారు· కానీ వారు రిట్నర్ అయినారు· దీనిలో విచిత్రకరమైన విషయం ఏమిటంటే గవర్నమెంటు డిసెంబర్ 1999 వరకు ఈ గడువును పొడిగించారు· మేము ఒక పక్క ఆఫీసర్స్ రెస్పాన్సిబిలిటీ వున్నదనీ, సెక్యూరీ బాధ్యులనీ, ముఖ్యమంత్రి సంతకం అయిందని స్కాం జరిగిందని చెబుతున్నాము· ఈ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు ఆర్డర్స్‌ను దృష్టిలో వుంచుకుని చేయలేదు· 1999 డిసెంబర్ నాటికి మనం ఎక్కడ వుండబోతామనేది ముఖ్యమంత్రిగారు కానీ, దేవేందర్ గౌడ్‌గారు కానీ సమాధానం చెప్పాలి·

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:– అధ్యక్ష, వారికి అనుమానం వుందేమో, మాకేమీ అనుమానం లేదు· మేము ఇక్కడే వుంటాము· మీరక్కడ, మేమిక్కడ వుంటాము·

Sri Gade Venkat Reddy:- I am very clearly telling you that the extension of time to the Judicial Officer in Yeluru scam is only to attract some officers and this is what I would like to clarify - The బరమ్స్ అఫ్ రిఫరెన్స్ మనవిచేస్తున్నాను· సుప్రీంకోర్టు ఫైండింగ్ ఇచ్చింది· Inspite of that, the Government has not taken any action on the other financial aspect. The Government has not bothered about the conduct of Sri Sukender Reddy, I.A.S. Officer. ఆఫీసర్స్ పేర్లన్నీ చెప్పారు· But, there is no action. అందువల్ల దీన్ని ఎక్స్‌టెండ్ చేయడంలో గూడార్థం వుంది· ప్రీప్లాన్డ్‌గా, గూడార్థంతో ఎక్స్‌టెండ్ చేశారు· ఈ రకంగా ఎస్కేప్ కావడానికి ప్రయత్నం చేయడం మంచిది కాదు· You can request the judicial officer to expedite the enquiry. మేము క్లియర్‌గా చెప్పాము, ఎక్స్‌టెండ్ చేయడం ప్రమాదకరమైన పరిస్థితి అని మనవిచేస్తున్నాను· యాంటీ కరప్షన్ బ్యూరో వున్నది· యాంటీ కరప్షన్ బ్యూరో ఇచ్చిన రిపోర్టులకు సంబంధించి ప్రభుత్వం ఎందుకు రియాక్ట్ కావడం లేదు? ఎందుకు చర్య తీసుకోవడం లేదనేది ప్రధానమైన ప్రశ్న· ట్రాన్స్‌పరెంట్ గవర్నమెంట్, ఆనెస్ట్ గవర్నమెంట్, ఎకౌంటబుల్ గవర్నమెంట్, these are fews words which the Hon'ble Chief Minister always uses. ఎన్ని కేసులకు సంబంధించి బయటపెట్టారో చెప్పండి· విజిలెన్స్, ఆర్టికల్ ప్రకారం జీ·ఓ· యిస్యూ చేశారు· The Commissioner has

submitted a report to the Government about its activities. I request the Hon'ble Speaker to kindly give a direction to the Government to place the Vigilance Commission Report before this August House. Eventhough it is the obligation of the Government to place before the House, it is not done. Why they have not fulfilled this obligation? This is the question which I would like to put forward to the Government. The Government is shielding the officers. It is an example అని చెప్పడానికి ఇది నిదర్శన మని మనవిచేస్తున్నాను. The Anti Corruption Buearu has booked 2795 cases against various Government Officers upto the end of March, 1998, but they have disposed only 38 cases దానిలో కూడా డిపార్ట్‌మెంట్ యాక్షన్ కొరకు రికమండ్ చేశారు. ఎలిగేషన్స్ నాట్ ప్రూవ్డ్ కొన్ని వున్నాయి. రెగ్యులర్ ఎంక్వయిరీస్ కొన్ని వేశారు. But, they have not been disposd off. We have to streamline the Anti Corruption Bureau and side by side what they are saying is that the Government is shielding its own officers. Eventhough the A.C.B. is submitting its report to the Government, the Government is not able to take any action against the Officers. This is what we are hearing everyday. కాబట్టి దీని విషయంలో తమకు మనవిచేయవలసిన అవసరం ఉంది. యాంటీ కరప్షన్ బ్యూరో వారు సర్‌ప్రైజ్ చెక్స్ 1273 చేశామన్నారు. అందులో డిస్పోజ్డ్ ఆఫ్ 67. ఎందువల్ల? మార్పి లోపల చేయాలి. మార్పి లోపల చేయకుండా, సర్‌ప్రైజ్ చెక్స్ పెట్టుకొని కాలయాపన చేస్తున్నారు. ఈ విధంగా ప్రభుత్వం చేస్తోందనే మాట మనవి చేస్తున్నాను. ట్రాప్స్ కేసెస్ కూడా వున్నాయి. ట్రాప్డ్ కేసెస్ 213 వుంటే, the final report says only 95 cases. The total trapped cases are 1213 cases, but the final report says only 95 cases నేను అంటున్నాను, ఫైనల్ రిపోర్ట్ పంపించిన 95 ట్రాప్ కేసులలో ఎన్నింటిలో మీరు చర్య తీసుకొన్నారు? ఎంతమందిని రేఇన్‌స్టేట్ చేసారు? ఎంత కాలంగా ఈ కేసులలో ఎంక్వయిరీ పెండింగ్‌లో ఉంది. ఎందుకు మీరు డిలే చేస్తున్నారు? సుప్రీం కోర్ట్ డిసిషన్ ప్రకారం ఆరు మాసాలకంటే ఎక్కువ కాలం ఎంప్లాయీస్‌కు సస్పెన్షన్‌లో ఉండడానికి వీలు లేదు. you must disposeoff them. If there is any పెండెన్సీ వుంటే - you should have conduct regular enquiry. రెగ్యులర్ ఎంక్వయిరీ వేసిన తరువాత తొందరగా తేల్చాలి. నేను ఎక్స్‌పీరియన్స్ మినిస్టరుగా పనిచేసాను. ఒక ఆఫీసర్ మీద 10, 12 సంవత్సరాలపాటు ఎంక్వయిరీ కొనసాగుతుంటే ఆలోపు ఎంక్వయిరీ ఆఫీసర్లు మారిపోతుంటారు. కొత్తగా వచ్చినాయన మళ్ళీ డినొవో ఎంక్వయిరీ అంటారు. పరిపాలన సక్రమంగా జరగాలంటే you have to disposeoff all these cases very quickly, otherwise, there will not be any safety to the officers and the innocent officials are being kept under suspension.

12.30 మ.

అందువల్ల నేను మనవిచేసేది ఈ కేసులను కూడా మీరు మాడవలసిన అవసరం ఉంది· ఈనాడు ఛార్జ్‌షీట్ ఎంతమంది మీద వేసారని అడుగుతున్నాను· ఇంకో విషయం ఏమిటంటే విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించినంతవరకు they have got every power. వారు పట్టుకొన్న కేసులలో కూడా చర్యలు తీసుకోకుండా ఉన్నారు· 2252 ఉన్నాయి, they have collected Rs. 37.00 crores, but what about the other cases which are pending with the Government? Why have you not taken action?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– గం· 1·30 అయిపోయింది· చాలామంది ఉన్నారు, మినిస్టరుగారి రిప్లయి ఉంది, క్లోజ్ చేయండి·

శ్రీ గాది వెంకటరెడ్డి:– రాత్రి 11 వరకు కూర్చుంటామన్నారు·

Sri P. Ashok Gajapathi Raju:– Sir, Mr. Speaker has told that he would cut the debate at 6.00 p.m. and the reply by the Government would start at that time.

శ్రీ గాది వెంకటరెడ్డి:– స్పీకర్‌గారు కూర్చోమంటే కూర్చుంటాను, Appropriation means thousands of crores of rupees.

శ్రీ పి· అశోక్ గజపతిరాజు:– తమకు అడ్డు తగలకూడదని కూర్చున్నాను, రూల్ 137 చూస్తే ఏది మాట్లాడాలో వారికి అర్థమవుతుంది····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ (శ్రీ గాది వెంకటరెడ్డిగారిని ఉద్దేశించి):– మీ పార్టీవారు మాట్లాడాలి, వారి పార్టీవారు కూడా మాట్లాడాలి కదా? తొందరగా ముగించండి····

శ్రీ గాది వెంకటరెడ్డి:– ఇనిషియేట్ చేస్తున్నాను, కొంచెం అవకాశం ఇవ్వండి, the very important issue is law and order in the State. ఇక లా అండ్ ఆర్డర్‌కు సంబంధించినంతవరకు కొత్తగా కొన్ని వేల నకిలీ నోట్లు వచ్చాయి· అలాగే నకిలీ ఇందిరా వికాస పత్రాలు వచ్చాయి· ఇక మానభంగాలు ఎక్కువ అయ్యాయి, దోపిడీలు ఎక్కువ అయ్యాయి· అలాగే లాకప్ డెత్స్ జరుగుతున్నాయి, హత్యలు జరుగుతున్నాయి· మొన్న టీచర్స్ వచ్చి రిప్రజెంట్ చేస్తే వారిమీద లాఠీఛార్జ్ చేసారు, the law and order situation in the State is very bad. అనే మాట ఇదివరలో కూడా డిస్కషన్‌కు వచ్చింది· నిన్న హోం మినిస్టరుగారు స్టేట్‌మెంట్ చేసారు, ఈ విషయం కూడా మీకు జ్ఞాపకం చేస్తున్నాను· హరిజనుల మీద ఎన్ని ఎట్రాసిటీస్ చేసారు, ఎన్ని మానభంగాలు జరిగాయి, ఎన్ని దోపిడీలు జరిగాయి అనేది హోం మినిస్టరుగారు స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది· When compared with Bihar State the law and order situation in the State is very bad అని మనవిచేస్తున్నాను· లా అండ్ ఆర్డర్‌కు సంబంధించినంతవరకు ఈ విధంగా వుంది· పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించినంతవరకు

ఒక చిన్న ఐటమ్ కూడా పేపర్లో వచ్చింది. and I would like to bring it to the notice of the Government for its reactin. Sir, it seems that....

Sri P. Ashok Gajapathi Raju:- Sir, that is what exactly I am tryingh to bring this notice. The Demands have been discussed and particularly the Demand on Law and Order has been very widely discussed. The Rule 137 (iv) is very clear. I don't want to come in his way, and if he follows the rules like a good parliamentarian, he will not have any trouble for his time.

Sri Gade Venkat Reddy:- Sir, one Dalit person was murdered in West Godavari District and the concerned D.S.P. has registered a case stating that he has died in a suspicious circumstances. But, inspite of his wife's compliant that her husband was murdered, no proper case against the culprits was booked and when the issue was brought to the notice of the D.I.G., he has kept him under suspension. But it seems that he is relative of one M.L.A. and I don't want to tell his name as it is not good also here. These are the things which I would like to bring to the notice of the Government. It is subject to verification and subject to correction.

(Interruptions)

I have said that it is subject to correction. It is appeared in the Press. I am not casting any aspersions against anybody. I am stating only what has appeared in the Press.

శ్రీ జి. సాంబశివరాజు:- అధ్యక్షా....

శ్రీ గాది వెంకటరెడ్డి:- ఎం.ఎల్.ఏ. అంటే మీరు కాదు, మీరు కన్సర్న్డ్ కాదు...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీ పేరు మెన్షన్ చేయలేదు....

Sri Gade Venkat Reddy:- I am stating only what has appeared in the Press. If it is proved, you react and if it is not proved, you don't react. తమరి పేరు వాకు గుర్తులేదు కాని All this information is from the Newspapers. It is not my statement.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– టైం గం· 1·30 ని·లు అయింది····

శ్రీ గాదె వెంకటరెడ్డి:– సర్, ఇక ప్రజలవద్దకు పాలన కార్యక్రమం తీసుకొంటే from 1.11.1995 to 7.11.1995 which was the first experience of the Government. Second P.V.P. from 11.12.1995 to 17.12.1995. పి·వి·పి· తరువాత ఏమన్నారంటే శ్రమదానం అన్నారు· ఈ సందర్భంలో ఒక విషయం చెప్పవలసిన అవసరం ఉంది· శ్రమదానం కార్యక్రమం సందర్భంగా జిల్లా పరిషత్ బిల్డింగ్స్‌కు గాని, పంచాయతీ బిల్డింగ్స్‌కు గాని, మండల పరిషత్ బిల్డింగ్స్‌కు గాని రంగులు వేసుకొమ్మన్నారు· ఈ డబ్బును ఎక్కడినుంచి డ్రా చేసుకొమ్మన్నారంటే it is not the people's contribution. It is the amount of Zilla Parishads, Mandal Parishads and Panchayat Raj Institutions. But with regard to paintings మీ డైరెక్షన్ మంచిదే, రంగులు వేసుకోమన్నారు· అయితే ఇది ఏ విధంగా మిస్‌యూజ్ అయిందో మీకు మనవిచేస్తున్నాను· బిల్డింగ్స్‌కు ఫస్ట్ క్లాస్ అయిన ఆయిల్ కలర్స్ వుంటే దానిమీద వెనుకటికి పల్లెటూళ్ళలో పెళ్ళిళ్ళు అయితే ఇళ్ళకు రజకులు రంగులు కొట్టేవారు అలాంటి రంగులు, సున్నం ఈ బిల్డింగ్స్‌కు కొట్టి పాడు చేసారని మనవిచేస్తున్నాను· అందుకు ఎంత ఖర్చుపెట్టారో అలోచించండి అని మనని చేస్తున్నాను· శ్రమదానం పేరుతో మిస్‌యూజ్ జరిగింది· చీఫ్ మినిస్టరుగారు, మేము కూడా బ్రిష్ చేసాం· తరువాత జన్మభూమి అన్నారు····

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– అసెట్స్ క్రియేట్ చేస్తున్నాం, ఇక గతంలో కట్టిన బ్రిడ్జిలకు పెయింటింగ్ వేయకుండా, గ్రీస్ కూడా వేయకుండా వున్నారు· మీరు మాట్లాడుతున్నది చూస్తే బట్టలు ఉతికి వేసుకోవడం కూడా తప్పనే విధంగా ఉంది, పర్మినెంట్‌గా అవే బట్టలు వేసుకొంటే బాగుంటుంది·

శ్రీ గాదె వెంకటరెడ్డి:– ఒక మాట మనవిచేస్తున్నాను· మీరు వెరిఫై చేయించండి· అంతకుముందు ఫస్ట్ క్లాస్ అయిన రంగు వున్న బిల్డింగ్స్‌కు సున్నం వేయడం వల్ల చెడిపోయాయనే మాట చెప్పాను, అంతకంటే చెప్పేది ఏమీలేదు· ఈ సందర్భంలో ఇంకో
12·40 మ· విషయం కూడా మనవిచేయదలచుకొన్నాను· జన్మభూమి కార్యక్రమం ఇది ముఖ్యమంత్రిగారి స్పెషల్ సబ్జెక్టు సార్·····

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– వెంకటరెడ్డిగారు మాట్లాడితే మంచి మాటలు చెపుతారని కూర్చున్నాను· క్వాలిటీ రావడం లేదు· మంచి చెప్పితే విని ఇంప్లిమెంటు చేయవచ్చు అనుకున్నాను· కాని····

శ్రీ గాదె వెంకటరెడ్డి:– 'జన్మభూమి' అని కొత్త పేరు పెట్టారు· ఒక్క మాట మనవిచేస్తున్నాను· మొట్టమొదట, జన్మభూమి కార్యక్రమం ప్రజల కాన్సెప్ట్ అనేది ఇప్పుడు

కాదు ఎప్పటినుంచో ఉన్నది. దానికి కాదు అనలేము. రెండవ విషయం – గౌరవనీయులైన ఎన్.టి. రామారావుగారు 50 పర్సెంటు కంట్రిబ్యూషన్ పేరుతో, 50 పర్సెంటు ప్రభుత్వ నిధులతో తెలుగు గ్రామీణ క్రాంతి పథకాన్ని పెట్టారు. దానిని కాదని మీరు జన్మభూమి పెట్టారు. గవర్నమెంటు 50 పర్సెంటు, కంట్రిబ్యూషన్ 50 పర్సెంటు – మట్టిపనులకు వేరు, గ్రావెల్ పనులకు వేరుగా ఉంది. 70 పర్సెంటుకు వచ్చింది. యీ కాన్సెప్ట్ మీరు ఏ ఉద్దేశ్యంతో స్టార్ట్ చేశారని మనవిచేస్తున్నాను. జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన కూడదని చెప్పలేదు. మేము జన్మభూమిలో పాల్గొంటున్నాము. దీంట్లో మొహమాటం అవసరం లేదు. ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులుగా, మాకు ఇష్టం అయితే పాల్గొంటున్నాము. ఇష్టం లేకుంటే పాల్గొనడం లేదు. మా పార్టీ ఎప్పుడు కూడా జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనకూడదని చెప్పలేదు.

(ఇంటరప్షన్స్)

We never said it. Our Party did not pass any resolution in any party meeting. సి.ఎల్.పి., పి.సి.సి.లో నిర్ణయించలేదు. మేము బాయికాట్ చేస్తున్నామని అంటారా? పర్సనల్‌గా ఎబ్యూస్ చేస్తున్నారు. చాలామంది ఎంకరేజ్ చేస్తున్నారు. గ్రామస్థాయిలో జిల్లా స్థాయిలో మా కార్యకర్తల పాలుపంచుకున్నారు. యీ మధ్య కాంట్రోవర్సీ చేసి, మొత్తం జన్మభూమి కార్యక్రమాలు పార్టీలో జరిగాయని చెప్పుతున్నారు. అందుకు క్లారిఫికేషన్ అడుగుతున్నాను.

(ఇంటరప్షన్స్)

నాకు తెలిసినంతవరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెసు కమిటీ ఇంతవరకు జన్మభూమిలో పాల్గొనకూడదని కాంగ్రెసు వారు తీర్మానించలేదు. సి.ఎల్.పి. కూడా తీర్మానం చేయలేదు. మీకు ఇష్టం లేదని మీరు అనడం బాగాలేదు. క్లియర్‌గా, ఏ ఉద్దేశ్యాలతో, మీరు స్టార్ట్ చేశారో అవి నెరవేరకుండా, దీనిలో బాగా లంచగొండితనం, అవినీతి ఎక్కువ అయింది అని మనవిచేస్తున్నాను. మొన్న డిస్కషన్‌లో అన్ని పార్టీల వారు చెప్పారు. అయ్యా, దీంట్లో అవినీతి ఎక్కువ అయింది అని కాంట్రాక్టును రద్దు చేస్తామని....

(ఇంటరప్షన్స్)

ఏది అయితే కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేస్తామని చెప్పారు. కాని అందులో ప్రజల భాగస్వామ్యం లేదని మనవిచేస్తున్నాను. ప్రజలు భాగస్వాములు అయి ఎవరు కూడా గడ్డ పారలు, పారలు, తట్టలు పట్టుకుని మట్టిని మోసి శ్రమదానం చేసేవారు లేరని మనవి చేస్తున్నాను. వున్న దాంట్లో 70 పర్సెంటు, 50 పర్సెంటు, 80 పర్సెంటుతో జరిగిందనే మాట మనవిచేస్తున్నాను. ఎంక్వయిరీ చేసుకోండి? It is not a sweeping allegation. It is what is going on. It is a fact. బలహీనవర్గాలు, దళితులు వున్నారు – ఒక ఎగ్జాంపుల్ నా కాన్సిట్యూయెన్సీలో మనవిచేస్తాను – ముఖ్యమంత్రిగారు దళితులవాడలో హౌస్ సైట్స్‌ను ఎందుకు ఇంప్లిమెంటు చేయడం లేదు. రెండు, మూడు సార్లు నేను డి.ఆర్.సి.లో అడిగాను. యీ కార్యక్రమం గురించి అడిగినప్పుడు పంచాయతీ

బోర్డు ప్రెసిడెంట్ ఒప్పుకోవడం లేదు గళితుల వాడలో రోడ్లు వేయడానికి వర్కు ఆర్డర్ ఇవ్వడంలేదని, ఎస్టిమేట్సువేయరు, ఎందుకు యీ కార్యక్రమం నడుస్తున్నది? దళితుల వాడల్లో యీ రాష్ట్రంలో జన్మభూమి కార్యక్రమంలో ఎన్ని పనులు చేశారు? ఎంత నీటిన గల పనులు చేపట్టారు? ఎసిసిబివల జన్మభూమికి సంబంధించి చెప్పాలి? మా కాన్స్టిట్యూయెన్సీలో కోటి 30 లక్షలు శాంక్షన్ చేస్తే, బుక్స్ సప్లయి చేశారని చెప్పారు – లిస్టు వున్నది. సున్నాలు కనిపిస్తున్నాయి. స్టారెడ్ – అన్ని స్టారెడ్; ఎక్స్‌పెండివర్ మాత్రం సున్నాలున్నాయి. వేప వర్గాల వారికి జన్మభూమి కార్యక్రమంలో లాభం జరగలేదని మనవి చేస్తున్నాను. అనితీతి ఉందని గుర్తించేస్తున్నాను. ఎస్టిమేట్స్ కూడా 100 కు 150 వేసి, స్కైసెన్‌ను ఎస్కలేట్ చేశారు. అనసరమా అని చెప్పుతున్నాను. ఆడిట్ అని పేరు పెట్టారు కాని, క్వాలిటీ కంట్రోలు పెట్టారు. శ్రీ సుబ్బరామిరెడ్డిగారు, అధ్యయిజర్‌గా వున్నారు. అయన కూడా క్లియర్‌గా చెప్పారు. జన్మభూమి కార్యక్రమాలలో ప్రమాణాలు లేవని, నిర్వాణం లోపాలమయంగా వుందని, సి.ఎం. గారి సాంకేతిక సలహాదారు అసంతృప్తి వెళ్లడించారు. This is the statement appeared in Eenadu on 12th March, 1999. గుంటూరులో ఇచ్చిన స్టేటుమెంటు. ఏ విధంగా జన్మభూమి కార్యక్రమాలు ఏ ఆశయాలతో అనుకుంటున్నాగో, ఆ ఆశయాలు నెరవేరడం లేదు. దీనిమీద వెంటే పేపరును ప్రకటించవలసిన అవసరం వున్నది. ఎప్పుడూ చెప్పుతున్నాను – ఇప్పుడూ చెప్పుతున్నాను. లక్షలాది రూపాయలు ఫాంపెట్టింకు.. పేపరు ఎడ్వర్టయిజ్‌మెంట్లకు ఖర్చు చేస్తున్నారు. సుమారు 10 కోట్ల రూపాయలు వుంటుంది. క్యాసెట్స్ ఇస్యూ చేశారు. యివన్ని కూడా ఎంత ఖర్చు అయింది దీని పైద ఒకసారి తెలుసుకోవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. మొన్న కూడా చెప్పాను – ముఖ్యమంత్రిగారు రెఫరెండం ఇచ్చినప్పుడు మాట్లాడుతూ, జన్మభూమిలో వెహికిల్స్‌ను హైర్ చేయడానికి ఎంత ఖర్చుచేశారు? మండల ప్రెసిడెంట్‌కు ఒక వెహికిల్, అధికారులకు మాహానాలు, ఇలా 1,100 మండలాలలో జన్మభూమి కార్యక్రమానికి నురియు ఫోటోలు, పబ్లిసిటీకి ఎంత ఇస్తున్నారు? పేపర్లో అడ్వర్టయిజ్‌మెంట్లు ఇస్తున్నారు. 'హిందూ' పేపరులో ఇస్తున్నారు. ఫోటోలు లేవంటున్నారు. సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ కడియం శ్రీహరి వున్నారు. కలిసిమెలసి తిరుగుదాం – అని అడ్వర్టయిజ్‌మెంట్లు వున్నాయనే మాట మనవిచేస్తున్నాను. బుక్‌లెట్ వున్నాయి. యీ విధంగా దుర్వినియోగం అవుతున్నదనే మాట చెప్పకతప్పదు. హౌస్ సైట్స్, ప్లాట్లు చేసే ప్రోగ్రామ్స్ చెప్పుతున్నాను. కొత్తగా చెప్పడం లేదు. యిది ఇప్పటి కార్యక్రమం కాదు. ఇప్పటికే, 1983 లోనే ఉంది. 5 లక్షల 74 వేలు ఇచ్చామన్నారు. ఈ సందర్భంగా మనవి

12.50 | చేస్తున్నాము. 1984-85 లో రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉండగా ఇళ్ల

మ. | స్థలాల సేకరణ కార్యక్రమాన్ని బ్యాన్ చేశారు. తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారానికి వచ్చిన తరువాత చెన్నారెడ్డిగారి నాయకత్వంలో బ్యాన్ లిఫ్ట్ చెయ్యడం జరిగింది. ఇది ఫ్యాక్ట్. వెరిఫై చెయ్యండి. నేను ఫ్యాక్ట్ లేకుండా చెప్పడం లేదు. వాస్తవాలే చెబుతున్నాను. 1984-85 లో హౌస్ సైట్స్‌కు ల్యాండ్ ఎక్విజిషన్ రికార్డ్ విషయంలో అమెండ్‌మెంట్ జరిగితే, మా ఏరియాలో ఆనాడు గల శాసనసభ్యుడు – పేరు చెప్పడం మంచిది కాదు. ఇన్‌ఎలిజిబుల్ పర్సన్స్‌కు పట్టాలు ఇచ్చారని ఎంక్వయిరీ వచ్చింది. 43 శాతం ఇన్‌ఎలిజిబుల్

పర్సన్స్‌కు పనికి రాని పొలాలను, పందలాది ఎకరాలలో ఇళ్ల స్థలాల పేరుతో పట్టాలు ఇచ్చారు. పర్చూరు నియోజకవర్గంలో 5, 6 సార్లు కాంపెన్‌సేషన్ తీసుకున్నారు. ఆ ఆర్.డి.ఓ.ను రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఈ ఇళ్ల స్థలాలు కార్యక్రమంలో 5 లక్షల 74 వేల మందికి ఇస్తే, 3 లక్షల మందికి 79 వేల రెగ్యులరైజేషన్ పేరుతో పందలు భూముల పట్టాలు ఇచ్చారు. 1992-93, 1993-94లలో 2 లక్షల 50 వేలమందికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిఓలు రిలాక్స్‌చేశాము. ఒకసారి డిస్కషన్‌కి వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారికి చెప్పాము. ఇది కంటిన్యూయెస్ ప్రాసెస్. తీసుకున్న చార తీసుకున్నారనే మాట అనాడు వచ్చింది. ఇన్‌ఎలిజిబుల్ పర్సన్స్‌కు ఇచ్చారనేదివచ్చింది. సంబంధిత అధికారులకు ప్రాపర్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వండి. దీనిని క్షుణ్ణంగా ఆలోచించాలి. వాలిడ్ యూజర్స్ అసోసియేషన్స్ పెట్టారు. ఎడ్యుకేషన్ క్రింద మాట్లాడేటప్పుడు, ఇరిగేషన్ గురించి మాట్లాడేటప్పుడు, వరల్డ్ బ్యాంక్ కండిషన్స్ గురించి మాట్లాడేటప్పుడు చెప్పాను. కాస్ట్ ఆఫ్ ది బ్రోస్ విషయంలో 90 శాతం సంబంధిత వ్యక్తులు బేర్ చెయ్యాలి. ఇది చాలా బర్నింగ్ ఇస్యూ. లెజిస్లేషన్ తీసుకువచ్చి, ప్రజలను నుభ్యపెట్టి, మధ్య మధ్యన క్రొత్తవి చాలా తయారుచేశారు. ఇండస్ట్రీస్ గురించి చెప్పి సెలవు తీసుకుంటున్నాను. There are about 41 Public Sector Undertakings. The total investment in these Companies is Rs. 3,774.87 crores and out of which the State Government share is Rs. 2,706 crores. Except two or three they are running on loss. దీనికి ఏం చెయ్యాలి? ప్రయివెటైజ్ చెయ్యాలనుకుంటున్నారు. దానికి వోను. నష్టాల ఊబిలోకి పోతున్నాయని పదే పదే ప్రయివేటైజేషన్ మాట చెబుతున్నారు. ఆర్.బి.సి. ఉంది. సింగరేణి కాలరీస్ ఉంది. ప్రయివెటైజ్ చేసే ఆలోచన ఉందని అనిపిస్తోంది. 1995-96 లో చెప్పారు. దీనిని బజారుపాలు చేసే పద్ధతిలో ఆలోచించారు. అన్ని కంపెనీలను ఈ రకంగా మూసివెయ్యరాదు. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజుగారు ఢిల్లీలో అన్న మాట ఒకసారి వినిపించాలనే అభిప్రాయం ఉంది. 1994 లో వారు ఒక ప్రకటన చేశారు. దాదాపు రూ. 13 వేల కోట్లకు పైగా విలువ గల ఇండస్ట్రీస్ 1993-94 లో మన రాష్ట్రంలో వచ్చాయి. గెస్ట్‌హవుస్‌లో ఢిల్లీలో ఆయన చెప్పారు. మంత్రిగారు వెళ్లారు, ముఖ్యమంత్రిగారు వెళ్లారు. వారు బాగా చెబుతున్నారు. అన్నీ వేస్తున్నారు. ఒక్క క్రొత్త ఇండస్ట్రీ అయినా రాలేదని చెప్పడానికి విచారిస్తున్నాను. ఫారిన్ ఇన్వెస్ట్‌మెంట్ విషయం మనవిచేస్తున్నాను. 1995-96 లో 77 యూనిట్స్, రూ. 5694.53 కోట్లు విలువగలవి వచ్చాయి. 1996-97 లో 60 యూనిట్స్, 1997-98 లో 41 యూనిట్స్, 1998లో 14 యూనిట్స్ వచ్చాయి. అంటే ఫారిన్ ఇన్వెస్ట్‌మెంట్ రాష్ట్రంలో తగ్గిందనే మాట మనవిచేస్తున్నాను. మంత్రిగారు ఏం చెప్పారంటే, 13,078 క్రొత్త ప్రాజెక్ట్స్ - రూ. 30,583 కోట్లు విలువగలవి డిసెంబర్, 1994 నాటికి అన్నారు కనుక ఏ విధంగా 1994 కి ఎన్ని ఇండస్ట్రీస్‌కు ఇన్‌సెన్టివ్స్ ఇచ్చారు? ట్యాక్స్ కన్‌సెషన్ ఇచ్చారు. కానీ ఎవరూ ముందుకు రావడం లేదు. ఎందుకు? ఎలక్ట్రిఫికేషన్‌కు సంబంధించినంతవరకూ బాగా పోగ్రెస్ లేదు. ఇన్సెన్టివ్స్ ఇచ్చినంత మాత్రాన కాదు. ప్రాపర్ ఫెసిలిటీస్ ఉండాలి. బిజినెస్ స్కూల్ గురించి ఎక్కువ చెప్పను. అయితే ఎవరికో ఒకరికి రాష్ట్రాన్ని తాకట్టు

పెట్టడం మంచిది కాదు. మేము బిజినెస్ స్కూల్‌కి వ్యతిరేకం కాదు. అయితే దీనిలో మన వారికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఇంత డబ్బు మనం పెట్టి, మనకు లేకుండా చేయడం మంచిది కాదు. ఇండస్ట్రీస్‌కి సంబంధించినంతవరకూ పారిశ్రామికవేత్తలను ఎట్రాక్ట్ చెయ్యవలసిన అవసరం ఉంది.

వుమెన్ వెల్‌ఫేర్‌కు సంబంధించి బాల కేంద్రాలు ఉన్నాయి. కేంద్రం బాల కేంద్రాలను ఎస్టాబ్లిష్ చెయ్యాలని డైరెక్షన్ ఇచ్చింది. వారు గ్రాంట్ ఇస్తారు. కానీ ఇంతవరకూ ఆ ప్రకారం చెయ్యలేదనే మాట మనవిచేస్తున్నాను. అందువల్ల బాల కేంద్రాలకు సంబంధించి నంతవరకు రాష్ట్రం ఏ విధంగా నష్టపోతున్నదనే మాట మనవి చెయ్యాలనే అభిప్రాయం నాకు ఉంది. బాల కేంద్రాలు 197 రిజిస్టర్ అయినాయి. 1997-98 లో మాస్టే 197 రిజిస్టర్ అయితే, 1998-99 లో కొన్ని రిజిస్టర్ అయినాయి. టార్గెట్ 300 లకు పైగా ఉంది. మహిళలకు డైరెక్షన్ ఇచ్చి, సబ్సిడీ ఇస్తుంటే, దీనికి సంబంధించి చర్యలు తీసుకోవడం లేదు. డెయిరీ డెవలప్‌మెంట్‌కి సంబంధించి పొరపాటు పడింది అనే మాట మనవి చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వానికి ఒక విషయం మనవిచెయ్యాలి. Publicity is more than purpose. Advertisement is more than achievement. Our Chief Minister or our Government speakhs more pro poor but acts pro rich. This is the thing ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అవకతవకల విధానంవల్ల కానీ, కరప్షన్ వల్ల కానీ, ఒకటి చెబితే ముఖ్యమంత్రిగారు బాధపడరాదు. వారు ఇటువైపు ప్రతిపక్షానికి వస్తారు. మేము అధికారానికి పోతాము అనే మాట మనవి చేస్తున్నాను. తప్పకుండా ప్రజలు మాకు అవకాశం ఇస్తారనే విశ్వాసం మాకు ఉంది. మా పాలసీస్ మాకు ఉన్నాయి. తెలుగుదేశం విధానాల కంటే మా పార్టీ విధానాలు ప్రాధాన్యత కలవి. పేద ప్రజలకు ఉపయోగించే పథకాలు. అశేష ప్రజానీకానికి ఉపయోగపడే పథకాలు. మావి అవకాశవాద రాజకీయాలు కాదు. తెలుగుదేశం పార్టీవి అవకాశవాద రాజకీయాలు అనే మాట మనవిచేస్తున్నాను. వివిధ కుంభకోణాలతో ఇప్పటికే కుళ్ళిపోయిందనే మాట మనవి చేస్తున్నాను. చెప్పడానికి ఇంకా చాలా సబ్జెక్ట్స్ ఉన్నాయి. ఇచ్చిన టైమ్‌కు చాలా థాంక్స్. చాలా చాలా థాంక్స్ అని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. రామస్వామి (మహారాజ్‌గంజ్):– అధ్యక్షా, దేశంలో మేజర్ రూలింగ్ పార్టీ కాంగ్రెస్‌దే ఉంది. 30, 40 ఏళ్లుగా ఉన్నారు. ప్రజలకు బాగా తెలుసు, ఎవరు ఏం చేశారు అనేది. మేము కూడా 35 సంవత్సరాలుగా డెమోక్రసీలో ఉన్నాము.

శ్రీ పి. అశోకగజపతిరాజు:– నాకు ఇబ్బందికరమైన విషయం. తమరికి, సభ దృష్టికి తెస్తున్నాను. Sub- Rule (4) of Rule 137 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly. The debate on an Appropriation Bill shall be

restricted to matters of public importance or administrative policy implied in the grants covered by the Bill which have not already been raised while the relevant demands for grants were under consideration.' Sir, if you look at the scope of discussion on Appropriation Bill it is restricted to a matter of public importance or administrative polikcy implied in the grants covered by the Bill and which have not been raised already. The various grants for discussion at length during the course of the debtate relating to various demands cannot be a subject matter for discussion in the Appropriation Bill. The subjects on which the cut motions were moved and negatived during the discussion on the demands of grants are not permitted to be discussed again during the discussion on Appropriation Bill. Whatever is not relevant to the discussion on demands for grants is also not relevant for the debate on the Appropriation Bill. The matters of detail are not gone into during the discussion on the Appropriation Bill. ఇవన్నీ ఉండగా మన గౌరవ సభ్యులు కొన్ని విషయాలు లేవనెత్తారు. వీఱున్నైన గాదె వెంకటరెడ్డిగారు. మిగతా సభ్యులు మాట్లాడతారు. నాకు వచ్చిన ఇబ్బంది ఏమంటే పార్లమెంటరీ ప్రాక్టీసెస్ ఇలా ఉండగా I cannot go beyond while replying. This is my problem, Sir. అక్కడ రిపిటీషన్ వస్తే నేను అడిగాను. పార్లమెంటరీ ప్రాక్టీసెస్ ఫాలో కాకుండా వెళితే వారు టైమ్‌కి, సభకు, నాకు కూడా అన్యాయం చేసినవారవుతారు.

1.00 మ.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- దిన్న క్లారిఫికేషన్ సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మాట్లాడేశారు కదా. మళ్ళీ క్లారిఫికేషన్ ఎందుకు?

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఇది ఎప్పుడూ ఉండేదే. దీనీజ్ థర్డ్ టైమ్ వీ ఈజ్ రెయిటింగ్ ది ఇస్యూ. లాస్ట్ టైమ్ సెషన్‌లో కూడ రెయిజ్ చేశారు. ఇప్పుడు కూడ రెయిజ్ చేస్తున్నారు. Twenty three Demands were guillotined. He is forgetting about that. అందుకని మర్చిపోతున్నారు. గిలిటెన్ అయిన డిమాండ్స్ అప్రాప్రియేషన్ బిల్ అన్ని డిమాండ్స్‌కి సంబంధించిన కన్సాలిడేటెడ్ ఫండ్. అన్ని విషయాలు కూడ చర్చించుకోవాలి.

శ్రీ పి· అశోకగజపతి:– గౌరవ సభ్యులు మళ్ళీ మిస్‌లీడ్ చేస్తున్నారు· సరిగా పార్లమెంబరీ ప్రాక్టీసెస్ మీరు పాటించరు· అది వేరే సంగతి· కాని మిస్‌లీడ్ చేయవద్దు· ఇప్పుడు ఏ ఏ డిమాండ్స్ డిస్కషన్‌కు రాలేదో అందరికీ తెలిసిన విషయమే·

(అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు):– ఒక్క నిముషం అవకాశం ఇవ్వండి సర్·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అవసరం లేదు· టైం వేస్ట్ అవుతుంది· వారు రెండు గంటలు మాట్లాడారు· అందరూ విన్నారు· కూర్చోండి·

శ్రీ కె· సుబ్బరాజు (విజయవాడ–పడమర):– అధ్యక్షా, ఈ బిల్ మీద మాట్లాడే ముందు గౌరవ మంత్రిగారు రూల్ పొజిషన్ చదివారు· మాకందరికీ తెలుసు· గౌరవ మంత్రిగారు మాట్లాడిన దానిలో రూల్ పొజిషన్ ప్రకారం అంటే దాదాపు అతి ముఖ్యమైన డిమాండ్స్ అన్ని ఇలిటెన్ అయ్యాయి· అలాగే జరిగిన డిమాండ్స్‌లో కూడ కొన్ని సందర్భాలలో క్లారిఫికేషన్‌కు అవకాశం లేని పరిస్థితులున్నాయి· కాబట్టి గౌరవ సభ్యులు దానికి అనుగుణంగా అప్రొప్రియేషన్ బిల్‌లో అనేక ప్రధానమైన అంశాలు తీసుకు రావలసిన అవసరం ఉంటుంది· కాబట్టి అది అయా సభ్యులకే వదిలిపెడితే మంచిదని నా అభిప్రాయం· ఈరోజు ఈ అప్రాప్రియేషన్ బిల్‌పైన మాట్లాడడానికి అవకాశం లభించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను·

దాదాపు 25 వేల 440 కోట్ల 59 లక్షల 12 వేల రూపాయలకు మరియు సప్లమెంట్‌లో ఖర్చు కాబడిన దాదాపు 7 వేల 816 కోట్ల 55 లక్షల 40 వేల రూపాయలకు ద్రవ్యవినియోగ బిల్లుకు సంబంధించిన ఆమోదానికి రావడం జరిగింది· ఈ బిల్లును ఆమోదించవలసిన అవసరం ఉంది· ఎందుకుంటే ఈ బిల్ ఈ రోజు చర్చించకపోతే రేపటి నుంచి సాలరీస్ కాని ఇతరత్రా కాని ఖర్చు పెట్టే పరిస్థితి కాదు· మేము ఆమోదించడానికి అభ్యంతరం లేదు· కాని అప్రాప్రియేషన్ బిల్లు భవిష్యత్తులో మిస్ అప్రాప్రియేషన్ కాకుండా ఉంటుందని ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుందా? ఎందుకంటే మనం ఈ సెషన్‌లోనే అనేక అవినీతికరమైన అనేక రకాల కుంభకోణాలు అనేక అంశాలను చర్చించడం జరిగింది· కాబట్టి దానికి సంబంధించిన హామీ అవసరం· అలాగే బడ్జెట్‌లో మాపకుండా శాసనసభ హౌస్ యొక్క హామీ లేకుండా అప్రూవల్ లేకుండా 7 వేల 816 కోట్ల 55 లక్షల 40 వేలు ఏ రకమైన పద్ధతిలో ఖర్చు పెట్టారన్నటువంటిది కూడా ఇది డెమొక్రటిక్ సిస్టమా, డెమోక్రటిక్ నార్మా అన్నది కూడ తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను·

అలాగే దాదాపు 29 రోజులలో అతి ముఖ్యమన కొన్ని డిమాండ్స్ మీద చర్చ జరిగింది· కొన్ని ముఖ్యమైన డిమాండ్స్ మీద చర్చ జరగకపోవడం దురదృష్టకరం దాదాపు అవకాశం ఉన్నప్పటికీ కూడ కారణాంతరాలవల్ల సభ్యుల యొక్క గందరగోళంలో పరస్పర దూషణభూషణలు కావచ్చు ఈరకమైన పద్ధతులలో ఈనాడు సభా సమయం దుర్వినియోగం కాబడింది· ఈ రకంగా ప్రజలకు సంబంధించి అనేక ముఖ్యమైన అంశాలను, సమస్యలను

పరిష్కారం కోసం అనేకమంది సభ్యులు మాట్లాడాలనే ఆలోచనలో ఉన్నప్పటికీ ఇక్కడ జరిగిన వేస్ట్ కారణంగా అవకాశం కోల్పోవడం జరిగింది. అందువల్ల ఎవరికి వారు ఇటువంటి దుర్వినియోగానికి కారకులు ఎవరు అన్నది కొంచెం ఆత్మవిమర్శ చేసుకుని భవిష్యత్తులో ఆ రకమైన పద్ధతులు కాకుండా ఉండడానికి కావలసిన పరిస్థితులు, సభ్యులయొక్క హక్కులను గౌరవించే పద్ధతిలో చర్యలు తీసుకోమని తమరి ద్వారా కోరుతున్నాను. ఈ సభకు సంబంధించినంతవరకు ఎథిక్స్ కమిటీ యొక్క ప్రభావం ఖచ్చితంగా కనిపించింది. ఒకటి, రెండు సందర్భాలలో మినహా అత్యధికమైన సందర్భాలలో గతంలో కంటే చాలా గౌరవ ప్రదమైన పద్ధతిలో ఎథిక్స్ కమిటీ ప్రభావం పాజిటివ్‌గా పడిందన్న విషయం కూడ మనవి చేస్తున్నాను.

అలాగే ప్రధానంగా ఈ ప్రభుత్వ విధానాలకు సంబంధించి కొన్ని అభిప్రాయాలు చెప్పవలసిన అవసరం ఉంది. ఒకనాడు దాదాపు ఈ ప్రభుత్వం సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న ఉద్దేశ్యంతో ఎన్.టి.ఆర్. దగ్గరనుంచి టి.డి.పి. ప్రభుత్వం పని చేసింది. కాని ఈనాడు ఈ ప్రభుత్వానికి "ప్రపంచ బ్యాంకే దేవాలయం – ప్రైవేటీకరణే దేవుడు" అనే పద్ధతిలో ఈ ప్రభుత్వ విధానాలు కొనసాగడం అన్నది చాలా దురదృష్టకరమైన విషయం.

ఈ ప్రభుత్వంతో మేము దాదాపు దశాబ్దంన్నర కాలం మిత్ర పక్షంగా చాలా సన్నిహితంగా అనేక ప్రధానమైన అంశాలను బలపర్చడం జరిగింది. వాటి అమలుకు శక్త్యవంచన లేకుండా కృషి చేయడం జరిగింది. కాని దురదృష్టకరం ఈ ప్రభుత్వం అవకాశవాద విధానాలను చేపట్టి తరువాత ముఖ్యంగా మతోన్మాద కార్యకలాపాలకు బాహాటంగా సపోర్టు ఇచ్చిన తరుణంలో మేము ఈ ప్రభుత్వంతో మిత్రత్వాన్ని విడిచిపోవడం జరిగింది. అలాగే ఇదే సందర్భంగా మిత్రపక్షంగా ఉన్న సందర్భంలో కూడ ప్రజా వ్యతిరేక విధానాలలో కూడ తీవ్రమైన రూపంలో అనేక రూపాలలో ప్రతిఘటించడం జరిగింది.

అందువల్ల ప్రభుత్వానికి సంబంధించినంత వరకు ఈనాడు ఆర్టికల్ 356 కూడ పునరాలోచన చేస్తామని, ఈ మతోన్మాద కార్యకలాపాలకు సంబంధించి ఇతరత్రా అనేక పద్ధతులలో ఆలోచించడం జరిగింది. కాని తరువాత ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తరువాత ఎక్కడైతే ఈ మైనారిటీల మీద దాడులు జరిగితే ఇదే రకమైన విధానాలు కొనసాగితే మా యొక్క మద్దతును ఉపసంహరించుకుంటామనే పద్ధతిలో గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పిన తరువాత అదే రోజు దాదాపు అనేక ప్రాంతాలలో మత ఘర్షణలు జరిగాయి. మళ్లీ బాహాటంగా మద్దతు ఇవ్వడం జరిగింది. అందువల్ల ఈ రకమైన పద్ధతిలో, ఇప్పుడున్న పరిస్థితిలో బి.జె.పి.తో కొగిలి మరింత బిగించిన పరిస్థితిలో మేము [illegible]

1.10 మి. మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– బిల్ మీద మాట్లాడండి.

శ్రీ కె. సుబ్బరాజు:– అన్ని వస్తాయి. స్వాతంత్ర్య ప్రతిపత్తి మీద వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులను కలుపుకొని, రాష్ట్ర వ్యాపితంగా బి.డి.పి.కి వ్యతిరేకంగా తృతీయ ప్రత్యామ్నాయంకోసం ఈరోజు ప్రయత్నం సాగుతున్న విషయం మనవి చేస్తున్నాను. ఈ సందర్భంగా ఈ ప్రభుత్వానికి సంబంధించి కొన్ని ముఖ్యమైన అంశాలను గురించి ఆలోచించాలి. అనేక సందర్భాలలో యిక్కడ చర్చించుకున్నాము. ఈ రాష్ట్రం ముందుకు పోవాలంటే, ఈ రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందాలంటే, ఈ రాష్ట్రం స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దబడాలంటే, మౌలికసంస్కరణలు, విధానాలు ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. ఈరోజు తాత్కాలిక నినాదాలతో, తాత్కాలిక కార్యావరణతో, మనం ఆశించిన పద్ధతిలో ఈ రాష్ట్రంలో అత్యధిక శాతం వున్న పేదవర్గాలను, కష్టజీవులను, వ్యవసాయ కార్మికులను, రైతులను ముందుకు తీసుకువోలేము. ఆ రకంగా వారిని ముందుకు తీసుకువోవడానికి ఈ విధానాలు దోహదపడదు. సమగ్ర భూసంస్కరణలు అమలు జరుగుతే తప్ప రాష్ట్ర పురోగతి జరగదు. భూసంస్కరణలకు సంబంధించినంతవరకు అనేక రకాలయిన పద్ధతుల్లో ఈ ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోని పరిస్థితి వున్నది. ఇతర దేశాల అభివృద్ధిని గురించి చెప్పే మన ప్రభుత్వం కొన్ని విషయాలు పరిగణనలోనికి తీసుకోవడం లేదు. సోషలిస్టు దేశాల్లో ఈరోజు భూసంస్కరణలు అమలు జరుగుతున్నాయి. సోషలిస్టు దేశాల్లోనే కాదు, పెట్టుబడిదారీ దేశాల్లో, జపాన్, సౌత్ కొరియా, మలేషియా లాంటివాటిల్లో కూడా అమలు జరిగిన విషయం మనం దృష్టిలో వుంచుకోవాలి. మన రాష్ట్రంలో భూసంస్కరణల అమలుకోసం కోర్టు వివాదాలను పరిష్కరించి అమలు జరపడానికి ఎందుకు పూనుకోవడంలేదని మీద్వారా అడుగుతున్నాను. భూసంస్కరణల అమలు అనేది ప్రధానమైన బాధ్యతగా భావించవలసిన అవసరం వుంది.

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొన్ని ముఖ్యమైన పథకాలు వున్నాయి. అవి ప్రయోజనకరమైన పథకాలే. మాకు ఎటువంటి అభ్యంతరం, సందేహం లేదు. జన్మభూమి పేరుతో, ప్రజలవద్దకు పాలన పేరుతో, శ్రమదానం, ఆదరణ, సి.యం.యి.వై., చేయూత, ఈ రకంగా రకరకాల పేర్లతో పథకాలు తెచ్చారు. ఆ పథకాలకు మేము వ్యతిరేకం కాదు. ఆచరణలో అమలుజరపడానికి కావలసిన పద్ధతుల్లో అమలుజరపాలనేదే మా ఆలోచన. అనేక సందర్భాలలో ప్రభుత్వ పథకాలకు మేము పూర్తి మద్దతు యివ్వడం జరిగింది. ఇదే సందర్భంలో, కొన్ని పథకాలకు సంబంధించి రాజకీయ వివక్షత, ఆచరణలో అమలుకు సంబంధించి లోటుపాట్లు సవరించుకొని పథకాలను ముందుకు తీసుకువోవడంలో మా మద్దతు భవిష్యత్తులో కూడా వుంటుందని మనవి చేస్తున్నాను.

వ్యవసాయ రంగానికి సంబంధించినంతవరకు ఈరోజు వరకు సమగ్రమైన వ్యవసాయ విధానం అనేది ప్రకటించిన పరిస్థితి లేదు. ఉత్పత్తి పెరుగుదలకు సంబంధించి

నిర్దిష్టమైన చర్యలు లేని పరిస్థితి వున్నది. వ్యవసాయ సంస్కరణలు ప్రవేశపెట్టవలసిన అవసరం ఎంతయినా వుంది. రైతాంగానికి గిట్టుబాటు ధరలు లభించడంకోసం సరియగు చర్యలు తీసుకోవాలి. అసంఘటిత కార్మికులు ఈ దేశంలో కోట్ల సంఖ్యలో వున్నారు. మన రాష్ట్రానికి సంబంధించి అసంఖ్యాకంగా అసంఘటిత కార్మికులు వున్న విషయం బాహాటంగా కనబడుతోంది. అసంఘటిత కార్మికులకు సంబంధించి, సక్రమ పద్ధతుల్లో వారి శ్రమ శక్తిని వినియోగించుకోవడం కోసం దోహదపడే పద్ధతుల్లో ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అసంఘటిత కార్మిక రంగంలో హమాలీలు, చేనేత కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు మొదల్నైన వారు వున్నారు. ఈ రంగంలో పెద్ద ఎత్తు సంస్కరణలు తేసుకురావాలి. చేనేత రంగంలో పవర్ లూమ్స్‌వల్ల, సరియగు మార్కెట్‌లేని పద్ధతులవల్ల చేనేత కార్మికులు ఆకలి చావులకు, అనేక రకాలుగా ఆత్మహత్యలకు గురి అయ్యే పరిస్థితి కనబడుతోంది. అసంఘటిత కార్మిక రంగాన్ని సంఘటితపరిచి వారిని ముందుకు తీసుకుపోవడానికి దోహదపడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

రాష్ట్రం సమగ్రంగా ముందుకు పోవాలంటే నీటిపారుదల ప్రాజెక్టులను సక్రమంగా అమలుపరచాలి. ఈ ప్రభుత్వం మూడు, నాలుగు సంవత్సరాల్లో రాయలసీమ కోసం, తెలంగాణా కోసం, కోస్తా ఆంధ్రకోసం, అనేక ప్రాంతాలలో సుదీర్ఘంగా వున్న ప్రాజెక్టులకు సంబంధించి, బడ్జెటులో కొంత కేటాయింపులు చేయడం, కొన్ని ప్రాంతాలలో శంఖుస్థాపనలు చేయడం తప్ప ఆచరణలో అవి సక్రమంగా, సక్రమమైన పద్ధతుల్లో, సకాలంలో, టైమ్ బౌండెడ్‌గా అమలు జరిగే పరిస్థితిలేదు. కేటాయింపులు కేవలం మొక్కుబడిగా, పరిమితమైన పద్ధతుల్లో వుంటున్న పరిస్థితి వున్నది. హంద్రీ – నీవా, గాలేరు–నగరి, యస్.యల్.బి.సి., యస్.ఆర్.యస్.పి. యింకా అనేక ప్రధాన ప్రాజెక్టులకు సంబంధించి, కోస్తా ప్రాంతానికి సంబంధించిన అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లోవున్న పోలవరం, పులిచింతల మొదల్నైన ప్రాజెక్టులకు సంబంధించి, నిర్దిష్టమైన చర్యలను ఈ ప్రభుత్వం తీసుకోవలసిన అవసరం వున్నది. జంజావతి మొదల్నైన జాతీయ సమస్య వున్న వాటిని పరిష్కరించడానికి కావలసిన పద్ధతుల్లో ప్రభుత్వం పూనుకోవలసిన అవసరం వున్నది. ఈ రాష్ట్రంలో గోదావరి జలాలను తెలంగాణా ప్రాంతానికి వినియోగించుకునే విషయంలో అనేక సంవత్సరాలుగా వున్న సమస్య ఇటీవల చర్చకు వచ్చి సానుకూల పరిస్థితి ఏర్పడడం హర్షణీయమైన విషయం. ఈ సందర్భంగా మా రాష్ట్ర రైతాంగం నాయకుడు కొత్త నాగేశ్వరరావుగారు ఆమరణ నిరాహారదీక్ష చేపట్టడం, ముఖ్యమంత్రిగారు గురుతరమైన రీతిలో శాసనసభలో గోదావరి అథారిటీని ఏర్పాటు చేసి అనేక రకాలుగా అమలుచేయడానికి కావలసిన పద్ధతుల్లో చర్యలు తీసుకోవడం హర్షణీయమైన విషయం. మిగిలిన ప్రాజెక్టుల విషయంలో సక్రమమైన పద్ధతుల్లో చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. ఈరోజు కృష్ణా జిల్లాకు సంబంధించి కృష్ణా డెల్టా

ఆధునీకరణ దీర్ఘకాలంగా పెండింగ్‌లో వుంది· బుడమేరు ముంపు నివారణ పథకం విషయంలో గౌరవ చెన్నారెడ్డిగారు శంఖుస్థాపన చేశారు· బుడమేరు ముంపు నివారణ పథకం అమలు జరగని పరిస్థితిలో విజయవాడ నగరానికి, ఇతర ప్రాంతాలకు చిన్న వరద వచ్చినా ముంపుకు గురి అయ్యే పరిస్థితి ఏర్పడింది· దీర్ఘకాలికంగా పెండింగ్ వున్న సమస్యలను పరిష్కరించడానికి కావలసిన పద్ధతుల్లో ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది·

రాష్ట్రంలో బాల కార్మికులుగా వున్న వారు, పలకా బలపం పట్టి చదువుకోవలసి వుండగా, చదువుకోకుండా, సుత్తి, శానం పట్టి పనిచేస్తున్న పరిస్థితి వుంది· వీరిని వుద్ధరించేందుకు, సామాజిక గమనంలో ముందుకు తీసుకుపోవడంకోసం, వారిలో చైతన్యం తీసుకురావడంకోసం బృహత్తర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అరకంగా వారిని ముందుకు తీసుకురావడానికి కావలసిన పద్ధతుల్లో చర్యలు తీసుకోవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను· ఈ రాష్ట్రంలో గత అనేక సంవత్సరాలుగా కొన్ని ప్రధానమైన సమస్యలకు సంబంధించి, పెండింగ్‌లో వున్నాయి·

ప్రాథమిక విద్య, పాఠశాల విద్యకు సంబంధించి అపరిష్కృత సమస్యలు అనేకం వున్నాయి· ఉపాధ్యాయ సంఘాల ఆందోలన సందర్భంగా ప్రభుత్వం యిచ్చిన హామీలు నెరవేరని పరిస్థితి వుంది· ఈ రాష్ట్రంలో వున్నటువంటి ప్రైవేటు విద్యాసంస్థలు, ప్రభుత్వ విద్యా సంస్థలు, వీటిలో ప్రాథమిక విద్యకు సంబంధించిన సమస్యలు పరిష్కారం కోసం కావలసిన చర్యలను తీసుకోవడానికి ప్రభుత్వం పూనుకోవలసిన అవసరం వుంది· ఎ్చరర్స్, ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలకు సంబంధించిన అధ్యాపకుల యొక్క ఎరియర్స్ 1992 నుండి చెల్లించవలసిన అవసరం వుంది· దాదాపు రూ·26 కోట్ల బకాయిలు అధ్యాపకులకు యివ్వవలసి వుంది· ఎయిడెడ్ డిగ్రీ కళాశాలల అధ్యాపకుల బకాయిలను చెల్లించడానికి కావలసిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను· పార్ట్ టైమ్ లెక్చరర్స్‌కు సంబంధించి 31·3·98లోపు వారిని రెగ్యులరైజ్ చేస్తామని ప్రభుత్వం హామీ యిచ్చింది· ఇప్పటికీ అరకంగా చేయని పరిస్థితి వున్నది· పార్ట్‌టైమ్ లెక్చరర్స్ యిప్పటికీ కనీస వేతనాలు లేక కట్టు బానిసలలాగా – విద్యావేత్తలు, విద్యాధికులు – పని చేస్తున్న పరిస్థితి వున్నది· ఈ దుర్భర పరిస్థితిని నివారించడానికి కావలసిన చర్యలను తీసుకొనవలసిందిగా కోరుతున్నాను· అన్‌ఎయిడెడ్ కళాశాలలకు, రికగ్నయిజ్డ్ కళాశాలలకు గ్రాంట్ యిన్ ఎయిడ్ మంజూరు చేయడంలో ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది·

పరిశ్రమలకు సంబంధించినంతవరకు, పరిశ్రమలను ప్రోత్సహిస్తాము అని ఈ ప్రభుత్వం చెబుతోంది· ఈ రాష్ట్రంలో పరిశ్రమలను ప్రోత్సహించాలంటే కొన్ని

నిర్దిష్టమైన పద్ధతుల్లో ప్రభుత్వం చర్యలు తీసుకోవలసి వుంటుంది. ఉత్సాహవంతులైన చిన్న చిన్న పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలి. పరిశ్రమలపై రకరకాల ఆంక్షలు, యిబ్బందులు వుండే పరిస్థితులు వున్నాయి. వాటిని నివారించడానికి కావలసిన పద్ధతుల్లో, సులభతరం చేసే పద్ధతుల్లో ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. ఈ రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టుకున్న వారికి సంబంధించి దాదాపు సంవత్సర కాలంనుండి సబ్సిడీలను ప్రభుత్వం యివ్వని పరిస్థితి వుంది. ఈ రాష్ట్రంలో సబ్సిడీల చెల్లింపుకోసం 1.20 | రాష్ట్ర ప్రభుత్వం రూ.30 కోట్లు విడుదల చేయడానికి జీవో యిస్యూ చేసి కూడా మ. | ఫైనాన్స్ క్లియరెన్సులేని కారణంగా దాదాపు 5.12.98 నుండి పెండింగ్‌లో వున్న పరిస్థితి ఉంది.

(బెల్)

వున్న పరిశ్రమల పరిస్థితి ఈ విధంగా వుండి, కొత్త పరిశ్రమలకు ప్రోత్సాహం లేక యిబ్బందికరమైన పరిస్థితి వుంది. 24.1.98 తరువాత ఈ సంవత్సర కాలంలో ఒక్క పరిశ్రమకు కూడా సబ్సిడీ యిచ్చిన పరిస్థితిలేదు. అందువల్ల ఈ రాష్ట్రంలో పారిశ్రామికంగా ముందుకుపోవాలంటే, పరిశ్రమలను ముందుకు తీసుకువెళ్ళాంటే రాష్ట్ర ప్రభుత్వం సానుకూలమైన చర్యలు తీసుకోవలసిన అవసరం వుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

ప్రధానంగా ఈ శాసనసభకు సంబంధించిన కొన్ని నిర్దిష్టమైన చర్యలు చేపట్టవలసిన అవసరం వుంది. శాసనసభ గురుతరమైన రీతిలో చట్టబద్ధమైన నిర్ణయాలు చేపట్టినా, ఎస్యూరెన్సులు యిచ్చినా, ప్రకటనలు చేసినా, వాటికి చట్టబద్ధత కల్పించవలసిన అవసరం వుంది. వాటి అమలుకు చర్యలు తీసుకోవాలి. శాసనసభలో బిల్లు కావచ్చు, ఎస్యూరెన్సు కావచ్చు, అమలుజరిపే విషయంలో ప్రభుత్వం ఏమాత్రం ఖాతరు చేసే పరిస్థితిలేదు. అధ్యక్షా, మనందరికీ తెలుసు. ఈ రాష్ట్రంలో దాదాపు 15 నుండి 20 దాకా హౌస్ కమిటీలను వేయడం జరిగింది. శాసనసభ ద్వారా స్టాట్యుటరీ కమిటీలను కూడా వేస్తున్నాము. ఈ కమిటీలు సమగ్రంగా చర్చించి, సమగ్ర రీతిలో రాష్ట్ర ప్రభుత్వానికి నిర్దిష్టమైన రీతిలో నివేదికలను అందజేసిన తరువాత, సంవత్సరాల తరబడి వాటిని బుట్టదాఖలు చేసే పరిస్థితి న్యాయమైనది కాదు. అధ్యక్షా, మనందరికీ తెలుసు. ఈ కమిటీల నివేదికలకు సంబంధించి, ఆరు మాసాల్లో ప్రభుత్వానికి పంపడం, ప్రభుత్వం వాటిని అమలుచేసి యాక్షన్ టేకెన్ రిపోర్టు పేరుతో తెలియజేయడం జరగాలి. ఆ బాధ్యత ప్రభుత్వంపై వుంది. గౌరవ సభాపతిగారు ఈ పద్ధతుల్లో డైరెక్షన్ కూడా యిచ్చారు. కానీ ఈరకంగా అమలు జరుగుతున్న పరిస్థితి లేదని మనవిచేస్తున్నాను. వక్ఫ్ కమిటీకి సంబంధించిన ఈ రాష్ట్రంలో కోటాను కోట్ల రూపాయల విలువ గలిగిన వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతం అవుతూ వుంటే కమిటీ వేయడం జరిగింది. దానికి సంబంధించి ఎన్ని ఎకరాల

భూములు అన్యాక్రాంతం కాబడ్డాయో, దుర్వినియోగం జరిగిందో సమగ్ర నివేదిక యిస్తే దానికి సంబంధించి చర్య తీసుకునే పరిస్థితే లేదు. మరలా కబ్జా అయ్యే పరిస్థితి కనబడుతోంది. సింహాచలం దేవస్థానం భూములకు సంబంధించిన, గాజువాక మునిసిపాలిటీ భూములకు సంబంధించిన రిపోర్టు యిస్తే, నిర్ణయాలు అమలుజరగని పరిస్థితుల్లో అనేక రకాల నష్టాలు జరుగుతున్న పరిస్థితి వుంది. ఎస్యూరెన్సెస్ అమలుకు సంబంధించి ఈ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. స్థానిక సంస్థలకు సంబంధించి ప్రధానమైన, రాజ్యాంగపరంగా వాటికి కలిగిన హక్కులను అమలు చేయడంలో ప్రభుత్వం తీసుకుంటున్న అనేక నిర్ణయాల కారణంగా స్థానిక సంస్థలు నిర్వీర్యం అవుతున్న పరిస్థితి వుంది. స్థానిక స్వపరిపాలన అన్న దానిలో 'స్వ' అనే మాట లేకుండా, అధికారుల దయాదాక్షిణ్యాలమీద, ప్రభుత్వ దయాదాక్షిణ్యాల మీద ఆధారపడవలసిన దుస్థితి స్థానిక సంస్థలకు వున్నది. ఈరోజు మునిసిపాలిటీలు, కార్పొరేషన్లకు సంబంధించి రాష్ట్ర వ్యాపితంగా అనేక సంవత్సరాలుగా యిబ్బందిపడుతున్న పరిస్థితి వున్నది. రాష్ట్ర వ్యాపితంగా వున్న 114 లేదా 115 మునిసిపాలిటీలలో అత్యధిక శాతం మునిసిపాలిటీలు జీతాలు కూడా చెల్లించలేని దుస్థితిలో వున్న పరిస్థితి వున్నది. సెంట్రల్ గవర్నమెంట్ నుండి వచ్చే గ్రాంట్స్, 10వ ఫైనాన్స్ కమిషన్, స్టేట్ ఫైనాన్స్ కమీషన్ నిధులు కూడా వీరికి యివ్వని పరిస్థితి వుంది. స్థానిక సంస్థల యొక్క పరిస్థితిని మెరుగుపర్చడానికి కావలసిన చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. నగరపాలక సంస్థల మేయర్ల యొక్క ఆందోళనకు సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నిర్దిష్టమైన హామీలను యిచ్చింది. ఆ హామీలు అమలుజరగని పరిస్థితిలో తిరిగి ఆందోళన చేసే పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో వున్న అన్ని మునిసిపాలిటీస్, కార్పొరేషన్స్‌కు సంబంధించి, అందరూ గతంలో ప్రభుత్వం యిచ్చిన హామీలు అమలుజరగని పరిస్థితిలో తిరిగి ఆందోళనా పథంలో పయనిస్తున్న పరిస్థితి వుంది. విజయవాడ నగరానికి సంబంధించి నగర మేయర్ 9వ తేదీ నుండి ఈ ప్రభుత్వం స్థానిక సంస్థలపట్ల అనుసరిస్తున్న వైఖరికి, చూపుతున్న సవతి తల్లి ప్రేమకు వ్యతిరేకంగా ఆమరణ నిరాహారదీక్షకు కూర్చున్న పరిస్థితి ఏర్పడిందని తమ ద్వారా తెలియ జేస్తున్నాను. ఈ రాష్ట్రంలో మునిసిపాలిటీలకు అన్నింటికి, ఒక్కొక్క మునిసిపాలిటీకి కోటి రూపాయల చొప్పున యిస్తున్నాను అని ముఖ్యమంత్రిగారు ప్రకటన చేశారు. ఎన్ని మునిసిపాలిటీలకు కోటి రూపాయల చొప్పున ఈ ప్రభుత్వం యిచ్చిందనేది చెప్పవలసిన అవసరం వుందని నేను ఈ సందర్భంగా అడుగుతున్నాను. ఈరోజు పంచాయతీరాజ్‌కు సంబంధించి జీతాలు, పేమెంట్లు చేసినందుకు చాలా సంతోషం. ఇదే సందర్భంలో వారికి కావలసిన హక్కుల విషయంలో చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రంలో 80 వేల మంది టీచర్స్‌ను భర్తీ చేసే ఆలోచన చేశామని చెబుతున్నారు. ఈ రాష్ట్రంలో ఎన్ని మునిసిపాలిటీలలో, కార్పొరేషన్లలో గత 5 సంవత్సరాలకాలంలో ఎంతమంది టీచర్లను భర్తీ చేశారు? ఒక్క టీచర్‌ను అయినా భర్తీ చేశారా అని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

మరొక ప్రధానమయిన అంశం గురించి చెప్పవలసిన అవసరం వుంది. పోలీసు వ్యవస్థకు సంబంధించి సంస్కరణలను ప్రవేశపెట్టాలని అనుకోవడం జరుగుతున్నది. ఏనాడో బ్రిటీష్ వారి కాలంలో వున్న పరిస్థితులే ఈనాటికీ కొనసాగుతున్నాయి. సామాన్యులకు కనీస మర్యాదలు పోలీస్ స్టేషన్‌లో వుండే పరిస్థితి లేదు. ఊరోజు అనేక రకాలుగా పేదవారు, కష్టజీవులు పోలీసుల ఆగ్రహానికి గురి కావడం జరుగుతోంది. వారిపై పెత్తనం చెలాయించే పద్ధతిలో పోలీసు వ్యవస్థ వున్నది. ఈరోజు పెరుగుతున్న గ్యాంగ్ రేప్స్, శాంతిభద్రతల సమస్య, హత్యలు, దోపిడీలు, ఈ రాష్ట్రంలో గత సంవత్సర కాలంలో గణనీయంగా, అనేక రకాల పద్ధతుల్లో పెరగడం జరిగింది. శాంతిభద్రతలకు విఘాతం కలిగే పరిస్థితులు వున్నాయి. రోడ్డు ప్రమాదాలు విపరీతంగా పెరుగుతున్న పరిస్థితి వుంది. ఒక్క విజయవాడ నగరంలోనే పది రోజుల్లో యిద్దరు మహిళలను గ్యాంగ్ రేప్ చేశారు. పై వూరి నుండి వచ్చిన మహిళలను రోడ్డుమీదనే గ్యాంగ్ రేప్ చేయడం జరిగింది. 19వ తేదీన మరొక గ్యాంగ్ రేప్ జరిగింది. ఈ రకంగా అనేక చోట్ల అనంతపురం కావచ్చు, గుంటూరు కావచ్చు అనేక చోట్ల యిటువంటివి జరిగాయి. గుంటూరు జిల్లాలో ఒక విశ్వ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన బాలికను తీవ్ర పద్ధతుల్లో ఆమెపై అత్యాచారం చేసే – గురజాలలో యిది జరిగింది – ప్రజలు ఆందోళన చేస్తున్నారు. రెండు రోజులవరకు కేసు పెట్టిన పరిస్థితి లేదు. ఈ రకంగా అన్యాయాలు జరుగుతున్న పరిస్థితి వుంది. ప్రధానంగా గ్యాంగ్ రేప్స్‌కు సంబంధించినంతవరకు, పోలీసుల అత్యాచారాలకు సంబంధించినంతవరకు అనేక సంఘటనలు జరుగుతున్నాయి. ఖమ్మం జిల్లాలోని జక్కాయ గూడెంలో, గిరిజన గూడెంలో పోలీసు కాల్పులు జేశారు. ఈ రకంగా అనేక సంఘటనలు జరుగుతున్నాయి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం, వంగవీటి మోహనరంగారావు హత్య పేరుతో వందలాది మంది రాష్ట్రంలో విధ్వంసం సృష్టించినప్పుడు, ఆ నాయకులపైన కేసులను రద్దు చేశారు. ఈ ప్రభుత్వంలో రకరకాల పేర్లతో అత్యున్నతమైన వ్యక్తులుగా చెప్పబడుతున్న వ్యక్తుల నుండి క్రింది స్థాయివరకు అనేకమంది పైన వున్న కేసులను రాజకీయ లబ్ధి కోసం ఎత్తివేశారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న వారిమీద, ఉద్యమాల్లో వున్న వారిమీద, ప్రతిపక్షాల విషయంలో జరుగుతున్న ఉద్యమాల్లో వున్న వారిమీద కేసులు కొనసాగుతున్నాయి. ఇదెక్కడి న్యాయం అని ఈ ప్రభుత్వాన్ని నేను అడుగుతున్నాను.

జైళ్లకు సంబంధించి సంస్కరణలు కావాలి. ఈ రాష్ట్రంలో వున్న జైళ్లలో మోర్ దేన్ కెపాసిటీ ఖైదీలు వున్నారు. జీవిత ఖైదీల విషయంలో ఏడు సంవత్సరాల రెమిషన్‌లతో విడుదల చేయవలసిందిగా కోరుతున్నాను. వారికి క్షమాభిక్ష పెట్టవలసిన అవసరం వుంది. క్షణికావేశంతోనో, మరో రకంగానో, రకరకాల కారణాలతో హత్యలు చేసి శిక్ష అనుభవిస్తున్న వారు వున్నారు. ఏడు సంవత్సరాల రెమిషన్‌తో క్షమాభిక్ష పెట్టడానికి కావలసిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

ఈ రాష్ట్రంలో వున్న అనేక విద్యా సంస్థలలో ఏనాడో నిర్మయించిన స్కాలర్‌షిప్స్, ఏనాడో నిర్మయించిన మెస్ ఛార్జెస్ కొనసాగుతున్నాయి· ఈవేళ రోజు రోజుకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా, అవసరాలకు అనుగుణంగా ఆ పద్ధతుల్లో స్కాలర్‌షిప్స్‌ను

1·30 | పెంపుదల చేయడానికి కావలసిన చర్యలు చేపట్టడంలేదు· ఈవేళ ఈ రాష్ట్రంలో
మ· | ఉన్నటువంటి చిల్డ్రన్ హోమ్స్, రెస్క్యూ హోమ్స్, సర్వేసు హోమ్స్, అట్లాగే స్టేట్ హోమ్స్, హోమ్ ఫర్ ది ఏజ్డ్ వుమెన్, కళాశాలలకు సంబంధించి ఎస్·సి· విద్యార్థులకు వీరందరికీ నెలకు 210 రూ·ల చొప్పున మాత్రమే చెల్లిస్తున్నారు· అదే విధంగా ఎస్·సి· విద్యార్థులకు సంబంధించి ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్స్‌ను నెలకు 45,70,80 రూ·లు ఈ రకమైన పద్ధతుల్లో ఏనాడో ఉన్న రేట్లను ఇస్తున్నారు· దానితో వారికి కనీస అవసరాలు కూడ తీరే పరిస్థితిలేదు· వీటన్నింటిని సవరించవలసిన అవసరం ఉంది· అదే విధంగా రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలకు సంబంధించి కూడ స్కాలర్‌షిప్స్‌ను, మెస్ ఛార్జీలను పెంచడానికి కావలసిన చర్యలను ఈ ప్రభుత్వం తీసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను·

అట్లాగే· ఈ రాష్ట్రంలో రేషన్‌కార్డులకు సంబంధించి, కొత్త కార్డులకోసం ప్రజానీకం అంతా ఎదురుచూస్తున్నది· 1995వ సంవత్సరం వరకు కొంతవరకు ఇచ్చారు కాని, 1995 తరువాత కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడంవల్ల అనేక మంది ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉంది· వీరందరికీ కొత్త కార్డులు ఇప్పించడం లేదా, అనర్హులైన వారి దగ్గర నుండి రేషన్‌కార్డులు స్వాధీనం చేసుకొని, కొత్త వారికి ఇచ్చే కార్యక్రమం ఏదైన ఈ ప్రభుత్వం ఖచ్చితంగా చేస్తుందా అని మనవి చేసుకొంటున్నాను·

అట్లాగే ఆ రోజు కొత్త కార్డులకు సంబంధించిన అంశాన్ని అట్లా ఉంచి, కొత్తగా ప్రింట్ అయిన కార్డులను కూడ ఈవేళ ఇవ్వలేనటువంటి పరిస్థితుల్లో ప్రజలు చాల ఇబ్బంది పడుతున్నారు·

ఈవేళ శాసనసభ్యులకు సంబంధించిన కొన్ని అభిప్రాయాలను చెప్పుకోవలసిన అవసరం ఉంది· ఈరోజున శాసనసభ్యులు, గౌరవనీయులైన మంత్రులకో, లేకపోతే ఇతర ఉన్నతాధికారులకో రిప్రజెంట్ చేసుకొంటారు· వాటికి సంబంధించి రిప్లయ్ కాని కనీసం రెస్పాన్స్ కాని వచ్చే రపరిస్థితి లేదు· కొంత మందికి సంబంధించి మాత్రమే రెస్పాన్స్ ఉంటున్నది· మంత్రులకు పి·ఎ·లు ఉండే అవకాశం ఉన్నప్పటికీ, కనీసం ఎం·ఎల్·ఎ·లకు కూడ సమాధానం ఇవ్వలేకపోతున్నారంటే ఇక సామాన్య ప్రజానీకానికి వారు ఏ రకంగా బాధ్యులుగా ఉంటారో అని ఈ సందర్భంగా తమ దృష్టికి తీసుకొని వస్తున్నాను·

అట్లాగే, ఈ రోజున గౌరవ ముఖ్యమంత్రిగారున్నారు. రోజుకి ఏవరేజ్‌గా 18 గంటలు పైగా పనిచేస్తున్నారు. అనేక కొత్త పథకాలతో చాల అదర్శవంతంగా వారు కృషి చేస్తున్నారు. వారికి ప్రత్యేకంగా నా అభివందనలు తెలియచేస్తున్నాను. కాని అదే సందర్భంలో ఈరోజున దాదాపు ప్రతి ఒక్క చిన్న అంశం ముఖ్యమంత్రిగారి దగ్గరకు పోవాలనే విధానం ఆచరణ సాధ్యం కాని పని. ఎందుకంటే సంబంధిత మంత్రులు ఉండవచ్చు, సంబంధిత శాఖలు ఉండవచ్చు. కాని ప్రతి ఒక్క చిన్న అంశం, బివరకు లెక్చరర్స్ ట్రాన్స్‌ఫర్స్ వంటి చిన్న, చిన్న విషయాలు కూడ సి.ఎం. దగ్గరకో, ఇంకొక స్థాయి దగ్గరకో వెళ్లే పరిస్థితి ఉంటే, ఇక పరిపాలన వికేంద్రీకరణ ఎక్కడ ఉంది అని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాను.

ఈ రోజున ముఖ్యమంత్రిగారు ఎం.ఎల్.ఏ.ల కోసమని ప్రత్యేకంగా టెమింగ్స్ పెట్టి అపాయింట్‌మెంట్ ఇస్తున్నారు. కాని ఆ టెమింగ్స్ వచ్చేటప్పటికి వారు ఇతరత్రా ముఖ్యమైన కార్యక్రమాల్లో ఉండే పరిస్థితి వస్తున్నది. ఎం.ఎల్.ఎ.లు కూడ ఆ రకమైన ముఖ్యమైన సమస్యల్ని వారి దృష్టికి తీసుకొని వెళ్లాలనే టెమింగ్స్ తీసుకొంటారు. కాబట్టి ఇవ్విన టెమింగ్స్ ప్రకారం సి.ఎం.గారు ఎం.ఎల్.ఎ.లకు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని కోరుతున్నాను.

అట్లాగే ఈ రోజున ముఖ్యమంత్రిగారు ఒక్కరే హీరో, మిగిలిన వారందరూ జీరోలు అనే పద్ధతులో రకరకాలుగా ప్రచారం సాగుతున్నది. అది ఏ రకంగానూ మంచి పద్ధతి కాదు. అందరూ కూడ ఈవేళ సమర్థులైన మంత్రులు ఉన్నారు, శాసనసభ్యులున్నారు, అనేక మంది ప్రభుత్వాధికారులు ఉన్నారు. అట్లాగే చాల విచిత్రకరమైనటువంటి విషయం ఏమిటంటే, ఈరోజు లక్షలాది మంది ప్రజల చేత ఎన్నుకోబడిన శాసనసభ్యులు ఐ.ఎ.ఎస్. అఫీసర్స్ దగ్గరకు వెళ్లినతే, లోపల మీటింగ్స్ లేకపోయినా, మీటింగ్‌లో ఉన్నారని చెప్పడం లేదా ఇతరత్రా పద్ధతుల్లో తప్పించుకోజూస్తున్నారు. అందరూ అని చెప్పను, కాని చాల కొద్ది మంది ఇటువంటి పద్ధతుల్లో ఉన్నారు. ఆ రకంగా ప్రజాప్రతినిధులకు అవమానం జరిగే పద్ధతుల్లో వ్యవహరించడం మంచి పద్ధతి కాదు. కనీసం మర్యాద, గౌరవం ఇచ్చే పద్ధతులను వాల్లు అలవరచుకోవాలి. ఆ రకమైన పరిపాలనా సంస్కరణలు మనం తీసుకొని రావలసిన అవసరం ఉందని చెప్పి నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అదే విధంగా ఈ రోజున మెడికల్‌కు సంబంధించి ఒక అంశం చెప్పుకోవలసిన అవసరం ఉంది. పేదలందరికీ ఉచితంగా వైద్యం అందిస్తున్నామని చెపుతున్నారు. వైట్‌కార్డు హోల్డర్స్ అందరికీ ఉచితంగా వైద్యం అందిస్తామని చెపుతున్నారు. కాని ఈనాడు రాష్ట్రంలో ఉన్నటువంటి ఏ ప్రభుత్వాసుపత్రిలోనూ ఉచితంగా వైద్యం అందించని పరిస్థితి ఉంది. బ్యాండేజ్ క్లాథ్, ఇంజక్షన్స్ కొనుక్కోమని చెపుతున్నారు. ఎక్స్-రేను

కూడ బయటే తీసుకోమని చెపుతున్నారు· ఆ విధంగా అన్నీ కొనుక్కోమని చెపితే పేదవాడి పరిస్థితి ఏమిటో ఈ ప్రభుత్వం ఆలోచించాలి· మేరు చెపుతున్నప్పటికీ, రియాల్టీస్ వేరుగా ఉన్నాయి· అట్లాగే చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ గురించి చెప్పారు· 30 వేల రూ·ల వరకు దాని ద్వారా సహాయం అందిస్తున్నారు· హాస్పిటల్స్ స్వయంగా దానిని క్లెయిమ్ చేసుకోవడానికి జి·ఓ· ఇష్యూ చేశారు· కాని హాస్పిటల్ వాళ్లు ఆ 30 వేల రూ·లను ఖర్చు పెట్టకుండా తిరిగి సి·ఎం· దగ్గర నుండి లెటర్ తెచ్చుకోవలసిన పరిస్థితి ఉంది· కాబట్టి అటువంటి నిబంధనలను సరళీకృతం చేయవలసిన అవసరం ఉంది·

ముఖ్యంగా ఈనాడు ఈ రాష్ట్రంలో కళాకారులకు సంబంధించి చాల దయనీయమైన పరిస్థితి ఉంది· ఎందుకంటే కళాకారుల గురించి ఈ శాసనసభలో ఏనాడు చర్చించుకున్న పరిస్థితి లేదు· కళలకు కాణాచి అయినటువంటి ఈ రాష్ట్రం, సాంస్కృతికంగా అనేక రకాలుగా ముందడుగు వేసిన మన రాష్ట్రంలో ఈవేళ కళాకారులు దయనీయమైన పరిస్థితిలో ఉన్నారు· అనేక ఇబ్బందులు పడుతున్నారు· ఇతర రాష్ట్రాల్లో కళాకారులకు పెన్షన్స్ ఇవ్వడంకాని, ఇతరత్రా కాని ఇచ్చి ఆదుకొంటున్నారు· అయితే ఈ రాష్ట్రంలో కూడ ఇతర వర్గాల వారిని ఈ ప్రభుత్వం పెన్షన్స్ ఇవ్వడం ద్వారా కాని, ఇళ్లు కట్టించి ఇవ్వడం ద్వారా కాని ఆదుకొంటున్నాం· కాని కళాకారుల విషయం వచ్చేటప్పటికీ చాల పరిమితమైన పద్ధతుల్లో పేరుకు మాత్రమే అన్నట్లుగా సహాయం చేయడం జరుగుతున్నది· రాష్ట్రంలో కళాకారుల అభివృద్ధికి కాని, ఔత్సాహిక కళాకారులను ప్రోత్సహించడం కాని చర్యలు చేపట్టడం లేదు· కనుక కళాకారులకు కూడ పెన్షన్స్, ఇళ్లు కట్టించడం వంటి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది·

అట్లాగే ఈరోజున మన ప్రజల ముంగిట న్యాయం అనే ఒక నానుడి మన రాష్ట్రంలో ఉంది· కాని విజయవాడ నగరంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయమంటూ గత మూడు, నాలుగు సంవత్సరాల నుండి డిమాండ్ చేస్తున్నప్పటికీ, దానికి కావలసిన చర్యలు తీసుకోవడంలేదు· గతంలో ఎన్·టి· రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హామీ ఇవ్వడం జరిగింది· కాని ఈనాటి వరకు విజయవాడ నగరంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయలేదు· ఇక్కడ ఏర్పాటు చేసినట్లయితే కోస్తా, ఇతర ప్రాంతాల వారికి అందుబాటులో ఉంటుంది· దీంట్లో కూడ సంవత్సరాల తరబడి జాప్యం కాకుండా, నిర్దిష్టమైన కాలపరిమితిలో నిర్ణయాలు తీసుకోవడం అవసరం అని తమరి ద్వారా కోరుతున్నాను·

మలేరియా నివారణకు సంబంధించిన కేంద్రం నుండి వచ్చే ఆర్థిక సహాయం తప్ప, రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రత్యేకమైన చర్యలు తీసుకోవడం లేదు· సెంట్రల్ ఇన్‌సెక్టిసైడ్ బోర్డు వారు మలాతీం ఫాగింగ్ చేయడానికి వీల్లేదని చెప్పడంతో, దానిని వినియోగించుకొనే పరిస్థితి లేదు· దానివల్ల దోమలను నివారించలేకపోవడంతో మలేరియా వ్యాధి ప్రబలి, మరణాలు సంభవిస్తున్న పరిస్థితి ఉంది· కాబట్టి దోమల నివారణకు తద్వారా మలేరియా వ్యాధి నివారణకు రాష్ట్ర వ్యాప్తంగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది·

అట్లాగే ఈ రోజు మన ప్రజల ముంగిట న్యాయం అనే ఒక నానుడి మన రాష్ట్రంలో ఉంది. కాని విజయవాడ నగరంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయమంటూ గత మూడు, నాలుగు సంవత్సరాలనుండి డిమాండ్ చేస్తున్నప్పటికీ, దానికి కావలసిన చర్యలు తీసుకోవడం లేదు. గతంలో ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హామీ ఇవ్వడం జరిగింది. కాని ఈనాటి వరకు విజయవాడ నగరంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయలేదు. ఇక్కడ ఏర్పాటు చేసినట్టయితే కోస్తా, ఇతర ప్రాంతాల వారికి అందుబాటులో ఉంటుంది. దీంట్లో కూడా సంవత్సరాల తరబడి జాప్యం కాకుండా, నిర్దిష్టమైన కాల పరిమితిలో నిర్ణయాలు తీసుకోవడం అవసరం అని తమద్వారా కోరుతున్నాను.

మలేరియా నివారణకు సంబంధించి కేంద్రంనుండి వచ్చే ఆర్థిక సహాయం తప్ప, రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రత్యేకమైన చర్యలు తీసుకోవడం లేదు. సెంట్రల్ ఇన్‌సెక్టిసైడ్స్ బోర్డు వారు మలాతీం ఫాగింగ్ చేయడానికి వీల్లేదని చెప్పడంతో, దానిని వినియోగించుకొనే పరిస్థితి లేదు. దానివల్ల దోమలను నివారించలేకపోవడంతో మలేరియా వ్యాధి ప్రబలి, మరణాలు సంభవిస్తున్న పరిస్థితి ఉంది. కాబట్టి దోమల నివారణకు తద్వారా మలేరియా వ్యాధి నివారణకు రాష్ట్ర వ్యాప్తంగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

అట్లాగే ఈ రోజు ఈ రాష్ట్రానికి సంబంధించినంతవరకు అవినీతి గురించి ఈ ప్రభుత్వం మాట్లాడుతూ, ప్రతి క్షణం అవినీతి చర్యలను ఎదుర్కొంటున్నామని చెపుతున్నది. కాని అందుకు పాల్పడుతున్న అధికారుల మీద అవినీతి ఆరోపణలు వచ్చినప్పటికీ, ఎటువంటి చర్య తీసుకొనే పరిస్థితి కనపడటం లేదు. ఈ విధంగా ఉదాహరణలు చెప్పాలంటే చాలా వున్నాయి. అవినీతికరమైన పద్ధతులకు పాల్పడే అధికారుల మీద తక్షణమే చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని నేను కోరుతున్నాను.

గృహ నిర్మాణానికి సంబంధించి, అర్బన్ ఏరియాస్‌కు వచ్చేటప్పటికీ కొంత ఇబ్బంది కరమైన పరిస్థితి ఉంది, కార్పొరేషన్ పరిధిలో ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి గాను 30 వేల రూపాయలు, మునిసిపల్ పరిధిలో 25 వేల రూపాయల చొప్పున ఇచ్చారు. కాని శాంక్షన్ చేసేటప్పుడు వ్యత్యాసం ఉంది. అర్బన్ ఏరియాలలో మునిసిపాలిటీలలో 40 స్క్వేర్ యార్డులు ఉంటే వారికి హౌసింగ్‌కు శాంక్షన్ ఇస్తున్నారు. అర్బన్ ఏరియాలలో కార్పొరేషన్లలో 60 స్క్వేర్ యార్డులు మినిమం ఉండాలని షరతు ఉంది. మరి 30–40 గజాలు మనం యిస్తున్నాము. ఇళ్ళ 60 గజాలుంటే గాని అనుమతి ఇవ్వరు. మరి ప్రభుత్వం ఈ పరస్పర విరుద్ధంగా నిబంధనలు పెట్టింది. కాబట్టి ఇది అమలు జరగడం లేదు. అందువల్ల కార్పొరేషన్ ఏరియాలలో 60 గజాలు వరకూ హౌసింగ్ స్కీమును తీసుకువెళ్లడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. మన రాష్ట్రంలో తుఫాను నిధులకు సంబంధించి దాదాపు రూ. 450 కోట్లు 1992–93 నుంచి 1997–98

1.40 మ.

వరకు ఈ మధ్యకాలంలో విడుదల చేసిన గ్రాంట్లు రూ. 648 కోట్ల 29 లక్షలు. జిల్లాలకు ఈ మొత్తం విడుదల చేయగా రూ. 196 కోట్ల 54 లక్షలు మాత్రమే జిల్లా కలెక్టర్లనుంచి వ్యయం అయినట్లు రిపోర్టు వచ్చింది. దాదాపు రూ. 450 కోట్లకు లెక్కలు లేవు. 'కాగ్' కూడా దీనిని తప్పుబట్టింది. ఈ పరిస్థితి గురించి ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉంది.

ఈరోజు రాష్ట్రంలో ఉన్న ప్రధానమైన కార్మిక సంస్థలను ప్రైవేటైజేషన్ పేరుతో మూసివేస్తున్నారు. ప్రభుత్వరంగ సంస్థలను మూసివేస్తున్నారు. విశాఖ ఉక్కు, హిందుస్థాన్ షిప్ యార్డ్ మొదలైనవి ఆర్థిక సంక్షోభంలో ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వాన్ని కాంట్రాక్టు చేసి ఆదుకోడానికి, అలాగే రామగుండం ఎఫ్.సి.ఐ., సింగరేణి సంస్థలను బ్రతికి బట్టకట్టేలా చూడాల్సిన అవసరం ఉంది.

చివరికి ఈ రాష్ట్రంలో ప్రైవేటీకరణ విధానాలలో ప్రభుత్వం ఈనాడు చెప్పేదానికి, గతంలో చెప్పిన దానికి తేడాలున్నాయి. ఉదాహరణకు, ప్రభుత్వ హామీలు కూడా మారుతున్నాయి, హామీలు ఏ రకంగా ఉల్లంఘించబడుతున్నాయి అనేదానికి 1995 సంవత్సరంలో ఎప్రాప్రియేషను బిల్లు సందర్భంగా మా నాయకుడు పువ్వాడ నాగేశ్వరరావుగారు మాట్లాడిన దానికి స్పందిస్తూ ఆనాటి ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారు చెప్పిన దానిలో ఒక పేరా చదువుతాను. "ఎక్కడయినా సరే పరిశ్రమలు కుంటుపడితే ఆ పరిశ్రమలను అక్కడ ఉండి పనిచేసే కార్మికులకు ఇవ్వాలని విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఎవరైనా సరే పేదవారు, కార్మికులకు ద్రోహంచేసి మూతపడే విధంగా ఎస్త్ ఆ పరిశ్రమను కార్మికులకు అప్పగించాలని నిర్ణయం తీసుకున్నాము. మరొకసారి గుర్తు చేస్తున్నాను. కార్మికులకు తగిన ఆధారం కలిగి అండదండలు ఇచ్చి నిలుస్తాను అని మీకు సవినయంగా మనవిచేస్తున్నాను." అధ్యక్షా, ఎన్.టి. రామారావుగారు ఈ రకమైన పద్ధతులలో పరిశ్రమలను ప్రోత్సహించడానికి అనేక రకాలైన హామీలు ఇస్తే ఈ రాష్ట్రంలో ఉన్న లక్షలాది కార్మికులను బజారులో బయటపడవేసి, నిరుద్యోగులుగా చేస్తూ, వి.ఆర్.ఎస్. వంటివి తీసుకుంటామని ముందుకు వచ్చిన వారికి వి.ఆర్.ఎస్. చెల్లిస్తూ నట్టేట ముంచుతున్నారు. అందువల్ల ప్రభుత్వం దీనిని పునరాలోచించాలని కోరుతున్నాను.

ఇక ఎ.సి.డి.పి.కి సంబంధించిన ప్రధానమైన అంశం. ఎమ్మెల్యేలకు నియోజక వర్గ నిధులు యిస్తున్నారు. ఈ విషయం అనేక సందర్భాలలో వచ్చింది. ప్రభుత్వం పార్లమెంటు సభ్యులకు రూ. 2 కోట్ల వరకూ యిస్తున్నారు. దానిని 3 కోట్ల వరకూ పెంచే అవకాశం ఉంది. మన రాష్ట్రానికి సంబంధించి కూడా ఆ విధంగా ఇవ్వవలసిన పరిస్థితి ఉంది. ఢిల్లీలో మొన్న కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం వచ్చి ఒక్కొక్క నియోజకవర్గానికి సంవత్సరానికి కోటి రూపాయల చొప్పున విడుదల చేసి, రూ. 50 లక్షలు అల్‌రెడీ మార్చి నెలలోపున ఖర్చు చేయడానికి కేటాయించింది. మిగిలిన 50 లక్షలు మార్చి తర్వాత ఖర్చు

చేయడానికి ఎమ్మెల్యేలకు ఇవ్వడం జరిగింది. ఆ విధంగా ఎ.సి.డి.పి. నిధులు యివ్వాలని కోరుతున్నాను. అదే విధంగా 1997-98 మార్చి 31 లాస్టు డేటు. ఇప్పటివరకూ అనేక పనులు జరగవలసినవి వున్నాయి. 1997-98 టెన్మును పొడిగించవలసిందిగా ఆర్థిక శాఖ మంత్రిగారిని కోరుతున్నాను.

అర్బన్ ల్యాండ్ సీలింగు విషయానికొస్తే ప్రధానమైన కేసులు ఎన్నో పరిష్కారం కావడం లేదు. ఇది చాలా బాధాకరమైన పరిస్థితి. యు.ఎల్.సి.కి సంబంధించినంతవరకూ సమస్యలను పరిష్కారం చేయాల్సిన అవసరం ఉంది.

చివరగా ఒక చిన్నమాట. మన శాసనసభ సమావేశాలకు సంబంధించి, బడ్జెటు సమావేశాల సందర్భంగా ప్రత్యేకంగా కొంతమంది కార్మికులను లంచ్ కార్మికులుగా తీసుకోవడం అనవాయితీ ఉంది. గత సంవత్సరం వీరికి రూ. 75 చొప్పున యిస్తే ఈ సంవత్సరం దానిని రూ. 35 రూపాయలకు తగ్గించి యిచ్చే పద్ధతులలో వెబుతున్నారు. గత సంవత్సరం యివ్వాల్సినవి మొన్ననే వారం రోజుల క్రితం పే చేశారు. మనం పట్టాలు చేస్తున్నాం. కనీస వేతనం యివ్వాలని చెబుతూ, యిక్కడ పనిచేసే వారికి ఈ విధంగా యిస్తున్నాం. క్రీడలకా రాత్రించివళ్ళు బయట, లోపల ఉండి పనిచేశారు. ఈరకంగా వీరికి రూ. 35 కాకుండా న్యాయమైన పద్ధతులలో, సకాలంలో వేతనాలు చెల్లించాలని అందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పాటూరు రామయ్య:- అధ్యక్ష, ఆర్థిక శాఖామాత్యులు రూ. 25 వేల 441-59 లక్షల 12 వేలకు ద్రవ్య వినియోగానికి ఆమోదం ఇవ్వాల్సిందిగా బిల్లు పెట్టారు. ఇంకో బడ్జెటు బిల్లు కూడా ఉంది. రూ. 7 వేల 816 కోట్ల 55 లక్షల, 40 వేలు గత సంవత్సరం శాసనసభనుంచి ఆమోదం పొందిన దానికి భిన్నంగా ఖర్చు పెట్టేసి యిప్పుడు తిరిగి సప్లిమెంటరీ బడ్జెట్‌గా తీసుకువచ్చారు. ఇంత పెద్దమొత్తం ఈ విధంగా సప్లిమెంటరీ బడ్జెట్‌గా తీసుకురావడం అనేది యింతవరకు ముందు ఎన్నడూ లేదు. దీనిని గమనించాల్సిన అవసరం ఉంది. కంటే దానర్థం - ఈ శాసనసభవట్లగాని, ఈ శాసనసభ చేసే ఆమోదానికి గాని ఏమాత్యం కీలుబ ప్రభుత్వానికి ఉందా? అది గమనంలోకి తీసుకోవాలి. రూ. 7 వేల 800 కోట్లు అంటే చిన్న విషయం కాదు. ఆమోదించిన దానిని ఇష్టం వచ్చినట్లు ఖర్చు చేసి, మార్చేసి, యిప్పుడే విధంగా తీసుకురావడం శాసనసభవట్ల ఎటువంటి గౌరవం, విలువ ప్రభుత్వానికి లేదని స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పుడే బడ్జెటుకు యిచ్చిన ఆమోదం కూడా వచ్చేసరికి ఇదే పరిస్థితి పట్టదని గ్యారంటీ లేదని తమకు మనవిచేస్తున్నాను. ప్రభుత్వం దీనిని గమనించాలి. మనకు యిప్పటికే అంటే 1999-2000 సంవత్సరానికి మన రాష్ట్రం రూ. 25 వేల 18 కోట్ల అప్పుతో ఉంటుంది. ఇది చిన్న విషయం కాదు.

(శ్రీ కరణం రామచంద్రరావు అధ్యక్ష స్థానంలో వున్నారు)

ఈ సంవత్సరం తెచ్చే అప్పు రూ. 3,648 కోట్లు. దీనికి డేటా సర్వేసుంగు, అసలే ఫాయిదాల, వడ్డీలు చెల్లించడానికి రూ. 3,211 కోట్లు ఇవ్వాలి. ఇది గమనంలో ఉంచుకోవాలి. తెస్తున్నది రూ. 3,648 కోట్లు. వడ్డీ అసలు ఫాయిదాల నిమిత్తం ఇవ్వాల్సింది రూ. 3,211 కోట్లు. అంటే ఇది రెవిన్యూ ఎక్స్‌పెండిచర్‌లో 16 శాతం. అంటే ఈ సంవత్సరం తెచ్చిన అప్పులో 90 శాతం వడ్డీలు చెల్లించడానికి సరిపోతుంది. అంటే మనం తెచ్చే అప్పులు అంతకుముందు ఉన్న వడ్డీలు చెల్లించడానికి సరిపోతే మరి డెవలప్‌మెంట్ యాక్టివిటీస్, అభివృద్ధి కార్యక్రమాలు జరుపుతామని ప్రభుత్వం చెబితే ఎవరిని నమ్మించడానికి అని

1.50 | అడుగుతున్నాను. ప్రజలు అంత గుడ్డిగా ఎలా ఉంటారు? తెచ్చే అప్పులే ఏ మ. | సంవత్సరానికా సంవత్సరం పాత అప్పుల వడ్డీలు చెల్లించడానికి సరిపోతుంటే ఇంకా అభివృద్ధి చేస్తామని అంటే ఎక్కడనుండి చేస్తారని ప్రజలు ఆలోచించరా అని అడుగుతున్నాను. అప్పుల మీద ఆధారపడితే వచ్చే పరిస్థితి ఇది. ఇంటర్నల్ రిసోర్సెస్ పెంచండి. మన ముఖ్యమంత్రిగారు చెబుతారు ప్రభుత్వం వనరులు బ్రహ్మాండంగా పెంచుతున్నామని చెబుతారు. పెంచుతున్నారా? గత మూడు సంవత్సరాలనుండి 5 వేల కోట్ల రూపాయలు ప్రజల నెత్తిమీద పన్నుల భారాన్ని మోపారా లేదా? ఇంత పెద్ద బారాన్ని మోపుతూ ఇంటర్నల్ వనరులు పెంచామనే పరిస్థితివస్తే ఏవిధంగా భావ్యంగావుంటుంది? ఇది సబబయినమాట కాదని చెబుతున్నాము. రాష్ట్ర ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు తగిన విధంగా ప్రభుత్వ విధానాలు ఉండడం లేదు. ఈ విధంగా ఉంటే, ఇప్పుడు తీసుకొనే విధానాలు అన్నీ ధనికవర్గాల ప్రయోజనానికి ఉపయోగపడతాయి. కష్టజీవులు నూటికి 90 శాతం వరకు ఉన్న సామాన్య ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడవు. ఎ.పి.ఇ.ఆర్.పి. క్రింద నమోదుచేసి దీని క్రింద చేసే కార్యక్రమాలు చూస్తే, మనం రీ స్ట్రక్చరింగ్ అనే పదం వాడుతున్నాము. ఇది అతి సుందరమయిన పదం. దీని క్రింద, దీనిని చాటుచేసుకొని వలంటరింగ సంస్థలు మూత, ఉద్యోగస్థులను తగ్గించడం, ఒక్కరికి కూడా ఉద్యోగాన్ని ఇవ్వకపోవడం, దీనిచాటున రేషన్ కార్డులు తగ్గించాలనీ, కొత్తకార్డులు ఇవ్వవద్దనీ ఇటువంటి అనేక అంశాలు ఈ పదం చాటున జరుగుతున్నాయనేది గమనించాలని మనవిచేస్తున్నాను. ఇటువంటి ప్రజలకు వ్యతిరేకంగా తీసుకొనే విధానాలు, నిర్ణయాలు శాసనసభ విశ్వాసం పొంది తీసుకోవడం లేదు. ఎందుకంటే మొన్న మేము చెప్పాము. వీటిని ఈ రకంగా చేయడానికి కొన్ని పత్రాలు, షరతులు వున్నాయని అంటే లేవని అన్నారు. కేవలం నోటు మాత్రమే అని అన్నారు. శాసన సభ విశ్వాసంలోకి తీసుకోండి. ప్రజల ఆమోదం పొంది ఏ చర్యయినా తీసుకొంటే బాగుంటుందని చెప్పాము. ప్రపంచ బ్యాంకు అప్పులు గానీ, దానికి వాళ్లు విధించే షరతులకు తలవంచడం గానే చేసే విధానాలు ప్రజల ఆమోదం పొందాయా? ప్రజల దగ్గరకు వెళ్లినప్పుడు, శాసనసభ ఎన్నికలలో ప్రజలకు చెప్పారా? ఎన్నికల ప్రణాళికలో ప్రజలకు చెప్పలేదు. ఇప్పుడు వచ్చి పెద్ద మెజారిటీ ఉందని ఆమోదం పొందవచ్చని వచ్చి చేస్తున్నారు. ప్రజల ఆమోదం లేదు. మళ్లీ వెళ్లవలసిన పరిస్థితి ఉంది. ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు షరతులు ఏమీ లేవని చెబుతున్నారు. ఏమేమి వుందో చెప్పి మేము తీవ్రంగా వత్తిడి తెస్తే తప్ప, మేము కొన్ని పత్రాలు తమ ముందు పెడితే తప్ప ప్రభుత్వం ఎగ్రిమెంట్ పత్రాలుగానీ,

షరతులుగానే ఇక్కడ పెట్టలేదు. దీనికి వెనుక ముందు ఆలోచించాల్సిన అవసరం ఉంది. సభను తప్పుదోవ పట్టించడానికి ఏమి షరతులు లేవు, సూచనలు మాత్రమే అని చెప్పారు. వారు ఇచ్చిన పత్రాలను మనం మూడవలసిన అవసరం ఉంది. ఈ ప్రాజెక్టు ఎగ్రిమెంట్ మూడండి. The Andhra Pradesh shall take all the necessary measures satisfactory to the association and the bank in order. To achieve positive revenue balance, this financial year viz., 2000-2001 a G.S.D.P. of 0.4% atleast can be kept and at the level thereafter. To keep a ratio of guarantees provided by and its G.S.D.P. at a level not higher than 9% of the G.S.D.P. during the fiscal year 1998-99.

శ్రీ పి. అశోక గజపతిరాజు:- ఇవన్నీ మీరు డిమాండ్ చేసినవే. లోన్లు హెచ్చుగా రాకూడదు. రాష్ట్రం బాగుపడాలని మీరు డిమాండ్ చేసినవే.

Sri Paturu Ramaiah:- To reduce employment in the State Government excluding primary education by 1.9% each fiscal year beginning from 1998-99 - to reduce ratio of salary to G.S.D.P. from the estimated 5.3% in fiscal year 1997-98 to not higher than 50% in fiscal year 2000-2002 and 2003. సూచనలు అనేడానికి వెబుతున్నాను. నాకు ఇంగ్లీషు తెలియక పోవచ్చు. వారికి ఇంగ్లీషు బాగా తెలిసి వుండవచ్చు. ఆంధ్రప్రదేశ్ షల్ అంటే చెప్పమనండి. ఇది మ్యాన్‌డేటరీ. మీ ఇంటర్‌ప్రిటేషన్‌లో మీరు ఇంకేదయినా సూచనలు అని చెబితే తెలియదు గానీ ఈ షరతులకు సంబంధించి 'షల్' అని ఖచ్చితంగా చెబుతున్నారు. తప్పించుకోవడానికి వీలులేదని చెబుతున్నారు. అప్రాయిజర్ రిపోర్టుకు సంబంధించి ఒక మాట చెప్పారు. చిన్న మాట. ప్రభుత్వం యొక్క బడ్జెట్ వ్యవహారాలలో వారు ఎట్లా జోక్యం చేసుకొంటున్నారు. ఏవిధంగా మ్యానేజ్ చేస్తున్నారు అనేది వాళ్లు రాసి ఇస్తున్నారు అనేది తమద్వారా ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. The Bank would prepare a paper to explore the options for a pension reform in the State. మనం ఏ విధంగా చేయాలనేది వారు పేపర్ వ్రాసి ఇస్తే మనం అమలుచేయాలి. ఇది ప్రభుత్వమా లేక వాళ్ల ఏజెంటుగా ఇక్కడ వున్నామా అనేది ఆలోచించాల్సిన అవసరం ఉంది. చాలా చవకగా వడ్డీలు తెస్తున్నారు. మీరు ఎక్కడయినా తెస్తారేమో రండి అంటున్నారు. ఇది ఎంత అవాస్తవమయిన విషయమో ఆలోచించండి. ఎల్.ఐ.సి. కంటే తక్కువ, సేవింగ్స్ బ్యాంక్ కంటే తక్కువ అని అన్నారు. రీపేమెంట్ అనేది తీర్చేప్పుడు విదేశీ కరెన్సీలో మనం రూపాయలు చెల్లిస్తాము. డాలర్లలో చెల్లించాలి. మొదటి 5 సంవత్సరాలు గ్రేస్ పీరియడ్. చెల్లించవలసిన అవసరం లేదు. వడ్డీ మాత్రం లెక్క కడతారు. ఆ తరువాత వచ్చే 5 సంవత్సరాలలో ఏడాదికి రెండుసార్లు

చెల్లించాల్సిన అవసరం ఉంది· డాలరు మారకం రేటు 1990 సుమారు 16, 17 రూపాయలు ఉంటే, 1998 లో 42 రూపాయలకు దిగజారిపోయింది· అంటే రెండున్నర రెట్లు పెరిగింది· ఈ విధంగా మూసినప్పుడు డొమెస్టిక్ వడ్డీకంటే ఎక్కువ అవుతుందా లేదా అనేది ఆలోచించాలి· కన్సెల్టెన్సీ సర్వీసు పేరుతో విదేశీ కంపెనీలకు 36 మిలియన్ డాలర్లు చెల్లించాల్సిన అవసరం ఉంది· ఇవన్నీ కలిపితే రెండు రూపాయల వడ్డీకంటే అదనంగా లెక్క కట్టి వాళ్లకు చెల్లించవలసిన అవసరం ఉందని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను·

2·00 మ· సర్, ఈ విధంగా చెబుతూ, మీరు తెచ్చుకోలేదా అని అంటున్నారు· తారతమ్యం తెలియకుండా ఎట్లా అంటారో నాకు తెలియదు· మీరు వెస్ట్ బెంగాల్‌లో తెచ్చుకోలేదా అన్నారు· ఇక్కడ రీ-స్ట్రక్చరింగ్‌కు తెచ్చుకున్నట్లుగా వెస్ట్ బెంగాల్‌లో తేలేదు· స్ట్రక్చరల్ ఎడ్జస్ట్‌మెంట్స్ ఇస్తామని ముందుకు వచ్చారు· దానికే, దీనికే తేడా ఏమిటంటే, ప్రాజెక్ట్ లోన్స్‌లో సాంకేతికపరమైన నిబంధనలు, సాంకేతికపరమైన షరతులు మాత్రమే విధిస్తారు· స్ట్రక్చరల్ ఎడ్జస్ట్‌మెంట్ లోన్స్‌కు మాత్రము, వారి వ్యవహారాలలో జోక్యం చేసుకుని, ఆఖరుకు ప్రజా జీవితాన్ని దిగజార్చడానికి, షరతులు పెట్టడానికి వారు పూనుకుంటారు· అటువంటి షరతులను పెట్టే స్ట్రక్చరల్ లోన్స్ మాకు అక్కరలేదని వెస్ట్‌బెంగాల్ రెఫ్యూజ్ చేసింది, వెనుకకు పంపించేసింది· ఆ విషయం ఇక్కడ చెప్పకుండా వారు తెచ్చుకోలేదా వీరు తెచ్చుకోలేదా అంటే ఏమీ కాదు· రూ· 878·00 కోట్లు ప్రాజెక్ట్ లోన్స్ క్రింద తెచ్చుకున్నారు· అందులో హెల్త్, టెక్నికల్ ఎడ్యుకేషన్, అక్వాకల్చర్ – ఈ 3 ఐటమ్స్ కోసం రూ· 700·00 కోట్లు వారు తెచ్చుకున్నారు, రూ· 178·00 కోట్లను ప్రభుత్వం పెట్టుకుంది· అందువల్ల ఆ తెచ్చుకున్న దానికే మనం తెచ్చుకున్న దానికే తేడా చెప్పకుండా మీరు తెచ్చుకోలేదా అని జనాలను నమ్మించాలని చూస్తే, ఇది భావ్యంగా వుంటుందా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను·

మీరు ఎ·పి·ఎస్·ఇ·బి·ని అంతా మార్చేసారు· దానికి సంబంధించిన అగ్రిమెంట్ ఏమిటో, ఏ విధంగా వారు మార్చేసారో, మీరూ, వారూ చేసుకున్న అగ్రిమెంట్ ఏమిటో ఈ సభముందు ఇప్పటికి కూడా పెట్టలేదు· అందులో 50 శాతానికి మించి సబ్సిడీ ఇవ్వడానికి వీలు లేదని వారు చెప్పారా లేదా? ఆ విధంగా ఇస్తే, మీరురాష్ట్ర బడ్జెట్‌లో నమోదు చేయవలసి వుంటుంది· రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులు చేయవలసి వుంటుందని వారు షరతులు విధించలేదా? కాదని అంటే చెప్పండి· ఆ పత్రాలను ఇప్పటికే హౌజ్‌లో పెట్టలేదు· ఎ·పి·ఎస్·ఇ·బి·కి సంబంధించి వరల్డ్ బ్యాంకుతో మీరు చేసుకున్న అగ్రిమెంట్లను ఇప్పటికీ ఇక్కడ పెట్టలేదు, పెట్టమని కోరుతున్నాము·

ఇక్కడ ఇంకొక ఆలోచన చేయాలి· ఏ రంగంలో అయినా, అభివృద్ధి, గ్రోత్ రేట్ అని చెప్పారు· అసలు ఈ గ్రోత్ రేట్ ఏమిటి, డెవలప్‌మెంట్ ఏమిటి? డెవలప్‌మెంట్‌కూ, గ్రోత్ రేట్‌కూ వుండే సంబంధం ఏమిటో చెప్పరేమిటి? ఈ గ్రోత్ రేటు అనేది అంకెల గారడి· ఇది ఏ రంగంలో ఉంది? ఈ రంగంలో వుందని చెబుతున్నారు కాని డెవలప్‌మెంట్‌కూ, దీనికీ

సంబంధం లేదు. డెవలప్‌మెంట్ అనేది, రాష్ట్రంలోనూ, దేశంలోనూ ఉండే ప్రజా జీవనంలో వుండే అభివృద్ధినే డెవలప్‌మెంట్ అనాలి. వారి ఇన్‌కమ్ పెరిగిందా లేదా? వారు ఇవ్వే వనరులు వస్తున్నాయా లేదా, ఆ విధంగా వారి జీవితం ఎట్లా వుందనేది చూడాలి. వారికి తిండి, బట్ట, గూడు, ఉపాధి వుందా అనే దానినిబట్టి చూడాలి. ఆ విధంగా అభివృద్ధి అనే దానిని అంచనా వేసుకోవాలి. అభివృద్ధి అనేదానికి ఆ విధంగా అర్థం చెప్పుకోవాలి. కాని మీరు ఈ విధంగా అభివృద్ధిని గురించి చెప్పడం ఏ విధంగానూ సవ్యంగా లేదు.

మనకు ఎన్నో పథకాలు వున్నాయండి. ఎన్నో అభివృద్ధి పథకాలు, ఎన్నో సంక్షేమ పథకాలు, మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి ఇప్పటిదాకా చూసుకుంటే, ఇవన్నీ ఒక వేగన్‌కు సరిపడ వుంటాయి. కాని దరిద్రాన్ని ఒక్క వీసమెత్తు కూడా కదిలించలేక పోయాయి ఈ పథకాలు. అంటే అవి సక్రమంగా అమలు జరపబడడం లేదు. ఆ విధంగా మౌలికమైన సమస్య పరిష్కారం కాకుండా దరిద్రం పోతుందని అనుకోవడం లేదు. అందుచేత, దానికీ, దీనికి ఒక లింకు వుందా, ఒక అంతర్ సంబంధం ఉంది. అది కీ ప్రాబ్లమ్. అది కీలకమైన సమస్య, అదే భూ సమస్య. ఈ భూసమస్య పరిష్కారం కాకుండా డెవలప్‌మెంట్ సాధ్యం కాదు. అది అభివృద్ధికి రిక్విజిట్‌గా వుంటుంది, కీలకంగా వుంటుంది. ఈ భూ సమస్య పరిష్కారం కాకుండా, భూసంస్కరణలు సక్రమంగా అమలుజరపకుండా ఇదీ మాత్రం సాధ్యం కాదు. దానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలూ తీసుకోవడం లేదు. కనీసం బడ్జెట్ ప్రసంగంలో అయినా చెబుతారనుకుంటే అందులో కూడా చెప్పలేదు, గవర్నరుగారి ప్రసంగంలో కూడా చెప్పలేదు. మీగతాచోట్ల అసలే లేదు. ఇంక రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి పరుస్తారండీ? భూ సమస్య పరిష్కారం కాకుండా, భూ సంస్కరణలు పరిష్కారం కాకుండా, దున్నేవాడి చేతికి చారెడు భూమి రాకుండా మీరు ఏమీ అభివృద్ధి చేయలేరని మనవిచేస్తున్నాను.

ఉత్పత్తులు పెరగవచ్చు కాని ఉత్పత్తులను ఎవరు తీసుకుంటారు, ఎవరు కొనుగోలు చేస్తారు? కోటానుకోట్ల మంది సామాన్య ప్రజల కొనుగోలు శక్తి మీద ఆధారపడి ఉంది. కొనుగోలు శక్తిని పెంచగలిగింది భూ సంస్కరణలు. వారి చేతిలో భూమి వుండాలి. అటువంటి భూ సంస్కరణలు అమలుజరగడం లేదు, ఏ మాత్రం కూడా ప్రభుత్వం శ్రద్ధ కనపరచడం లేదు.

మనకు ఎన్ని కేసులు పెండింగులో వున్నాయి? హైకోర్టులో వున్నాయి, జిల్లా కోర్టులో వున్నాయి, ట్రిబ్యునల్స్‌లో, కలెక్టర్ ఆఫీసులలో వున్నాయి. వాటిని ఏ మాత్రం పరిష్కరించడానికి, లాండ్ రిఫార్మ్స్‌కు సంబంధించి చర్యలు తీసుకోవడానికి చొరవ చూపడం లేదు. అందుచేత మేము కోరుతున్నాము. భూ సమస్యకు సంబంధించిన కేసులను సత్వరమే పరిష్కరింపజేయడానికి హైకోర్టులో సెపరేట్‌గా ఒక బెంచ్ వుండాలి. అది లేకపోతే మనకు కేసులు పరిష్కారం కావు. ఆ బెంచ్‌లో భూ సమస్య కేసులు తప్ప వేరేవి విచారించే వీలు లేదు అనే పద్ధతిలో వుంటే తప్ప త్వరగా కేసులు పరిష్కారం కావని చెబుతున్నాము. భూ సంస్కరణలపట్ల, భూ సమస్యలపట్ల, పేదవారికి భూమి పంపిణీ చేయడంపట్ల ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి వున్నా ప్రభుత్వం ఈ పనిచేయవలసి వుంటుంది.

ఇళ్ల స్థలాల గురించి చెబుతున్నారు. మొన్ననే లెక్కలు చెప్పారు. 5 లక్షలు, 6 లక్షలు పంచేసామని చెబుతున్నారు. నేను అనేది, ఒక అర్జీ పెట్టుకున్న తరువాత, 61, 41 డిక్లరేషన్లను నోటిఫై చేసిన తరువాత ఇక్కడ లెక్కలు చెబితే కాదు. మీరు రాళ్ళు వేసి ఇదిగో, నీ స్థలం ఇది అని పొసెషన్ చూపించినవి ఎన్ని వున్నాయని అడుగుతున్నాను. అవి చెప్పండి. అది లేకుండా ఇచ్చేసాం, ఇచ్చేసాం అని కాగితాల మీద చూపించడం కాదు. మీరు అనుకున్న విధంగా అవార్డులు పాస్ అయి డబ్బులు ఇచ్చే పరిస్థితిలో ప్రాసెస్ నడవని ఉదాహరణలు చాలా వున్నాయి ఈ రాష్ట్రంలో, మీరు ఇంకా త్వరగా ఇచ్చేస్తే మంచిదే. పేద వారికి ఇళ్ల స్థలాలు ఇస్తే మంచిదే. కాని ఇక్కడ చెప్పేమాటలు వేరు, అక్కడ జరిగే పనులు వేరు. ఇది గమనించండి.

గిరిజనులున్నారు. వారు కొండలలో, కోనలలో వున్నారు. వారి జీవితాలను ఎప్పుడైనా మనం పరిశీలించాలా వద్దా? కనీసం వారు ఏరుకుని తెచ్చే మైనర్ ఫారెస్ట్ ప్రొడ్యూస్ – చింతపండు, చీపురు కట్టలు వంటివి వున్నాయి. అటువంటివి వారు ఒక రోజంతా కొండలలో, కోనలలో ఏరుకుని తెస్తుంటే, వారి రక్షణకు ఏర్పాటు చేసిన గిరిజన కార్పొరేషన్ దోపిడీ చేస్తోందా లేదా? ఆ విషయం మనం ఇక్కడే ప్రస్తావించాము. దానికి మీరు వర్యలు తీసుకున్నారా? సరియైన ధర ఇవ్వగలుగుతున్నారా? రక్షణ ఇవ్వగలుగుతున్నారా? అటువంటివి ఏమీ లేవు. అటువంటివేమీ లేకుండా పేదలకోసమే, గిరిజనుల కోసమే, ఎస్.సి.ల కోసమే పనిచేస్తున్నామని చెబితే అది ఏరకంగా సబబు?

చేనేత కార్మికులు, అసంఘటితరంగంలో వుండే కార్మికులు, వ్యవసాయ కార్మికులు వున్నారు. వ్యవసాయ కార్మికుల గురించి ఆర్థిక శాఖామంత్రిగారిని అడుగుతున్నాను. వ్యవసాయ కార్మికులే కాదు, అసంఘటిత రంగంలో ఉండే కార్మికులకు కూడా రెండేళ్లకు ఒకసారి కనీస వేతనాలను సవరించవలసిన అవసరం ఉంది. ఆల్ ఇండియాలో వుండే అన్ని రాష్ట్రాల మంత్రుల కాన్ఫరెన్స్‌లో అంగీకరించిన విషయం ఇది. కన్‌జూమర్ ప్రైస్ ఇండెక్స్ ప్రకారం వేతనాలను పెంచాలని ఉంది. ఎన్ని సంవత్సరాలైంది పెంచి? ఇప్పటికీ లేదే? పెంచిన కనీస వేతనాలన్నైనా అమలు జరుపుతోందా అంటే అదీ లేదు. అమలుజరుపమని అడిగిన వారిపైన లాఠీ ఛార్జీ చేస్తున్నారు. కేసులు పెడుతున్నారు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు లభ్యమయ్యే పరిస్థితే లేకుండా పోయింది. చేనేత కార్మికులు ప్రతి రెండు మూడిరిగా ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ విషయమై ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించాల్సిన అవసరం ఉందని తెలియచేస్తున్నాను. వంద కోట్ల రూపాయల విలువ గల గుడ్డని వారు నేస్తే అది విడుదల కాకుండా ఉంది. వీరికి పని దొరకడం లేదు. వీరి నిమిత్తం ఒక బ్యాంకుని ఏర్పాటుచేయండి. దీనిద్వారా చేనేత కార్మికులు అప్పో సొప్పో తెచ్చుకొనే అవకాశం ఉంటుంది. వీరి చేతినిండా పని ఉండడానికి, వారు నేసుకొన్న బట్ట అమ్ముకోడానికి ఆస్కారం కల్పించే విధంగా అది (బ్యాంకు) తోడ్పడుతుంది. చేనేత పరిశ్రమ నిమిత్తం ఒక ప్రత్యేక బ్యాంకుని ఏర్పాటుచేసే విషయమై తీవ్రంగా ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రభుత్వం అనుసరిస్తున్న సరళీకృత విధానంవల్లనే

2.10 మ.

ప్రతి్ర రైతులు చనిపోయారు. సరళీకృత విధానం ద్వారా సరుకుకి సరైన ధర లేకపోవడం వల్ల, ఇన్‌పుట్స్ ధరలు పెరగడంవల్ల పెద్ద సంక్షోభం ఏర్పడుతోంది. ఎటూకాని పరిస్థితుల్లో రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. వినియోగదారులకు, రైతులకు ఇది ఉపయోగపడకుండా ఉందని తెలియచేస్తున్నాను. సరళీకృత విధానం రైతులపై ప్రతికూల పరిస్థితులను ఏర్పరుస్తున్న విషయం ప్రభుత్వం గమనించాలి.

జన్మభూమి కాన్సెప్ట్ ఒకటి, రెండు విడతల్లో విజయవంతమైయ్యింది. అందరం అంగీకరించాము. రానురాను అందులో ప్రజల భాగస్వామ్యం పోయింది. ధనవంతుల భాగస్వామ్యం వచ్చింది. వీరి భాగస్వామ్యం రావడంతో అవసరం ఉన్నా లేకపోయినా పనుల్లో 30 శాతం ఎవరైతే కడతారో వారి ఇళ్ల వరకు, చేపల, రొయ్యల చెరువుల వరకు రోడ్లు వేస్తున్నారు. ఎస్.సి., ఎస్.టి., బి.సి. కాలనీలు మాత్రం బురదగుంటల్లోనే ఉంటున్నాయి. వీరి కాలనీల చుట్టుపక్కల మాత్రం రోడ్లు వస్తున్నాయి. దీనికి కారణమేమంటే 30 శాతం సొమ్ము తాము కట్టడం జరిగిందని ప్రభుత్వం 70 శాతం ఇచ్చిందని చెపుతున్నారు. 30 శాతం కాగితాలపై సర్దుబాటు చేయించుకొని మొత్తం ప్రభుత్వం సొమ్ముతోనే వారు రోడ్లు వేయించుకొంటున్నారు. ఇది రియల్ జన్మభూమి కాన్సెప్టేనా అని నేను అడుగుతున్నాను. అవినీతి చాలా ఉంది. భీమడోలులో చేపల చెరువు వేసుకొన్నారు. అశ్వరావుపేట మండలంలో నారాయణపేట చెరువుకి 40 వేలు ఎస్టిమేట్ వేస్తే మూడు వేల రూపాయలతో పనిచేసి మొత్తం బిల్లుని తీసుకొన్నారనే మాట ఉంది. మీరు విచారణ జరుపు తారా? లేదా? ఇటువంటివి జరగడంవల్ల జన్మభూమి కాన్సెప్ట్ పోతోంది. ఈ విషయం ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉందని తెలియచేస్తున్నాను.

వాటర్‌షెడ్ కార్యక్రమంలో 3 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే అందులో దుర్వినియోగం జరిగిందని తెలుస్తోంది. దీని విషయంలో విచారణ జరపాల్సిన అవసరం ఉంది. మీరు చెప్పే వాటర్‌షెడ్ పోగ్రాం, జన్మభూమి కార్యక్రమం సక్రమంగా అమలు జరుగుతోందా? లేదా మూడాల్సిన అవసరం ఉంది. దీని విషయమై వెంటనే విచారణ జరిపించడానికి విచారణ కమీటీని తగిన యంత్రాంగాన్ని వేయాల్సిన అవసరం ఉందని తెలియచేస్తున్నాను. అవినీతి విషయమై ప్రభుత్వమూ, మనమందరమూ విచారణ జరపాల్సిందేనని అంటున్నాము. విచారణ జరిపి ఏమి చేస్తారని అడుగుతున్నాను. ఇప్పుడున్న చట్టాల ప్రకారంగా అవినీతిపై విచారణ జరిపి తగిన విధంగా చర్యలు తీసుకోడానికి అస్కారం లేదు. యాక్షన్ తీసుకొనే అవకాశం లేదు. అందువల్ల సమ్మరైజ్ చేయడానికి గానీ, వారి ఆస్తులను కాన్‌ఫిస్‌కేట్ చేయడానికి మీ దగ్గర చట్టాలు లేవు. నిజంగా అవినీతిని నిర్మూలించాలనే ఆలోచన మీకు ఉంటే మీరు ప్రత్యేకమైన చట్టం ఒకదానిని తీసుకురండి. సమ్మరైజ్డ్ చేయండి. ఆస్తులను కాన్‌ఫిస్‌కేట్ చేయండని చెపుతున్నాను. మీరు ఇరిగేషన్ ప్రాజక్టులపై వందలాది, కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

శ్రీ పాటూరు రామయ్య:– ఇరిగేషన్ పనులు ఆశించినంతగా జరగడం లేదు. వాటర్ ఛార్జెస్ రెవ్యూ కమిటీని మీరు వేశారా? లేదా? ఎప్పుడు వేశారు. ముఖ్యమంత్రిగారు వరల్డ్ బ్యాంకు వారికి వ్రాసిన లెటర్‌లో ఉంది. ఆ కమిటీని మీరు ఎప్పుడు వేశారు? ఆ కమిటీ ఏమన్నది? ఎన్నిసార్లు సమావేశమైనది. వాటర్ ఛార్జెస్ పేరుతో, కాలవల పేరుతో నీటి సంఘాల ద్వారా వేసుకొన్న రైతులపై ఎన్ని మొట్టికాయలు వేయాలి అని అనుకొంటున్నది చెప్పడం లేదు. మీరు అది వేశారా? లేదా? ఆలోచించండి.

మిస్టర్ స్పీకర్:– రామయ్యగారు కూర్చోండి. మీరు 40 ని.పైగా మాట్లాడారు. ఇంకా మాట్లాడాల్సిన వారు చాలా మంది ఉన్నారు.

శ్రీ పాటూరు రామయ్య:– మన రాష్ట్రములో చిన్నతరహా పరిశ్రమలకు ప్రాధాన్యం ఉంది. ఏగుమతులు 40 శాతం దాకా దీని ద్వారానే జరుగుతున్నాయి. మీరు చిన్న తరహా పరిశ్రమలకిచ్చిన ప్రోత్సాహకాలు ఏమిటి? పెద పెద్ద మల్టీనేషనల్ కంపెనీల వారికి ఇస్తున్నారు. పెద్ద పెద్ద బిజినెస్ మ్యాగేనెట్స్‌కి ఇస్తున్నారు. చిన్నతరహా పరిశ్రమల వారికి ఏమిస్తున్నారో తెలియజేయాలి. 1980–87 మధ్యకాలంలో ఎ.పి.ఎస్.ఇ.బి. వారు చిన్న పరిశ్రమలకు 75 పైచ్.పి. కాంటాక్ట్ లోడ్‌లో అనుమతించి చిన్నతరహా పరిశ్రమలతో అగ్రిమెంట్ వేసుకొన్నారు. ఈరోజు అది లేకుండా 74 పైవ్.పి.తో తీసుకోమని అంటున్నారు. వారిపై పత్తిడి తెస్తున్నారు. అంతకంటే మించితే 3 లక్షలు కట్టమంటున్నారు. ఇది సాధ్యమా? ఎక్కడికి వెళుతున్నారు? చిన్నతరహా పరిశ్రమల వారు ఎట్లా చేస్తారు. అనుకొన్న అగ్రిమెంట్ ఉల్లంఘించే విధానం ప్రభుత్వానికి తగునా అని అడుగుతున్నాను. చిన్నతరహా పరిశ్రమల మంత్రి, విద్యుచ్ఛక్తి శాఖమంత్రి పునరాలోచన చేయాల్సిన అవసరం ఉంది. ఎ.పి.ఎస్.ఇ.బి. అగ్రిమెంట్ ప్రకారంగా చేయాల్సిన అవసరం ఉంది. మూడు లక్షల రూపాయలు వారిపై వేయడం మంచిది కాదని తెలియజేస్తున్నాను.

చిన్న పంచాయితీలో వర్కర్స్ ఉన్నారు. వారు చాలా తక్కువ ప్రతిఫలంతో ఎండ్ల తరబడి పని చేస్తున్నారు. వీరిని ఇంతవరకు రెగ్యులరైజ్ చేయలేదు. వారికి సక్రమంగా జీతాలు ఇవ్వడం లేదు. రామగుండం ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు యూరియా ప్లాంట్‌ని మూసివేయడానికి ప్రయత్నం చేస్తున్నామని అంటున్నారు. రైతులకు యూరియా దొరక్కుండా పోయే పరిస్థితి ఏర్పడుతుంది. ఈ విధంగా మీరు ఆలోచించాలని కోరుతున్నాను.

డ్రాయింగ్ మరియు క్రాఫ్ట్ టీచర్ల పోస్టులను గత 14 సంవత్సరాల నుండి భర్తీ చేయడంలేదు. కానీ ప్రతి సంవత్సరం ట్రెయినింగ్ ఇస్తున్నారు. ట్రెయినింగ్ తీసుకొన్న వారు ఎక్కడికెళ్లాలని అడుగుతున్నాను. ఈ పోస్టులను వెంటనే భర్తీ చేయండి.

వృత్తి ఉపాధ్యాయులను పర్మనెంట్ చేస్తామని అంటున్నారు. వారికి 6 మాసాల కొకసారి జీతాలు ఇస్తున్నారు. వారిని పర్మనెంట్ చేయడంలేదు. ఇటువంటి సమస్యలు

అనేకం ఉన్నాయి. ఈ మధ్య హైదరాబాద్‌లో కల్లు కాంపౌండ్ కార్మికులు మొత్తం వేతన కార్మిక మంత్రి వారితో ఒక అగ్రిమెంటు కుదుర్చుకొన్నారు. కానీ దానిని అమలు చేయడం లేదు. వారు ఎక్కడికి వెళ్లి చెప్పుకొంటారని అడుగుతున్నారు. ప్రభుత్వానికి అధికారం ఉన్నట్లా? లేనట్లా? ఇటువంటి పరిస్థితులు ఉన్నాయి. ఈ కారణంగా నూటికి 80 శాతం మంది కష్టజీవులు, శ్రామిక ప్రజల సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయి. వీరు వారి కోర్కెలను తీర్చమని వీధుల్లోకి వస్తే ప్రభుత్వం సహించలేని పరిస్థితిలో వారిని

2·20 | అ పరిస్థితి కొనసాగితే అక్కడికి కాన్స్టేబుల్స్‌ను పంపిస్తున్నారు. పోలీసులను కాదండీ, ప్రత్యేక కాన్స్టేబుల్స్‌ను పంపి వాళ్ల తలలు బద్దలుకొట్టి, వాళ్లమీద కేసులు బనాయించే పరిస్థితికి ప్రభుత్వం మళ్లుతుంది. ఈ రకమైన విధానం తీసుకుంటే, పరిస్థితులు ఎలా మళ్లుతాయంటే ఈ ప్రభుత్వం అవలంభించే విధానాలు కాకులను గొట్టి గుర్రాలకు మేసే కిష్టంగా ఉంది. అందువల్ల నేను మనవి చేసేదేమంటే, కాకులను కొట్టి, గుర్రాలకు పెట్టడం ద్వారా, ఈ రాష్ట్రాన్ని రాబందుల రాజ్యం చేయకండి. ఈ ద్రవ్య వినియోగ బిల్లు అవినీతి లేకుండా సమర్థంగా వినియోగించడం జరుగుతుందన్న గ్యారంటీ ఇస్తే తప్ప మేము ఆమోదం తెలియజేయమని తెలుపుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కాచ్చాస్):– అధ్యక్షా, ద్రవ్య వినియోగ బిల్లులు రెండు మీరు తీసుకువచ్చారు. ఈ పద్దులో మనం 23,480 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడానికి అనుమతిని కోరుతున్నాము. గతంలో మనకిచ్చినట్లయితే 7,816 కోట్ల రూపాయల ద్రవ్య వినియోగ బిల్లును సమర్పించాయి. ఇక్కడ రెండు బిల్లులు సమర్పించాము అయితే శాసనసభ అనుమతి పొందిన తరువాత దానిని తమ ఇష్టమొచ్చినట్లు ఖర్చు పెడుతున్నారు. ఈరోజు ఉదయం వాటర్ షెడ్స్ విషయంలో చెప్పారు 3 వేల కోట్ల రూపాయలను ఖర్చు పెట్టినా, దాంట్లో దాదాపు 100 కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడిందని అరిస్తిండి. ఈ ప్రవేశపెట్టబడిన ఈ అప్రాప్రియేషన్ బిల్లు, మీరు అప్రాప్రియేషన్ కాకుండా ఖర్చుపెట్టిన బాధ్యత ప్రభుత్వానికి వుంది. ఈ విషయాన్ని మనం ఇంకా లోతుగా చర్చించుకోవాలని ఇక్కడ సభలో చర్చించుకున్నప్పటికీ, కొంత మంది అవినీతికి పాల్పడుతూనే వున్నారన్న విషయం తమరన్నట్టుగా, ప్రభుత్వం దానిమీద ఎటువంటి చర్యలూ తీసుకోకపోవడంవల్ల మనం డబ్బు తీసుకుని పనిచేస్తున్నారు కానీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం పెంచినా, 100 కోట్ల రూపాయలు ఇచ్చినా, ఈవాడు సామాన్యునికి సంక్షేమ కార్యక్రమం విషయంలో మాత్రం ఎలాంటి సహాయ సహకారాలు అందడంలేదు. నేను తను చ్యార్ తెలిపేది ఏమంటే మనం ఈనాడు మన్ను పెంచుకున్నప్పటికీ, మనకు మన్నున్న ఆ డబ్బును మాత్రం సద్వినియోగ పరుచుకోవడానికి అవకాశం లేకుండా వుంది. ప్రపంచ బ్యాంకు నుండి రుణాలను తెస్తున్నాము. పెద్ద పెద్ద ప్రాజెక్టులను, పెండింగు ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ఆ రుణాలను తెస్తున్నాము. అయితే ప్రతి చిన్న విషయంలోనూ ప్రపంచ బ్యాంకు రుణాలకోసం మనం ఎదురు చూడకుం

ఎంతవరకు సమంజసం చెప్పండి? అయితే ఈ బడ్జెట్ అంచనాల ప్రకారం ప్రపంచ బ్యాంకు ఇచ్చే రుణ భారం 2,519 కోట్లకు చేరుకుంది· గతంలో 1990-91లో 6,125 కోట్ల రూపాయలు మాత్రమే ప్రపంచ బ్యాంకు రుణం వుండేది· 8 సంవత్సరాలలో ఈ రుణం నాలుగు రెట్లు పెరిగింది· ఇలా పెరుగుకుంటూ పోతున్నప్పటికీ మనం తెచ్చుకున్న అప్పు, అగ్రిమెంటు ప్రకారం 3,320 కోట్ల రూపాయలను ఈ ప్రభుత్వం తీసుకున్నట్లుగా చెప్పుతున్నారు· 2000వ సంవత్సరానికి స్వర్ణాంధ్రప్రదేశ్ చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం వుంది· అయితే సరేనా ఈ విధంగా అప్పులు తెచ్చుకుంటూపోతే ఏవిధంగా స్వర్ణాంధ్రప్రదేశ్ చేయగలుగుతామన్నది ఆలోచించవలసిందిగా మనవి చేస్తున్నాను· 3,320 కోట్ల రూపాయలకు వడ్డీ 3,211 కోట్ల రూపాయలు కడుతున్నాము· 109 కోట్ల రూపాయలతో స్వర్ణాంధ్ర భాష్యాన్ని మనం ఏవిధంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది? ఈ విషయాలను మనం అర్థం చేసుకోవాలి· కనుక మనకు వున్న వనరులను సద్వినియోగం చేసుకుని, వాటిలో ఉత్పత్తులను పెంచాలి, మనం స్వయంగా ఆర్థికంగా బాగుపడాలన్న ఆలోచన, సంకల్పం కలిగి వుండాలి· వాటిని మీరు వదలి వేశారు· టి·డి·పి· వారు ఆరోగ్యానికి, ప్రైమరీ ఎడ్యుకేషనుకు ఖర్చు పెడుతున్నామన్నారు· రోడ్లు వేస్తున్నారు· అసలు మీ లక్ష్యం ఏమిటి? ఈరోజు మనకు వున్న 3,350 లక్షల ఎకరాల సాగుబడి భూమిలో 100 లక్షల ఎకరాల భూమి మాత్రమే నేడు సాగుబడిలో వుంది· ఇంకా 250 లక్షల ఎకరాల భూమి సాగుబడిలోకి తీసుకురావలసి వుంది· ఇందుకోసం డబ్బు ఖర్చు పెట్టవలసి వుంది· 25, 30 సంవత్సరాలుగా ప్రభుత్వాలు ఏమైనప్పటికీ ఈ విషయంలో అశ్రద్ధ చేయడంవల్ల సాగుబడి భూముల విషయంలో మనం అభివృద్ధిని సాధించలేదు· 70 శాతం రైతాంగం వున్నా అక్కడ వ్యవసాయం నిమిత్తం డబ్బు ఖర్చు పెట్టబడడంలేదు· మనం అభివృద్ధిని సాధించలేకపోతున్నాము· ఈ విషయాలను అర్థం చేసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను· ఈ విషయమ్మై ప్రభుత్వం సరైన నిర్ణయాలను చేపట్టవలసి వుందని తెలియజేస్తున్నాను· గోదావరీ, కృష్ణా జలాలను ఉపయోగించుకునేందుకు ఒక అథారిటీని మనం పొందాము· ఒక క్యాబినెట్ సబ్ కమిటీని వేసుకోవడం జరిగింది· అందులో 30 వేల కోట్ల రూపాయలు అవసరమవుతాయని సూచనలు చేయడం జరిగింది· ఇచ్చంపల్లి, ఎల్లంపల్లి, దమ్ముగూడెం, పోలవరం, సెకండ్ ఫేజ్ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, ఎస్·ఎల్·బి·సి· ఇంకా మనకు వున్న ప్రాణహిత, పెనుగంగ, వెలుగొండ ప్రాజెక్టులు పెండింగు ప్రాజెక్టులను పూర్తి చేసుకోవాలి· ప్రపంచ బ్యాంకు నుండి అప్పు తెచ్చే బదులుగా ఎన్·ఆర్·ఐ·ల నుండి అదీ మన రాష్ట్రానికి చెందిన వారి నుండి ప్రాజెక్టుల నిమిత్తం రుణాలు తెచ్చుకుంటే బాగుంటుందని నా సూచన· ముఖ్యంగా మనం ఈనాడు వీటిమీద ఒక్క పైసా ఖర్చు చేసినా దానికి తప్పకుండా అక్కౌంటబిలిటీ వుండాలి· పెద్ద మొత్తాలలో డబ్బు అవినీతికి పాల్పడి, కోట్లాది రూపాయలు అప్పుతెచ్చినా ప్రాజెక్టులు పూర్తి కావడంలేదు· చాలా మటుకు టెండర్స్ విషయంలో అధికారులు, కాంట్రాక్టర్స్ అవినీతికి పాల్పడుతున్నారు· డబ్బు కాజేయడానికి ప్రయత్నిస్తున్నారు· ప్రభుత్వం కూడా ఈ విషయంలో ఎటువంటి చర్యలూ తీసుకోవడంలేదు· టెండర్స్‌ను క్యాన్సిల్ చేసినట్లు చేసినా తిరిగి వారికే యివ్వడం జరుగుతోంది· గతంలో కాంగ్రెసు ప్రభుత్వం వున్నప్పుడు టి·వి·కె·

ఇండస్ట్రీస్‌కు సంబంధించి కెండర్స్ విషయంలో అనాడు వ్యతిరేకించినప్పటికీ మళ్ళీ వాటికే అప్రూవల్ యిచ్చారు. ఈ విషయాలను మనం గమనించాల్సి వుంది. ఈ రకంగా ప్రతి ఒకటి
2.30 మనం ఆలోచించినట్లయితే ఈ విషయంలో మనం చెప్పగలుగుతాము. ఈ డబ్బును
మ. దుబారా కాకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదని చెప్పి తమరి ద్వారా తెలియచేస్తున్నాను. వాణిజ్య శాఖ ద్వారా పన్నులు వసూలు చేస్తున్నప్పుడు 1997-98 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వానికి రావలసినటువంటి 1502 కోట్ల రూపాయలు బకాయిలు పేరుకు పోయాయి. కేవలం 5 సంవత్సరాల లోపల 765 కోట్ల రూపాయలు బకాయి పడ్డారు. 768.49 కోట్ల రూపాయలు వసూలు చేసుకోలేకపోతున్నాము. ఈ యొక్క వాణిజ్య పన్నుల శాఖలో కొంతమంది అవినీతిపరులు ఉన్నారు. దానివలన ఈ రకంగా పన్నులు పెరగడానికి అవకాశం ఏర్పడుతుంది. ప్రతి సంవత్సరం 100 కోట్ల రూపాయలు బకాయిలు వసూలు చేయలేకపోతున్నాము. ఈ రకంగా మన రాష్ట్రం ఇబ్బందుల్లో కుంటుపడుతున్నది. కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంటు, ఎక్సైజ్ డిపార్ట్‌మెంటు, రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంటు మిగత పన్నులు వసూలు చేసేటటువంటి డిపార్ట్‌మెంట్స్ అన్నీ కూడా ఇప్పటికి 1996-97 నుంచి మొత్తం 1200 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయి. ప్రతి డిపార్ట్‌మెంటు పన్నులు వసూలు చేసినట్లయితే మొత్తం 2 వేల కోట్ల రూపాయలు ఇప్పటికిప్పుడే వసూలు చేసుకోగలుగుతాము. ప్రభుత్వ బ్యాంకు నుంచి 1300 కోట్ల రూపాయలు అప్పు తీసుకొని బాధపడుతున్నాము. ప్రభుత్వ బ్యాంకుకు ఈ డబ్బాన్నిస్తే తాకట్టు పెడుతున్నాము. పన్ను బకాయిలను వసూలు చేసినట్లయితే ప్రభుత్వ బ్యాంకు ఎగ్జిమంటు అవి అన్నీ కూడా సెంట్రల్‌కు చెప్పించుకొనే అవకాశం ఉంటుంది. ఈ విషయం ప్రభుత్వం ఆలోచించకపోవడం చాలా దౌర్భాగ్యం. ఈనాడు బాకీలను వసూలు చేయడానికి ప్రభుత్వం ముందుకు రావాలని మీ ద్వారా కోరుతున్నాను. రాష్ట్రంలో సుమారు 2,51,306 చిన్న పరిశ్రమలు ఉన్నాయి. ఈ యూనిట్లలో పనిచేసే వారు సుమారు 23.96 లక్షల మంది జీవనోపాధి పొందుతున్నారు. ఇంత పెద్దవర్గ ప్రాణాళికలో 1,36,327 చిన్న పరిశ్రమలు ఉంటే జీవనోపాధి పొందేవారి సంఖ్య తగ్గుతూ వచ్చి అన్నా దొరుకుతారు. 6.19 లక్షల మందికి మాత్రమే ఇవాళ పనిచేసే అవకాశం ఉంది. సుమారు 18 లక్షల మందిలో 8 లక్షల మంది మాత్రమే పనిచేస్తున్నారు. ఎనిమిది 16 లక్షల మంది కార్మికులు ఒకరు పాలు పోసినటువంటి వాళ్ళం అవుతున్నాము. ఇవాళ్ళ ఫ్యాక్టరీస్ అన్ని కూడా మూతపడడానికి ప్రయత్నం చేస్తున్నారు. దానియొక్క అన్యాయాలు అమ్మకోడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇవాళ్ల లక్షలాది మంది నిరుద్యోగులకు రిజిస్ట్రేషన్ చేయించుకొన్నా కూడా ఉద్యోగం కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాము. ప్రభుత్వం అన్నీ ప్రయివేటీకరణ కిందకు తీసుకురావడం ఎంతవరకు సమంజసం అని మీ ద్వారా అడుగుతున్నాను. ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నదువంటే ఫ్యాక్టరీలను కాపాడుకోడానికి విరకంగా సహాయాలకు గురి అవుతున్నాయో అందులో ఉన్నదువంటి లోపాలు ఏమిటి అక్కడ ఉన్న అవినీతిపరులైన అధికారుల మీద చర్య తీసుకోవాలి కాని మొత్తానికే మోక్షం లేకుండా ఉన్న ఫ్యాక్టరీలను అమ్మడానికి ప్రయత్నం చేయడం అనేది మంచిది కాదు; అని మీ ద్వారా కోరుతున్నాను. అధికారులకు ప్రభుత్వం చెయ్యాత ఇవ్వవలసి మేము మొదటి నుంచి

చెబుతున్నాము. అవినీతిపరులైన అధికారులను వీరకంగా అవకాశం కల్పిస్తుంటే ఒక ఉదాహరణ మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఫెడ్‌కాన్ ఫెడరేషన్ ఎం.డి.గా లింబాద్రిగారు 1995 మార్చి 1999 వరకు పనిచేశారు. ఇతను అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వీనియర్ అధికారులు కేటాయించిన పోస్టింగులలో ప్రభుత్వం ఉత్తర్వు వివాదస్పదం అయినది. కొన్ని రోజులు క్రితం హౌస్ ఫెడ్ ఫెడరేషన్‌లో ఎం.డి.గా పనిచేసిన లింబాద్రి రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లేబర్ కాంట్రాక్టు సొసైటీ ఫెడరేషన్‌కు ఎం.డి.గా నియమించబడి. హౌసింగ్ ఫెడరేషన్‌లో కోట్లాది రూపాయలను కూడా ప్రయివేటు సొసైటీ బ్యాంకులో వెట్టారు. కొన్ని బ్యాంకులు దివాళా తీశాయి. ఇతని పైన తీవ్రమైన ఎ.సి.బి. కేసులు ఉన్నప్పటికి ఎందుకు సస్పెండు చేయలేదు? ఎందుకు చర్య తీసుకోలేదని మనం ఒకసారి ఆలోచించాలి. 179 ఎ.సి.బి. కేసుల్లో రెవెన్యూ శాఖలో 34 మంది అవినీతిపరులు నమోదైనారు. అందరి మీద చర్య తీసుకొన్నామని రెవెన్యూ శాఖ మంత్రిగారు చెబుతుంటారు. కండక్టర్ మీద చర్య తీసుకోలేదని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాము. అధికారులైన తక్షణమే చర్య తీసుకోవడం మంచిది. సంక్షేమ కార్యక్రమాలలో ప్రతి స్కామ్ వీరకంగా కర్ర ఉంటుంది దానికి రెండు ఉదాహరణలు మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ముఖ్యమంత్రిగా ఆదేశించినప్పటికి కూడా ఆ వ్యక్తి మీద ఎలాంటి చర్య తీసుకోలేదు. కృష్ణా జిల్లాలో అవినీతి అధికారిని సస్పెండు చేయవలసిందిగా మండలాల నాయుడుగారు స్వయంగా ఆదేశాలు జారీ చేసినా ఆ ఆదేశాలను బేఖాతార్ చేస్తున్నారు. ఈరోజు వరకు అతని మీద చర్య తీసుకోలేదు. స్వయంగా ముఖ్యమంత్రి గారు సస్పెండు చేయమని చెప్పినా చర్య తీసుకోకపోవడం, ఆ రకంగా ప్రభుత్వంయొక్క ఆదేశాలను ఏ రకంగా పాటిస్తున్నారో మనం అర్థం చేసుకోవాలి. అదే రకంగా జన్మభూమి కాన్ఫరెన్స్‌లో మ్యూజికల్ నైట్ వాళ్ళం కాము. జన్మభూమి కార్యక్రమం పవిత్రమైన కార్యక్రమం అని మీద ద్వారా చెబుతున్నాను. ఈవాళ అద్దిదుగు ఉన్న వర్షాలకు చేయూత ఇవ్వడంలో ఆదరణ చూపించడం తప్పుకాదు. దానికి ఒక ఉదాహరణ చెబుతున్నాను. స్కెకిల్ తయారీలో విజయవాడ కేంద్రంగా పెద్ద అవినీతి భాగవతం జరిగింది. కనీసం 10 వేల మందికి స్కెకిళ్ళు పంపిణీ చేయాలని ప్రభుత్వం జన్మభూమి ముందే సర్వే జరిపించి 9,535 స్కెకిళ్ళకు ఆర్డరు ఇస్తే, ప్రభుత్వ శిక్షణా ఉపాధి కేంద్రంలో వీటిని తయారు చేయవలసిన ఉన్నా వీడిగా కూడా ఆర్డరు ఇవ్వారు. 14 కేంద్రాలలో మూడు చక్రాల స్కెకిళ్ళు తయారు చేయించామని చెబుతున్న విజయవాడలో సుమారు 7 వేల స్కెకిళ్ళు ఆర్డరు ఇచ్చారు. అందులో 6వేల స్కెకిళ్ళ తయారీ బాధ్యతను అక్కడ శిక్షణా ఉపాధి కేంద్ర ప్రాజెక్టు ఆఫీసరు శ్రీ బి. స్వామికి అప్పగించగా, అక్కడ తయారు చేసినటువంటి స్కెకిళ్ళు పరమ నాసిరకంగా ఉన్నట్టు తేలడంతో ప్రాథమిక విచారణ అనంతరం పి.ఒ.ను సస్పెండు చేస్తున్నట్టు ఆ జిల్లా కలెక్టరు చెప్పారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో నాసిరకమైనటువంటి స్కెకిళ్ళు పంపిణీ అయినట్టు ప్రభుత్వ దృష్టికి వచ్చింది. జన్మభూమి కార్యక్రమంలో చిత్తూరులో స్కెకిల్ ఇస్తే మరమత్తుకి వెళ్తే లోపల స్కెకిలు విరిగిపడివోయింది. ఈ విధంగా నాసిరకమైన స్కెకిళ్ళు తయారు చేస్తున్నారు దీనిపైన ఎంక్వైరీ చేయడం జరిగింది, వీళ్ళను సస్పెండు చేయమని చెప్పడం కూడా జరిగింది. శ్రీకాకుళంలో నాసిరకమైన కంటి అద్దాలు ఇచ్చారు.

ఆ విషయం అసెంబ్లీలో వర్ణనీయాంశం అయితే అసెంబ్లీనే ప్రశ్నించే విధంగా కలక్టరు మాట్లాడారు. అసెంబ్లీలో మంత్రి కాని ఎం.ఎల్.ఎ.కాని వీటికి మాత్రమే మాట్లాడుతారో వాళ్లకే తెలియదు అసలు మాట్లాడవలసిన విషయమేనా అని ప్రశ్న మనపైన వేస్తున్నారు. ఐ.పి.ఎస్. ఐ.ఏ.ఎస్. ఆఫీసర్లు వాళ్లే నిజజీవితంలో వాళ్లు చేస్తున్నటువంటి ప్రతీయొక్క పనినీ చిత్తశుద్ధితో చేస్తున్నారా అని నేను అడుగుతున్నాను. కొంతమంది మంచి ఆఫీసర్లు ఉండవచ్చు. కాని చాలా మంది అవినీతికి పాల్పడుతున్నారు. మనం సంక్షేమ కార్యక్రమాలను రూపొందిస్తున్నాము అని అన్నీ కూడా భూడిదలో పోసిన పన్నీరు లాగా అవుతుంది. పేద ప్రజలకు అందడం లేదు. మన అందరం ప్రయత్నిస్తున్నప్పటికి అందిస్తున్నామని చెబుతున్నప్పటికి కూడా నానిరకం అయిపోతున్నాయి ఈ యొక్క పద్ధతి ద్వారా మనం అర్థం చేసుకోవలసిన పరిస్థితి వుంది. ప్యారా టీచర్లను 50 వేల మందిని రెక్రూట్ చేశామని ప్రభుత్వం చెబుతున్నది. ఎడ్యుకేషన్ డిపార్టుమెంటులో ఉన్న ప్రతి ఒక్కరు అందోళన చెందుతున్నారు. 1200 మంది ఒకేషనల్ టీచర్సు రాలేదని అదే రకంగా ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ డ్యాయింగ్ అండ్ కాళ్లు ఉపాధ్యాయ సంఘంతో వేలమంది నిరుద్యోగులు ఉన్నారు. దాదాపు 30,000 మంది నిరుద్యోగులు ఇక్కడ ఉన్నారు. వీరెవరికీ 2.40 మ. కూడా ఉద్యోగాలు లేవు. ఓకేషనల్ టీచర్స్ ఉద్యోగాలు 1200 లేవు. వికలాంగుల విషయానికొస్తే వీరికి ఇవ్వవలసిన మూడు శాతం రిజర్వేషన్ సక్రమంగా అవలంభించటంలేదు. దానివల్ల ఎంతోమంది వికలాంగులు ఇబ్బందులు పడుతున్నారు. ఇంజనీర్స్‌కు కూడా మనం పని కల్పించకున్నందున వారు విదేశాలకు పోతున్నారు. ఏ ఇంజనీర్‌కు కూడా మనం పనీ కల్పించటంలేదు. డాక్టర్స్ విషయానికొస్తే గ్రామీణ ప్రాంతాలలో డాక్టర్స్‌ను అపాయింట్ చేస్తామని చెప్పినా ఈనాటికి కూడా ఫీలప్ చేయటం లేదు. ఉద్యోగంలో ఉండి విదేశాలకు పోయి సుమారు 10 సంవత్సరాల్నైనా తిరిగి రాకుండా ఉన్నవారిని బర్తరఫ్ చేసి మరొకరికి పోస్టింగ్ ఇవ్వవలసిన అవసరం ఉన్నప్పటికే అది చేయటంలేదు. పోస్టులు పెంచమంటే మావద్ద బడ్జెట్ లేదనే మాట చెబుతున్నారు. కాకినాడ నుండి మంచిర్యాల వరకు రైలు మార్గం వేయాలనే బృహత్తరమైన ప్రణాళిక ఉంది. మంచిర్యాలనుండి కాకినాడ వరకు ఉన్న గోదావరి జలాల్లో పడవలు నడుపుకునే అవకాశం కూడా మనకు ఉంది. ఇదీ చేయటంవల్ల మనం ఇంధనం ఆదాచేయగలం, అదేవిధంగా ప్రయాణికులను కూడా తక్కువ ఛార్జీలతో గమ్యం చేర్చే అవకాశం ఉంది. సెంట్రల్ గవర్నమెంట్, స్టేట్ గవర్నమెంట్‌లు సమన్వయంతో వ్యవహరించి అవకాశాలను సద్వినియోగపరుచుకుంటే మనం ఏదైనా సాధించగలము. కాబట్టి నేను చెప్పిన రెండు పనులను సాధించటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయాలి. లాటరీస్ విషయానికి వచ్చినప్పుడు ఈ లాటరీస్‌వల్ల పేద ప్రజలు ఆర్థికంగా అన్యాయం అవుతున్నారు. దీని విషయంలో కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చింది. సమగ్రమైన చట్టాన్ని తెచ్చి లాటరీస్ రద్దు చేస్తామని కేబినెట్ మీటింగ్‌లో ఒప్పుకుంటున్నారు. మన రాష్ట్రంలో కూడ గతంలో ఒక రిజల్యూషన్ పాస్ చేశాము. ఇతర రాష్ట్రాలయొక్క లాటరీలు మన రాష్ట్రంలోకి రానీయకుండా మరొక్కసారి మనం రిజల్యూషన్ పాస్ చేయాలని కోరుతున్నాను. నీటి వనరుల ప్రాజెక్ట్‌ల క్రింద గతంలో కేంద్ర ప్రభుత్వం నుండి 50 శాతం గ్రాంట్ రూపేణా వచ్చేది. అయితే

ఈరోజు కేంద్ర ప్రభుత్వం 66 శాతం గ్రాంట్‌గా ఇస్తోంది. దీనిని అవకాశంగా తీసుకుని పెండింగ్ ప్రాజెక్టులు క్లియర్ చేసుకోవటానికి, గ్రామీణ ప్రాంతాలలో వాటర్ షెడ్ పథకాలు పెంచుకోవటానికి తద్వారా నీటిని సద్వినియోగం చేసుకోవటానికి వీలున్నది. కేంద్ర ప్రభుత్వం గ్రాంటును 50 శాతం నుండి 66 శాతానికి పెంచటం నిజంగా హర్షించదగిన విషయం. ఓల్డ్ ఏజ్ పెన్షన్స్ విషయం గురించి కూడా కొంత చెప్పాలి. 65, 70 సంవత్సరాల వయసు వచ్చిన తరువాత ఎక్కడో మూడని పరిస్థితుల్లో వుండుటకు 10, 15 కేజీల బియ్యం ఇచ్చేటువంటి అన్నపూర్ణ పథకం మంచి పథకం. ఈ రాష్ట్ర ప్రభుత్వం అటువంటి పథకాలను వుండుటకు అవకాశాలని కోరుతున్నాను. ఈరోజు రాష్ట్రంలో వైట్ కార్డ్స్ ఒక కోటి పన్నెండు లక్షలు ఉన్నాయి, పింక్ కార్డులు యాభై మూడు లక్షలు ఉన్నాయి మొత్తం కలిపి సుమారు ఒక కోటి అరవై అయిదు లక్షల కార్డ్స్ ఉన్నాయి. అయినప్పటికి ఇంకా లక్షలాదిమందికి కార్డ్స్ లేక ఇబ్బందులుపడుతూ కార్డ్స్ పంటనే ఇప్పించాలని కోరుతున్నారు. నిత్యావసర వస్తువులైన కిరోసిన్, పెక్కర, బియ్యం మొదలైనవి రేషన్ కార్డులు ఉంటేనే చౌక ధరలకు లభ్యమౌతాయి. ఇవి లేనందున విద్యార్థులకు అడ్మిషన్స్ విషయంలో, రోగులు హాస్పటల్‌కు పోయే విషయంలో ఇబ్బందులు ఎదురౌతున్నాయి. కార్డ్స్-లేనివారికి కార్డ్స్ ఇవ్వమని పదేపదే చెబుతున్నప్పటికిని ప్రభుత్వంలో చలనమే లేదు. అసెంబ్లీలో మేము ఎన్నిసార్లు చెప్పినప్పటికీ మా మొరను ఏ మాత్రం ఆలకించటంలేదు. కనీసం ఈ అప్లికేషన్ టైమ్ సందర్భంగానైనా కార్డ్స్ లేనివారికి రేషన్ కార్డ్స్ ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నక్సలైట్స్ మన రాష్ట్రంలో స్వైర విహారం చేస్తున్నారు. తెలంగాణా ప్రాంతంలో ప్రతి పార్టీ కార్యకర్తకు, రాజకీయ నాయకునికి రక్షణ లేకుండాపోయింది. ప్రతిరోజు ఏదో ఒక పార్టీ రాజకీయ నాయకులను హత్యచేయటం జరిగే ఈ మధ్యకాలంలో మనం చూస్తూనే ఉన్నాము. మొసయ్యగౌడ్ మా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, చిరుగువర్ధన్ నాయకుడు, గత 30 సంవత్సరాల నుండి మా పార్టీకి సేవ చేస్తున్న నీరుపేద వ్యక్తి అయన, పేద ప్రజలకొరకు రాత్రింబగళ్ళు కష్టపడిన వ్యక్తి అయన. అటువంటి వ్యక్తిని పీపుల్స్ వార్ వారు ఎందుకు పొట్టన పెట్టుకున్నారో అర్థంకావటంలేదు. మాకు గన్‌మేన్స్‌ను ఇస్తున్నారు. కాని మీకు గన్‌మేన్స్ అవసరం వచ్చినప్పుడు అతను నిర్లిప్తంగా ఉంటున్నాడు. గన్‌మేన్ అయి ఉన్నప్పటికీ ఎందుకు అతను కాల్చలేకపోయాడు? మొసయ్య చనిపోయిన విషయంలో హోంశాఖ మంత్రిగారికి ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమని కోరాము. వారు ఒక స్టేట్‌మెంట్ వెళ్లాలోగా ఇస్తారని ఆశిస్తున్నాను. అదేవిధంగా చనిపోయిన మొసయ్య కుటుంబానికి రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతున్నాను. అతని మనుగురు అబ్బాయిలలో కనీసం ఒకరికి అయినా ఉద్యోగం ఇవ్వాలని కూడా కోరుతున్నాను. మొన్న ఇంద్రకరణ్‌రెడ్డిని కరీంనగర్‌లో పొట్టన పెట్టుకున్నారు. వరంగల్‌లో కాంగ్రెస్ నాయకుడు దివాకర్‌రెడ్డిని కూడా పొట్టన పెట్టుకున్నారు. జడ్.పి.టి.సి.లను, మండలాధ్యక్షుణ్ణి మరియు రాష్ట్ర కార్యదర్శి అయిన మొసయ్య గౌడ్‌ను మొదలైనవారిని ఎంతోమందిని ప్రతిరోజు హత్య చేయటం జరుగుతోంది. దీనిని అరికట్టడంలో ప్రభుత్వం ఎందుకు విఫలమౌతుందో అర్థం కావటంలేదు, సెంట్రల్ గవర్నమెంట్ తరపున అద్వానీగారు నాలుగు రాష్ట్రాలను సమన్వయపరచి నక్సలైట్స్‌ను

అణచివేయటానికి చర్యలు తీసుకున్నారు. భారతీయ జనతాపార్టీకి తెలుగుదేశం పార్టీ మద్దతు ఇస్తోంది. అందుకని భారతీయ జనతాపార్టీకి చెందినవారిని చంపుతుంటే ఈనాడు మన ప్రభుత్వం ఏమి చేస్తోందని అడుగుతున్నాను. అటువంటి రాక్షస కృత్యాలను, అమానుష చర్యలను చూస్తూ కూడా ఈ ప్రభుత్వం ఏమీ చేయలేని నిర్లిప్త ధోరణిని ప్రదర్శించటంవలన మాకు ఈనాడు రక్షణ కరువైపోతోంది. ఈ నెల 26వ తేదీనాడు శ్రీరామనవమి నాడు లంగర్‌హౌస్‌లో జరిగిన ఒక ఇన్సిడెంట్ తమ దృష్టికి తీసుకురావంచాను. ఆనాడు రాత్రి 9.30 లేక 10.00 గంటల సమయాన ఊరేగింపు జరగుతున్నప్పుడు ఒక స్కూటరిస్ట్ రాష్ట్రగావచ్చి ఊరేగింపు నడుపుతున్నవారితో గొడవపడటం జరిగింది. అతడు వెళ్లిపోయి కొద్దిసేపటి తరువాత మరికొందరితో కలసి వచ్చి లాఠీలతో ఊరేగింపుపై పడి స్వైర విహారం చేశారు. కాని ఊరేగింపులో పాల్గొన్నవారిపై తప్పుడు కేసులుపెట్టి, నాన్‌బెయిలబుల్ సెక్షన్స్ పెట్టి సుమారు 15 మందిని జైలుకు పంపారు. కొంతమందిని కొట్టకుండా ఒక వర్గానికి కొమ్ముకాస్తున్నారు. హైదరాబాదు సిటీలో ఈరోజు ఏరకమైన ఉత్సవాలను జరుపుకున్నా అనేక వీధాలుగా ఇక్కడ ఉన్నటువంటి కొన్ని మతతత్వ శక్తులు, సంఘవిద్రోహక శక్తులు, దేశద్రోహులు అడ్డుపడుతున్నారు. ఇబ్రహీం అనే వ్యక్తి.... ఒకప్పుడు సర్దార్ అనే ఒక రౌడి ఒకతను ఉన్నాడు, అతనికి స్వాగతం కట్టించాడు. అటువంటి వారిపైన తీవ్ర చర్య తీసుకోకుండా అమాయకులైన భక్తులను జైలుకు పంపించారు. నాన్‌బెయిలబుల్ సెక్షన్లు పెట్టారు. నేనూ శాసనసభ్యుడనే. మతతత్వ శక్తులను.....

Mr. Speaker:- Do not refer to names. I am not permitting. Nothing will go on record. Do not refer to any individual's name or Party's name. Please confine to the subject.

2.50 | శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- సార్ వాళ్లుపోయి రెచ్చగొట్టిన విషయం చెబితే తప్పేముంది సార్?

Mr. Speaker:- Please do not provoke the House. Try to utilise the time given to you.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- సార్, మన రాష్ట్రంలో ప్రతిరోజూ మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయి. రోజుకు ముగ్గురిపైన మానభంగాలు జరుగుతూనేవున్నాయి. మహిళలను, సామాన్య ప్రజలను రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉందా లేదా అని మీ ద్వారా అడుగుతున్నాను. అధ్యక్షా, ఈరోజు పోలీసు డిపార్ట్‌మెంట్ యొక్క స్ట్రెంగ్త్ చాల తక్కువగా ఉంది. వారి సంఖ్య పెంచవలసిన అవసరముంది. హోంగార్డ్స్‌కు రోజుకు కేవలం 40 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు. అలా పనిచేస్తున్న వారిలో 5 సంవత్సరాల సర్వీస్‌ను పూర్తి చేసుకున్న వారిని వారి విద్యార్హతలను బట్టి కానిస్టేబుల్స్‌గానో, అటెండర్స్‌గానో పోలీసు డిపార్ట్‌మెంటులో ఏదో ఒక పోస్టులో నియమించాలి. వారికి

సభాపతి రూలింగ్స్ : (1) 16-3-1999వ తేదీన శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి మరియు శ్రీ ఎ. మాధవరెడ్డి ఒకరిపై ఒకరు చేసుకొన్న వ్యక్తిగత ఆరోపణలను రికార్డులనుండి తొలగించుట మరియు తదితర విషయముల గురించి.

రోజుకు కనీసం రూ 100/-లు చెల్లించాలని వాళ్లు అడుగుతున్నారు. సార్, ఈరోజు ముఖ్యమంత్రిగారు చెబితేనే ఏ డిపార్ట్‌మెంటులోన్నైనా పనులు జరుగుతున్నాయి. ఏ మంత్రి చెప్పినా, ఎం.ఎల్.ఎ. చెప్పినా, ఎం.పి. చెప్పినా ఒక్క పని కూడా జరగడంలేదు. కాబట్టి అన్ని డిపార్ట్‌మెంట్లలో ఏరకంగా నియంతలుగా ప్రవర్తిస్తున్నారో మీ దృష్టికి తేసుకొస్తున్నాను. అధ్యక్షా, మన అసెంబ్లీ సమావేశాలు దాదాపు 45 రోజుల నుండి జరుగుతున్నాయి. ఉదయం ఏడు గంటల నుండి డ్యూటీలకు హాజరవుతున్న పోలీస్ కానిస్టేబుల్స్‌కు గతంలో వారికివ్వే భత్యం ఇప్పుడు ఇవ్వడం లేదు. రెండు సంవత్సరాల నుండి మేము వారికి భత్యం ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వానికి అడిగినప్పటికీ ఆర్థిక శాఖ మాత్రులకు ఎందుకు దయ కలగడంలేదని మీ ద్వారా వారిని అడుగుతున్నాను.

Mr. Speaker:- Please leave the mike to Mr. Amanullah Khan.

శ్రీ బద్వం బాల్‌రెడ్డి:- సార్, మన అసెంబ్లీ జరిగేటప్పుడు ఎవర్నైతే పోలీసులకు డ్యూటీలు వేస్తారో వారికి భత్యం చెల్లించాలని మీ ద్వారా కోరుతున్నాను. ఇకపోతే నిరుద్యోగులకు నిరుద్యోగభృతి ఇవ్వాలని కోరుతున్నాను. నిరుద్యోగ సమస్యను ఎలాగూ తీర్చడం లేదు కాబట్టి వారికి కనీసం నిరుద్యోగ భృతిన్నైనా ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(అంతరాయం)

రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడడానికి కేంద్రం ఇచ్చే సహాయాన్ని పూర్తిగా వినియోగించుకొని రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాలని కోరుతున్నాను. ఐ.ఎస్.ఐ., నక్సల్స్‌ట్లు తదితర సంఘ వ్యతిరేక కార్యకలాపాలను అణచివేయడానికి కేంద్రం ఇచ్చే సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ, నాకు ఈ అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

సభాపతి రూలింగ్స్:

1. 16-3-1999వ తేదీన శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి మరియు శ్రీ ఎ. మాధవరెడ్డి ఒకరిపై ఒకరు చేసుకొన్న వ్యక్తిగత ఆరోపణలను రికార్డుల నుండి తొలగించుట మరియు తదితర విషయముల గురించి.

Mr. Speaker:- Before the commencement of Zero Hour on 17th March, 1999 Sri M. Kodanda Reddy raising on a point of submission brought to the notice of the Chair that Sri A. Madhava Reddy, Minister for Home while replying to the debate on Home Demands in the evening session on 16th March, 1999

తేదీన శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి మరియు
శ్రీ ఎ. మాధవరెడ్డి ఒకరిపై ఒకరు
చేసుకొన్న వ్యక్తిగత ఆరోపణలను
రికార్డులనుండి తొలగించుట మరియు
తదితర విషయముల గురించి.

made certain derogatory comments against Sri P. Janardhan Reddy, Leader Congress Legislature Party and requested to direct the former to tender an apology for making such comments. He further sought a ruling restraining. Members from making adverse comments against those who have staged walkout or suspended from the service of the House.

Sri N. Raghava Reddy and Smt. Lakshmi Parvathi explained how their efforts to get the reply of Home Minister postponed did not materealise. Sri P. Ashok Gajapathi Raju, Minister for Finance and Legislative Affairs has stated because of the failure of the opposition to suggest an alternate modus to finish the backlog demands as well as the new ones within the remaining time frame available for disposal of demands, he could not accede to their request for postponing the reply of Home Minister to the next day. As seen from the records pandemonium prevailed in the House for more than two hours for not conceding to the demand for postponing the reply for 17th.

We all know it is the Constitutional responsibility of every Member to help the House in Voting the demands for the eventual enactment of Approproation Act in the manner envisaged under our Rules of procedure. Guillitoning the demands without subjecting them to the scrutiny of the House is not be a substitute for discharging the Constitutional obligation. There has been a perennial complaint against us that monies have been made available to the executive without proper scrunity of the demands. This aspect has been highlighted prominently by eminent personalities before the Ethics Committee and sought suitable corrective therefor. Instead of toningup our performance we have been lagging behind the schedule in disposing the demands.

సభాపతి రూలింగ్స్ : (1) 16-3-1999వ తేదీన శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి మరియు శ్రీ ఎ. మాధవరెడ్డి ఒకరిపై ఒకరు చేసుకొన్న వ్యక్తిగత ఆరోపణలను రికార్డులనుండి తొలగించుట మరియు తదితర విషయముల గురించి.

When opportunity was afforded to Sri P. Janardhan Reddy to rfegister his protest, he instead of explaining the stand of his party uttered objectionable expressions.

As the Congress Members continued to obstruct the proceedings evenafter registering their protest Sri P. Ashok Gajapathi Raju, Minister for Finance moved for the suspension of the Congress Members. At the end of his reply Minister for Home in rebutted the charges made by Sri P. Janardhan Reddy.

As debate, discussion, persuation are the chief means of democratic process, I think there would be no occassion for anybody to obstruct the course of debate to have his own sway nor for hurling mutual accusations tending to undermine the dignity, honour and authority of the House in the estimation of the public. A Member while speaking in the hosue shall not make personal charges against another Member unless the latter's conduct is in issue. With the dissemination of floor activity to the drawing rooms of the constituents through telecasting our responsibility to maintain decency and decorum in our Parliamentary conduct has increased several fold.

After perusing the records I came to the conclusion there is every need to expunge the personal charges made by both Sri P. Janardhan Reddy and Sri A. Madhava Reddy from the records. Accordingly I hereby order for the expunction of the said expressions.

Regardign the other point raised by Sri M. Kodanda Reddy to restrain Members from making comments on the walkouts and suspensions. I would like to draw the attention of the house to my earlier ruling given on 29th April, 1998 wherein I ruled that if any allegation of defomatory or incriminatory nature is made while registering the protest before walkout

the Chief Minister or Minister or any other Member affected by such remarks has a right to rebut comment, elucidate or explain to make the recorfd straight eventhough the Member who made such comment did not present in the House. To preserve the reputation and to prevent the floor being used for levelling unsubstantiated charges it is not possible to impose total embargo to comment on protest and suspensions as suggestyed by Sri Kodanda Reddy unless the protest is free from personal charges and accusations. I therefore reiterate by earlier ruling that Minister and Members are free to comment on the charges made while protesting or getting suspended from the house eventhough such Members did not present in the House.

Sri P. Ashok Gajapathi Raju, Minister for Finance repeatedly requested me to keep in mind while giving my ruling whether expressions like "దమ్ముంటే" can be used in the debate. Good temper and moderation are the characteristics of Parliamentary language. Parliamentary language is never more desirable than when a Member is canvassing for the opinions of his opponents in the debate. As such there is no occasion and need for the Members to use expressions in challenging tone while participating in debates. I therefore advice Members to desist from using such expressions like "దమ్ముంటే" to maintain best Parliamentary traditions.

(2) జీరో అవర్‌లో సభ్యులు వ్యక్తిగత ఆరోపణలను చేసుకొనుటను నిషేధించుట గురించి.

Mr. Speaker:- During Zero Hour on 25th March, 1999 Sri M. Kodanda Reddy alleged that Ministers and Officers shared 30 Crores of Rupees illegally among themselves centralising the purchase of equipment like P.V.C. Pipes, Pumpsets etc., required in the execution of centrally funded water works schemes meant for flouride affected areas in the State dispensing the District level purchase in vogue earlier.

dispensing the District level purchase in vogue earlier.

Refuting the charge as baseless Sri K. Siva Prasada Rao, Minister for Panchayat Raj expressed his readiness to subject himself for anysort of enquiry.

Thereupon I called the Member to substantiate his charge producing documentary or other evidence in his possession so as to enable me to arrive at an appropriate decision including a reference to the Ethics Committee for investigation if necessary. Sri Gade Venkat Reddy instead of acceding to my appeal while exhorting the Minister to accept for a probe whether the charge made against him was true or not pointed out that allegations between Members in the House cannot be the subject of reference to the Committee.

We all know every Member has the privilege of freedom of speech in the House subject to restrictions imposed by or under the Constitutioon. Sub-rule (ii) of Rule 280 of our Rules of Procedure prohibit a Member while speaking in the House to make personal charge against another Member. This does not preclude to make personal charges altogether. When the conduct of a Member or Minister is in issue before the House then charges are permitted to be made.

According to the Parliamentary traditions unless some Member takes the responsibility to lead evidence to establish prima facie case it is not possible to order for enquiry on vague and unsubstantiated allegations. When an allegation of incriminatory nature is made by a Member against another Member or Minister in the House and the latter denies the allegation, the denial is accepted in the normal course. If both the parties stick to their respective stands and prepared for an enquiry being made by the Speaker, the Member who made the allegation must lead credible evidence in support of his charge. After going through the evidence and other attendant facts connected thereto the Speaker informs the House the result of his finding.

As there is no right of reply in Zero Hour, I forbid Members making allegations in the said occasion either with or without notice. Inspite of this directive charges were being hurled freely against one another during Zero Hour causing serious disorder. As per Parliamentary Practice if any Member wants to make allegations against another Member, the Member wishing to make allegations is required to give advance notice to the Speaker setting therein a gist of the allegations proposed to be made together with the documentary evidnce, if any, on which the allegation is based. If the proof is in the personal knowledge of the Member he must brief the Speaker before raising the issue in the House. Basing allegations on hearsay or on mere newspaper version is not sufficient compliance of this requirement.

In this context I would like to remind the House that to prevent the possible exposure of Members to false and frivolous complaints, we have changed the procedure to be adopted by the Ethics Committee in regard to examination of complaints from 'public enquiry' to 'incamera'. In the same spirit Members should not resort to baseless allegations against Ministers and Members.

Regarding the point made out by Sri Gade Venkat Reddy whether allegation between Members in the House can be entrusted to the Committee, I would like to inform the House that there are occasions in our Parliament where Adhoc Committees have been constituted namely Mudgal Committee and Committee to investigate conduct of certain members during President's address. There were also occasions where Commission of Enquiries have been constituted to investigate into the conduct of members in pursuance of discussion in the House. We have recently constituted an Ethics Committee to enquiry into unethical conduct of Members both within and outside the House. The new rule 258 (2) inserted in our rules provides for the reference of a complaint of un-ethical conduct of a Member to the Committee on a motion made by the House for enquiry and

report. The expression "any person" occuring in Rule 258(1) includes a Member as well and as such a Member is also entitled to make a compliant against another Member or Minister about his un-ethical behaviour.

To maintain decency, decorum and order in the House and also to prevent the possible misuse of Floor for raising unsubstantiated allegation, I Rule that no Member should make allegation of incriminatory nature against a Member or Minister without giving advance notice to the Speaker setting therein the gist of allegations propsed to be made accompanied by documentary or other evidence in support thereof.

3·00 మ· | శ్రీ సివాన్· రాజేశ్వరరావు:- నేను మీ రూలింగ్ మీద మాట్లాడడం లేదు, వినువ్వెన రూలింగ్స్‌కు సంబంధించి, తమరి కాలంలో ఇచ్చినవి, యింతకుముందు ఇచ్చిన రూలింగ్స్ అన్నీ ఒక డైజెస్ట్‌గా సిద్ధం చేస్తారా?

Mr. Speaker:- He will get them printed and circulate the same to the Members. Now, Amanullah Khan garu your time is half-an-hour.

Sri P. Ashok Gajapathi Raju:- Through you, one submission. I have been hearing the debate quiet attentatively. It is not going according to rule 137(4) and the Hon'ble Members are not adhering to the Parliamentary practices. I had pointed it out earlier to the House. This makes my job infinite as I have to confine to the rules not only in letter but in spirit also. Through you, I request all the Members to confine to the Parliamentary Practices.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- నిన్న కూడా మంత్రులుగాని బుచ్చయ్య చౌదరి కాని రౌడీల్లాగా హోడియం వద్దకు వెళ్లారని మమ్ములను అనడం జరిగింది· వాళ్లే అన్‌పార్లమెంటరీ లాంగ్వేజ్ మాట్లాడుతున్నారు· మేము ఆ విధంగా మాట్లాడడం లేదు, వాళ్లే ఆ విధంగా అన్‌పార్లమెంటరీ లాంగ్వేజ్ యూజ్ చేస్తున్నారు, వాళ్లకు కూడా చెప్పండి సార్·

Mr. Speaker:- It is there in my ruling. Your words are also there in my ruling. I have expunged them.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- అది పాత సంఘటనకు సంబంధించినది, నిన్న జరిగిన విషయంపై రూలింగ్ ఇవ్వండి, అశోక్ గజపతిరాజుగారు బ్లేం నేమ్ చేయడం లేదు, ఆయన ప్రొవోక్ చేస్తున్నారు, వారికి కూడా చెప్పండి·

Mr. Speaker:- Again, I will look into the records. Wherever such words are there, I will expunge them from the records. Kindly, save the time.

శ్రీ పి· అశోక గజపతిరాజు:- అధ్యక్షా, నామీద నింద వేస్తున్నారు, నేను ఎవ్వరినీ ప్రభావితం చేయడం లేదు, వాళ్లను తమరి పోడియం వద్దకు వెళ్లనద్దని చెప్పలేదు, నా ముఖంలో ఆ విధంగా ప్రభావితం చేస్తున్నట్లు వాళ్లకు కనబడుతున్నట్లున్నది·

మిస్టర్ స్పీకర్:- మీరు కామ్‌గా కూర్చునప్పుడు వాళ్లకు ఆ విధంగా అనిపిస్తోంది·

(సభలో నవ్వులు)

ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లులపై చర్చ (కొనసాగింపు)

శ్రీ ఎం· ఎ· ఖాన్:- ఈ బిల్ ఖజానా కాబిల్ ఉంది· ఈ బిల్ ఎగ్రో ఇండస్ట్రియల్ కాబిల్ కాదు, పూర్ కాబిల్ ఉంది· ఈ బిల్‌ను ఆలోచించి చూస్తే, చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం ఏమీ చేయలేకపోతోందని అర్థమవుతుంది· ఆయన కేవలం వరల్డ్ బ్యాంక్ మీదనే ఆధారపడి ఉన్నారు· ఆయన ఆలోచనలన్నీ వరల్డ్ బ్యాంక్ చుట్టూనే తిరుగుతున్నాయి· ఆయన ఆలోచనలు ఎక్కడా ఇండస్ట్రీస్ మీదకు, ఎగ్రికల్చర్ మీదకు, ఇరిగేషన్ మీదకు పోవడం లేదు· ఆయన ఆలోచనలన్నీ వరల్డ్ బ్యాంక్ మీదనే ఉన

షరాబ్ పర్ పాబందీ కీ వజహ్ సే గవర్నమెంట్ కో బహుత్ నుకసాన్ హో రహా థా. ఇస్కీ పాబ్జాయీ కేలియే నయే నయే టేక్స్ మేం ఇజాఫా కియా థా లేకిన్ జబ్ షరాబ్ పర్ సే పాబందీ ఉఠాలీ గయీ టేక్స్ మేం జో ఇజాఫా కియా గయా థా ఉస్కో వాపస్ నహీం లియా గయా. యే చంద్రబాబు నాయుడూ సాహబ్ కీ గలత్ పాలిసీ హై. షరాబ్ పర్ సే పాబందీ నహీం ఉఠానా చాహియే థా. షరాబ్ పర్ సే పాబందీ ఉఠానే కేలియే ఏక్ లాబీ కే తౌర్ పర్ ఇస్తేమాల్ హుయే

3·10 (Mr. Deputy Speaker in the Chair)
మ.

ఆప్ నే షరాబ్ హాసిల్ కర్నేవాలోం కేలియే పహలే పర్సంట్ జారీ కియే. ఉన్ కే బాద్ కుఛ్ కోటా జారీ కియా. ఉస్కే బాద్ పాబందీ కో ఉఠాలియా గయా. ఎన్ టీ రామారావ్ సాహబ్ కే దో రూపయే చావల్ కీ స్కీమ్ కో రద్దోబదల్ నహీం లాయా గయా బల్కే ఆప్ నే నయే నయే ప్రోగ్రామ్ షురూ కర్నే లగే. జైసే టీ.వీ. పర్ ప్రోగ్రామ్ పర్ జో కర్ లగానా వగైరా ఇస్కో ఇత్నీ బడీ పబ్లిసిటీ కీ జిస్ పర్ కరోడోం రూపయోం కో ఖర్చ్ కియా లేకిన్ ఉస్ సే అవామ్ కో జ్యాదా ఫాయిదా నహీం హువా. కయీ టేక్స్ మేం ఇజాఫా కియా గయా. పర్ జో కర్ లగానా ఔర్ పీ డీ పీ పర్ కరోడోం రూపయోం కా ఖర్చ్ హువా లేకిన్ ఆప్ కే ఆఫీసర్స్ బ్యూరోక్రసీ అవామ్ కా సాథ్ నహీం దియే జిస్కీ వజహ్ సే యే స్కీమ్ ఫేల్ హో చుకీ. ఇస్కే బాద్ ఆప్ నే అవామ్ కేలియే ఏక్ నయా ప్రోగ్రామ్ షురూ కియా జిస్ కా నామ్ జన్మ భూమీ రఖా. ఇస్కీ పబ్లిసిటీ కేలియే కరోడోం రూపయోం కా ఖర్చ్ హువా. ఇస్ సే అవామ్ కో కుఛ్ ఫాయిదా హువా లేకిన్ జిత్నీ పబ్లిసిటీ హోనీ ఉత్నా ఫాయిదా అవామ్ కో నహీం హువా క్యోంకి యహాఁ పర్ మిస్ మేనేజ్‌మెంట్ హోనే కీ వజహ్ సే ఔర్ కరప్షన్ కీ వజహ్ సే. షహర్ హైదరాబాద్ మేం సెంట్ ఆర్డర్ ఆఫ్ ఆనర్ రోడ్ ఔర్ ఫ్లైఓవర్ రోడ్ కే కామ్ షురూ కియే గయే. యే జిత్నే భీ కంట్రాక్టర్స్ హైం వో సబ్ తెలుగూ దేశం పార్టీ సే తాల్లుఖ్ రఖ్నే వాలే థే. ఉన్ లోగోం కో కోయీ ఫాయిదా నహీం హో రహా థా. ఇస్లియే యే లోగ్ ఖాతిర్ ఖ్వాహ్ తౌర్ పర్ అచ్ఛే నహీం కియే. ఖుద్ మేరే హల్ఖే చంద్రాయణ్ గుడా మేం జన్మ భూమీ కే 9 వీం రాయ్ ఆయీ హై తఖ్రీబన్ 2 కరోడ్ రూపయే కా కామ్ హువా. మైం హమేషా హీ సే బోల్తే హుయే ఆ రహా హూం కి మేరే హల్ఖే మేం కామ్ హువా. లేకిన్ ఎస్టాండర్డ్ తరీఖే సే నహీం హువా. ఉన్ కామోం మేం బహుత్ జ్యాదా కరప్షన్ హువా. కరప్షన్ కే తాల్లుఖ్ సే ఆజ్ ఇస్ ఐవాన్ మేం యే బాత్ కహీ గయీ కి వైట్ గోదావరీ మేం కరప్షన్ హువా. ఉత్తరాంధ్రా మేం ఏక్ స్కాండల్ హువా. ఐసా మాలూమ్ హోతా హై కి జన్మ భూమీ ప్రోగ్రామ్ తో అచ్ఛే కామ్ కేలియే షురూ కియా గయా థా లేకిన్ ఉస్కో ఆప్ కే ఆఫీసర్స్ కే బ్యూరోక్రసీ ఔర్ కేబినెట్ కే మినిస్టర్స్ అచ్ఛీ తరీఖ్ సే చలానా నహీం చాహ్తే థే. జన్మ భూమీ సే జ్యాదా ఫాయిదా అవామ్ కో నహీం హువా. పబ్లిసిటీ పర్ కరోడోం రూపయే కా ఇస్తేమాల్ హువా. ముస్లిమానోం నే అప్నా ఓట్ దేకర్ ఎన్ టీ రామారావ్ కో తఖ్త్ పర్ బిఠాయా థా. ఉన్కీ పార్టీ కో బనాయా థా. బీ జే పీ నే మర్కజ్ మేం ఇక్తిదార్ సంభాలనే కేలియే చంద్రబాబు నాయుడూ సాహబ్ కే బీ జే పీ కా సాథ్ దియా థా. ఇస్లియే ఉన్హోం నే మర్కజ్ మేం ఇక్తిదార్ హాసిల్ కర్నే మేం సాథ్ దియా. యే పార్టీ ముస్లిమానోం కీ దుష్మన్ పార్టీ హై. ఆప్ నే మహ్ఫ్ యహ్ కహ్కర్ బీ జే పీ కా సాథ్ దియా కి కాంగ్రెస్ పార్టీ సే దుష్మనీ హై. మైం యే కహ్నా చాహ్తా హూం కి బీ జే పీ ఏక్ ఫిర్కా పరస్త్ జమాఅత్ హై జో హిందూస్తాన్ కో టుక్డే టుక్డే కర్నేవాలీ పార్టీ హై. ఐసీ పార్టీ కా సాథ్ దియా. ఆప్ నే ముస్లిమానోం కే దిల్ మేం ఖంజర్ భోంక్ దియా. సారే ముస్లిమాన్ ఆప్ సే నారాజ్ హైం. ఆప్ కో ఇస్పర్ దోబారా గౌర్ కర్నే కీ జరూరత్ హై. ఆప్ నే జబ్ సే బీ జే పీ కా సాథ్ దియా ఉస్ వఖ్త్ సే ఆప్ కే దోస్త్ సయ్యద్ షహాబుద్దీన్ సాహబ్ ఔర్ సీ ఆర్ ఐ ఎం ఆప్ కా సాథ్ ఛోడ్ దియే. వో ఆప్ సే దూర్ హో గయే. ఇసీ బునియాద్ పర్ ముస్లిమానోం నే భీ ఆప్ సే దూరీ ఇఖ్తియార్ కీ. సిర్ఫ్ ముస్లిమానోం సే ఆప్ దూర్ హో గయే బల్కే సెక్యులర్ సోచ్ రఖ్నే వాలే హిందూ భీ ఆప్ సే దూర్ హో గయే. ఆప్ నే బీ జే పీ కా సాథ్ దేకర్ బహుత్ బడీ గల్తీ కీ.

శ్రీ పి జనార్ధన్ రెడ్డి :— యే బాత్ సహీ హై కి ముస్లిం నారాజ్ హైం.

Under the charmanship of Dr.Abdul Rehman S., the Minorities Welfare Comittee has given recommendations for the improvement of A.P. Minority Finance Corporation i.e., to give direct loaning. But that is still not followed. The committee had given thirty four recommendations. If the Government had adopted those recommendations, it would have really helped the minorities.

On 29th of this month we were celebrating the Bakri-Id. On that day,s the Chief Minister was participating in a dial your C.M., i.e., Adaab Andhra Pradesh programme. I would like to remind the Hon'ble Chief Minister that on 29-03-98 your Minister for Industries resigned. He resigned because you

were supporting B.J.P., and the Chief Minister is telling people to support him on the issues, on the points on which Mr. Babu Khan resigned. Is this the way to tell? It is not Adaab, it is Bekhaida. There is no Khaida, there is no rule. Announcements were being made that Rs.30.00 crores were given to minority development. But not more than Rs. 16.00 crores were given to the minority development. There is an urgent need to adopt the recommendations of the minority welfare committee's report. This Government has lost the support of minorities. If you want to solvage any thing, give us reservation, let a socio-economic survey be done for muslims. What is the pass percentage of muslims? The Governments of Kerala and Karnataka have given 6% reservation to muslims. We do not want your Minority Finance Corporation, we do not want the Urdu Academy. You give us reservation, automatically there will be social upliftment, there will be social justice for every body here. This is what we demand.

Since this Government extended support to a communal and fascist party, it has lost the base of muslim community. It has no right to continue. The minorities are facing problems day in and day out. We have realised as to who are the true people. Now, we have realised that under the yellow shirts there is also a khaki shirt of R.S.S. That is how this Government is behaving. I hope that the questions which were raised by me will be answered by the Hon'ble Finance Minister. Finally, I will conclude my speech by saying a few couplets:

ہم اسی مٹی اسی دیش کے باشندے ہیں
آپ ہم کو نظر انداز نہیں کر سکتے
دانہ پانی کی بہت جس کو فراوانی ہے
وہ پرندے کبھی پرواز نہیں کر سکتے

4.30 సా. | డాక్టర్ అబ్దుల్ రహమాన్, ఎస్. (విశాఖపట్నం):- అధ్యక్షా, ఈ రోజు ద్రవ్య వినియోగ బిల్లుపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు అర్పించుకుంటూ, ఆర్థిక శాఖామాత్యులు శ్రీ అశోక్‌గజపతిరాజుగారు ప్రవేశ పెట్టిన ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నాను.

ఈరోజు నేను ఒక విషయం చెప్పదలచుకున్నాను – "సర్వేంద్రియానాం నయనం ప్రధానం" · దేనిలో నయనం అంటే కన్ను, విజన్ · చూపు · కళ్ళు ఉండి కూడా చూడలేని వారిని ఏమనాలో నాకు తెలియదు · విజన్ అనేది ప్రతి వారికి కావాలని, దార్శనికంగా ఈ యుగంలో విజన్ అవసరమని పట్టుదలతో విజన్-2020 పేరుతో మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు ఆంధ్రరాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధిగా ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో, అన్ని ప్రాంతాల అసమానతలను తొలగించడంలో ఎంతో కష్టపడుతున్న విషయం మనకు తెలుసు · ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు తమ పదవి స్వీకరించడానికి ముందు రాష్ట్ర ఖజానాలో జీతాలు కూడా ఇవ్వుకోలేని పరిస్థితి ఉండేదని అందరికీ తెలుసు · ఆ దుస్థితినుంచి ఒక స్థిరమైన పటిష్టమైన సంతృప్తికరమైన ఆర్థిక పరిస్థితి ఈ రాష్ట్రంలో తీసుకొని వచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారికే దక్కుతుందనడంలో సందేహం లేదు ·

(అంతరాయం)

అధ్యక్షా, నేను విజన్ గురించి ఇప్పుడే చెప్పాను · "సర్వేంద్రియానాం·····" అని · అంతకన్నా చెప్పేది లేదు · అధ్యక్షా, ఈ శాసనసభలో కొందరుముంది మాట్లాడుతున్నప్పుడు డిస్టర్బ్ చేస్తే కాదు · వాళ్ళు చాలా కన్‌స్ట్రక్టివ్‌గా, నిర్మాణాత్మకంగా విమర్శ చేసినపుడు కూడా సద్విమర్శగా, వ్యక్తిగత ద్వేషాలు లేకుండా రాష్ట్ర పురోభివృద్ధికి పాటుపడేలా ఇంకా మంచి సూచనలు చేసే వాళ్ళు ఉన్నారు ఈ సభలో · కాంగ్రెస్‌లోకూడా అటువంటి వాళ్ళు ఉన్నారు · నేను వాళ్ళను అభినందిస్తున్నాను · సరేషారెడ్డిగారు మాట్లాడుతుంటే చూడ ముచ్చటగా ఉంటుంది; వినసొంపుగా ఉంటుంది; మనం మాట్లాడే ప్రతి విషయం, ప్రతి నిమిషం ప్రజల సొమ్ముతో మాట్లాడుతున్నాం · ఈ ప్రజల సొమ్ము దుర్వినియోగం చేయకుండా, సద్వినియోగం చేసి ఈ రాష్ట్ర పురోభివృద్ధికి పాటుపడటానికి సూచనలు ఇవ్వడానికి అసెంబ్లీలో కూర్చొన్నాం అని నేను వ్యక్తిగతంగా భావిస్తున్నాను ·

మొన్న కూడా చెప్పాను · ఈ శాసనసభకు వచ్చే ముందు చాలా మంది సెక్రటరీలను ఆదర్శంగా తీసుకుని వచ్చానని · ఈ రోజు చూస్తున్నాం · మనం అగ్రికల్చర్, హార్టీకల్చర్, పోర్ట్‌కల్చర్, మెడికల్ టెర్మినాలజీకి సంబంధించి బ్లైండ్ కల్చర్, యూరినేస్ కల్చర్ మొదలైనవి చూస్తున్నాం · మహానుభావుడు చంద్రబాబునాయుడుగారు కొత్తగా "వర్క్ కల్చర్" తీసుకొని వచ్చి, దానిని కనిపెట్టి, ఆయన కష్టపడుతూ, మంత్రులను, శాసనసభ్యులను, అధికారులను కష్టపడి పనిచేయమని చెపుతున్నారు · దేనికి? దేనికోసం? మేడ మీద కోసమే! ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది ·

4·40 సా. | అధ్యక్షా, స్వతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాల తరువాత కూడా గత ప్రభుత్వాలకు ఒక నిర్దుష్టమయిన గమ్యం లేదు · రేపు ఏమి చేయాలని వాళ్ళు ఎప్పుడూ ఆలోచించలేదు · ఇటువంటి పరిస్థితిలో చంద్రబాబు నాయుడుగారు ప్రభుత్వ అధినేతగా వచ్చిన తరువాత రేపు గురించి, ఎల్లుండి గురించి వచ్చే సంవత్సరం 10 సంవత్సరాల తరువాత ఏమి చేయాలనే దానిపై నిర్దిష్టమయిన అవగాహన ఉన్న ఆ మహానుభావుడిని

అభినందిస్తున్నాను. గతంలో కొన్ని పార్టీలు, ప్రభుత్వాలు శుష్క వాగ్దానాలు చేసి ఎన్నికలలో గెలిచి, ఆ తరువాత వాటిని పెరఫెక్ట్‌గని రోజులలో మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు – కొందరు అడ్వర్టైజ్‌మెంట్ కోసం ఎందుకు ఖర్చు పెడుతున్నారని అడిగారు. పేద ప్రజలకోసం, అట్టడుగున వున్న ప్రజల సౌకర్యార్థం తొలగించడం కోసం ఈ ప్రభుత్వం ఏమి చేస్తుందో తెలియచేయాలనే దానికోసం ఇది చేస్తున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఏమి చేసిందో చెప్పండి.

డా॥ కే అబ్దుల్ రెహమాన్ ఎస్:– ఇంటిరప్షన్ ఇవ్వకుండా ఎట్లా? ఈ 5 సంవత్సరాలలో అప్రాప్రియేషన్ బిల్లు మీద మొట్టమొదటిసారిగా మాట్లాడుతున్నాను. పెద్దలు అంతా ఆశీర్వదిస్తున్నారు. మీరు కూడా సమర్థించాలి. నేను ఎవరినీ క్రిటిసైజ్ చేయను. అమ్మమ్మవాడు వెధ్యుడు, ఎప్పుడు ఎడతెగక పారు ఏరున్, ద్విజుడున్, చొప్పడకున్నట్టి ఊరు చొరుకుము సుమతీ అప్పు విషయంలో క్రెడిబిలిటీ ఉన్న మనిషికే అప్పు దొరుకుతుంది. ఏ రాష్ట్రానికి రీపేమెంట్ కెపాసిటీ వుంటుందో ఆ రాష్ట్రానికి అప్పు దొరుకుతుంది. అలాగే వరల్డ్ బ్యాంకు నుండి తెచ్చిన ఫండ్స్ ధనికుల కోసం కాదు. రోడ్ల కోసం, మ్యాట్రిషన్ కోసం, పేద ప్రజల వసతుకోసం, వైద్యం కోసం ఖర్చు చేస్తుంటే, కొంత మంది వ్యారివ్ గవర్నమెంట్ అని చెప్పడం వ్యాఖ్యాస్పదం. ముఖ్యమంత్రిగారు కొన్ని విప్లవాత్మకమయిన మార్పులు తీసుకొని వచ్చి వినూత్నమయిన పరిపాలనా విధానాలను ప్రారంభించారు. ఈ రోజు ట్రాన్స్‌పరెన్సీతో ప్రజలముందుకు వెళ్ళి పూరి భాగస్వామ్యంతో పని చేయడం మనం నేర్చుకొంటున్నాము. పూర్వం గత 50 సంవత్సరాలనుండి ఢిల్లీ వ్యాదరాబాదులలో కూర్చొని నిర్ణయాలు తీసుకొని, ఆ విధానాలు పేద ప్రజల మీద రుద్దేవాళ్ళం తప్పించి కామన్‌మ్యాన్‌కు గ్రాస్‌రూట్ లెవెల్ నుండి ప్రజల భావాలను అర్థం చేసుకొని గ్రామసభలను ఏర్పాటుచేసి ప్రజలవద్దకు పాలన, శ్రమదానం, జన్మభూమి పెట్టి ప్రజలను ఇన్‌వాల్వ్ చేసి ప్రజల చేత, ప్రజల వలన, ప్రజలకొరకు ఉన్న ప్రభుత్వంగా ఆ ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది. మైక్రో ప్లానింగ్ అంటే ఒక గ్రామానికి బావి కావాలన్నా, ట్యాప్ కావాలన్నా అడగవలసిన బాధ్యత లోకల్‌గా వున్న గ్రామ ప్రజలకు వుంటుంది. వీటన్నింటినీ క్రోడీకరించి రాష్ట్ర ప్రణాళికను, దేశ ప్రణాళికను తయారుచేసుకోవలసిన అవసరం ఎంతయినా ఉందని భావిస్తున్నాను. ఈ రోజు క్లీన్‌గ్రీన్ కార్యక్రమం, నీటి సంఘాలు, అరణ్య, సి-ఎం-ఇ-వై పథకం, సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులు, డ్వాక్రా సంఘాలు, వన సంరక్షణ సమితులు పేద ప్రజలకు, అట్టడుగున వున్న, దారిద్ర్యరేఖకు క్రింద వున్న ప్రజలకు షెల్టర్ కల్పించడం కోసం ఈ ప్రభుత్వం ఇన్ని కార్యక్రమాలు చేస్తున్నందుకు నేను ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. డయల్ ద పోగ్రాం క్రింద సోదరులు చెప్పారు. సామాన్య ప్రజల, పేద ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని వీటిని క్రోడీకరించి ప్రజల సంక్షేమంకోసం కొత్త చట్టాలు చేయడంకోసం డయల్ ద పోగ్రాం పెట్టుకొంటే, మన ముఖ్యమంత్రిగారు ఆ కార్యక్రమం పెట్టిన తరువాత పాకిస్తాన్ ప్రధానమంత్రి నవాజ్ షరీఫ్‌గారు డయల్ ద పి-ఎం- పెట్టారని వా మీత్రులు కొందరు చెప్పారు. వరల్డ్ బ్యాంకునుండి ఎ-పి-ఇ-ఆర్-పి- క్రింద రూ- 33.201 కోట్లు వస్తున్నప్పుడు అందులో వరల్డ్‌బ్యాంక్

షేరు రూ. 2172 కోట్ల 50 లక్షలు, స్టేట్ గవర్నమెంట్ షేరు 1 రూ. 1142 కోట్ల 20 లక్షలు అంటే 35 శాతం లోను రూ. 927 కోట్లు మిగతాది గ్రాంటు రూ. 132. ఇది 15.8 శాతం గ్రాంటుగా వచ్చిన విషయం పెద్దలు గమనించాలని కోరుతున్నాను. 4 రోజుల క్రితం బ్రిటీష్ మహిళా మంత్రిగారు హైదరాబాద్ వచ్చినప్పుడు ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చూచి రూ. 9 కోట్ల 70 లక్షలు గ్రాంటుగా ఇచ్చారు. ఇవే నగ్న సత్యాలు. అంతేగానీ రాష్ట్రంలో అభివృద్ధి జరగడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం వేరలకు వ్యతిరేకంగా పనిచేస్తుందని చెప్పడం చాలా విచారకరం. ఎడ్యుకేషన్ చాలా ముఖ్యమయినది. ఈ రోజు ఎడ్యుకేషన్‌లో ఎన్నడులేని విధంగా 1 లక్ష 10 వేల మంది టీచర్లను రీక్రూట్ చేసుకొన్నాము. ఎడ్యుకేషన్ వాలంటీర్లను 40 వేలమందిని తీసుకొన్నాం. దాదాపు 1 లక్ష 50 వేల మందికి ఎంప్లాయిమెంట్ ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది. స్కూలు కమిటీలు వేసి అందులో పేరెంట్స్‌ను ఇన్‌వాల్వ్ చేసి వారికి నిర్వహణాధ్యత అప్పగించి తక్కువ డీసెంట్రలైజ్ చేసి స్కూల్స్ అప్పగించడం విప్లవాత్మకమయిన మార్పుగా గమనిస్తున్నాము. ఈరోజు 1వ తరగతినుండి 5వ తరగతి వరకు తరతమ భేదం లేకుండా ఉచితంగా పాఠ్య పుస్తకాలు అందచేస్తున్న విషయం అభినందనీయం చేయాలి. దాదాపు 138 రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలలో రూ. 58 కోట్లు ఖర్చుచేసి స్టాండర్డ్ పెంచడం కోసం ప్రభుత్వం ప్రత్యేక కృషిచేస్తున్నందుకు అభినందిస్తున్నాను. స్కూల్ గోయింగ్ పిల్లలకు మిడ్ డే మీల్ పోగ్రాం క్రింద ఒక్కొక్కరికీ మూడు కిలోలు సెలకు అందరికీ ఇస్తున్న విషయం తమద్వారా ప్రజలందరికీ తెలియాల్సిన అవసరం ఉంది. జీ-సి-ల కోసం ఆదరణ క్రింద బ్రహ్మాండమయిన పథకంగా ప్రజలు చెబుతున్నారు. వేద ప్రజల, బడుగువర్గాలకు ఇంత వరకు ఏదయితే ఆదరణ లభించలేదో అటువంటి వారికి ఈ పథకం క్రింద 10 లక్షల లబ్ధిదారులకు రూ. 625 కోట్లు వేసు, 1, 11 గ్రూపులుగా విభజించి ఎవరయితే 5 వేల రూపాయల ఆదాయం లోపు లబ్ధిదారులకు బ్యాంకుతో సంబంధం లేకుండా డైరెక్టుగా ఈ పథకం అమలుచేస్తున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. మైనారిటీస్ గురించి ఆమానుల్లా ఖాన్‌గారు చెప్పింది చాలా వాస్తవం.

4.50 సా.

గత 50 ఏళ్లలో ఏ ప్రభుత్వాలూ మైనారిటీలను ఉపయోగించుకోవడమే తప్పించి, మొసలి కన్నీరు కార్చడమే తప్పించి, ప్రాక్టికల్‌గా మైనారిటీల కోసం ఏమీ చేయలేదు. ఎవరూ ఏమీ చేసిన చరిత్ర లేదు. ఈ రోజు, మన బడ్జెట్‌లో దాదాపు రూ. 35-00 కోట్లను పెట్టించి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను తీసుకుంటున్నాము. మైనారిటీలలో వుండే డిసిప్యూట్ వుమెన్‌కు కాని, ఆర్ఫన్స్‌కు కాని, విడోస్‌కు కాని, బలహీనవర్గాల మహిళలకు కాని, డైరెక్టుగా రూ. 10,000 బ్యాంకుతో సంబంధం లేకుండా తక్కువ కార్యక్రమంద్వారా సహాయం చేస్తున్నాము. నేను ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాము. స్వాట్సుబరీ పవర్స్‌తో మైనారిటీ కమీషన్‌ను ఏర్పాటు చేసాము. అంతేకాకుండా రూ. 10-00 కోట్లతో మసీదుల నిర్మాణాలను, వాటికి రిపేర్లను చేయడం ఎప్పుడూ లేవంతగా ముస్లింల మనోభావాలను, సెంటిమెంట్లను గుర్తించి, ఆర్థికంగా వారికి ఎన్నో కార్యక్రమాలను తీసుకుంటున్నాము.

ఇప్పుడే అన్నారు మన ఒవైసీగారు, డైరెక్ట్ లోన్స్ కావాలని· ఆల్‌రెడీ డైరెక్ట్ లోన్స్ ఇవ్వాలని ఒక నిర్ణయం కూడా తీసుకున్నారు· రూ· 10,000 లోపు మొత్తాన్ని బ్యాంకుల ఇన్‌వాల్వ్‌మెంట్ లేకుండా పేద మైనారిటీలు దీనిలో పావర్టీ లైన్ ఎవరైతే వున్నారో వారికి డైరెక్ట్ లోన్ సౌకర్యం కలిగించడంకోసం ప్రభుత్వం నిర్ణయాన్ని తీసుకున్నందుకు నేను అభినందిస్తున్నాను·

దాదాపు 200 ఎకరాలలో మౌలానా అబుల్‌కలాం అజాద్ పేరుమీద ఉర్దూ యూనివర్శిటీ స్థాపన కూడా హర్షించదగ్గర విషయం·

ఎక్కడో గిరిజన ప్రాంతాలలో వుండే అట్టడుగు బలహీనవర్గాల గిరిజనులకోసం ఈ ప్రభుత్వం రూ· 428·00 కోట్లను వెచ్చించి ఎన్నో కార్యక్రమాలను తీసుకుంటున్నది· గిరిజనులలో పురుషులలో 17 శాతం మహిళలలో 8 శాతం లిటరసీ రేటు వుంది· దానిని పెంచడం కోసం ఈ రోజు దాదాపు మన బడ్జెట్‌లో 53 శాతం టోటల్‌గా ఎడ్యుకేషన్ కోసమో ప్రభుత్వం వెచ్చిస్తున్నందుకు నేను వారిని అభినందిస్తున్నాను·

అలాగే పి·హెచ్·సి·ల విషయానికి వస్తే, గతంలో గిరిజన ప్రాంతాలలో, పి·హెచ్·సి·లలో డాక్టర్లు ఎవరూ వుండేవారు కాదు· ఈ రోజు డాక్టర్లకు ఇన్‌సెంటివ్‌లు ఇచ్చి, ప్రోత్సాహకరమైన సదుపాయాలు కల్పించి అన్ని గిరిజన ప్రాంతాలలోని పి·హెచ్·సి·లలో కనుక వారు 2 సంవత్సరాలు పనిచేస్తే పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసుకోవడానికి ప్రయారిటీ ఇస్తూ గవర్నమెంట్ సౌకర్యం కల్పించడాన్ని కూడా నేను అభినందిస్తున్నాను· ఇలా ఎన్నో కార్యక్రమాలను ఈ ప్రభుత్వం చేస్తున్నది·

ఎన్నడూ లేని విధంగా ఈ ఏడు దాదాపు 5 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని వీకర్ సెక్షన్స్ హౌజింగ్ ప్రోగ్రామ్ క్రింద తీసుకున్నాము· అదే కాకుండా యూనిట్ కాస్ట్ గతంలో రూ· 12,000/– వుంటే, ఈ రోజు దాదాపు రూ· 17,500 చేసి, రూ· 15,000/– వున్న యూనిట్ కాస్ట్‌ను రూ· 25,000/– చేసి పేద, బడుగు వర్గాల ప్రజలకోసం ఎన్నో కార్యక్రమాలను చేపట్టాము· ఇదే అసెంబ్లీలో ముఖ్యమంత్రిగారు 5 లక్షల హౌజ్ సైట్ పట్టాలను ఇస్తామంటే కొంతమంది హేళన చేసిన విషయం నేను మరచిపోలేదు· గత 2, 3 రోజుల క్రితం ముఖ్యమంత్రిగారు 5·50 లక్షల మందికి పట్టాల పంపిణీ కార్యక్రమం పూర్తి చేసామని చెప్పి, ఫ్లాపీ కూడా తీసుకురాగా కొంతమంది ఆశ్చర్య చకితులయ్యారు· ఇది ఎలా జరిగింది, ఎలా సాధ్యం అనుకున్న పరిస్థితులలో వారు ఇంకా రాబోయే 8 నెలల కాలంలో ఇంకొక 4·50 లక్షల మందికి పట్టాలను ఇవ్వబోతున్నామని చెప్పారు·

పవర్ విషయంలో రైతులకు 55,000 కనెక్షన్లు ఇస్తే, దానికి కూడా కొంతమంది విమర్శ చేసారు· రాబోయే కాలంలో మళ్లీ ఇంకొక 50,000 మందికి కొత్తగా కనెక్షన్లు ఇస్తామని ముఖ్యమంత్రిగారు మళ్లీ చెప్పడం ముదావహం· రాబోయే కాలంలో డైరెక్టుగా వ్యవసాయదారులకు, గ్రామీణులకు వేరే లైన్స్ ఇచ్చి ఎప్పుడూ 24 గంటలూ పవర్ వుండే విధంగా చేయాలని తాపత్రయంలో వుండే ముఖ్యమంత్రిగారిని నేను అభినందిస్తున్నాను·

ఈ సమాజంలో 50 శాతానికి పైగా వున్న మహిళల కోసం ఈరోజు దాదాపు రూ· 412 కోట్లను వెచ్చించి, వరల్డ్ బ్యాంకు నిధుల ద్వారా 250 ఐ·సి·డి·ఎస్· ప్రాజెక్టుల ద్వారా కొత్త బిల్డింగులను, దాదాపు 8,814 కొత్త బిల్డింగులను రూ· 166·00 కోట్లతో కట్టబోతున్నాము·

సి·ఎం·ఇ·వై· గురించి కొంతమంది అన్నారు· అయితే ఈ కార్యక్రమం ఎవరి కోసం? ఎవరైతే పేద యువకులు ఉద్యోగాలు లేకుండా బాధపడుతున్నారో, అటువంటి వారిని గ్రూపులుగా చేసి వారికి బడ్జెట్‌లో రూ· 121·00 కోట్లను కేటాయించడం జరిగింది· సెంట్రల్ గవర్నమెంట్ వారు దేశం మొత్తానికి యూత్ సర్వేసుల క్రింద కేవలం రూ· 79·00 కోట్లను మాత్రమే కేటాయిస్తే, మనకు ఇక్కడ ముఖ్యమంత్రిగారు ఈ శాఖకు రూ· 121·00 కోట్లను ఎలొకేట్ చేసిన సంగతి ఎవరూ మరచిపోకూడదు· రూ· 200·00 కోట్లతో 7,000 గ్రూపులను ఆల్‌రెడీ ఫార్మ్ చేసాము· 20,000 గ్రూపులను ఫార్మ్ చేయాలని నిర్ణయం తీసుకున్నాము· యువత అభివృద్ధికోసం సి·ఎం·ఇ·వై· ద్వారా ఇటువంటి కార్యక్రమాలను తీసుకుంటున్నాము·

అలాగే రైతు బజార్లు – రైతు బజార్ల గురించి బయటకు వెళ్లి అడిగితే ముఖ్యంగా మహిళలు చెబుతున్నారు· ఇటువంటి ముఖ్యమంత్రి ఇంకా 20 ఏళ్లు పనిచెయ్యాలి, మేమందరం చల్లగా వుండాలి, ధరలు అదుపులో వుండాలి, సరసమైన ధరలకు శ్రేష్ఠమైన కూరగాయలు అందిస్తున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలని బయట చాలామంది చెబుతున్నారు· ధరలు స్థిరీకరణలో ముఖ్యమంత్రిగారు తీసుకుంటున్న చొరవ, చేస్తున్న కృషిని సామాన్య మానవులందరూ ఎంకరేజ్ చేస్తున్నారు· టూరిజం గురించి, 2 ఏళ్ల క్రితం రూ· 1·00 కోటి కూడా లేదు బడ్జెట్‌లో····

శ్రీ పి· జనార్దన్‌రెడ్డి:– ముఖ్యమంత్రి సామాన్యుడు కాదు· సామాన్యుడైతే ఇన్ని పనులను ఎలా చేయగలరు?

డా॥ అబ్దుల్ రెహమాన్, ఎస్·:– మీద్వారా జనార్దన్‌రెడ్డిగారిని అడుగుతున్నాను· He should also encourage people who don't waste time of the House. టైమ్ వేస్ట్ చేయకుండా ఈ శాసనసభ ద్వారా మనమందరం కలసి, పార్టీలకు అతీతంగా, ఆంధ్ర రాష్ట్రానికి అభివృద్ధి కార్యక్రమాలను అమలుచేసే విషయంలో మాట్లాడుతున్న నాకు కోపరేషన్ ఇవ్వాలని ఒక జూనియర్ సభ్యుడిగా సీనియర్స్‌ను అభ్యర్థిస్తున్నాను· 1997–98 బడ్జెట్‌లో, టూరిజంకు రూ· 1·00 కోటి వుండేవి· అది ఈనాడు రూ· 47, 48 కోట్లు అయింది· ఆ బడ్జెట్‌తో హైదరాబాదు, నాగార్జునసాగర్, వరంగల్లు, తిరుపతి, విశాఖ పట్నంలకు ప్రత్యేకమైన టూరిస్ట్ ప్యాకేజ్ ఇచ్చి, ప్రతి జిల్లాకు రూ· 1·00 కోటి డైరెక్ట్‌గా ఎలొకేట్ చేసిన ఘనత కూడా ఈ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పడంలో నేను సందేహించను, నిస్సందేహంగా అభినందిస్తున్నాను· అర్బన్ డెవలప్‌మెంట్ పోగ్రాం 5·00 సా· తీసుకొంటే దాదాపు 73 స్కీమ్స్ for the improvement of the water

supply and underground drainage system - చేయడానికి మన రాష్ట్రంలో మునిసిపాలిటీల్లో గానీ, కార్పొరేషన్స్ గానీ 645 కోట్ల రూపాయలతో మనము మంచినీటి ప్రాజెక్టు, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజ్ సిస్టం మనం తీసుకొంటున్నాము. ఇదే కాకుండా దాదాపు 110 కోట్ల రూపాయలతో వాటర్ సప్లయి, శానిటేషన్ హైదరాబాద్ మరియు సరౌన్డింగ్ 9 మునిసిపాలిటీల్లో అభివృద్ధి పనులకోసం ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాము.

ఫ్లయి ఓవర్స్‌ని హైదరాబాద్‌లో అనేకం నిర్మిస్తున్నాము. మొన్నీమధ్య నేను బెంగుళూరు వెళ్ళి వస్తుంటే మా స్నేహితుడొకరు మీ ముఖ్యమంత్రిగారు ఒకే ధపాలో ఇన్ని ఫ్లయి ఓవర్స్ ఎట్లా నిర్మిస్తున్నారనే, వారి ముఖ్యమంత్రి ఒక ఫ్లయి ఓవర్ చేయడానికే తల్లక్కిందులౌతున్నారని చెప్పడం జరిగింది

5 లక్షల ఇండివిడ్యువల్ లో కాస్ట్ సానిటేషన్, టాయిలెట్స్ కూడా మనం తీసుకొన్న సంగతి ఎవరూ మర్చిపోరాదని తెలియచేస్తున్నాను.

వైద్య, ఆరోగ్య శాఖలో వేలాది మంది డాక్టర్లను రిక్రూట్ చేసుకొన్నాము. అలాగే ప్యారా మెడికల్ సిబ్బందిని కూడా నియమించుకొన్నాము. 625 పి.హెచ్.సి. బిల్డింగులు కట్టుకొంటున్నాము. వరల్డ్ బ్యాంక్ డబ్బు 608 కోట్ల రూపాయలతో భవనాలు నిర్మించుకోవడం, రిపేర్స్ చేసుకోవడమే కాక టెక్నికల్‌గా కావాల్సిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని కూడా డెవలప్ చేసుకోవడం జరుగుతుంది. వైద్య, ఆరోగ్య పథకాలపై ఎంతో ఆశక్తి కనబరచి పేద ప్రజల ఆరోగ్య ప్రమాణాలు పెంచడానికి ఈ ప్రభుత్వం చాలా వరకు సఫలీకృతమైయ్యిందని తెలియ చేస్తున్నాను. For the first time in the State of Andhra Pradesh we have formulated a State Policy for the family planning. దీని గురించి దాదాపు 35 కోట్ల రూపాయలు అలకేట్ చేసుకొని రాబోయే కాలంలో బర్త్ రేటు తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నాము. బర్త్ రేట్ రెండు వేల సంవత్సరం నాటికి 19గా ఉండాలనీ, 2010 కి 15 గా ఉండాలనీ, 2020 కి 13గా ఉండాలని ఆకాంక్షిస్తున్నాము. భారతదేశ చరిత్రలో ఏ ప్రభుత్వాల్నైనా కొద్దోగొప్పో చేసినా, ప్రజలకు అందాల్సిన ఫలాలు అందకుండా పోవడానికి కారణం జనాభా పెరుగుదలే అన్నది ఒక డాక్టరుగా నేను చెపుతున్నాను. జనాభాని అరికట్టాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని నేను నొక్కి వక్కాణిస్తున్నాను. పూర్వకాంలో పిల్లవాడు పుట్టిన తరువాత మూడు మాసాల్నైతే కానీ వాడు బ్రతుకుతాడో లేదో చెప్పలేని పరిస్థితులు ఉండేవి. ఇప్పుడు ఇన్‌ఫ్యాంట్ మోర్టాలిటీ రెండు వేల సంవత్సరం నాటికి 45 కి, 2010 సంవత్సరం నాటికి దాదాపు 30 కి, 2020 కి ఇన్‌ఫ్యాంట్ మోర్టాలిటీ 13 కి పోతుంది. అంటే ప్రతి వెయ్యికి 13 మంది కంటే ఎక్కువగా చనిపోకుండా చూసే బాధ్యత ప్రభుత్వం తీసుకొంటోంది. లైఫ్ స్పాన్ సగటున 60 సంవత్సరాలుగా ఉంది.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రహమాన్‌గారు కానీయండి.

వర్ష (కొనసాగింపు)·

డా॥ అబ్దుల్ రహమాన్, ఎస్·:– ప్రజల గురించి మాట్లాడుతున్నప్పుడు, స్కెంబి ఫిక్‌గా లెక్కలు చెపుతుంటే మీరు అడ్డంకులు తెస్తుంటే మేము మర్చిపోతాము·

ఈ ప్రభుత్వం ఓల్డేజ్ పెన్షన్స్ 5 లక్షల మందికి (డెస్టిట్యూట్ కేపుల్స్‌కి తిన డానికి తిండి లేని వారికి) ఇస్తున్నది· ఇంత మందికి పెన్షన్ ఇస్తూ అదుకుంటున్న శ్రీ నారా చంద్రబాబునాయుడు పేరు అచంద్రతారార్కం ఈ చరిత్రలో నిలబడుతుందని చెప్పడంలో ఎట్టి సందేహం లేదని తెలియచేస్తున్నాను·

జన్మభూమి కార్యక్రమం ఎలా అమలౌతోంది గ్రామాల్లోకి వెళితే ప్రజలే చెపుతారు· కరప్షన్, మిస్‌అప్రాప్రియేషన్స్ అంటారా అని జన్మభూమి కార్యక్రమం చేయకపోయినా జరుగుతుంటాయి· మంచితనంతో తీసుకొని ఎక్కడ్నైనా లోపాలు మిస్‌అప్రాప్రియేషన్స్ జరిగితే ముఖ్యమంత్రిగారు స్పందిస్తూ కమిటీలు వేయడం జరుగుతోంది· కంప్లయింట్స్ ఉంటే చెప్పండనీ, వారిపై తప్పకుండా యాక్షన్ తీసుకుంటామని అయన అంటున్నారు· జన్మభూమి కార్యక్రమం ఎంతో బాగుందని అందరూ కొనియాడుతున్నారు· కొంతమంది సీట్స్ మారిపోతాయని అంటున్నారు· పూర్వకాలంలో లాగా ప్రజలు లేరు· ఎవర్నైతే కష్టపడి పనిచేస్తారో, ఎవర్నైతే ప్రజలకోసం పనిచేస్తారో, ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తారో, ప్రజల బాధలను అర్థం చేసుకొంటారో వారికే ఓట్లు వేస్తారు· మన ముఖ్యమంత్రిగారు ఎక్కడ సమస్య వచ్చినా వెంటనే అక్కడికి వెళ్లి పరిష్కరిస్తున్నారు· గతంలో ఏ ముఖ్య మంత్రి వెళ్లని క్రిటికల్ ప్లేసెస్‌కి కూడా మన ముఖ్యమంత్రి వెళ్లి రైతుల సమస్యలను తెలుసుకొని వాటికి పరిష్కారాలు చేస్తున్నారు· రచ్చబండపైన కూర్చొని ప్రజా సమస్యలను అయన ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు· ప్రజలు ఈ ముఖ్యమంత్రి కావాలని కోరు కొంటున్నారు· ఇటువంటి పరిస్థితుల్లో ఈ అప్రాప్రియేషన్ బిల్లును ప్రవేశపెట్టిన అశోక గజపతిరాజుగారికి అభినందనలు తెలియచేస్తున్నాను· అయన ఉదయం 9 గంటలకు సభకి వచ్చి రాత్రి 12 గంటల వరకు కూర్చొని ఎంతమంది ఇరిటేట్ చేసినా విసిగించినా అయన కంట్రోల్ తప్పక ప్రతి విషయాన్ని సూక్ష్మంగా పరిశీలించి ప్రజలకు సేవ చేస్తున్నారు· అయన చేస్తున్న సేవకి నేను అందరి తరపున మీ ద్వారా అభినందనలు తెలియచేస్తున్నాను·

ఈ రోజు ఆ పీఠములో కూర్చొని పొద్దుటినుండి సాయంత్రం వరకు చాలా కష్ట తరమైన అధ్యక్ష బాధ్యతలను నిర్వహిస్తున్నందుకు అధ్యక్షుల వారినీ కూడా అభినందిస్తున్నాను

థ్యాంక్యూ, థ్యాంక్ జన్మభూమి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చాలా సంతోషం·

శ్రీ జి· బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి):– అధ్యక్షా, ఆర్థిక శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన ద్రవ్య వినియోగ బిల్లుని పూర్తిగా నేను సమర్థిస్తున్నాను· ఈ సందర్భముగా మీద్వారా కాంగ్రెస్ పార్టీ నాయకులైన శ్రీ పి· జనార్దన్‌రెడ్డిగారిని అడుగుతున్నాను· ఈ ముఖ్యమంత్రిగారు రాజీనామా చేయాలని తమరు, తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వై·ఎస్· రాజశేఖరరెడ్డిగారు కోరుతున్న మాట వాస్తవమా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సబ్జక్ట్‌పై మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఇప్పుడు అది అంతా ఎందుకు అధ్యక్షా.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:– నేనూ మీతో ఏకీభవించి ఈ ముఖ్యమంత్రిగారు తక్షణం రాజీనామా చేయాలని మీకు మద్దతు ఇద్దామని అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారు రాజీనామా చేయాల్సినదే. మీతో నేను ఏకీభవిస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మైక్ కట్ అయిపోతుంది జాగ్రత్త.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:– కాకపోతే ఎందుకో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది. రాత్రింబవళ్లు కష్టపడి రాష్ట్ర ప్రజల ప్రగతికోసం....

(అంతరాయం)

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల):– రాజీనామా ఎందుకు చేయాలో చెపుతాను. దొంగ సారా.....

(అంతరాయం)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:– మీ కోర్కె తీర్చాలని నేను అనుకొంటున్నాను. కాకపోతే రాజీనామా ఎందుకా అని ఆప్రజలు అడుగుతారు కాదా. ఎందుకు రాజీనామా ముఖ్యమంత్రిగారు చేయాలో మనం కూడా చెప్పాలి కదా. నేను మీతోబాటు గొంతు కలుపుతుంటే నీకేం పోయింది నీవు చెప్పావని నన్ను అడుగుతారు. కాబట్టి ప్రజలకు నేనూ చెప్పాలి. ఈ రాష్ట్ర ప్రగతి కోసం రేయింబవళ్లు కష్టపడి పనిచేస్తున్న ముఖ్యమంత్రి లాంటి ముఖ్యమంత్రి భారతదేశంలోనూ, ఈ ప్రపంచములో ఎక్కడైనా ఉన్నారా అని అడుగుతున్నాను. బహుశా అందుకోసమే రాజీనామా చేయాలని వారు అడుగుతున్నారని అనుకొంటున్నాను. ఈరోజు రాష్ట్రాన్ని అర్థిక ప్రగతితో ముందుకు నడిపించడమే కాకుండా....

(అంతరాయం)

శ్రీ టి. జీవన్‌రెడ్డి:– మీరు రాజీనామా చేయమన్నా ఆయన రాజీనామా చేయరు.

(అంతరాయం)

5-10 సా. శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:– నేను చెప్పింది విన్న తరువాత మీరు ఖండన మండనలు చేద్దురు. నేను వ్యక్తిగతంగా విమర్శలకు రావడం లేదు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:– నీవు శకుని పాత్ర వహిస్తున్నావు.

(అంతరాయం)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:– ఈ రోజుకి శకునులెవరో తెలుసు. 50 సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం కూడా గోచీగుడ్డలను కూడా లేకుండా ఏ పార్టీ వుందో అందరికీ తెలుసు. ఇంకా ఎందుకండీ యిది? ఎవరు దోసిళ్ళారాలో, ఎవరు దొంగరో అందరికీ తెలుసు.

(అంతరాయం)

శ్రీ టి. జీవన్‌రెడ్డి:– ఇదే చంద్రబాబునాయుడు రామారావుగారిని వెన్నుపోటు పొడిచిన తరువాత మేరు ఏమిచేశారో అందరికీ తెలుసు. ఇప్పుడు మీరు వెన్నుపోటు మారుస్తున్నారు.

(అంతరాయం)

డా॥ డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు):– 1995 లో చంద్రబాబునాయుడుగారు సెప్టెంబరులో ముఖ్యమంత్రిగా అయినప్పుడు, ఆయన సి.ఎం.గా ఈ హౌస్‌లోకి వచ్చినప్పుడు ఈ బుచ్చయ్య చౌదరిగారే తమ మీద గౌరవ చంద్రబాబునాయుడు రాజీనామా చేయాలని రాసుకుని వచ్చారు. మరి ఆయన ఎందుకు అలా చేశారో చెప్పాలి.

శ్రీ పి. అశోక గజపతిరాజు:– అధ్యక్షా, ఇందాక గాదె వెంకటరెడ్డిగారు ఒక గంట 45 నిమిషాలు మాట్లాడినప్పుడు ఎవరూ అడ్డు తగలలేదు. ఇది ఏమి పద్ధతండీ? ఏమండోయ్?

(అంతరాయం)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:– జీవన రెడ్డిగారూ సాయంత్రం బాస్కరరావును ఎదగొడ్డండి ఎవరో అందరికీ తెలుసు. చరిత్ర పునరావృత్తం అవుతూ వుంటుంది.

గాదె వెంకటరెడ్డిగారు 1.40 నిమిషాలు మాట్లాడితే మేమంతా శ్రద్ధగా వినాము. ఎవరం అడ్డు తగలలేదు. నేను ఈ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు ఆర్థిక పరిస్థితులకు సంబంధించిన ద్రవ్య వినియోగ బిల్లు, దాని అవసరం, దానికి చేపట్టిన చర్యలు, చేర్పుల గురించి మనవిచేస్తున్నాను. ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా మన్ను పరిస్థితులను ఆకళింపు చేసుకుంటూనే మన రాష్ట్రాన్ని ఏ విధంగా గుర్తింపబడేట్లుగా చేసుకోవాలన్నది చెప్పడమే నా ఉద్దేశ్యం. ఈరోజు ముఖ్యమంత్రిగారు తీసుకుంటున్న నిర్ణయాల ప్రభావం రాష్ట్రం మీద ఏవిధంగా వుండబోతున్నదో, ఏవిధంగా వుండో చెప్పాలన్నదే నా ఆలోచనా విధానం. ఏదో కాంగ్రెసు వారు రాజీనామా చేయమంటే, ముఖ్యమంత్రిగారు రాజీనామా చేయడం అన్నది నేను కోరుకోవడం లేదు. ఈ రోజు వెంకటరెడ్డిగారు చాలా విషయాలు చెప్పారు. ఈ రాష్ట్రంలో 1988–89 లో వారు టి.డి.పి. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు పన్నుల సూచీ 796 పాయింట్లు వుంది. అదే కాంగ్రెస్ ప్రభుత్వం 1992–93 లో అధికారంలో వున్నప్పుడు ఈ పన్నుల సూచీ 1188 పాయింట్లకు పెరిగి ప్రజల యొక్క నడ్డి విరగ్గొట్టబడిందనే ఈ విషయాన్ని వారు ఒకసారి గమనించాలని కోరుతున్నాను. అదే విధంగా ఈ రాష్ట్రంలో పారిశ్రామిక ఉత్పత్తుల పెరుగుదల రేటు ఆదే

సందర్భంలో 8-9 శాతం వుంది. అంటే 1988-89లో. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత 1992-93లో 8 ఉత్పత్తి శాతం 2.93 శాతానికి తగ్గిపోయి, రాష్ట్రం దివాళా తీసే పరిస్థితికి వచ్చింది. అలాంటి వాళ్ళు ఈ రోజు ఈ ముఖ్యమంత్రిగారిని రాజీనామా చేయాలని కోరుతూ వుంటే వారికి మన్నత ఇవ్వాలని నేను అడుగుతున్నాను? ఈనాడు వరల్డ్ బ్యాంకు నిధులు తెచ్చినా, నాబార్డ్ నుండి నిధులు తెచ్చినా, అలాగే జపాన్ నుంచి నిధులు తెచ్చినా, అది ఈ రాష్ట్ర ప్రగతికారకమైన పనుల కోసం మాత్రమేనని తెలియజేస్తున్నాను. ఈ రోజు, ఈ విషయమై నిన్న మొన్న జరిగిన విమర్శలతో 3,320 కోట్ల రూపాయలతో ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ రీ స్ట్రక్చరింగ్ విధానం మీద పెడుతున్న ఖర్చుల విధానం మీద వామపక్షాలు కూడా తీవ్రమైన విమర్శలను చేయడం మనం గమనించాలి. కానీ ఈ రోజు వచ్చిన ప్రతిపాదన కూడా దాని కోసమే ఖర్చు పెడుతున్నాము. రామయ్యగారు మాట్లాడుతూ, అప్పులు తెస్తున్నారు దివాళాతీస్తున్నారు అంటున్నారు. నేను అడుగుతున్నాను. ఈ రోజు శాసనసభ్యునిగా మనకు కారు కొనుక్కునేందుకు ఒక లక్ష రూపాయల అప్పు ప్రభుత్వం యిస్తున్నది. దానిని తీసుకుని సభ్యుడు కారు కొనుక్కుని, ఒక వస్తువును ఏర్పాటు చేసుకుంటున్నాడు. తరువాత తమ జీతం నుంచి నెలకు కొంత కొప్పున వడ్డీతో సహా అప్పు తీర్చుకుంటున్నాడు. అలాగే రాష్ట్రంలో కూడా మౌలిక సదుపాయాల కోసం యిదే విధానాన్ని అవలంభించి ప్రాథమిక కార్యక్రమాలకు డబ్బులు తేవడం జరుగుతోంది. మన నియోజకవర్గాలలో అలసరాల గురించి ప్రభుత్వం మీద ఏ విధంగా ఒత్తిడి తెస్తున్నామో .....

శ్రీ కె. రామకృష్ణ (అనంతపూర్) :– అధ్యక్షా, వారు యిప్పుడు పాటూరి రామయ్యగారు అప్పులు తెస్తున్నారనే వారంటున్నారు. మేము అప్పులకు వ్యతిరేకం కాదు. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా కారు కొనుక్కుంటారని. ఎం.ఎల్.ఏ.లకు వచ్చే జీతంనుంచి అప్పు తీర్చుకుంటారని. కారు కొనుక్కునే స్థోమత వుంటే వారు కారు కొనుక్కుంటారు. కానీ కారు కొనవలసిన వారు హెలికాప్టర్ కొంటే ఎలా? జీతంలోంచి ఏవిధంగా కట్ చేయగలుగుతారని అడుగుతున్నాను.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:– గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. మనం తెచ్చిన అప్పులనుగానీ, గ్యారంట్లగానీ దేనికోసం తీసుకురావడం జరిగిందో దానికోసమే ఖర్చు చేయడం జరుగుతోందన్న విషయాన్ని వీధుల్లు పెద్దలు ఆలోచించాలని మనవిచేస్తున్నాను. ఏదైతే ఈ 3,320 కోట్ల రూపాయలు ఇరిగేషన్‌కు, నీటిని ఉపయోగించుకోలేక పోవడం వల్ల ప్రకృతి వనరులు మనకు వృధా అయిపోతున్నాయి. గోదావరి నదీ జలాలపై ప్రాజెక్టులు కట్టాము. రాయలసీమ, తెలంగాణా మెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధి చేయాలనుకుంటే అవి నత్తనడకగా నడుస్తున్నాయి. ఇవన్నీ కూడా నిధుల లేమి వల్ల అలా నత్తనడకలా నీలిచిపోయాయి. వాటిన్నిటినీ పూర్తి చేయాలంటే అప్పులు తీసుకురాక తప్పదు. ఎందుకు అప్పులు చేస్తున్నారనేది మీరు అర్థం చేసుకోవాలి. ఏదైతే ఇరిగేషన్ కోసం ప్రపంచ బ్యాంకు ఫైనాన్స్‌గానీ, స్టేట్ గవర్నమెంటు ఫైనాన్స్ గానీ మొత్తం 1129.2 కోట్ల రూపాయలను మనం ఖర్చు పెట్టడానికి ఈ కార్యక్రమాన్ని తీసుకున్నాము. అలాగే మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్స్‌కోసం 302.4 కోట్ల రూపాయలను మనం ఖర్చు చేయడం జరుగుతోంది. అదిలాబాద్, కరీంనగర్,

అదేవిధంగా వరంగల్ జిల్లాలో ఈ విధంగా రోడ్లను వేయడం జరిగింది. ఇ వేషయం తమరందరికీ తెలుసు; అలాగే రూరల్ రోడ్ల కోసం 4[illegible]-6 కోట్ల రూపాయలను మనం ఖర్చు పెడుతున్నాము. అలాగే ప్రైమరీ ఎడ్యుకేషన్‌కోసం 674 కోట్ల రూపాయలను బీంట్లో వొందుపరచుకున్నాము. ఐ-సి-డి-ఎస్- కోసం 43-2 కోట్ల రూపాయలను ప్రైమరీ హెల్త్ కోసం 280-8 కోట్ల రూపాయలను మనం ఈ విధంగా ఖర్చు పెడుతున్నాము. వర్కింగ్ ఎంటర్‌ప్రైజెస్‌లో రిఫార్మ్స్ కోసం 104-8 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరుగు తోంది. ఇది అవసరమా కాదా? దీనికి ప్రాధాన్యత యివ్వాలా లేదా మీరు చెప్పండి? దూర అందరం కోరుకుంటున్న వాటిలో గ్రామాలలో పిల్లలకు మీద్యా గరనేషన్ కోసం పాఠశాలలు వుండాలి. అక్కడ ఉపాధ్యాయులు వుండాలి. అవసరమా లేదా అని చెప్పండి? ఈ విధంగా మౌలిక సదుపాయాలకోసం సామాన్య ప్రజానీకం అవసరాలను తీర్చడం కోసం మనం ఖర్చు క్రియలను చేపడుతున్నాము. మనం డబ్బులు వుంటే కార్పొరేట్ ఫంక్షన్స్‌కు, సినిమాలకు వెళతాము. గ్రామాలలో పేద ప్రజలకోసం అక్కడ వున్న ప్రైమరీ హెల్త్ సెంటర్లకు వెళ కొల్పడానికి, విద్యను గరపడానికి ప్రాథమిక పాఠశాలలను ఆభివృద్ధి చేయవలసిన అవసరం లేదని నేను అడుగుతున్నాను. కొన్ని చోట్ల గ్రామాలకు లింకు రోడ్స్ లేవు. అందుకోసం రహదారుల నిర్మాణం చేయవలసిన అవసరం వుందాలేదని అడుగుతున్నాను? అందుకోసం అప్పు తెస్తూ వుంటే అది ఏదో నేరం అన్నట్లుగా వారు అంటున్నారు నేను అడుగుతున్నాను, చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, అంతకు ముందు భూరావుగారు ముఖ్య మంత్రిగా వున్నప్పుడు గోదావరి డెల్టా కోసం అమెరికా వెళ్లినప్పుడు అప్పు తీసుకురావడం, దాని క్లియరెన్స్ తీసుకురావడం, అక్కడ డెల్టా స్కీంతాలను అభివృద్ధి చేయడం గూర్చి మీరు మరచిపోతున్నారు. అనాడు మీరు అప్పు తేనుకురాలేదా? దానికి వడ్డీ కట్టడం లేదా? ఈ విధంగా రాష్ట్ర ప్రగతి కోసం తెచ్చిన అప్పును ఎందుకు వారు వక్రీకరించి చెపు తున్నారో అర్థం కావడం లేదు. ప్రజలను తప్పు త్రోవ పట్టిస్తున్నారు. దీనిని అలోచించ వలసిందిగా వారికి మనవిచేస్తున్నాను. ఈ రోజున ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ నిర్మాణం చేయనిదే మనకు పరిశ్రమలు రావు. ఈ రాష్ట్రంలో ఈనాడు సహృద్భావ వాతావరణం ఏర్పడి వుంది అంటే అందుకు ముఖ్యమంత్రిగారి చొరవే కారణం. కరోజు ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచ వ్యాప్తంగా క్రెడిబిలిటీ పెరిగింది; అనేక రాష్ట్రాలు ఆంధ్ర రాష్ట్రం వైపు చూడటం జరుగుతోంది అంటే అందుకు మన ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయాలే కారణాలని తెలియచేస్తున్నాను. ఇది ప్రభుత్వాన్ని పొగడటం కాదు. ఈనాడు అధికార పార్టీ చేస్తున్న ఈ పథకాలన్నింటినీ మీ నాయకులు కూడా అప్రిషియేట్ చేస్తున్న విషయాన్ని మీరు గమనం లోకి తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

5-20 సా. అధ్యక్షా, సంఘసేవకులు అన్నాతాజారే, అమృవాటేయసింగ్‌గార్లు ఇక్కడకు వచ్చి వాటర్‌షెడ్ మేనేజ్‌మెంటు ఏ విధంగా అభివృద్ధి జరుగుతోందో చూసి అప్రిషియేట్ చేశారని మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. నీటితరువా సంఘాలు ఏర్పాటు చేసి 150 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కేవలం ఒక్క సంవత్సరంలోనే 5 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వించగలిగిన ప్రభుత్వం ఇది. అందువల్లనే ముఖ్యమంత్రిగారు రాజీనామా చేయాలా అని ఆలోచించమని విజ్ఞప్తి చేస్తున్నాను. రైతాంగం కోసం కొన్ని సబ్సిడీలు ఇవ్వవలసిన

పరిస్థితులు మనకు కనిపిస్తున్నాయి· పారిశ్రామికంగా వెనుకబాటు కల్పించడం అనేక పరిశ్రమలు ఇక్కడ పెట్టే దానికి అవకాశం వుంటుంది కనుకనే పన్నులలో రాయితీలు ఇస్తున్నాము· ఈ విధానం నాటి నుంచి ఈనాటి వరకు ఉంది· ఎందువల్ల విమర్శిస్తున్నారో ఆలోచించమని కోరుతున్నాను· కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అంజయ్యగారు, పెంగళరావుగారు, పరిశ్రమలు రావాలని రాయితీలు ఇచ్చారు· ఈరోజు రాయితీలు ఇస్తా వుంటే రోహరం, దోపిడీ చేస్తున్నారని విమర్శించడం సరైన విధానం కాదని ఆలోచించమని తమరిద్వారా ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ వారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను· మనిషూసి మారేడుకాయ చేద్దామంటే అయ్యేది కాదు· ఈ రోజు రొట్టె కావాలంటే పిండి కావాలి, పిండి లేకుండా రొట్టె చేసే మాయాజాలం ఏదన్నా ప్రతిపక్ష నాయకులు కనిపెడితే ఆ మాయాజాలం ముఖ్యమంత్రిగారు తీసుకొని అమలుచేస్తారని మనవిచేస్తున్నాను· డబ్బు లేకుండా పిండి రాదు, పిండి లేకుండా రొట్టెరాదు· డబ్బు లేకుండా రొట్టెలు పంచండి అదే పుణ్యం చోండి మీరు ఎలా నడుపుకొంటారో నడుస్కోండి అనే వాదన సరైనది కాదు· పిండి కావాలంటే డబ్బు కావాలి, డబ్బు వుంటేనే పిండి, పిండి వుంటేనే రొట్టె అన్న విధానాన్ని మరచిపోవద్దు· ఇన్‌ఫరమేషన్ టెక్నాలజీ మీద హైటెక్ మీద ముఖ్యమంత్రిగారు దృష్టి సారించారు అంటున్నారు కాని ఆ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ ఈరోజు ప్రపంచాన్ని శాసిస్తుంది, ప్రపంచం ముందుకు పోవడానికి దోహద పడుతుందనే విషయాన్ని ఎందుకు మరచి పోతున్నారో ఒకసారి ఆలోచించమని విజ్ఞప్తి చేస్తున్నాను· మనకు ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవడం కోసం ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడంకోసం మన వంతు కార్యక్రమాన్ని చేస్తున్నాము· ఇవాళ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చింది కనుకనే కొన్ని పెద్ద, పెద్ద కంపెనీ యాజమాన్యాలు దృష్టి సారించి పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయి· తెల్లవారేసరికి అన్నీ కావు అని మీరు అంటున్నారు· ఈ రోజు తీసుకున్న నిర్ణయాలు అమలుకావడానికి కనీసం 4, 5 సంవత్సరాలు పడుతుందని యదార్థం అని మరచిపోవద్దు అని మనవిచేస్తున్నాను· ఈ రోజు తీసుకొన్న కార్యక్రమంవల్ల ఎక్కడెక్కడో రావలసినవి వచ్చి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు అయిన తరువాత రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు వెళుతుందనే విషయాన్ని మరచి పోవద్దు అని సహచరులు అందరికి మనవిచేస్తున్నాను· రైతాంగం సమస్యలు తీర్చడం కోసం నీటితీరువా సంఘాల ద్వారా ప్రభుత్వం సహాయం చేస్తుందో మీకు తెలుసు· రైతులు సకాంలో బకాయిలు చెల్లించిన వారికి ఏ విధంగా రాయితీలు కల్పించిందో మీకు తెలుసు· 70 కోట్ల రూపాయలు వెచ్చించి తక్కువ వడ్డీకి సహకార బుణాలు ఇప్పించిన విధానం మరచిపోవద్దని మనవిచేస్తున్నాను· 490 పశువైద్యశాలలను ఒకే సంవత్సరంలో ప్రారంభించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిక దక్కిందని మనవిచేస్తున్నాను· రైతులను ఆదుకోవడం కొరకు మార్కెఫెడ్‌ను రంగంలోకి దింపి ప్రతీ, మిర్చి, వుల్లి కొనడం కాని లేదా అమ్మకం కాని చేయించి రైతాంగాన్ని ఆదుకొన్న విధానాన్ని, మర్చిపోవద్దు అని మనవిచేస్తున్నాను· క్రెడిట్ ఫెసిలిటేషన్ పెంచి 1400 కోట్ల రూపాయలకు పెంచి రైతాంగాన్ని ఆదుకొన్నది ఈ తెలుగుదేశం ప్రభుత్వం అని మనవిచేస్తున్నాను· ధరల పెరుగుదల ప్రభావంవల్ల మేలే జరిగిందని మీరు అనుకొంటున్నారు· రాష్ట్రంలో ధరలను అదుపు చేయడం కోసం ప్రభుత్వ రంగంలోకి వచ్చి ఎప్పటికప్పుడు ధరలను మానిటర్ చేస్తూ రైతు బజారులు కాని రైస్

బజారులు కాని ఏర్పాటుచేసి వినియోగదారులను, రైతులకు మధ్య ఉన్న మధ్య దళారీలను తొలగించి నేరుగా మార్కెటు సౌకర్యం కల్పించిన విధానాన్ని మరిచిపోవద్దు అని మనవి చేస్తున్నాను; నిరుపయోగంగా ఉన్న మార్కెటు యార్డులను పటిష్టవంతం చేసి అక్కడ కర్షక వేదిక ద్వారా రైతాంగానికి మేల్మైన విధానంలో శిక్షణ ఇప్పించి వారిని వివిధంగా అనుకొందో ఒకసారి గుర్తించుకోవలసిందిగా తమరిద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను; చూడు, పశ్చిమ గోదావరి జిల్లాలో కొబ్బరి తోటలవల్ల నష్టపోయిన రైతులకు 90-92 కోట్ల రూపాయలు కాంపెన్సేషన్ ఇచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కిందని తమరిద్వారా మనవి చేస్తున్నాను. రైతులకోసం ప్రతి డివిజన్‌లో సాయిల్ టెస్టింగ్ కేంద్రాలు పెట్టడం కోసం 7 కోట్ల రూపాయలు ఈ తెలుగుదేశం ప్రభుత్వం కేటాయించిందని చెప్పి మనవిచేస్తున్నాను. ప్రజలకు చేరువుగా ప్రభుత్వాన్ని ఉంచడంకోసం జన్మభూమి ద్వారా ప్రజలను భాగస్వాములను చేసేలాగా కార్యక్రమాలు తీసుకోవడం అన్నే పార్టీల నాళ్ళు ఉపయోగించుకొన్న విషయం మరిచిపోవద్దు అని మనవిచేస్తున్నాను. అందరూ శ్రీరామచంద్రులు కారు, అందరూ రావణాసురులు కారు అన్నట్లు కొంతమంది స్వార్థపరులు ఆ పథకాన్ని నీరు కార్చే విధంగా ప్రచారంచేసి ప్రజలయొక్క తిరస్కారాన్ని గమనించుకొని జన్మభూమి మంచిదని మేము కాదనడం లేదని చెప్పటం మార్చిన విధానాన్ని ఒకసారి ప్రజలు గమనించవలసిందిగా మీద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం పబ్లిసిటీకి ఖర్చు పెడుతున్నదని అనే వాదనను తీసుకొనివస్తున్నారు. ఏ కార్యక్రమానికైనా ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నా పబ్లిసిటీ అవసరాన్ని ఇక్కడ నేను నొక్కివక్కాణించదలచాను. ఎయిడ్స్ గురించి అవగాహన కల్పించడం కోసం ప్రచారం చేయవలసిన అవసరం ఉంది. జన్మభూమికి సంబంధించి ప్రజలను చైతన్యవంతులు చేయడం కోసం ప్రజలను భాగస్వాములను చేయడం కోసం పబ్లిసిటీ అవసరాన్ని మీద్వారా మనవిచేస్తున్నాను. ప్రభుత్వ కార్యక్రమాలను సద్వినియోగం చేయడం కోసం పబ్లిసిటీ అవసరం అన్న విషయాన్ని గుర్తించుకోవలసిందిగా తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజా సదస్సుల ద్వారా ప్రజల వద్దకు పాలన ఇమిప్లిమెంటేషన్ చేయడమే కాకుండా 9 లక్షల 44 మందికి చైతన్యం కల్పించి ఫామిలీ ప్లానింగ్ ఆపరేషన్స్ చేయించి దేశంలోనే అగ్రగామిగా నిలిచిన నేపథ్యంలో ముందుకు సాగుతున్న విషయాన్ని మరిచిపోవద్దని తమరిద్వారా మనవిచేస్తున్నాను. క్రెడిబిలిటీ ఉంది కనుకనే రాష్ట్రంలో సర్వేన పంధాలో అమలుజరుగుతున్నది కనుకనే నాబార్డు ఇతర ఎక్సెటర్నల్ ఎయిడ్ మనం సాధించగలుగుతామని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. చేతివృత్తుల వారికి రక్షణ కల్పించడం కోసమే ప్రభుత్వం ఆదరణ కార్యక్రమాన్ని తీసుకొంది. వికలాంగుల కోసం చేయూత కార్యక్రమాన్ని చేపట్టి వారికి సర్వే ఆదరణ కల్పించేలాగా వారిని రక్షించడం కోసం ప్రభుత్వం కార్యక్రమాన్ని, తీసుకొన్న విషయాన్ని మరచిపోవద్దు అని మనవిచేస్తున్నాను. 5 లక్షల 50 వేల నివేసనా స్థలాలు ఒక్క సంవత్సరంలోనే ఇవ్వగలిగిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. గతంలో మీరు ఎందుకు చేయలేకపోయారని కాంగ్రెస్ నేతలను నేను ప్రశ్నిస్తున్నాను. రాష్ట్రం సస్యశ్యామలంగా ముందుకు వెళ్లడంకోసం మనం చెప్పిన దానికి బ్రేక్ అప్ చేసుకోవడం జరుగుతోంది. 1994-95 లో వారు రూ. 133 కోట్లు మాత్రమే బడ్జెట్‌లో పెడితే 1998-99 లో మనం ఇప్పుడు బడ్జెట్‌లో రూ. 360 కోట్లు పెట్టుకున్నాము.

5.30 సా.

రూ. 3,804 కోట్లు మనం రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి క్రింద ఖర్చు చేయడానికి సిద్ధంగా వున్నాము. వరల్డ్ బ్యాంక్ నుండి రూ. 1,850 కోట్లు, రోడ్ బాండ్స్ క్రింద రూ. 450 కోట్లు తీసుకున్నాము. ఈ ప్రభుత్వం మీద విశ్వాసంతో నాబార్డ్ ద్వారా సుమారు రూ. 277 కోట్లు, ఈ సంవత్సరం బడ్జెట్ ద్వారా సుమారు రూ. 775 కోట్లు, హుజూర్ మెటిగేషన్ క్రింద రూ. 250 కోట్లు, ఇ.ఆర్.పి. క్రింద సుమారు రూ. 302 కోట్లు వెచ్చ అప్ చేసి రహదారుల అభివృద్ధికొరకు కార్యక్రమం తీసుకున్నాము. ఈ విధంగా అభివృద్ధి కొనసాగుతుంటే దీనిని కూడా విమర్శించడం తగదు. ప్రాథమిక పాఠశాలలో ఏ విధంగా ఉపాధ్యాయులను నియమించటం జరిగిందో మీకు తెలుసు. కౌన్సిలింగ్ విధానాన్ని ప్రవేశపెట్టాము. ట్రాన్స్‌ఫార్మ్స్‌లో కూడా కౌన్సిలింగ్ విధానం పెట్టాము. కౌన్సిలింగ్ ద్వారా 85,000 మంది అధ్యాపకులను ఒకేసారి నియమించిన వషయాన్ని ఒక్కసారి గమనించాలని కోరుతున్నాను. డాక్టర్ నియామకం విషయం పరిశీలించండి. హాస్పటల్స్‌లో డాక్టర్స్ లేకుంటే ఈ సంవత్సరం 1825 మంది డాక్టర్స్‌ను నియమించటమే కాకుండా 2879 మంది పేరా మెడికల్ స్టాఫ్‌ను కౌన్సిలింగ్ ద్వారా భర్తీచేయడం నేరమేమో కూడా ఒక్కసారి ఆలోచించాలి. సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల విషయంలో కూడా ఏ పార్టీ అని కాకుండా అన్ని పార్టీలను కలుపుకునే విధంగా ముందుకువచ్చి కార్యక్రమం తీసుకోవటం జరిగింది. పసుపు చొక్కాల వారికే మాత్రమే అన్నీ ఇస్తున్నారని అనటం తగదు. ఆ వాదన చేసేవారు ఒక్కసారి ఆలోచించాలి. అందరిని కలుపుకుని, అన్ని పార్టీల వారితో కలసి సర్వేన రీతిలో కార్యక్రమాలు తీసుకోవటం జరుగుతోంది. హేబిటేషన్ కమిటీల నియామకంలో అన్ని పార్టీల వారు ఉన్నారు. కాబట్టి ఏదో పసుపు చొక్కాల వారికి మాత్రమే ఇస్తున్నారనే వాదన సర్వేనది కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్ (కర్నూల్):- హేబిటేషన్ కమిటీలకు, పార్టీలకు సంబంధం ఏమిటండి? నోడల్ ఆఫీసర్లతో చేపిస్తున్నారు.

శ్రీ డి. బుచ్చయ్య చౌదరి:- అర్బన్ హేబిటేషన్ కమిటీలు పనిచేస్తున్నాయి, రూరల్ హేబిటేషన్ కమిటీలు పనిచేస్తున్నాయి. వాటిల్లో అన్నీ పార్టీల వారు ఉంటున్నారు. ఒకప్పట్లా, నామినేట్ పద్ధతి కాకుండా మరుకుగా ముందుకు వచ్చి పనిచేసే వారంతా ఇందులో పనిచేస్తున్నారు. డ్వాక్రా గ్రూప్స్ విషయంలో కూడా ముందుకువచ్చి చురుకుగా పనిచేసే వారిని డీల్డా యంత్రాంగం కూడా సమీకరించి పనిచేస్తున్న విషయాన్ని మరచిపోవద్దని మనవిచేస్తున్నాను. కాలం చెల్లిన సిద్ధాంతాలను పట్టుకుని పోదామంటే కుదరదు. అడ్మినిస్ట్రేషన్‌లోగాని, రాజకీయాల్లోగాని మార్పులను అహ్వానిస్తూ ముందుకెళ్ళాలి. ఇరిగేషన్ బాండ్స్, రోడు బాండ్స్ గతంలో లేవనే విషయాన్ని, వాటికి మంచి రెస్పాన్స్ వచ్చిందనే విషయాన్ని మరచిపోకూడదు. కావాలని వారి గురించి వ్యాయించుకునే నాయకులు ఉన్నారు. మీరుకూడా గమనించే ఉంటారు. మీ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న మంత్రులు ఈ రాష్ట్రానికి వచ్చి జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి కితాబులు ఇవ్వటం చూస్తూనే ఉన్నాము. ఈ మధ్యకాలంలో మధ్యప్రదేశ్ రాష్ట్ర మంత్రిగారు ఒకరు వచ్చి ధవళేశ్వరం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరిలలో జరుగుతున్న

ఇరిగేషన్ పనులుచేసి చక్కగా జరుగుతున్నాయని కితాబు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేసుకోవాలి. మంచిని మంచిగా చెప్పండి, లోపాన్ని లోపంగా చెప్పండి. లోపం ఏదైనా ఉంటే దానిని సరిచేసుకోవచ్చు. వన సంరక్షణ సమితుల క్రింద దాదాపు 15 లక్షల హెక్టార్ల భూములు ఉన్నాయి. వన సంరక్షణ సమితుల ద్వారా ఎన్నో కార్యక్రమాలు తీసుకోవడం జరుగుతోంది. భారతదేశంలోనే ఎక్కువగా మన రాష్ట్రంలో ఈ వన సంరక్షణ సమితులు పనిచేస్తున్నాయనే విషయం మనందరం గుర్తించుకోవాలి. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ క్రింద 15, 20 మందిని గ్రూపుగా చేసి ఒక్కొక్క గ్రూపుకు రూ. 2000 ఇస్తున్నాము. అటువంటివి సుమారు 40,000 ఉన్నాయంటే ప్రభుత్వం ఏవిధంగా ఈ కార్యక్రమాలు తీసుకుంటుందో ఒక్కసారి గమనించాలి. పరిశ్రమలను ఆకర్షించటంలో ఒక్కప్పుడు మన రాష్ట్రం 25వ స్థానంలో ఉండేది. అటువంటి మనం ఈ రోజు ద్వితీయ స్థానానికి వచ్చామంటే ప్రభుత్వం యొక్క, ముఖ్యంగా ముఖ్యమంత్రిగారి చేసిన సేవవల్ల మాత్రమే రెండవ స్థానానికి వచ్చామని మనవిచేస్తున్నాను. భారతదేశంలో సమగ్రంగా అన్ని రంగాలలో ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగుతుందనే విషయాన్ని మనం గుర్తించుకోవాలి. అందుకు మనందరం కూడా మనకు చేతనైనంత చేయూత అందచేయాలి. కేంద్రంలో ఉన్న వారందరూ కూడా మనకు చేయూత అందిస్తున్నారు. నేషనల్ ఫ్రంట్ గవర్నమెంట్‌గాని, బి.జె.పి. గవర్నమెంట్ గాని రాష్ట్రానికి అవసరమైన ప్రాజెక్ట్‌లను క్లియరెన్స్ ఇస్తూనే ఉంది. ముఖ్యమంత్రిగారు క్లియరెన్స్ తెచ్చుకుంటూనే ఉన్నారు. వారికి ఉన్న పలుకుబడిని ఉపయోగించి క్లియరెన్స్ తెస్తున్నారు. ఈ రాష్ట్ర ప్రగతిని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రిగారు సామాన్య అధికార వర్గానికైనా సరే వెళ్ళి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్ట్ క్లియరెన్స్ తెచ్చుకోవటానికి ఏవిధంగా కష్టపడుతున్నారో ఒకసారి గమనంలోకి తీసుకోవాలి. ఈ రోజు పవర్ విషయం ఆలోచిస్తే డిమాండ్ పెరుగుతుందిగాని ఉత్పత్తి తగినంత లేదు. గతంలో జరిగిన లోపాలవల్లనైతే గాని, మరొకదానివల్లనైతేగాని సరైన అవకాశాలు మనకు రాలేదు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఈనాడు 1695 మెగావాట్ల పవర్ జనరేషన్ కెపాసిటీని మనం సాధించగలిగాము. ఎడిషనల్‌గా మనం దీనిని యాడ్ చేసుకోగలిగాము. పి.ఎల్.ఎఫ్.లో 12 శాతం పెరుగుదల సాధించగలిగాము. మొత్తం భారతదేశంలోనే హాయ్యస్ట్ పి.ఎల్.ఎఫ్.తో మనం ఉత్పత్తి పెంచుకోగలుగుతున్నాము. గతంలో సుమారు ఒక లక్షా అరవై తొమ్మిది వేలు అనాథర్నేడ్ కనక్షన్స్ ఉన్నాయి. వాటన్నింటినీ ఈ తెలుగుదేశం ప్రభుత్వం, చంద్రబాబునాయుడి నాయత్వంలో రెగ్యులరైజ్ చేసి వారందరికీ కూడా అగ్రికల్చరల్ కనక్షన్స్ ఇచ్చిన విషయాన్ని గమనంలో ఉంచుకోవాలి. ఎలక్ట్రిసిటీ బోర్డ్‌లో జరుగుతున్న విద్యుత్ చౌర్యాన్ని అరికట్టి రూ. 273 కోట్ల ఆదాయం పెంచుకోవడం జరిగింది. సక్రమమైన అడ్మినిస్ట్రేటివ్ విధానాల ద్వారా మన ఆదాయానికి పడుతున్న గండ్లను గుర్తించి ఈనాడు మనం ఆదాయం పెంచుకోవటం జరిగింది. 1994-95 లో ఉన్న రూ. 8786.36 కోట్ల రెవిన్యూ రిసీట్లను 1999-2000 సంవత్సరానికి 18593.28 కోట్లకు ఈనాడు మనం పెంచుకోగలిగాము. సరైన పంథాలో మనం ఇప్పుడు ముందుకు వెళుతున్నాము, సరైన విధానాలద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగలుగుతున్నాము. రాష్ట్ర ప్రగతి కొరకు తీసుకుంటున్న కార్యక్రమాలకు అందరూ చేయూత అందించండి. రాబోయే విజన్ 2020 కు మనం అందరం ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. విజన్ 2020 పై దురదృష్టవశాత్తు సరిగా చర్చ

జరగలేదు· అనేక రంగాలలో అభివృద్ధికొరకు తీసుకుంటున్న ఈ పథకాల గురించి మనం మరొక్కసారి చర్చించి మన అమూల్యమైన సూచనలు ఇవ్వగలిగితే బాగుంటుంది· దాని మీద మరలా ఈ సభలో సుదీర్ఘమైన చర్చ జరిపి దానిని ఇంకా మెరుగులు దిద్దే విధంగా ఈ రాష్ట్ర ప్రగతికి సూచనలు చేస్తే బాగుంటుంది· ప్రణాళికా రచన అనేది చాలా ప్రముఖ పాత్ర వహిస్తుంది· ఉదాహరణకు ఎప్పుడైనా నగరాలలో చెత్తాచెదారం పేరుకుపోవటానికి కారణం సరైన ప్రణాళిక ముందుగానే వేసుకోలేక పోవటమే కారణం· అదేవిధంగా రాష్ట్ర ప్రగతికి కూడా అవరోధాలు ఏర్పడకుండా ముందుగానే ఆలోచించి మంచి ప్రణాళిక తయారుచేసుకున్నప్పుడే రాష్ట్రం సక్రమమైన పంథాలో ముందుకు సాగుతుందనే విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి· ప్రభుత్వం మీద రకరకాల ఆరోపణలు చేసేవారికి విజ్ఞప్తి చేస్తున్నాను· మీరు గురివింద గింజ సామెతలాగా ఉండవద్దు అని మనవిచేస్తున్నాను· గతంలో భారతదేశంలో, ఈ రాష్ట్రంలో జరిగిన కుంభకోణాలు, అవినీతి, అక్రమాలు అప్పుడే ప్రజలు మరచిపోయారని మీరనుకుంటే అది చాలా పొరపాటు· ప్రజలు కూడా తెలివిమీరారు, ప్రజలలో విద్యావంతుల శాతం పెరిగిపోయింది· వారు కూడా బాగానే ఆలోచిస్తున్నారు· విజ్ఞులైన వారినే వారు ఎన్నుకోగలరు· దయచేసి మీరు కూడా ఆలోచించండి· రాష్ట్రం ప్రగతి సాధించాలంటే, ఆర్థిక ప్రగతి ద్వారా పేదరికం పోవాలంటే కొన్ని మౌళికమైన మార్పులు తప్పనిసరి· దానికి అనుగుణంగా మనం మారాల్సిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను· ఎక్కడో జరిగే కొన్ని సంఘటనలు చూపి అన్నిచోట్లా అదేవిధంగా అవుతుందనటం సరికాదు· చైనా మనకు ఆదర్శం· భారతదేశానికి చైనాకు పోల్చినప్పుడు 1960 లో చైనా జి·డి·పి· కేవలం 75 డాలర్స్‌గా ఉండేది· అప్పుడు ఇండియా జి·డి·పి· రూ· 135 డాలర్స్‌గా ఉండేది· 1995లో చూస్తే చైనా జి·డి·పి· 481 డాలర్స్‌కాగా భారతదేశం కేవలం 135 డాలర్స్‌నుండి 425 డాలర్స్‌కు మాత్రమే పెంచుకోగలిగింది· అంటే వివిధంగా అదేశం అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవాలి· చైనాలో ఈరోజు జరుగుతున్న మార్పులను మీరుగులు చూస్తున్నారు· డబ్ల్యు·టి·ఓ·లో ప్రవేశానికి చైనా ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నది· వారు కూడా ఈరోజు వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్‌లో భాగస్వాములు అవుతున్నారనే విషయాన్ని మరచిపోవద్దు·

(శ్రీ కరణం రామచంద్రరావు అధ్యక్ష స్థానంలో వున్నారు)

5·40 సా· ఈరోజు ఆ దేశంలో వస్తున్న మార్పులు ఈ దేశంలో కూడా వస్తున్నాయి· ఎందుకంటే జనాభా దృష్ట్యా చైనా భారతదేశాలకు సామ్యం వుంది· చిన్న చిన్న యురోపియన్ దేశాలతోనే, ఇతర చిన్న చిన్న దేశాలతోనో మనం పోల్చుకోనక్కరలేదు· అత్యధిక జనాభా కలిగిన దేశాల యొక్క విధానాలతో పోల్చినప్పుడు చైనా దేశం మనకు ఆదర్శంగా ఉందన్నప్పుడు చైనాలో జరుగుతున్న కార్యక్రమాలను ఇక్కడ కూడా తీసుకుంటే వామపక్ష సోదరులు ఎందుకు వ్యతిరేకిస్తున్నారో ఒకసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను· ఈ రాష్ట్రానికి ఏ విధంగా నిధులు వచ్చాయో మీకు తెలుసు· జోతిబసుగారు లాబీయింగ్ చేయనందువల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది కాబట్టి తాము కూడా లాబీయింగ్ చేసుకుని తమ రాష్ట్రానికి నిధులు తెచ్చుకోవాలని ఆంధ్రప్రదేశ్ పంథాలో వారుకూడా ఆలోచిస్తున్న విషయాన్ని దయచేసి గుర్తించవలసిందిగా మనవిచేస్తున్నాను· ఈరోజు

ముఖ్యమంత్రిగారు తీసుకునే చొరవవల్ల ప్రపంచంలోని అనేకమంది రాయబారులు ఇక్కడకు వచ్చి సమావేశాలు ఏర్పాటుచేసి ఈ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి సరియైన అవకాశాలున్నాయి, అనువైన పరిస్థితులున్నాయి కాబట్టి ఇక్కడ పెట్టుబడులు పెట్టడంలో దృష్టి సారించాలని వారు అనే దేశాలకు విజ్ఞప్తి చేయడం, దాని పర్యవసానంగా అనేక బిల్లులు ఈ రాష్ట్రానికి వచ్చి ఇక్కడ పెట్టుబడులు పెట్టడానికి, మౌలిక సదుపాయాలకు వారు ముందు ఇవ్వడానికి కూడా ముందుకు వస్తున్న విషయాన్ని గమనంలోకి తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం పేద ప్రజల పంక్షేమానికి అహర్నిశలు శ్రీ వందమూరి తారకరామారావుగారు ఏ విధంగా కష్టపడి కృషిచేశారో అదే పంథాలో భగీరథప్రయత్నం ద్వారా ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువోవడం కోసం శ్రీ చంద్రబాబునాయుడుగారు తీసుకున్న కార్యక్రమాలకు యావన్మంది మద్దతు ఇవ్వవలసిందిగా నేను మనవిచేస్తున్నాను. రాజకీయాలు బయట మాట్లాడుకుందాం. కాని రాష్ట్ర ప్రగతి విషయానికి వచ్చినప్పుడు అందరూ చేయి చేయి కలిపి ముందుకు సాగుదాం. కొన్ని రాష్ట్రాలలోని వారు వారి రాష్ట్ర అభివృద్ధికి ఏవిధంగా సమైక్యంగా కృషిచేసి ప్రాజెక్టులు సాధించుకుంటున్నారో అదే పంథాలో మన రాష్ట్ర ప్రగతి కోసం, ప్రాజెక్టుల సాధనకోసం కలిసికట్టుగా ముందుకు పోదామని మీద్వారా మనవిచేస్తూ, "ఒట్టి మాటలు కట్టిపెట్టి గట్టి మేల్ తలపెట్టవోయ్" అన్న గురజాడ వారి సూక్తిని ఆధారంగా పేసుకొని ఈరోజు ముఖ్యమంత్రిగారు చేస్తున్న కృషికి మనందరం బాసటగా నిలిచి ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోదామని మీద్వారా విజ్ఞప్తి చేస్తూ, నాకు ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ, ఈ అప్రాప్రియేషన్ బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

(అంతరాయం)

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:– అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్లు మీగ ఒక్కొక్క పార్టీకి ఎంత సమయం ఇవ్వాలనేది ఉదయం చెప్పారు. చెన్నయ్ తెంకబరెడ్డిగారు ఒక గంట 40 నిమిషాలు మాట్లాడారు. ఆ ప్రిపోర్షన్‌లో తీసుకుంటే మిగతా సభ్యులకు ఎంత సమయం రావాలి? ఇంకా వెండింగ్ అప్ ఉంది. ఇప్పుడు జనార్దన్‌రెడ్డిగారు ఇవ్వబోయేది వెండింగ్ అప్ స్పీచా లేక వారి పార్టీ వారు ఇంకొకరు వెండింగ్ అప్ స్పీచ్ ఇస్తారా? మేము ఎంతవరకు కూర్చోవాలి?

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి:– సార్, వెండింగ్ అప్ సురేష్‌రెడ్డిగారు చేస్తారు. సార్, ఉదయం పార్టీ డెసిషన్ పవర్ ప్రాజెక్టులు గురించి, మినీ పవర్ ప్రాజెక్టుల గురించి మేము 'అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చినప్పుడు వాటిని డిస్‌ఎలో చేస్తూ మాకు అవకాశమిస్తానని స్పీకర్‌గారు చెప్పడం జరిగింది. నేను ఆ పార్టిడెసిషన్ పవర్ ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్నాను. వెండింగ్ అప్ సురేష్‌రెడ్డిగారు చేస్తారు.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:– సార్, మాకు మీవైపునుండి క్లియరెన్స్ ఒక రూలింగ్ కావాలి. ఒక్కొక్క పార్టీకి ఎంత టైం ఇస్తారు సార్? ఉదయం 11.25 కు వెంకటరెడ్డిగారు ప్రారంభించి మ. 1.05 వరకు ముగించారు. అంటే ఒక గంట 40 నిమిషాలు మాట్లాడారు. సి.పి.ఐ. వారు 40 నిమిషాలు, సి.పి.ఎం. వారు 36 నిమిషాలు, బాల్‌రెడ్డిగారు 30 నిమిషాలు, అమానుల్లాఖాన్‌గారు 30 నిమిషాలు, లక్ష్మీపార్వతిగారు 30 నిమిషాలు, అసదుద్దీన్‌గారు 32 నిమిషాలు, రెహమాన్‌గారు 30 నిమిషాలు, బుచ్చయ్యచౌదరిగారు 32 నిమిషాలు మాట్లాడారు. ఆ ప్రపోర్షనేట్‌లో తీసుకుంటే మూడు రోజులు కావాలి ఈ డిబేట్ పూర్తి కావడానికి.

(అంతరాయం)

తమరు దయచేసి మా రెస్క్యూకు రావాలి సార్. మా సభ్యులు కూడా మాట్లాడడానికి వెనక్కిపోరు. బాధ్యతాయుతంగా మాట్లాడేవారు తక్కువ మందే మాట్లాడతారు. బాధ్యతా రహితంగా ఏది పడితే అది మాట్లాడమంటే గంటల తరబడి కూర్చోడానికి మేము కూడా సిద్ధంగా ఉన్నాం. మీకు క్లియర్‌గా రూలింగ్ ఇవ్వండి. టైం ఫిక్స్ చేశారు. Beyond this limit we will prepare for a debate. దానిమీద మీరు రూలింగ్ ఇస్తేనే ఇతరులకు మైకు ఇవ్వండి.

(అంతరాయం)

సార్, అప్రాప్రియేషన్ బిల్లుకి సంబంధించి రూల్స్‌లో టైం గురించి క్లియర్‌గా ఉన్నాయి. ఒక పార్టీ ఎంత టైం తీసుకోవాలనేది మీరు నిర్ణయించారు. ఒక గంట 40 నిమిషాలు వారు మాట్లాడారు. ఇంకా ఎంతసేపు వారి స్పీచ్ వినాలి? దానిన్నైనా నిర్ణయించండి. మేమూ ప్రిపేర్ అవుతాము.

శ్రీ పి. అశోకగజపతిరాజు:– అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్లు విషయానికి వచ్చే సరికి....

(అంతరాయం)

అధ్యక్షా, రాజ్యాంగంలో మనపై కొన్ని బాధ్యతలు కూడా వున్నాయి. అప్రాప్రియేషన్ బిల్లు ఈరోజే పాస్ కావాలి. గవర్నర్‌గారి దగ్గరకు వెళ్ళాలి. ఇవన్నీ జరగాలి. అది ఒక పద్ధతి. రెండవది ఏమంటే పార్లమెంటరీ ప్రాక్టీసెస్ ప్రకారంగానే the time is allotted according to the strength of the political parties. They cna take hundred speakers or can take one speaker. There is no problem with that. For peaceful functioning of this august House. కొందరు అన్‌డెమొక్రాటిక్‌గా వెళ్ళినా మా పార్టీ వారందరూ ఎగ్జాస్ట్ అయిపోయి ఇబ్బంది పడిపోయి కూర్చుంటున్నారు. That does not mean that there are no parliamentary practices. That does not mean that this House should not have civilised debate in a particular fashion. ఏదో 80 పర్‌సెంట్ త్యాగం చేయమంటే చేస్తారు కాని 100 పర్‌సెంట్ శాతం త్యాగం

చేయమంటే ఎలా? మినిస్టర్ రిప్లయ్ కూడా అక్కరలేదని తిట్టేసి పోతామంటే అది భవ్యమా? న్యాయమా? ఇది ఏ పార్లమెంటరీ వ్యవస్థలో ఉంది అధ్యక్షా.

(అంతరాయం)

అధ్యక్షా, ఎవరైనా కాస్తయినా ఈ వ్యవస్థకు గౌరవం ఇవ్వాలి· నా మొహం చూసి గౌరవించనక్కరలేదు కాని వ్యవస్థకు గౌరవమివ్వాలి· ఇలా ఇవ్వాలంటే let Suresh Reddy wind up. We have no objection. He is a senior parliamentarian and I am sure he can also confine to parliamentary practices. అవన్నీ చదివి వినిపించాను· అప్రాప్రియేషన్ బిల్లులో ఇంకొకటి ఉంది· ట్వెంటీ ఎలా వినియోగించుకోవాలి, ఏమేమి మాట్లాడాలి· ఏమేమి మాట్లాడడానికి రూల్స్ నిరాకరిస్తాయి అనేది చదివి వినిపించాను· అయితే పార్లమెంటరీ వ్యవస్థాపకుడంటే నమ్మకం లేని వారు దానిని పూర్తిగా ఉల్లంఘించడం న్యాయమా? దయచేసి ఆలోచించాలని మీద్వారా గౌరవ సభకు మనవిచేస్తున్నాను·

శ్రీ కన్నా లక్ష్మినారాయణ:– అధ్యక్షా, ఈరోజు ఉదయం షార్ట్ డ్యురేషన్ ప్రాజెక్ట్స్ మీద అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చినప్పుడు స్పీకర్‌గారు మీరు అప్రాప్రియేషన్ బిల్లు వచ్చినప్పుడు ఎంతమంది, ఎంత సేపయినా మాట్లాడండి, మాకు అభ్యంతరం లేదు, ఇప్పుడు మాత్రం అలా చేయనని చెప్పారు· పైగా మా పార్టీకి నలుగురికి అవకాశం ఇస్తానని కూడా చెప్పారు·

శ్రీ పి· అశోకగజపతిరాజు:– అధ్యక్షా, ఎంతసేపైనా, ఎంత మందైనా మాట్లాడతామని చెప్పడం న్యాయమా? పోనీలే మనం స్పీకర్‌గారికి రిక్వెస్ట్ చేస్తాము·

శ్రీ కన్నా లక్ష్మినారాయణ:– లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్‌గారు ట్వెంటీ పేరు మీద, రూల్స్ పేరు మీద ఈ అసెంబ్లీ టైమ్ అంతా అయిపోయే వేస్ట్ చేస్తున్నారు సార్·

(అంతరాయం)

Sri P. Ashok Gajapathi Raju:– Let them decide as to who will wind up the debate on Appropriation Bill. Either Suresh Reddy or P. Janardhan Reddy, we have no objection for either of them.

(అంతరాయం)

అధ్యక్షా, సాయంత్రం 6·00 గంటలకు రిప్లయ్ స్టార్ట్ కావాలని స్పీకర్‌గారు ఉదయం అనౌన్స్ చేశారు·

5·50 సా· శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ అప్రాప్రియేషన్ బిల్లుపై చర్చను యినీషియేట్ చేస్తూ గాదె వెంకటరెడ్డిగారు మాట్లాడడం జరిగింది· అశోకగజపతి రాజుగారు సీన్ ఆఫ్ సోప్‌లో కాగ్ రిపోర్ట్ పెట్టడం జరిగింది· అందులో మన రాష్ట్ర ఆర్థిక

పరిస్థితి గురించి వివిధంగా ఓవర్ డ్రాఫ్ట్‌లో ఉన్నారో, అదేవిధంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు లోన్సు పే చేసే విషయంలో 1995-96 లో అయిదుసార్లు, 1996-97లో ఆరుసార్లు, 1997-98 లో 7సార్లు పోస్ట్‌పోన్ చేయడం జరిగిందని చెప్పారు- ఈ స్కెచ్‌లన్ ఫండ్ అంటే తుఫాను బాధితులకు వసూలు చేసిన డబ్బులు, అదేవిధంగా సెంట్రల్ గవర్నమెంట్ డబ్బులకు సంబంధించి రూ- 470 కోట్లకు కలెక్టర్లు లెక్కలు చెప్పలేదని ఇందులో ఉంది- ముఖ్యమంత్రిగారు, తరువాత అగ్రికల్చర్ మినిస్టర్‌గారు సింగపూర్, మలేషియా వెళ్లినప్పుడు, అదేవిధంగా అప్పటి అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ప్రస్తు చేఫ్ సెక్రటరీ అవందరావు వెళ్లినప్పుడు రెండు లక్షల రూపాయలు ఎక్కువగా డి-ఎ- క్రింద తీసుకోవడం జరిగిందని పేపర్లలో వచ్చింది, దానికి ఏమి స్టేట్‌మెంట్ యిస్తారో చూద్దాం, స్టేట్‌మెంట్ ఇవ్వాలని కోరుతున్నాము-

మన దగ్గర బయట వేలాది మంది పోలీసు కానిస్టేబుల్స్ ఉన్నారు, మనం (ఎం-ఎల్-ఎ-లు) ఇక్కడ ఉన్నాం, వాళ్లు మనకంటే ఒకటి, రెండు గంటలు ముందు ఇక్కడకు వస్తారు, వెళ్లేటప్పుడు రెండు, మూడు గంటలు మనకంటె వెనుక వెళతారు, వారికి ఇంతవరకు డి-ఎ- ఇవ్వలేదు, వాళ్లకు తొందరగా డి-ఎ- ఇచ్చే విధంగా చూడాలని కోరుతున్నాను-

1995-97 లో 31 మినీ పవర్ ప్రాజెక్టులకు లైసెన్సులు యివ్వడం జరిగింది, అందులో 13 రద్దు చేయడం జరిగింది- మినీ పవర్ ప్రాజెక్టుల గురించి అడిగితే, మీకు కూడా కావాలంటే యిస్తామని అదోరకంగా మాట్లాడడం జరిగింది- ఈరోజు రాష్ట్రంలో ఎలక్ట్రిసిటీ పరిస్థితి వివిధంగా ఉందో చెప్పనవసరం లేదు, యిదివరకే అనేకసార్లు చర్చించడం జరిగింది- కాంగ్రెసు గవర్నమెంటు ఉన్నప్పుడు అయిదు లక్షల పంపుసెట్లకు కనెక్షన్స్ ఇవ్వడం జరిగింది, ఈరోజు మీరు కేవలం 55 వేల కనెక్షన్లు ఇచ్చి ఏదో పెద్ద ఘనకార్యం చేశామని చెప్పుకుంటున్నారు, అపుడు మేము సబ్‌స్టేషన్లను, ట్రాన్స్‌ఫార్మర్స్‌ను ఎక్కువగా ఇచ్చాం, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత చేసిందేమంటే, విజయ్ ఎలక్ట్రికల్స్ వర్క్ ఉండే సింగిల్, త్రీ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్స్‌ను కొనుగోలు చేయడం జరిగింది- జి-బి-ఆర్- పవర్ ప్లాంటు అమ్మని బసిరెడ్డి అనే వ్యక్తికి చెందినది- ఇతను ఆర్-వి-కె- పవర్ ప్రాజెక్ట్ వాళ్లకు అమ్మాడు, హైదరాబాదు వాటర్ వర్క్స్ వారు వీళ్ల దగ్గరనుంచి పవర్ కొంటామని అడ్వర్టయిజ్‌మెంట్ ఇచ్చారు, ఎవర్నైనా మినీ పవర్ ప్లాంట్స్‌లో గ్యాస్ ఆధారంగా పవర్‌ను మాన్యుఫ్యాక్చర్ చేసినట్లయితే, దాన్ని కేవలం ఎలక్ట్రిసిటీ బోర్డు ద్వారానే అమ్మాలి, డైరెక్ట్‌గా అమ్మడానికి వీలులేదని జి-ఓ-నెం- 15, తేదీ 9-3-98 ఉంది- 11 పవర్ ప్రాజెక్టులు అవిధంగా అమ్మడం జరుగుతోంది- అయితే జి-ఓ- ఉండగానే, గవర్నమెంటు వాళ్లే జి-ఓ-ను కాదని, దాన్ని ఉల్లంఘించి వాటర్‌వర్క్స్‌వారు ఈ విధంగా జి-బి-ఆర్- వాళ్లనుంచి పవర్ కొంటామంటే అది ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను- గ్యాస్ ఆధారంగా తయారు అయ్యే పవర్‌ను ఎలక్ట్రిసిటీ బోర్డు ద్వారానే అమ్మాలని జి-ఓ- ఉన్నప్పుడు ఎందుకు ఈ విధంగా హైదరాబాద్ వాటర్ వర్క్స్‌వారు కొంటున్నారు, ఎలక్ట్రిసిటీ బోర్డు వాళ్లు ఎందుకు తీసుకోవడం లేదు? ఎలక్ట్రిసిటీ బోర్డు దివాలా తీసిందని

రీస్ట్రక్చర్ చేయడం జరిగింది. 12 వందల నుంచి 16 వందల కోట్ల మేరకు సబ్సిడీ రూపేణా రైతులకు కరెంటు సప్లై చేస్తున్నారు. ఆ డబ్బు ప్రతి సంవత్సరం చెల్లించినట్లయితే ఎలక్ట్రిసిటీ బోర్డుకు నష్టం వచ్చేది కాదు. ఎలక్ట్రిసిటీ బోర్డుకు సంబంధించి వరల్డ్ బ్యాంక్‌తో చేసుకున్న అగ్రిమెంటు యొక్క లీగల్ డాక్యుమెంట్‌ను బయటపెట్టలేదు. ఆర్.టి.సి.ను, సింగరేణి కాలరీస్‌ను ప్రైవేటైజ్ చేయాలని అనుకుంటున్నారు. పవర్ మినిస్టర్‌గారు ఉన్నారో లేదో తెలియదు, ఉన్న మంత్రులు నోట్ చేసుకుని, జి.ఓ. ఉండగా, ప్రైవేటు పవర్ ప్రాజెక్టు వాళ్లు ఏ విధంగా నేరుగా, ఎలక్ట్రిసిటీ బోర్డు ద్వారా కాకుండా, సప్లై చేస్తున్నారో తెలుసుకొని చెప్పండి. ఈరోజు పవర్ లేక 53 వేల మిలియన్ యూనిట్లను రూ. 2.50 పైసలకు ఒక యూనిట్ ప్రకారం కొనుగోలు చేయడం జరుగుతోంది, సుమారు 90 వేల మిలియన్ యూనిట్లను మనం పొడక్షన్ చేయడం జరుగుతోంది. ఈ షార్ట్ ఫెస్టేషన్ పవర్ ప్రాజెక్టులంటే, షార్ట్ పీరియడ్‌లో 18 మాసాల్లో అవి పూర్తి కావాలి, మూడు, నాలుగు సంవత్సరాలైనా పూర్తి కాకపోతే మీరు ఎందుకు ఆ విషయంలో లేనియెంట్‌గా ఉన్నారు? వాళ్లతో మీకు లాలూచీ ఉందా? లేక కోట్ల రూపాయలు ముడుపుల రూపంలో ముడుతున్నాయా? ఈ రోజు హిందూజా, బి.పి.ఎల్. కంపెనీలు ఉన్నాయి, కృష్ణపట్నం థర్మల్ పవర్ ప్రాజెక్టును క్యాన్సిల్ చేస్తామని ముఖ్య మంత్రిగారు అన్నారు, క్యాన్సిల్ చేయలేదు, ఆర్డర్స్ యిచ్చారు, పనులు మొదలుపెట్టారు. హిందూజా, యితర కంపెనీల వారు రెండింతలు రేట్లు పెంచారు. ఏ కంపెనీలు అయినా కమ్యూనికేషన్స్ ప్రజలు, వారికి తెలియకుండా పవర్ ప్రాజెక్ట్ అగ్రిమెంట్లు ఏవిధంగా చేస్తారు? బిల్లు వేసినా, టారిఫ్ పెంచిన వాళ్లే సై చేయాలి, అటువంటప్పుడు వాళ్లకు తెలియకుండా ఎందుకు ఆ విధంగా చేస్తున్నారు? పి.పి.ఎ.లను ఎందుకు ప్రజల ముందు పెట్టడం లేదు?

ఏలేరు స్కాముకు సంబంధించి కొంతమంది అవినీతి అధికారులున్నారు, సుఖేందర్ రెడ్డి అనే ఒక ఉద్యోగిని సస్పెండ్ చేశారు, మరో ముగ్గురు అధికారులను సస్పెండ్ చేయాలని చెప్పినా ఎందుకు చేయలేదు? సుఖేందర్‌రెడ్డి మిడిల్ ఆఫీసర్, ఆయన మీద యాక్షన్ తీసుకున్నారు, మిగతా వాళ్లెన పి.కె. అగర్వాల్, ప్రిన్సిపల్ సెక్రటరీ (ఇరిగేషన్), కోసల్‌రాం, దివాన్‌లు కూడా ఉన్నారు, వీళ్ల మీద యాక్షన్ తీసుకోమని హైకోర్టు అడిగినా ఎందుకు యాక్షన్ తీసుకోలేదు? కరప్ట్ ఆఫీసర్స్‌ను ఎందుకు వెనకేసుకొస్తున్నారు? పి.సి.సి. కొండలో హౌస్‌సైట్స్‌కు సంబంధించి రూ. 90 లక్షలు రిలీజ్ చేయడం జరిగింది. సుప్రీంకోర్టులో ఎస్.ఎల్.పి. పెండింగ్‌లో ఉండగానే అక్కడ ఉన్న సోషల్ వెల్ఫేర్ కమీషనర్ అమౌంటును రిలీజ్ చేయడం జరిగింది. జడ్జిగారు ఆయనను అరెస్ట్ చేయమని చెప్పినా, అరెస్టు చేయలేదు, అరెస్ట్ కాకుండా అతను కోర్టునుంచి యాంటిసిపేటరీ బెయిల్ తెచ్చుకున్నారు. ఇటువంటి వ్యక్తిని సస్పెండ్ చేస్తామని చెప్పి, ముఖ్యమంత్రిగారు ఎందుకు సస్పెండు చేయలేదు? ఎందుకు అవినీతి అధికారులను వెనకేసుకొస్తున్నారు? మెన్స్ డైరెక్టర్ టి.వి. చౌదరిని సస్పెండు చేయాలని ఎ.సి.బి. రిపోర్టు ఉన్నా, అతన్ని కూడా సస్పెండు చేయలేదు. ఛీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ ముఖర్జీ మీద ఎ.సి.బి. ఛార్జెస్ ఉన్నాయి, అతన్ని సస్పెండు చేయాలని చెప్పినా, చేయలేదు, ఎందుకు ఇటువంటి కరప్షన్

అఫీసర్లను పెట్టుకున్నారు? ఈ కరప్షన్ అఫీసర్లను ఎందుకు వెనకేసుకొస్తున్నారు? లాభాలు ఉండబట్టే, వాళ్లతో సంబంధాలు ఉండబట్టే ఈ విధంగా చేస్తున్నారు వీళ్లు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ కరప్షన్ అఫీసర్లను సస్పెండ్ చేయాలని కోరుతున్నాను.

ఈరోజు రాష్ట్రంలోని శాంతిభద్రతల విషయం చెప్పనవసరం లేదు. మొన్న ఒక ఇన్సిడెంటు జరిగింది, పీటర్ సుబ్బయ్య కాంగ్రెస్ పార్టీ వాడని అన్నారు. ఏ పార్టీకి చెందినా, అటువంటి వాళ్లమీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నిన్న రాష్ట్ర హోం మినిస్టర్‌గారు ఏమి చెప్పారంటే, ఈ చిన్నపిల్లల దత్తత చట్టం 1990 లో వచ్చిందని చెప్పారు, చట్టం గురించి తెలుసుకోమని హోం మినిస్టర్‌గారికి చెప్పండి సార్. దానికి సంబంధించిన కాపీని మీకు కూడా పంపిస్తున్నాను, 1890 లో ఈ చట్టం అయింది. Submission of applications to the competent courts for declaration of foreigners as a guardian of Indian Children under the Guardian and Ward Act, 1890. ఈ చట్టం 1890 లో అయింది. గుడ్ సమేరిటన్ ఎవాంజిలికల్ వెల్ఫేర్ అసోసియేషన్ వాళ్లు 27.1.98 నాడు సెంట్రల్ గవర్నమెంట్‌కు అప్లికేషన్ పెట్టుకున్నారు. వారికి 27.1.98 నుంచి 26.1.99 వరకు పర్మిషన్ 6.00 సా. ఇవ్వడం జరిగింది. వారు అప్లికేషన్ పెట్టుకున్న తరువాత ఒక సంవత్సరానికి సెంట్రల్ గవర్నమెంట్ పర్మిషన్ ఇస్తే తదనంతరం మన స్టేట్ గవర్నమెంట్ కూడా ఒక జి.ఓ. ఇవ్వటం జరిగింది. కావాలంటే ఆ జి.ఓ. మీకు చదివి వినిపిస్తాను. జి.ఓ. నెం. 187ను తేదీ 14.5.98నాడు ఇవ్వటం జరిగింది. ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ వారు గుడ్ సమరిటన్ ఇవాంజలికల్ అండ్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారినుద్దేశించి ఈ జి.ఓ. ఇవ్వటం జరిగింది.

శ్రీ పి. అశోకగజపతిరాజు:– స్పీకర్‌గారు మొన్ననే హౌస్‌లో బహిరంగంగా ప్రకటించారు. ఆరు గంటలకు రిపోర్ట్ కావాలని వారు చెప్పిన విషయాన్ని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీపి. జనార్ధన్‌రెడ్డి:– డైరెక్టర్, గుడ్ సమరిటన్ ఇవాంజలికల్ అండ్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్, సత్యవేడు, చిత్తూరు డిస్ట్రిక్ట్ వారు 30.1.98 న రాష్ట్ర ప్రభుత్వానికి ఒక అప్లికేషన్ పెట్టుకోవడం జరిగింది. The Director, J.W.D. wrote a letter B3.42/90, dt. 20.4.1998. This letter states that this is Government Order. In the reference first read above, the Director Good Samaritan Evangelical and Social Welfare Association, Sathyavedu, Chittoor District has requested for recognition of their institution as a fit Institution. As Fit Institution application was made to the Government, under the provisions of J.J. Act 1986. In the reference second read above, the Director, Juvenile Welfare Board and Correctional

Services, Hyderabad as reported that he had visited the Organisation and having been satisfied, he had recommended to the Government to recognise the above said Institution as a Fit Institution under the provision of Juvenile Justice Act, 1986 for the following purposes: To pick up the inmates who are abandoned in Government Hospitals; To allow the police to admit the abandoned children; And to take into custody of the children. The Government after careful examination of the proposal hereby recognise the Good Samaritan Evangelical and Social Welfare Association, Sathyavedu, Chittoor District as one of the Institutions under section 12(a) and under Section 13(1) for a period of one year subject to the renewal further based on their performance. The above said isntitution will take charge of the neglected Juvenile and bring them before the Juvenile Welfare Board. They shall maintain necessary register and records and prescribed from time to time and produce the same when when called for by the authorities competent. ఈ కాపీస్ గుడ్ సమరిటన్ ఇవాంజలికల్ అండ్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు ఇవ్వటం జరిగింది· చిత్తూరు జిల్లా కలెక్టర్‌కు, ఎస్·పి·, అబ్జర్వేషన్ హోం, చిత్తూరు డిస్ట్రిక్ట్‌కు, పి·ఎస్· టు మినిస్టర్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు, హోం డిపార్ట్‌మెంట్‌కు ఈ కాపీలను పంపటం జరిగింది· ఈ జీ·ఓ· ఇస్యూ చేసిన వారు చందనా ఖాన్, సెక్రటరీ టు గవర్నమెంట్· పీటర్ సుబ్బయ్యకు ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వటం జరిగింది· రుజువు కావాలంటే ఈ జీ·ఓ· ఉంది, ఆర్డర్ ఉంది, హోం డిపార్ట్‌మెంట్‌కు ఇన్ఫర్మేషన్ కూడా ఉంది· గవర్నమెంట్ డైరెక్టర్స్, మంత్రిగారు అరుణ కూడా దీనిని విజిట్ చేశారు· వీరందరికీ దీంట్లో అన్నీ తెలుసు· కావాలంటే జీ·ఓ·కాపీ కూడా పంపిస్తాను· కాంగ్రెస్ పార్టీ పేరు బయటకు తెచ్చి మా పార్టీకి చెడ్డపేరు తేవాలని చూస్తున్నారు· మాకు కాదు వారికన్నీ తెలుసు, హోం డిపార్ట్‌మెంట్‌కు అన్నీ తెలుసు, మినిస్టర్‌గారికి కూడా తెలుసు· అక్కడ పిల్లలు ఏమవుతున్నారో, డిపార్ట్‌మెంట్ ఏమి చేస్తుందో ఈ ప్రభుత్వం చూడకుంటే ఎట్లా? ఇంత అన్యాయం జరుగుతుంటే గవర్నమెంట్ ఏ విధంగా పర్మిషన్ ఇచ్చింది· 1980 యాక్ట్‌ని హోంమినిస్టర్‌గారు అంటున్నారు, కాదు ఇదీ 1890 యాక్ట్· కాంగ్రెస్ రోజుల్లో జరిగిందని వారు చిత్రీకరిస్తున్నారు· అప్పుడు తెలుగుదేశం పార్టీ గవర్నమెంట్ లేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని అంటున్నారు· 1998 లో సెంట్రల్ గవర్నమెంట్ మరలా రెన్యూ చేసి పర్మిషన్ ఇచ్చింది· 1998 లోనే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒక జీ·ఓ· ఇవ్వటం జరిగింది· హోం మినిస్టర్‌గారికి, మినిస్టర్‌గారికి ఇన్ఫర్మేషన్ తెలుసు· ఈ ఫైల్‌లో ముఖ్యమంత్రిగారి, గౌరవనీయులైన మంత్రిగారు అరుణ గారి సంతకం ఉంది· వాస్తవాలన్నీ బయటకు రావాలంటే మీరు సి·బి·ఐ· ఎంక్వయిరీ పెట్టండి· సి·బి·ఐ· ఎంక్వయిరీలో అయితే అందరూ బయటకు వస్తారు· అనవసరంగా కాంగ్రెస్ పార్టీపైన వేస్తున్నారు· రామకృష్ణగౌడ్ దొంగనోట్ల కుంభకోణాన్ని కాంగ్రెస్

పార్టీ బయటకు తెప్పించింది కాబట్టి దానికి సరిసమానంగా చేయాలని ఈ ఇస్యూ రెయిజ్ చేయటం జరిగింది. కాని సత్యం అనేది ఎప్పటికీ దాగదు, బయటకు వస్తుంది. అదేవిధంగా ఈ విషయంలో కూడా సత్యం బయటకు రావటం జరిగింది. కావున నేను చెప్పవచ్చేదేమంటే దీంట్లో ముఖ్యమంత్రిగారి బాధ్యత ఉంది, మినిస్టర్‌గారి బాధ్యత ఉంది. సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీతో ఏమీ తేలదు, సి.బి.ఐ. ఎంక్వయిరీ వేయాలి. దొంగనోట్ల కేసు విషయంలో ముఖ్యమంత్రిగారు ఏ విధంగా సి.బి.ఐ. ఎంక్వయిరీ వేయించారో అదేవిధంగా సి.బి.ఐ. ఎంక్వయిరీ వేయించాలి.

శ్రీ ఏ. మాధవరెడ్డి:– నేను నిన్న చాలా క్లియర్‌గా చెప్పాను. 1980 లో కారా పర్మిట్ కొరకు వ్యాశారు. 1991 లో కారా పర్మిషన్ వచ్చింది. పర్మిషన్ తీసుకున్న తర్వాత హోం డిపార్ట్‌మెంట్‌కు సంబంధం ఉండదు. మా వద్దకు ఫైల్ రాదు, మేము రికమెండ్ చేయము. నేను స్టేట్‌మెంట్‌లో క్లియర్‌గా చెప్పాను. నెల్లూరు జిల్లాలో జరిగిన ఒక కేసు విషయంలో సుబ్బయ్యపై సి.బి.సి.ఐ.డి.కి రికమండ్ చేసిన విషయం వాస్తవమే. కారాకు కూడా పర్మిషన్ ఇవ్వవద్దని మేము వ్యాశాము. వ్యాసినప్పటికీ పర్మిషన్ వచ్చింది. సుబ్బయ్య ఏ పార్టీకి చెందినవాడో మాకు తెలియదు. ఏ పార్టీ వాడైనా సరే చర్య తీసుకుంటాము. దీంట్లో హోం డిపార్ట్‌మెంట్‌కు సంబంధం లేదు. ఈ రోజు వారు పొరపాటు చేశారు కాబట్టి సి.బి.సి.ఐ.డి.కి ఇచ్చి ఎంక్వయిరీ చేయమని చెప్పాము. చట్టపరంగా యాక్షన్ తీసుకుంటాము. మంత్రి సంతకం, ముఖ్యమంత్రిగారి సంతకం లేదు. కారా పర్మిషన్ వల్లనే వారు ఈ కార్యక్రమాలు చేస్తున్నారు. సుబ్బయ్య కాంగ్రెస్ పార్టీ అని, వారే చేయ మంటున్నారని చెప్పలేదు. కాంగ్రెస్ గాని, ఏ పార్టీ గాని చర్యలు చట్టపరంగా తీసుకుంటాము. వాస్తవాలను ఎవరూ దాచలేరు, వాస్తవములన్నీ బయటకు వస్తాయి. అప్పుడు చట్టపరంగా చర్యలు తీసుకుంటాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, నేను నాలుగైదు సబ్మిక్షన్స్ రెయిజ్ చేశాను. పోలీస్ కానిస్టేబుల్స్‌కు డి.ఎ. పెరగలేదు. డి.ఎ. ఇవ్వాలని కోరుతున్నాను. మీని పవర్

ప్రాజెక్టులు, నేమరల్ గ్యాస్ ఉత్పత్తి కేంద్రాలు ఎలక్ట్రిసిటీ బోర్డుకే అమ్మాలి. షార్జా పవర్ ప్లాంట్ రేట్లు సమానంగా లేవు, డిఫరెంట్‌గా ఉన్నాయి. ఇందువల్ల ప్రజలపై భారం పడుతోంది. ప్రజలకు అన్యాయం జరుగుతోంది. కోట్లాది రూపాయలు ముడుపులు ముట్టినందువల్లనే ఈ విధంగా చేయడం జరిగింది. ఈ ప్రభుత్వం తాను చేయలనుకున్నది చేసి ఒక నాటకం ఆడింది. చాలా నాటకీయంగా హోం మినిస్టర్ వెళ్లి నాటక మాడారు. దీనిమీద సి.బి.ఐ. ఎంక్వయిరీ వేయవలసిందిగా మా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాము.

6.10 సా.

శ్రీ పి. అశోక గజపతిరాజు:– అధ్యక్షా, చాలామంది గౌరవ సభ్యులు అప్రాప్రియేషన్ బిల్‌పైన మాట్లాడారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– వైండింగ్ అప్ చేయడానికి అవకాశం ఇవ్వరా?

శ్రీ పి. అశోక గజపతిరాజు:– అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్ పై రిప్లయ్ ఇస్తున్నాను. తమరు చూద్దునే హౌస్‌కు చెప్పారు. ఏదైనా సందేహం వుంటే తరువాత క్లారిఫై చేస్తాను కదా సర్.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:– స్పీకర్ సర్ వారిని తరువాత మాట్లాడమనండి.

శ్రీ పి. అశోక గజపతిరాజు:– అధ్యక్షా, In the morning itself, the Hon'ble Speaker made an announcement in this august House that at 6'0 Clock sharp we are going for reply on the Appropriation Bill.

శ్రీ పి.అశోక్ గజపతిరాజు:- ఈయన మధ్యలో వేసి రెండు గంటలు మాట్లాడారు.

Sri P. Ashok Gajapathi Raju:- All political parties had spoken. The timings I have noted down. 1.40 mts. Sri Gade Venkata Reddy spoke. C.P.I. Members spoke about half-an-hour. C.P.M. Members spoke close to half-an-hour. Then Sri Bal Reddy, B.J.P. spoke for half-an-hour. Everybody spoke for half-an-hour. Only two members from my political party spoke. Both of them spoke close to half-an-hour - half-an-hour. Everybody has spoken. If you want I can tell you the timings also. Sri Gade Venkat Reddy spoke from 11.25 a.m. to 1.05 p.m. Everybody has spoken. Everybody has taken time. Nobody has dictated anything to anybody. In Parliamentary practices, according to the strength the time has to be distributed. More generously time is given to opposition. This is too much. We have to publish this Bill. It has to be passed. It has to be published. Everything has to happen today itself.

(Interruptions)

Sri P. Ashok Gajapathi Raju:- 10 Members have spoken. Out of them only two are from Ruling Party.

శ్రీ సిహెచ్- రాజేశ్వరరావు:- అధ్యక్ష్, సమయాన్ని పొడిగించమనేది ప్రభుత్వ గురించి గౌరవ శాసనసభా వ్యవహారాల మంత్రిగారు చెబుతున్నారు- ఇది ఊహించి చెబితే అయ్యేది కాదు-

శ్రీ పి- అశోకగజపతిరాజు:- మొదటి స్పీకర్‌గా ఎన్నుకోబడ్డారు- మీరు హౌస్‌లో వున్నారు, నేను కూడా వున్నాను-

శ్రీ సిహెచ్- రాజేశ్వరరావు:- ఎంత అరుపులు, కేకలు వేసినా, నిర్ణయం ఇవేళ చెబితే జరిగేది కాదు- నేను 10 నిముషాలు లోపల ముగిస్తాను-

Sri P. Ashok Gajapathi Raju:- Is this fair? There is some element of fairness in the whole thing. Is this fair?

Sri Ch. Rajeswara Rao:- What is fair? Everything is fair in the Assembly activity. Everything is fair in love and war and Assembly also.

Sri P. Ashok Gajapathi Raju:- No Sir. Assembly is neither love nor war.

శ్రీ సిహెచ్- రాజేశ్వరరావు:- మీరు ఎంత క్షమ యిచ్చినా మూల్యదాతను-

ఛైర్మన్:- 5 నిముషాల్లో ముగించండి-

Sri P. Ashok Gajapathi Raju:- Now Sri Ch. Rajeswwar Rao. Then Gaffoor and thereafter Sri Suresh Reddy. ఇవన్నీ పార్లమెంట్రీ అరున్నర లోపల చేయగలిగితే చేయండి- లేకపోతే మేము రిప్లయ్ మొదలుపెడతాను- Let us not make mockery of Parliamentary Democracy. What is this Sir?

శ్రీ గాది వెంకటరెడ్డి:- అధ్యక్ష్, ఒక పర్మిషన్- అప్రాప్రియేషన్ బిల్ మీద యినిషియేషన్ వుంటుంది- వైండింగ్ అప్ వుంటుంది- కొత్త పాయింటాయి ఏమీ కాదు- మొదట్లోనే స్పీకర్‌గారికి అడిగాము- ఆయన అంగీకరించారు- కాబట్టి మేము మనవిచేసేది ఏమంటే - అబోలిషన్ గ్రూప్ అవండి, మాకు ఇబ్బంది లేదు- మీరు విధి మార్చినా - But it is our right and prerogative to have winding up. You give us winding up Sir.

Sri P. Ashok Gajapathi Raju:- If you look at the timings, from 11-25 AM to 1-05 PM Sri Gade Venkat Reddy garu spoke. Sri K. Subba Raju spoke from 1-05 PM to 1-45 PM. Sri P. Ramayya spoke from 1-45 PM to 2-21 PM. Sri Bal Reddy spoke from 2-21 PM to 2-50 PM. Sri Amanulla Khan spoke from 2-50 to 3-35 PM. Smt. Lakshmi Parvathi spoke from 3-35 PM to 4-05 PM. Sri Asaduddin Owaisi from 4-05 PM to 4-37 PM. Dr.S. Abdul Rehman from 4-37 to 5-07 PM. Sri Butchaiah Chowdary from 5-08 PM to 5-45 PM. After that Sri P. Janardhan Reddy spoke. Now, the Question of fairness Sir. I want your Ruling.

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానం వహించారు)

Mr. Speaker:- I want to be fair. Please resume your seat. We have to close the subject, because I have to send the Appropriation Bill to the Governer for signature.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, సంక్షిప్తంగా మూడు, నాలుగు పాయింట్స్ మాత్రమే మనవిచేస్తాను. ఈ రాష్ట్రంలో మనం బడ్జెట్ పద్దులపైన చాలా వివరంగా చర్చించలేకపోవడంవల్ల అనేకానేక సమస్యలు మిగిలిపోయాయి. గౌరవ మంత్రివర్యులు ఈ విషయం దృష్టిలో వుంచుకోవాలి. మన రాష్ట్రంలో వ్యవసాయం తరువాత భారీ పరిశ్రమ చేతివృత్తి అయిన చేనేత పరిశ్రమ. ఇప్పుడు పవర్‌లూం పరిశ్రమగా మారింది. చేనేత పారిశ్రామికులు, పవర్‌లూం పారిశ్రామికులు లక్షలాదిమంది వుండి, వారు ఉత్పత్తి చేయడానికి పరికరాలు లేకపోవడం వల్ల, వారికి పెట్టుబడి పెట్టడానికి డబ్బు లేకపోవడం వల్ల, బ్యాంకులు సహకరించకపోవడం వల్ల, సహకారసంఘాలు దివాలాతీసి దెబ్బతినడం వల్ల, రాష్ట్ర ప్రభుత్వం పాతపద్ధతుల్లోనే వీటిని కొనసాగిస్తోంది తప్ప ప్రత్యేక శ్రద్ధ వహించి చేయడం లేదు. చేనేత పారిశ్రామికులకు, పవర్‌లూం పారిశ్రామికులకు ప్రత్యేక మైన బ్యాంకు ఏర్పాటు చేసి, వారి అవసరాలు తీర్చడానికి మాత్రమే ఆ బ్యాంకును కేటాయించడం, దానితోబాటు ఉత్పత్తి చేసిన సరుకులను కొనుగోలు చేయడానికి – వ్యవసాయోత్పత్తుల విషయంలో మార్క్‌ఫెడ్ వున్నట్లుగా, ఈ ఉత్పత్తులను కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు ఎగుమతి చేయడానికి తగు సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మరొక విషయం, మన ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసింది. కరీంనగర్ - జిల్లా, రామగుండంలోని ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీకి సంబంధించి, సాధారణంగా అన్నిఫెర్టిలైజర్స్ నాఫ్తా బేస్డ్ అయితే, యిక్కడ కోల్ బేస్డ్‌గా ఏర్పాటు చేశారు. భారతదేశంలో మూడు కేంద్రాల్లో ఈ రకంగా వుంది. కరీంనగర్ జిల్లా, రామగుండంలో వున్న ఫెర్టిలైజర్ కార్పొరేషన్‌ను ఏప్రిల్ 1 నుండి పూర్తిగా మూతవేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మన రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రిగారు

కేంద్ర ప్రభుత్వానికి వ్రాశారు. టెలిఫోన్ ద్వారా మాట్లాడినట్లు కూడా తెలిసింది. మనం తీర్మానం చేశాము. తెల్లవారితే 2,200 మంది కార్మికులు, 10 వేల మంది కుటుంబ సభ్యులు నిరుద్యోగం పాలయ్యే ప్రమాదంలో వున్నాము. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం డెలిగేషన్ వెళ్లి, ఒరిస్సా ప్రభుత్వం లాగా ఢిల్లీకి డెలిగేషన్ వెళ్లి, అక్కడ రిప్రజెంట్ చేసి, ముఖ్యమంత్రిగారు స్వయంగా చొరవ తీసుకొని పరిష్కారం చేయాలనీ కోరుతున్నాను. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఫెర్రిల్లెజర్ కార్పొరేషన్‌ను రక్షించడం కోసం తగు చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ఇన్నాళ్లూ చర్చలు చేశాము. ఆ సమస్య గురించి మనం 6.20 | తీర్మానం చేశాము. ఢిల్లీకి పంపించాము. పర్‌స్యూ చేస్తున్నాము కాని, ఇప్పటికి సా. | ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వున్నట్లుగా వుంది. లక్షలాదిమంది జనాభా ఆందోళనతో వున్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు – మీరు ఏమి చేశారని. పంజాబులో, హర్యానాలో, ఇతర రాష్ట్రాలలో గ్రెడేషన్ జరిగినప్పుడు, రిజర్వేషన్ జరిగినప్పుడు ఎందుకని మన రాష్ట్రం చేసిన నిర్ణయాన్ని కేంద్రం ఒప్పుకోవడం లేదు? కారణాలు ఏమిటో పరిశీలించి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మాదిగ దండోరా రిజర్వేషన్ సమస్యను ఆకర్షించి, సమస్యను పరిష్కారం చేసి రాష్ట్రంలో వారికి సంతృప్తి కలిగించే చర్యలు తీసుకోవాలి. చివరగా, హోం మినిస్టరుగారు, ముఖ్యమంత్రిగారు ఆలోచించాలి. ఇప్పుడు సమయం లేదు. సుదీర్ఘమైన చర్చకు అవకాశం లేదు. పాల్గొనలేకపోయాను. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యల్లో భాగంగా మీరు నక్సల్లైట్ల సమస్య తీసుకుంటే, సమస్య పరిష్కారం కాదు. నక్సల్లైట్ల సమస్య శాంతిభద్రతలో ఒక భాగం అయినప్పటికీ, ప్రధానంగా రాష్ట్రంలో సామాజిక సమస్యను దృష్టిలో పెట్టుకుని పరిష్కరించే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేయాలి. ఆర్థిక సమస్యలు, సామాజిక సమస్యలు అనేక సమస్యలు కారణభూతమవుతున్నాయి. యువతరం ఇప్పటికే నక్సల్లైట్‌గా ఎట్రాక్ట్ అవుతున్నారు. దానిని పరిశీలించి, ప్రశాంతింపచేయడానికి ప్రయత్నం చేయాలి. పోలీసు డిపార్ట్‌మెంటును కూడా ప్రక్షాళనచేసి, పరిస్థితుల్లో మార్పు తీసుకువచ్చి, నక్సల్లైట్లకు తగిన ఏర్పాట్లు చేయడానికి ప్రతిపాదన చేస్తున్నాను. మన రాష్ట్రంలో కూడా హ్యూమన్ రైట్స్ కమీషన్‌ను ఏర్పాటుచేసి, నిష్పక్షపాతంగా నక్సల్లైట్లపై ఎన్‌కౌంటరు జరిగినా, పోలీసులపై ఎన్‌కౌంటరు జరిగినా, నిష్పక్షపాతంగా తమ యొక్క సమస్యను ప్రజలకు తెలియచేయాలి ఎవరు అయినా చనిపోతే, వారి కుటుంబానికి సదుపాయాలు అందజేయడానికి కార్యక్రమం చేపట్టాలి. ఇవన్ని మానవతా దృక్పథంతో యీ రాష్ట్రంలో లక్షలాది మంది ప్రాణాలను కాపాడడానికి పౌర హక్కులను రక్షించడానికి ఒక హ్యూమన్‌రైట్స్ కమీషన్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేయాలి. ప్రముఖులు, న్యాయవాదులు, రిటైర్ పోలీసు అధికారులు మన రాష్ట్రంలో ఉన్నారు. వారితో కమీషన్ వేయండి? దాని యొక్క ఏర్పాటు వల్ల కొన్ని మాసాలలోనే సత్ఫలితాలు వస్తాయి. ప్రభుత్వం దీనిని ఆలోచించి ఒక నిర్ణయాన్ని ప్రకటించాలని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్:– అధ్యక్షా, మెమొరాండమ్‌కు సంబంధించిన కొన్ని విషయాలను ప్రభుత్వం యొక్క ఆలోచన వెంటనే మళ్లించాలని ప్రయత్నం చేస్తున్నాను. ఇప్పుడు, రాష్ట్ర విద్యాస్థాయిలో వెనుకబడిన విషయం గవర్నమెంటు రిపోర్టులో వున్నది పర్సెంటేజ్ ఆఫ్

లిటరెసి చాలా తక్కువగా వున్నది. ప్రత్యేకించి మైనారిటీస్ దగ్గరికి వచ్చేసరికి చాలా తక్కువగా వుంది. లిటరెసిలో బాగా వెనుకబడి వున్నారు. నేను ప్రభుత్వానికి మనవిచేసేది ఏమిటంటే, కేవలం సానుభూతి చూపుతున్నారు. తప్ప ఆచరణలో ఏమీ చేయడం లేదు. విద్యాస్థాయిని అభివృద్ధి చేయడానికి ఏమి చర్యలు తీసుకున్నారో ఆత్మపరిశీలన చేసుకోవాలి ప్రాథమిక విద్యాభివృద్ధికి సంబంధించి కార్యక్రమం తీసుకుంటే, నిజంగా వారి దగ్గర లెక్కలు వుంటే చెప్పమనండి? రాష్ట్రంలో ఎన్ని ఉర్దూ పోస్టులను పిలిపించారు? గౌరవ సభ్యులు శ్రీ పి. నాగేశ్వరరావుగారు జీవోను రెఫర్‌చేశారు. దాని ప్రకారం 10 శాతం వుంటే, 10 మంది పిల్లలు వుంటే తప్పనిసరిగా కొత్త సెక్షన్‌ను ఓపెన్ చేయాలి. కాని అట్లా జరగడం లేదు. డి.ఎస్.సి.లో సెలక్టు అయిన టీచరు పోస్టులను ఉర్దూలో ఫిలప్ చేయడం లేదు. అన్యాయం జరుగుతున్నది. డిస్‌క్రిమినేషన్ చూపిస్తున్నారు యి రకంగా వివక్షత చూపడం వల్ల క్రిందిస్థాయిలో మైనారిటీలకు సంబంధించి విద్యాసంస్థలను, విద్యా స్థాయిని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం విఫలం అవుతోంది. ఒక ఉదాహరణ చెపుతాను – దయచేసి, నోటు చేసుకుని వర్య తీసుకోవాలి. కడపలో సెకండరీ గ్రేడు టీచర్సును ఫిలప్ చేస్తూ ఆర్డర్స్ ఇష్యూ చేశారు. డిఎస్‌సిలో సెకండు లిస్టులో ఉర్దూ టీచర్సును చేశారు. నొటిఫికేషన్ వస్తున్నది. ఫిలప్‌చేయడం లేదు. ఆ రకంగా ప్రాథమిక విద్యలో అన్యాయం జరుగుతున్నది. ఉర్దూ లెక్చరర్ పోస్టులు సంవత్సరం నుంచి ఖాళీగా వున్నాయి. ఇంత వరకు సంవత్సరం అయినా కూడా చర్యలు తీసుకోలేదు తరువాత, మైనారిటీ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌ను కాన్‌స్టిట్యూషన్‌లో గుర్తించాము. మైనారిటీల విద్యాభివృద్ధికి, సాంస్కృతికాభివృద్ధికి ప్రత్యేకంగా రాజ్యాంగంలో వాసుకున్నాము గ్రాంటు ఇన్ ఏడ్‌కు సంబంధించి ఇస్తామని మైనారిటీస్ వెల్‌ఫేర్ మీనిస్టరుగారు ఇవ్వడం లేదు. ఆచరణలో ఎంతవరకు ఇచ్చారు? శ్రీమతి కె. ప్రతిభా భారతిగారు కూడా స్పందించడం లేదు. యీ రకంగా వుంటే, మైనారిటీస్‌ను ఎవరు అభివృద్ధి చేస్తారు? అని గవర్నమెంటును అడుగుచున్నాను. మొన్న 45 బిఇడి కాలేజీలకు నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ ఇచ్చారు. 45లో మైనారిటీస్‌కు ఎన్ని ఇచ్చారు? బి.ఇడి. కాలేజీలో ఎంత పర్సెంటు సీట్లు మైనారిటీస్‌కు ఇచ్చారు? జనాభా దామాషా ప్రకారం ఇన్‌స్టిట్యూషన్స్‌కు పర్మిషన్ ఇవ్వాలి. మెడికల్ కోర్సెస్ చాలా ఉన్నాయి. పర్మిషన్ ఇచ్చారు. మైనారిటీస్‌కు ఒక్కటి కూడా ఇవ్వలేదు. ప్రొఫెషనల్ కాలేజెస్‌కు సంబంధించి గవర్నమెంటుకు ఇబ్బంది కూడా లేదు. మైనారిటీ విద్యార్థుల తరపున రెక్వెస్టు చేస్తున్నాను. 50 పర్సెంటు సీట్లు ప్రొఫెషనల్ కాలేజీలో ఇవ్వడానికి ఆదేశాలు ఇస్తారా? మెరిట్ ప్రకారంగా మైనారిటీ విద్యార్థులకు ఇవ్వండి? ఒక అప్లికేషన్ ఫారమ్‌ను సెపరేట్‌గా పెట్టండి? వేద మైనారిటీస్‌కు అన్యాయం జరుగుతున్నది. దయచేసి ఒక ఫార్మాట్ సిస్టమ్‌ను ఇంట్రడ్యూస్ చేస్తే ఆ రకంగా రాష్ట్రంలో మంచి పేరు వస్తుంది. వేద విద్యార్థులకు, మెరిటోరియస్ స్టూడెంట్సుకు సీట్లు దొరికే అవకాశం వుంటుంది. ఆ రకంగా కృషిచేయాలని కోరుచున్నాను. 10 శాతం ఇళ్ల స్థలాలను మైనారిటీస్‌కు ఇస్తున్నామన్నారు. ఎంత ఇస్తున్నారు – 3 పర్సెంటు మాత్రమే ఇస్తున్నారు. 10 పర్సెంటు ఇవ్వండి? మైనారిటీస్‌కు లిటిరిసిపెంచాలి. 10 పర్సెంటు హాస్టల్స్‌లో సీట్లు మైనారిటీస్‌కు ఇవ్వాలి. మైనారిటీస్ యొక్క అర్థికాభివృద్ధి గురించి మీరు ఇస్తున్న బడ్జెట్ సరిపోదు. బ్యాంకును కోపరేట్ చేయడం లేదు 50 కోట్లు ఇవ్వండి? ఉర్దూకు పెసిలిటీస్ కల్పించండి? మైనారిటీస్ ఇన్‌స్టిట్యూషన్స్ నడుపుతున్నారు

తప్ప సానుభూతి చూపుతున్నారు. తప్ప ఆచరణలో ఏమీ చేయకుండా వుంటే, ప్రజలు క్షమించరని గవర్నమెంటుకు చెప్పుతున్నాను.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:– సార్, ఈసారి బడ్జెట్ సమావేశాలలో, తమరి అధ్యక్షతన ఎన్నో కొత్త ప్రయోగాలు, ప్రయత్నాలు, శాసనసభ ఔన్నత్యాన్ని కాపాడడానికి ప్రజాజీవితంలో ప్రజాప్రతినిధులు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి ఎన్నో నిర్ణయాలు తీసుకోబడ్డాయి. అందులో అతి ప్రధానమైనది ఎథిక్స్ కమిటీ వేయడం ప్రజానీకానికి ఒక కొత్త సందేశం అధ్యక్షా. ప్రభుత్వానా నియమావళిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రోజు, శాసనసభ్యులందరూ కూడా వారి వారి ఆస్థిపాస్తులను స్పీకరుగారికి అందిస్తూ, ప్రజానీకానికి తెలియచేసే నిర్ణయానికి హర్షిస్తున్నాము. ఈ బడ్జెట్ సమావేశాల్లో 31 పద్దుల మీద చర్చ జరిగింది. 22 పద్దులు విధిలేని పరిస్థితుల్లో కొందరు సహకార నిరాకరణ ఫలితంగా వాటి మీద చర్చ చేయలేకపోవడం దురదృష్టకరం. 22 పద్దుల్లో చర్చ అయిన వాటిలో ప్రధానమైనది పవర్. రెవిన్యూ, ఇరిగేషన్ అట్లాగే, శాంతిభద్రతల విషయం ఇవన్నీ కూలంకషంగా చర్చించినప్పటికీ ముఖ్యమైన వెల్ఫేర్ డిపార్ట్మెంట్ను టచ్ చేయలేకపోవడం బాధాకరం. 31 డిమాండ్స్ను పాసు చేసిన సంగతి తెలుసు. వెల్ఫేర్ డిపార్ట్మెంటులో ప్రభుత్వం తీసుకున్న చాలా మంచి నిర్ణయాలు ప్రజానీకానికి శాసనసభ నివేదిక ద్వారా తెలియజేసే అవకాశం కోల్పోవడం బాధాకరం కొత్తగా ఏర్పాటుచేసిన రెసిడెన్షియల్ స్కూల్సు – మైనారిటీల కోసం యీ ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయాలు చేశారు. మీకు కూలగొట్టడం తెలుసుగాని నిర్మించడం తెలియదు – మసీదులు నిర్మాణం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన విషయం మీ ద్వారా తెలియ జేస్తున్నాను. మసీదుల నిర్మాణం, ఈద్గాల ఏర్పాటు, కబరస్థాన్లకు కాంపౌండ్ వాల్స్ 6.30 కట్టడం, ఎన్నడూ లేని విధంగా, షాదీఖానాల ఏర్పాటు చేసి సెక్యులర్ సా. గవర్నమెంట్గా ఉండి, మైనారిటీల, ఇతర మతస్థుల మత విశ్వాసాలను గౌరవిస్తూ, మైనారిటీల సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలియజేస్తున్నాను. ముఖ్యంగా షాదీఖానాలను డివిజన్స్ స్థాయిలోను, మునిసి పాలిటీల స్థాయిలోను పెద్ద యెత్తున నిర్మించడం జరుగుతోంది. అట్లాగే సోషల్ వెల్ఫేర్లో మంచి అవకాశాలు వచ్చాయి. మెస్ ఛార్జీలను పెంచడం, పోస్ట్ మెట్రిక్ స్టూడెంట్స్కు స్కాలర్షిప్స్ను పెంచడం, రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో కంటే దాదాపు రెట్టింపుగా స్కాలర్షిప్స్ ఇవ్వడం అనేది మన ఆంధ్రప్రదేశ్లోనే జరిగింది. గిరిజన సంక్షేమం, వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపట్టింది. వీరి కోసం ప్రభుత్వం 'ఆదరణ' అని ఒక మంచి కార్యక్రమం చేపట్టింది. వెనుకబడిన తరగతులకు గాను తెచ్చిన ఈ కార్యక్రమం గురించి సమయాభావం వల్ల చర్చించలేక పోతున్నాము. సమయం దుర్వినియోగం చేస్తున్న వారు ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలి ఎవరికి న్యాయం చెయ్యడానికి సమావేశాలు పెడుతున్నాము? ఎవరి కోసం జరుగుతున్నాయి అనేది ఆలోచించాలి. సమాజంలో సగానికి పైగా వెనుకబడిన వారికి ఆదరణ కార్యక్రమం తెచ్చాము. 10 లక్షల మందికి – గ్రామీణ ప్రాంతాలలోని చేతి వృత్తుల వారి సంక్షేమం కోసం, వారి ఆర్థిక పరిపుష్టికి పెద్దయెత్తున కార్యక్రమాలను తెచ్చాము.

కాలం చెల్లిన పరికరాలతో కష్టపడకుండా, శారీరకంగా కష్టపడకుండా, మేధస్సుతో పని చెయ్యాలనే సదుద్దేశంతో ఈ ఆదరణ కార్యక్రమాన్ని తెచ్చాము. రూ. 250 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్న విషయాన్ని మనవి చేస్తున్నాను.

(బెల్)

అధ్యక్షా, అప్పుడే బెల్ కొడుతున్నారు. గంట 40 నిమిషాలు కొందరి మాటలను భరించాము. పనికివచ్చే కార్యక్రమాలకు సంబంధించి, ప్రజల కోసం చేసిన కార్యక్రమాలు ప్రభుత్వం తీసుకున్న వాటికి సంబంధించి చెబుతున్నాను. శాసనసభను వేదికగా పెట్టుకుని, ప్రభుత్వాన్ని తిట్టాలి అనేది పెట్టుకుని, అదే పనిగా పెట్టుకున్న వ్యవస్థలో, ప్రజలు ఆలోచిస్తున్నారు. ప్రభుత్వం ఇన్ని మంచి కార్యక్రమాలు, మంచి పనులు చేస్తున్నా, చెప్పుకునే అవకాశం లేదని బయట ప్రజలు వత్తిడి చేస్తున్నారు.

(కాంగ్రెసు పార్టీ నుండి అంతరాయం)

ఉదాహరణకు ముఖ్యమంత్రిగారు ఏ ప్రజాప్రతినిధి కూడా పోలేని మారుమూల గ్రామాలకు వెడుతున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేస్తున్నారు. డయల్ యువర్ సి.ఎం. అనే పేరుతో ప్రజలకు అందుబాటులో ఉన్న తీరుపై ప్రజలు స్పందిస్తున్నారు. డయల్ యువర్ సి.ఎం. ప్రోగ్రాంలో వాచ్ చేస్తున్న వారు చెబుతున్నారు. ఇంత ట్రాన్స్‌పరెంట్‌గా ఏ ప్రభుత్వం లేదు అంటున్నారు. ఈ కార్యక్రమాన్ని ఇటీవల కేరళ సి.ఎం. ప్రారంభించారు. శ్రీలంకలో కూడా అక్కడి ప్రధానమంత్రి ప్రారంభించి, నిలిపేశారు. పాకిస్తాన్‌కు డెప్యూటీ స్పీకర్‌గారితో నేను వెళ్ళినప్పుడు మాశాను. వారు కూడా ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు చేపట్టిన కార్యక్రమాలను బయట రాష్ట్రాలలో, దేశాలలో అనుసరిస్తున్నారు. మన రాష్ట్రంలో కొందరు సంకుచిత భావంతో మాట్లాడుతున్నారు. ఇండస్ట్రియలైజేషన్ వైపు కూడా పెద్దయెత్తున కార్యక్రమాలు తీసుకోవడం జరుగుతోంది. కొన్ని చిన్న చిన్న లోపాలు ఉన్నాయి. ఉదాహరణకు ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ ఏర్పాటు జరుగుతోంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ పేట్టి పెద్దయెత్తున ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ కోసం ల్యాండ్ ఎక్వైర్ చేస్తున్నాము. పారిశ్రామికవేత్తలకు ఆ ప్లాట్స్ ఇచ్చి, పారిశ్రామికంగా అభివృద్ధి చేసుకోవాలి అంటే కొన్ని సందర్భాలలో దుర్వినియోగం జరుగుతోంది. నర్సరావుపేట పాడ్‌క్వార్టర్స్‌లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ల్యాండ్ ఎక్వైర్ చేసింది. అది కొందరు కుటుంబ సభ్యులకు మాత్రమే పరిమితం చేశారు. అధికారులు అక్కడ గల ఫ్రెండ్స్, రిలేటివ్స్ పేరుతో ప్లాట్స్ ఇస్తున్నారు. ఏ పర్పస్ కోసం తీసుకోంటున్నారో దానిని వాడడం లేదు. డివియేషన్స్ ఉన్నాయి. ఛేంజ్ ఆఫ్ పర్పస్ ఉంది. ఇండస్ట్రీకి బదులు సినిమా హాల్ కడుతున్నారు. షాప్స్ కట్టి లేట్‌అవుట్ చేస్తున్నారు. మిస్‌యూజ్ చేస్తున్నారు. మంత్రిగారిని అడుగుతున్నాను. దీనిపై కాన్‌సెన్ ట్రేట్ చేసి, సంబంధిత అధికారుల మీద, లోపభూయిష్టంగా వ్యవహరిస్తున్న వారి మీద, నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వారి మీద చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ప్రభుత్వం ప్రత్యేకించి, ఈ బడ్జెట్ సమావేశాల ద్వారా ఎన్నో ప్రజా సంబంధ విధాలను చర్చించే అవకాశం కల్పించింది. ప్రభుత్వం చొరవతో ఎన్నో విషయాలు చర్చించాము.

గోదావరి జలాలు, ప్రపంచ బ్యాంక్ ఒప్పందాలు, ఏదో ఉందని ఊహించుకుని, ఏదో అపాదిస్తూ కాలయాపన చేసిన బీఓటీసెస్ స్కూల్ విషయం, ఎన్నో చర్చించాము, ఏ రకంగానూ మచ్చలేని విధంగా, ఏ కాగితం కావాలి అన్నా, సభ ముందు పెట్టిన విధానాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను· 5 లక్షల ఇళ్ల స్థలాలు ఇవ్వమంటే అడ్రస్‌లతో సహా ప్లాట్లు పెట్టాము· 50 వేల వీద్యుత్ కనెక్షన్స్ అని 55 వేలు ఇచ్చి, ప్లాట్లను ఇచ్చిన విషయంపై అభినందిస్తున్నాను·

(ఇంటరప్షన్)

ఉపన్యాసం అంటే నాగేందర్‌లాగా కేకలు వెయ్యడం నాకు అలవాటు లేని పని· ప్రభుత్వం మంచి చేస్తే చెప్పలేని సంకుచిత మనస్తత్వం ఒక వ్యాపున ఉంది· చేసిన మంచి పనులు ప్రజలకు తెలియజేసే బాధ్యత ఉంది కనుకనే ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను· నీటిపారుదల రంగంలో, వాటర్ షెడ్ మేనేజిమెంట్‌లో తీసుకున్న చర్యలు, పారిశ్రామిక విధానాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నాను· వెల్‌ఫేర్ ప్రోగ్రామ్స్‌లో పెద్దయెత్తున కార్యక్రమాలు తీసుకుంటున్నాము· ఎస్·సి·, ఎస్·టి· బి·సి·ల సంక్షేమం కోసం తీసుకున్న కార్యక్రమాలు, భారతదేశంలో కూడా, ఎవరూ కూడా అమలు చెయ్యడం లేదు· మరొకసారి మనస్ఫూర్తిగా అభినందిస్తూ, పరిశ్రమలకు సంబంధించి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విషయంలో నర్సారావుపేటలో జరిగిన దానిపై దృష్టిపెట్టాలని కోరుతూ, దానిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను· జై జన్మభూమి·

Sri K.R. Suresh Reddy (Balakonda):- Sir, thank you for giving me this opportunity for winding up on Appropriation Bill, 1999-2000, i.e. not only for the year or the decade but also for the century. No political party would have asked for a more particular opportunity than to rule the State and to take the State into the next millennium. Sir, the mandate which the Telugu Desam Party got in the year 1994 was unprecedented. Never in the history of any democracy such a mandate was given. After four years when we look at the functioning of this Government, today we feel that it is a mandate wasted, it is a mandate manipulated and it is a mandate misused.

(Interruptions)

Sri K. Vidyadhar Rao:- How can a mandate be manipulated, Sir? I would like Sri Suresh Reddy to explain how a mandate can be manipulated. He has said that it is a mandate that is wasted. Well, it is his opinion. How can a mandate be manipulated, Sir?

Sri K.R. Suresh Reddy:- The Mandate was manipulated because it was given for Sri N.T. Rama Rao garu, but today we see Sri Chandrababu Naidu in power. That is manipulation. I am just clarifying him. Sir, this Budget is unethical not only in functional aspect but also is undemocratic. The Government made many promises which reminds me of a small Urdu Shair.

یہ سچ ہے زمانے میں محبت نہیں ملتی
اپنی بھی تو ہر ایک سے طبیعت نہیں ملتی
دھوکے تو بہت دیکھے ہیں اس زندگی نے لیکن
سانچے عمل میں ڈھلتے نہیں دیکھا

6-40 Sri K.R. Suresh Reddy:- Mr. Speaker, Sir. I whole
మ· heartedly thank you for giving me this opportunity to deliver the winding up speech for the Appropriation Bill for 1999/2000.

Sir, this happens to be the last winding up of the Appropriation Bill not only for the year or for the decade, but for the century. No political party would have asked for more appropriate opportunity than this, to rule the State and to take it into the next millineum.

Sir, today the mandate which the Telugu Desam Party Government got in 1994 was unprecedented. Never in the history of any democratic country such a mandate was given. After four years, we look at the functioning of this Government, today we feel that it was a mandate wasted, a mandate manipulated and a mandate which was misused.

Sri K. Vidyadhara Rao:- Sir, a point of clarification.

Mr. Speaker:- What is your clarification?

Sri K. Vidyadhara Rao:- Sir, how can a mandate be manipulated? My friend Mr. Suresh Reddy stated that the mandate has been wasted. Ok. There nothing wrong it he thinks like that. But how can a mandate be manipulated?

Sri K.R. Suresh Reddy:- Sir, the mandate was manipulated because it was given for Sri N.T. Rama Rao garu and we see now Mr. Chandrababu Naidu sitting over there. That is actually what is meant by a manipulated mandate.

Sir, this budget will go down in the history of the State not only as an unethical, unconstitutional one but also an undemocratic one. Sir, the Government made many promises, which makes me remember one Urdu sher ....

یہ سچ ہے زمانے میں تجربت نہیں ملتی
ایسی بھی تو ہر ایک سے طبیعت نہیں ملتی
وعدے تو بہت دیکھے ہیں اس دل کے کسی نے
سانچے عمل میں ڈھلتے نہیں دیکھا

Mr. Speaker Sir, India is fifty years old. India is a child of Independence while pakistan is a baby of partition. Sir, Andhra is an invention of Indian National Congress and structured itself on linguistic basis. Andhra Pradesh is the creation of States' Reorganisation Act. The enlarged Andhra Pradesh is an integration of two groups of people, one relatively better endowed, developed and educated and the other relatively poor, underdeveloped, no literacy and being constantly neglected. But yet they have progressed, despite disadvantages, the reason being a very strong foundation, a strong economic foundation was laid for the State by the then Congress Government. Sir to quote Dr. Amarthya Sen, in his book "India - Economic and Social Opportunities" has said

that "India has removed famine and hunger in 1950s, China could do it only in sixties while Africa in still struggling to achieve the same thing."

Sir, India could do it within 10 years after Independence which clearly reflects the commitment of the farsighted leadership in those days. It is due to the political philosophy and commitment of those leaders and that we could achieve self-sufficiency in foodgrains production. Sir, in those days there were no macinations but only the real nations which fir will power of the leaders were the real causes which firmly laid the country on the path of progress.

Sir, so within the next eight months we enter next millennium. But the Government which ruled this State for the past four and half years had only led the people into a number of difficulties. The gap between rural and urban lot has been widened. On the First of January 2000 A.D. the people of Hyderabad would be going back to home to catch up some sleep but the rural poor would wake up early in the morning with the fear of the money lender knocking on their doors or that the pest might attack their crops.

Sir, the last four years of this Government were nothing but turbulent years. Turbulent in terms that the rule was not only wavering but deceiving. Budgetary commitments were not being met, false promises were made and the most surprising thing is still they are calling their Government a smart Government.

(Interruptions from Treasury Benches)

Yes, I am using the word SMART Government. Sir, they say that the word smart represents simple. Then it is not a simple but a Schemeing Government. If they quote moral I would quote manipulative Government. If they quote accountable I would quote "a Government functioning through advertisements."

Sir, if they quote responsive, I would quote it as a ruthless Government. Sir, all that I can say is that this Government is not a Smart Government but a senile Government.

Sir, we have heard many of the Hon'ble Members debating on the issue of the Chief Minister spending crores and crores of rupees on advertisements. మన అందరిలో ఒక ఆలోచన కూడ ఎందుకు ఇన్ని కోట్ల రూపాయలు అడ్వర్టయిజ్‌మెంట్స్ పెన అన్నది.

Sir, like every other Member I was also a little bit worried about the expenditure and my enquiries in this regard have revealed many surprising facts. ఒక వాస్తవం సర్ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత So, he started touring. During his surprise visits, he visisted a hospital. ఒక హాస్పిటల్ విజిట్ చేసినప్పుడు ఒక ఓల్డ్ పేషెంట్‌ను చూశారు. ముఖ్యమంత్రిగారు వస్తున్నారంటే దూరం నుంచి చూసి ఆ ముసలమ్మ నవ్వింది. ముసలమ్మ ముఖ్యమంత్రిగారిని చూసి నవ్వితే నన్ను గుర్తుపట్టింది ముసలమ్మ అనుకుని ముసలమ్మ దగ్గరకు వెళ్ళి ఆరోగ్యం బాగుందా అంటే – బాగుంది అంటే – నేను ఎవరో తెలుసా అని అంటే – అయ్యా మిమ్మలను ఎవరు గుర్తు పట్టారు? మాకు తెలిసి మీరయితే ఎన్.టి. రామారావుగారి అల్లుడు అని చెప్పింది. ఆ రోజు నుంచి ముఖ్యమంత్రిగారు తట్టుకోలేకపోయారు. As the Chief Minister was usually craving for publicity, he asked her.

మిస్టర్ స్పీకర్:- సురేష్‌రెడ్డిగారు లాస్ట్ టైం కూడ మీరు ఇదే చెప్పినట్టున్నారు.

Sri K.R. Suresh Reddy:- Sir, it is a fact. ముఖ్యమంత్రిగారు వస్తే ఆ ముసలమ్మ చెప్పిన మాట – ఆ ముసలమ్మ ఎందుకు చెప్పిందో కాని – ఆ ఒక్క మాటతో ఆ రోజు నుంచి రూ. 450 కోట్ల భారం ఈ రోజు వరకు అడ్వర్టయిజ్‌మెంట్స్ వలన వెంటనే అధికారులకు ఆదేశాలు. He told to make documentaries, films and to distribute pamphlets among the public. ప్రతీ ఒక్క పేపర్లో ముఖ్యమంత్రి ఫోటోగ్రాఫ్. Sir, the only paper which does not carry the Chief Minister's photo is the toilet paper. అది తప్పించి ప్రతి పేపర్లో ముఖ్యమంత్రి ఫోటో తో పబ్లిసిటీ. అధ్యక్షా, ఈవెన్ కేంద్రంలో...

(అంతరాయం)

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- మాకా ప్రివిలేజ్ లేదు, అధ్యక్షా, మా ముఖ్యమంత్రిగారికి వారికే అది మిగిలిపోతుంది. అది వారి కోసమే వారి ఫోటోలు వేసుకునే దానికే రిజర్వ్ చేసి పెట్టాము. ఆ టాయిలెట్ పేపర్ మాత్రమే వారికి పనికి వస్తుంది.

Sri K.R. Suresh Reddy:- Sir, I would request the Hon'ble Revenue Minister to mark my words. వాడకం ఎక్కువయితే దానిలో కూడ ఫోటో ఉంటుంది అని చెబుతున్నాను.

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి:- అధ్యక్షా, ఆయన మర్చిపోయి ఉంటారు. రాజీవ్ గాంధీ ప్రైమ్ మినిస్టర్‌గా ఉండగా ఒక స్కూల్‌కు వెళ్ళారు. ఆ స్కూల్ పిల్లలు మా బి.వి. ఆన్ చేసినా, చేయకపోయినా బొమ్మ వస్తుంది చూడండి అంటే రాజీవ్ గాంధీగారు వెళ్ళి చూస్తే అది రాజీవ్ గాంధీగారి ఫోటో. అంటే ఆ రోజులలో బి.వి. ఆన్ చేసినా చేయకపోయినా మీ ప్రైమ్ మినిస్టర్‌గారి బొమ్మే కనపడేది. అలాంటి రోజులు మర్చి పోయారు సురేష్‌రెడ్డిగారు. మా ముఖ్యమంత్రిగారిని గురించి మాట్లాడుతున్నారు.

Sri K.R. Suresh Reddy:- Yes, it is true. Because రాజీవ్‌గాంధీ పిల్లల హృదయాలలో వచ్చేశారు అధ్యక్షా. ఎక్కడ చూసినా రాజీవ్‌గాంధీ - దటీజ్ లవ్.

(అంతరాయం)

Sir, today crores and crores of rupees are being spent on advertisements. Sir, I have seen one advertisement which says "dare to dream, care to achieve". అన్నది ఒక పోస్టర్ ఒకరోజు పంజగుట్ట వెళుతుంటే అటు పక్కనుంచి పోతుంటే చూశాను. దాని క్రింద నలుగురు సామాన్య ప్రజలు నిలుచుని ఆ పోస్టర్ వైపు చూస్తూ వారు కామెంట్ చేస్తున్నారు.

(Mr. Deputy Speaker in the Chair)

After seeing such a colourful photo they have remarked stating that "how dare the Chief Minister put up his photos with my cost". రూ. 450 కోట్ల ప్రజల సొమ్ముతో ప్రతి రోజు ముఖ్యమంత్రిగారి పోస్టర్స్ పెడుతూ ఈ రాష్ట్ర ప్రజలను మభ్య పెడుతున్నారన్న మాట స్పష్టంగా కనిపిస్తున్న దనే మాట మనవి చేస్తున్నాను.

Sir, this is very bad. Advertisements to a certain extent are ok. But advertisements on a large scale with a misguided information is dangerous, because people may lose faith not

only in politicians but in the political system itself. ఇది చాలా ప్రమాదకరమైన పరిస్థితి.

Sir, when the Chief Minister has got his first Internet connection, I happen to visit his office. రిప్రజెంటేషన్ ఇవ్వడానికి ముఖ్యమంత్రిగారికి కార్యాలయానికి వెళ్ళాను. వెళ్ళినప్పుడు ముఖ్యమంత్రిగారి డెస్క్ పైన కంప్యూటర్ ఉంది. మానిటర్ కూర్చుండే వారి వైపు టర్న్ అయి ఉంది. It was on line కంప్యూటర్‌లో చిన్న క్యాప్షన్ వచ్చింది. ఏదో న్యూస్ పేపర్ నడుస్తోంది. ఆ క్యాప్షన్ ఏమీ ఉందంటే..... It says that "Politicians promise to build bridges in areas where there are no rivers" and the entire thing took place when I was talking to the Chief Minister. Sir, these types of promises and these types of advertisements would naturally make people lose faith in democracy. Sir, truly speaking, the people are hit by the advertisement blitz. Sir, as the publicity increases, people's poverty also seems to be on the increase.

Sir, they speak of vision-2020 and say that it is a new concept. Sir, but I want to question them: from where they got the idea for commissioning a task force to sketch the vision-2020? We all know that it obviously came from the para No. 2.28 of the Approach paper of the Nineth Plan of the Planning commission. The paper deals with the idea of providing a perspective plan on all aspects of production, distribution and consumption and so on. But the Government have published it as its own invention. ప్రపంచంలో ఎవ్వరు చేయని విధంగా వారే చేశామని ప్రచారం చేసుకున్నారు. డాక్యుమెంట్స్ రిలీజ్ చేసేటప్పుడు గవర్నర్ ఈ ప్రభుత్వాన్ని కాషన్ చేశారనే మాట కూడా మనవిచేస్తున్నాను.

Sir, when we look at the vision - 2020 it falls short of many of the objectives that were mentioned in terms of reference. This is because of two reasons. We all know that the planning process contains two stages, namely, one the definition of the philosophical, political and social content of the path of progress. What you plan, how you plan such things should also be there, which precisely means the derivation of tragets, goals, objectives and allocatio of resources. Sir, in a democratic set up, for that matter in

any set up, the political party which received the manadate normally brings out its plan for the development of the people. we call it a manifesto and they have to come out with a manifesto. It is a derivation of the economic and social philosophy initiated by the party in power or the party aspiring to be in power. However much the so called bureaucrates may have qualified to do such things, they are not experienced in this sphere. Only politicians will have the experience to know exactly what the people want. That is the reason why, generally all political parties come before the people with a manifesto. 1998వ సంవత్సరంలో ఎన్నికలు జరిగాయి. అప్పుడు ప్రతి ఒక్క రాజకీయపార్టీవారి, వారి ఎన్నికల ప్రణాళిక ముందు తేసుకవచ్చారు. ఈ ఎన్నికల ప్రణాళికల్లో రేపు మాకు వోటీ వేసి గెలిపిస్తే మేము ఏ విదంగా ఈ రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకువెడతామనేది కూడా ప్రత్యేకంగా ఆ మ్యానిఫెస్టోలో వుంటుంది. ఇది రాజకీయ పార్టీలకు ప్రజాస్వామ్యంలో చాలా ముఖ్యమైన డాకుమెంట్. 1998వ సంవత్సరం ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోనే లేదు. ఎన్నికల్లో గెలిస్తే రెండు మాసాల్లో వారు అధికారంలోకి వస్తే ఏ విధంగా ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని పరిపాలించాలనే ఆలోచన, వారి సిద్ధాంతాలు, వారి ప్లాన్ ఇవన్నీ కూడా నథింగ్. వారు ఏమీ చెప్పకుండానే విజన్ 2020 గురించి మాట్లాడుతున్నారనే మాట తమరితో మనవిచేస్తున్నాను. Today we have appointed whom? ఈ రోజు ఆ డాకుమెంట్స్ విజన్ 2020కి కూడా ఎవరిని అప్పాయింట్ చేశారు. బయట వాళ్లను తీసుకువచ్చి అప్పాయింట్ చేశారు. Maccancy a videshi... అయనను తీసుకువచ్చి అప్పాయింట్ చేసారు.

Sir, here I want to quote a few sentences from a small book written by a great author. this books deals with participation in development. It also deals with poverty alleviation programmes undertaken by various countries all over the world. The book says that "one who rides on a donkey does not know how hot the ground is". Sir, by appointing somebody else who does not know the ground realities, the Government thinks it has finished its job. How do they expect Mr. Maccancy to prepare a document for us. If this is the case, how the Government are thinking about ruling the State and bringing in prospertity within 20 years? ఒక విదేశి

ఆయన వచ్చి ఈ రాష్ట్రం 20 సంవత్సరాల తరువాత ఏ విధంగా కొనసాగాలో ఏ విధంగా జరపాలనేది ఆయన చెప్పిన ప్రతి మాటను వారు వ్రాసి పేక్కుకున్నారే మరి ఈ రోజు 20 సంవత్సరాలు ఆయన చెప్పిన మాటలతోటి వారు పరిపాలించడానికి ముందుకు వచ్చారే, మరి ఆయన విదేశి ఆయన కాదా? ఈ రోజు ఎ.ఐ.సి.సి అధ్యక్షురాలు వస్తే వారు ఇటాలీయన్ అనే మాట అంటారా?

Today, they are the only the Government, who are doing that. Today it is the Government who are sold out. When the Hon'ble Chief Minister went the other day and met Mr. Pant... అనే మాట ఇక్కడ వారు చేస్తున్న కార్యక్రమాలతోనే స్పష్టంగా కనిపిస్తున్నది. ప్లానింగ్ కమీషన్ వారు కూడా ప్లానింగ్ కమీషన్ ఛైర్మన్‌గారికి ఈ పుస్తకం ఇచ్చినప్పుడు.

Mr. Pant appreciated the quality of the paper. He appoeciated the way it was written and presented. he has also said that many people are doing it. After going through the formalities of appreciation he has made one valid point. He also gave the Hon'ble chief Minister a book which has been brought out by the Madya Pradesh Government, which deals with Human Resources Development వారి రాష్ట్రంలో ప్రత్యేకంగా ఎస్.సి. ఎన్.టి. మైనారిటీస్‌ను అభివృద్ధిలోకి తీసుకురావాలంటే ఏ కార్యక్రమాలయితే బాగుంటాయి అనేది వాళ్ళు రీసర్చ్ చేసి They brought out a document. sir, what is the need of the hour. ఈ రోజు ఏమి అవసరం, రేపు ఏమి అవసరం, ఈ ఒక్క సంవత్సరంలో ఏమి అవసరం దాని గురించి మాట్లాడామని చెబుతూ these people are talking about 2020. sir, we do not have nay type of special glasses to see what happens in the year 2020.వారు బడ్జెట్‌లో వేశారు.

It is absolutely the deficit of vision to materialise the goals that were planned in 2020. Sir, what they have planned for 2020? when we look at the approach document, when we look at the allocations made in the Budget, there is a lot of difference. For example ... గత మూడు సంవత్సరాల పరిపాలన చూస్తే 3-8 శాతం. Employment Generation it was targeted that 200.00 lakh jobs would be created, which means probably the Government have to create 20.00 lakh jobs per year upto 2020. ఈ సంవత్సరం ఎంప్లాయ్‌మెంట్ ఎన్‌రోల్‌మెంట్ పెరిగిపోతున్నది. ఈ రోజు ఉద్యోగ అవకాశాలు లేవు. అనేక ప్రభుత్వ రంగ సంస్థలు కూడా క్లోజ్ చేసే పరిస్థితిలో వున్నారు. క్లోజ్ చేస్తున్నారని కూడా మనవిచేస్తున్నాను.

కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్న పీరియడ్ That was the golden era for the State. అది నిజమైన మంచి పరిపాలన అనేది ఆ రోజులలో కనిపించింది.

Sir, I can authenticate my version with figures. When the Congress was in power the financial position of the State was very sound. Still January 1995 there was surplus revenue of Rs. 232.28 crores. 1993-94వ సంవత్సరం బడ్జెట్ మాస్టర్ సర్‌ప్లస్ రెవిన్యూ రూ. 232 కోట్లు వుంటే ఈ రోజు రూ. 1563 కోట్ల లోటుకు తీసుకువచ్చారు. ఈ లోటు కూడా కాన్సొలిడేట్‌గా తగ్గుతుంది. అనేది సి.ఐ.డి రిపోర్టు కూడా వున్నది. ఈ రోజు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాకముందే ప్రామిస్ చేసినవి అధికారంలోకి వచ్చిన తరువాత నెరవేర్చకుండా The Telugu Desam Government have imposed new taxes on the people. They have issued white papers to condition the people. Sir, during the last four years taxes to the tune of Rs. 4,000 crores were imposed on the people of the State. ఇది ఏదో భారం కాదు. వారు ఏదో ఈ రాష్ట్రాన్ని మెరుగుపరచడానికి అవి వాలుగుపేల కోట్లకు పైన ట్యాక్సులు నాలుగు సంవత్సరాలలో వేశారు. వాలుగుపేల కోట్లు తెలుగుదేశ ప్రభుత్వ పరిపాలనకు ఒక్క సంవత్సరానికి 1000 కోట్ల రూపాయల ట్యాక్స్. This is how your Swarnna Andhra Pradesh is going to come. ఈ రోజు ధరలు పెరిగిపోయాయి అంటే చాలా మంది బాధపడుతున్నారు. ప్రత్యేకంగా ఆడపడుచులు బాధపడుతున్నారు. With regard to the price rise 7.00 p.m. the house wife is the most effected. Today, I can tell the Hon'ble finance Minister that Mrs. Raju loves him very much. Her heart will go to Mr. Raju but her vote will come for our congress party. So that is the kind of taxation prevailing.

(Interruptions)

ఈ రోజున ఆర్థిక మంత్రిగారి సతీమణిగారు కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే పరిస్థితి తీసుకువచ్చారు. ప్రజలపై ఇంత భారం వేసారని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఫైనాన్స్ మినిస్టరుగారూ ....

శ్రీ పి. అశోకగజపతిరాజు:- అధ్యక్షా, ఈ రోజు 14 మంది గౌరవ సభ్యులు వారి విలువైన సూచనలు ఇచ్చారు ...

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి (తాడిపత్రి):– ఇంకా కంప్లీట్ కాలేదు, సురేష్‌రెడ్డిగారికి అవకాశం ఇవ్వాలి, వారి మిసెస్ గురించి చెపితే అంత ఉలికిపడితే ఎట్లా? ....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇంకా ఎంత సేపు మాట్లాడతారు, ఓట్ల గురించి బయట మాట్లాడుకోండి....

శ్రీ పి. అశోకగజపతిరాజు:–సర్, నేను ఇక్కడ భోక్తిష్యం చెప్పదలచుకోలేదు, ఓటు మాత్రం ఎవరి హక్కు వారు వినియోగించుకొంటారు. ఇక స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయిపోయినా, మనం చాలాసార్లు ఓటు హక్కును వినియోగించుకొన్నా ప్రజాస్వామ్యానికి ఒక మచ్చలాగా, ప్రజాస్వామ్యానికి ఒక సవాలుగా ఈ రోజు బేరర్‌కం మన దేశంలో వుందన్న విషయం కూడా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:– అధ్యక్షా, సురేష్‌రెడ్డిగారిని వెళ్ళండి చేయనివ్వండి ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇంకా ఎంత సేపు? ...

Sri P. Ashok Gajapathi Raju:- There is some thing called discipline. I will start my reply. Fourteen Hon'ble Members have spoken on the Appropriation Bill.

(Interruptions)

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:– ఈ రోజున మాటి మాటికి పొద్దున లేస్తే 6గంటలకే టెలికాన్ఫరెన్స్, వీడియో కాన్ఫరెన్స్, తరువాత మీటింగ్ – ఇవన్నీ జరుగుతున్నాయి. అయినా ఇన్‌స్పెక్షన్ అల్ దీస్ ఈ రోజు అడ్మినిస్ట్రేషన్‌పైన ప్రభుత్వానికి పట్టులోయిందనేది స్పష్టంగా కనిపిస్తోంది. Inspite of the Government announcing that it has taken so many measures, what has happened in Adilabad? అదిలాబాదు ఈ రాష్ట్రంలో ఒక వెనుకబడిన జిల్లా. చాలా మంది గిరిజనులు మన్ను ఏరియా అది. ఆ జిల్లాలో మొన్న చాలా మంది మలేరియా. గాన్‌పోతే ఎంటల్‌కేసే వల్ల చనిపోయారు. అక్కడపోయి చూస్తే D.D.T., which is used to eradicate malaria was lying unused. దాని క్లైమ్ ఎక్స్‌పైర్ అయిపోయింది. This has been pointed out in the C.A.G., report. ఆ రకంగా అక్కడ 50 లక్షల రూపాయలమేరకు వరకు వేస్ట్ అయింది. Today, if you look at the C.A.G. report the ratio of assets to liabilities decreased sharply from 1.01% in 1993-94 to 0.78% in 1997-98 indicating a very unsound financial position of the Government. ఇవాళ రాష్ట్ర

చరిత్రలో ఈ రకంగా రాష్ట్ర ప్రభుత్వంపైన సి.ఎ.జి. స్ట్రిక్చర్స్ పాస్ చేయడం ఎప్పుడూ జరగలేదు. ఇన్ని రోజుల నుంచీ లోన్స్ తెచ్చామనే మాట మీరు చెపుతున్నారు. అయితే ఈ రోజున రాష్ట్రంలో వున్న ఆస్తులు ఏమిటి, లయబిలిటీస్ ఏమిటి అనేది లెక్క చూసినట్టయితే the liabilities are more when compared to the assets. 1993-94 లో రూ. 13,252 కోట్ల ఎసెట్స్ వుంటే రూ. 13,088 కోట్ల లయబిలిటీస్ ఉండినవి. అంటే వారికి కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని అప్పగించినప్పుడు ఆస్తులు ఎక్కువ వుండె, లయబిలిటీస్ తక్కువ వుండె. అయితే 1997-98 ఫిగర్స్ చూసినట్టయితే అసెట్స్ రూ. 18,192 వీలువైనవి వుంటే రూ. 23,411 ల మేరకు లయబిలిటీస్ ఉన్నాయి. ఈ రోజు - our assets have been drastically decreasing from 40% in 1994-95 to 29% in 1997-98. These are the comments made by the Comptroller and Auditor General of India.

Mr. Deputy Speaker:- Please conclude.

